26th June, 1962
(Tuesday)
5th Ashadh, 1884 S. E.

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

PAGES

...al Answers to Questions ... 485

...ssages from the Council ... [illegible]

The Andhra Pradesh (Andhra Area) District Municipalities (Amendment) Bill, 1962 ... [illegible]

The Andhra Pradesh Transferred Territories (Repeal and Extension of Laws) Bill, 1962 ... [illegible]

[illegible]

[illegible] of the Andhra Pradesh Land Reforms [illegible]

CONTENTS—Cont.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES.

OFFICIAL REPORT

Nineteenth day of the First Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 26th June, 1962.

The House met at Half Past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

CULTIVABLE WASTE LANDS IN PUNGANUR AND PALAMANER TALUKS.

141—

*277 Q .—*Sri D. Seetharamaiah*:—Will the hon. Minister of Revenue be pleased to state:

(*a*) the total acres of cultivable waste land available for issue of pattas at present in Punganur and Palamaner taluks of Chittoor district;

(*b*) the total acres to be surveyed and converted into Ayan at present in the above taluks; and

(*c*) the steps taken to issue pattas to the said lands in the above taluks ?

The Minister for Revenue (Sri. N. Ramachandra Reddy):—

(*a*)	Punganoor	.. Acs .	16,000–00
	Palamaner	.. ,,	4,436–09
(*c*)	Punganoor	.. ,,	5,300–00
	Palamaner	.. ,,	2,599-11

(c) Special staff consisting of 1 Deputy Tahsildar and 4 Revenue Inspectors, sanctioned upto 30-6-1962 are solely attending to this item of work in these two taluks.

శ్రీ డి. సీతారామయ్య :— ఈ స్పెషల్ స్టాఫ్‌ను 30-6-62 వరకే ప్రభుత్వం శాంక్షన్ చేసిందని మంత్రిగారు సెలవిచ్చారు. ఇంత హెచ్చుగా ఉన్న భూములను సర్వే చేయటానికి ఆయాన్‌గా మార్చటానికి చాలా కాలం పడుతుంది కాబట్టి, 63 ఆఖరు వరకు యీ స్పెషల్ స్టాఫ్ యొక్క కాలం పెంచేదానికి ప్రభుత్వం యోచన చేస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— లేదండి.

శ్రీ డి. సీతారామయ్య :— ఈ భూములన్నీ సర్వే చేయటానికి చాలా కాలం పడుతుంది. ఆ స్టాఫ్ కాలపరిమితి పెంచము అని ప్రభుత్వము అనటము, ఆ భూములను ఇవ్వటానికి అది నిరాకరించినట్టే అవుతున్నదని మేము భావించ వచ్చునా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— కాదండి. ఈ స్టాఫ్‌ను యీ మాసాంతం వరకు ఉంచాము. తరువాత ఆ స్టాఫ్‌ను తీసివేస్తాము. తరువాత మాములుగా, నార్మల్ స్టాఫ్‌చేత నార్మల్ ఎసైన్‌మెంట్ పాలసీ ప్రకారం ఎసైన్‌మెంట్ జరుగుతూనే ఉంటుంది.

శ్రీ యస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :— స్పెషల్ స్టాఫ్‌ను వేశారు గాని, లాండ్ రెవిన్యూ డ్రయివ్‌వల్ల యీ ఎసైన్‌మెంట్ వర్క్ పూర్తిగా కుంటుపడింది. విలేజ్ ఆఫీసర్స్ లాండ్ రెవిన్యూ వసూళ్లలో పడ్డారేగాని, యీ ఎసైన్‌మెంట్ పని జరపలేదు. దాని దృష్ట్యా, యీ ఎసైన్‌మెంట్ స్టాఫ్‌ను మరొక ఆరుమాసాలు పొడిగించటానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఎసైన్‌మెంట్‌కు వేరే సిబ్బంది ఏర్పాటుచేశాము. లాండ్ రెవిన్యూ కలెక్షన్‌కు వేరే సిబ్బంది ఏర్పాటుచేశాము. ఎవరిపని వారు చేశారు. అంతేగాని లాండ్ రెవిన్యూ వసూళ్ల పనివల్ల ఎసైన్‌మెంట్ వర్క్స్ దెబ్బతిన్నదనటం సరైనదికాదు. ప్రభుత్వం ప్రతి పక్షంరోజులకు ప్రోగ్రెసివ్ రిపోర్టు కలెక్టర్స్‌నుండి తెప్పించటం జరుగుతున్నది. ఎక్కడైనా కాస్త పని వెనకబడినట్లు కనుపిస్తే, "యీ వారం సక్రమంగా పని జరగలేదు ; దానికి బాధ్యులెవరో వారిపై చర్య తీసుకోవలసింది" అని పదే పదే కలెక్టర్స్‌కు ఉత్తరువులు జారీ చేయబడినవి.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) :— ప్రస్తుతం ఆయాన్‌గా మార్చటం ఒక్క కలెక్టర్స్‌కేఅధికారం ఉన్నది. ఆ అధికారమును తహశీల్ దార్లకు ఇస్తే చాలా బాగుంటుంది. అనాక్షేపణీయమైన పోరంబోకులను తహశీల్ దార్లే ఆయాన్‌గా మార్చేటట్లు ఆ అధికారం తహశీల్‌దార్లకు దఖలు పరుస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఆలోచిస్తాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఈ పట్టాలిచ్చే కార్యక్రమాన్ని సంవత్సరం పొడుగునా సాగించకుండా యీ స్పెషల్ స్టాఫ్ నే మరికొంతకాలం పొడిగించి, వెంటనే ఆ కార్యక్రమం పూర్తి చేయటానికి చూస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— ఆ స్పెషల్ స్టాఫ్ యొక్క కాలపరిమితి extend చేయటానికి ప్రభుత్వం అంగీకరించటంలేదు. ముందు సక్రమంగా నార్మల్ స్టాఫ్ చేస్తారా, లేదా అన్న అనుమానం ఉన్నప్పుడు- యీ ఆరు నెలలలో, లేదా యీ సంవత్సరంలో ఇంత భూమి assign కావాలని మనం దానికి కొంత target fixup చేస్తే సరిపోతుంది. ఆ విధంగా నార్మల్ స్టాఫ్ చేత ఆ పని కొనసాగింప బడుతుంది.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— నార్మల్ స్టాఫ్ తొందరగా చేయలేదనే ఉద్దేశ్యంతో యీ ఎడిషనల్ స్టాఫ్ ను వేసినారు. ఆ కార్యక్రమం ముగియక మునుపే వారిని తీసివేసి, వారి కాలపరిమితిని పొడిగించే విషయం ఆలోచించేది లేదని చెప్పటం సరైనదా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— స్పెషల్ స్టాఫ్ ను ఏర్పాటు చేసినప్పటికీ, నూటికి నూరుపాళ్లు ఫలితం వస్తుందని మనం అనుకొనటానికి వీలులేదు. ఎన్నో కార్యక్రమాలు వచ్చినప్పుడు- మనం స్పెషల్ స్టాఫును వేస్తున్నాము. పని జరుగుతున్నది. స్పెషల్ స్టాఫ్ ను వేసినందువల్ల చాలా జిల్లాలలో చాలా పని జరిగిపోయింది. అయితే కొన్ని జిల్లాలలో ఇంకా హెచ్చుపని ఉన్నమాట వాస్తవమే. కొన్ని జిల్లాల కలెక్టర్స్ కు వ్రాశాము. "అక్కడ assignable area ఎంత ఉన్నది ? Non-assignable area ఎంత ఉన్నది ?" అనే వివరాలు వేరే ప్రత్యేకంగా లెక్కలు చూపించమని కలెక్టర్స్ కు వ్రాశాము. అనంతపురం జిల్లాలో ఎసైన్ బుల్ ఏరియా-యొక్క రేజ్-ఫిగర్ బాగా కనుపిస్తుంది. కాని అక్కడ అర్జీలు ఎక్కువ పెట్టుకొన్నవారే లేరు. కారణం ఏమిటంటే,- అది uncultivable area. కనుక ఆ distinction చూపెట్టాలని యీమధ్య వారం రోజులక్రితమే కలెక్టర్స్ కు ఉత్తరువులు జారీచేయబడినవి.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు) :— పట్టాలిచ్చే విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న పాలసీ ఏమిటో సెలవిస్తారా ?

శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి :— ఎసైన్ చేయటానికి — ప్రత్యేకంగా జి. ఒ. లు ఇస్యూ చేయటం జరిగింది. అవి అమలు జరుగుతున్నవి. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో అనుభవంలోవచ్చిన చిక్కులన్నీ పరిశీలించి, వేరే జి. ఒ. లు కూడ ఇస్యూ చేయటం జరిగింది. వాటికి సంబంధించిన రూల్సు అనేకసార్లు యీ టేబుల్ మీద పెట్టటం జరిగింది. ఇప్పుడు తిరిగి నూతన శాసనసభ ఏర్పడిందిగనుక, తిరిగి ఆ రూల్సు టేబుల్ మీద పెట్టమంటే అందుకు నాకు అభ్యంతరంలేదు. ఆ రూల్సు లైబ్రరిలో దొరుకుతాయి.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :— ప్రభుత్వం పట్టాలివ్వటానికి చురుకుగా కార్యక్రమం సాగిస్తున్నారని మంత్రిగారు చెబుతున్నారు. అయితే బంజరు భూములను సాగుచేసుకొంటున్న భూమిలేని పేదవారిపై ప్రభుత్వం చాలా హెచ్చు

పెనాల్టీలు విధిస్తున్నారు. వారికి పట్టాలు ఇస్యూ చేయబోతున్నాము కాబట్టి పెనాల్టీలు వేయవద్దని ప్రభుత్వం. క్రింది రెవిన్యూ అథారిటీస్‌కు intractions పంపిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్ర రెడ్డి :— అది ఎటువంటి పరియానో, (ఎసైన్‌మెంట్ పరియానో, నాన్ ఎసైన్‌మెంట్ పరియానో, ప్రోహిబిట్ చేసిన పరియానో) ఏ సందర్భంలో పెనాల్టీ వేస్తున్నారో—తెలుసుకొన్న తరువాతగాని దానినిగురించి ఆలోచించటం జరుగదు.

శ్రీ పి. బాపనయ్య (తిరువూరు) :— ఈ పట్టాలిచ్చే విషయంలో యీ స్పెషల్ ఆఫీసర్స్ అన్నీ తయారుచేసి సిద్ధముచేసినతర్వాతకూడ పట్టాలు ఇవ్వటం లేదు. ఎందుకు ఇవ్వటం లేదని అడిగితే—దీనిపైన ఏదైనా లెవీ వసూలు చేయాలా, లేదా, అన్నది ప్రభుత్వంవారు ఆలోచనచేయటం జరుగుతున్నదని, అందువల్ల పట్టాలు ఇవ్వటంలేదని చెబుతున్నారు. వారిదగ్గరనుండి కొంత డబ్బు వసూలు చేయాలనే విషయం ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఎసైన్‌మెంట్‌కు డబ్బు వసూలు చేయటానికి సంబంధం లేదు. ఎక్కడైనా project affected lands ఉంటే—వెంటనే వాటిని assign చేయటానికి వీలులేదు. ఇంకా అక్కడ ఛానల్స్‌వగైరాల alignment కావలసిఉంటుంది కనుక. అంతేగాక, వేరే పెద్ద పెద్ద బ్లాక్స్ ఎక్కడైతే ఉన్నవో, అవికూడ ఎసైన్ చేయకూడదని ప్రభుత్వం ఇదివరకు ఉత్తరువు జారీచేసింది. అటువంటి పెద్ద పెద్ద బ్లాక్స్ ఉన్నచోట్ల కో-ఆపరేటివ్ ఫార్మింగ్ ఏ విధంగా పెట్టాలన్నది ప్రభుత్వ ఆలోచనలో ఉంది. అంతేగాని వేరే లెవీ వసూలు చేయాలనే ఉద్దేశ్యం యీ అసైన్‌మెంట్ పాలసీలో లేదు. ఎక్కడైతే ప్రాజెక్టు ఎఫెక్టెడ్ లాండ్స్ ఉన్నవో, వాటిలో కొంతభాగం ఆక్షన్ చేస్తే చేయవచ్చును; కొంత భాగం చేయకూడదు— అని కళావెంకటరావుగారు ఉన్నప్పుడు ఒక రూలు ఉన్నది. అది ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ASSIGNMENT OF LANDS TO THE POLITICAL SUFFERERS AT REDDIGUDEM

142—

*370 Q.—*Sri V. Visweswara Rao* (Mylavaram): Will the hon. Minister for Revenue be pleased to state:

(*a*) whether the Government are aware that the lands cultivated by Harijans of Reddigudem in Tiruvur taluk, Krishna district have been assigned to the political sufferers of Reddigudem; and

(*b*) if so, the reasons for assigning the said lands where there are uncultivated lands available?

Sri N. Ramachandra Reddy :— (*a*) No, Sir.

(*b*) Does not arise.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఇవ్వలేదనే భావించవచ్చునా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇవ్వలేదనికాదు. బేదఖలు చేయలేదని.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— వారందరిదగ్గర బి-ఫారాలు ఉన్నవి. పట్టాలు 19 వ తారీఖునఇచ్చి, 20 వ తారీఖు వేసి బి-ఫారాలు ఇచ్చారు. ఇది చాలా అన్యాయమని, ఎంక్వయిరీ చేయమని, విలేజ్ రికార్డ్స్ అన్నీ ఎంక్వయిరీ చేయమని కలెక్టర్ కు పిటీషన్ పెట్టుకొన్నప్పటికీ, విచారించకుండానే రాజకీయ బాధితులకు భూములివ్వటం జరిగింది. దానిని తిరిగి పునరాలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారంగానే జరిగినట్లయితే అన్యాయమే. కాని యిక్కడ నుంచి ప్రత్యేకంగా కలెక్టరుగారికి వ్రాసి పంపించాము. ఈ విషయంలో యిట్లా అన్యాయం జరిగిందని చెపుతున్నారు అని కలెక్టర్ దగ్గరనుంచి జవాబు వచ్చినది. Political sufferers కు assign చేస్తామని అనుకున్న తరువాత encroachment జరిగింది కనుక యిది subsequent encroachment. అంతకుముందు encroachment లేదు అని కలెక్టరునుంచి జవాబు వచ్చినది.

శ్రీ పి. జావయ్య :— భూమిని Political sufferers కు allot చేసిన తరువాతనే హరిజనులు occupy చేశారు. ఆ విషయంలో ప్రభుత్వం వారు ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— కలెక్టర్ రిపోర్టు ఆ విధంగానే వచ్చినదని మనవి చేశాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— నేను prove చేయడానికి సిద్ధంగా ఉన్నాను. వాళ్లు 8-2-62 వ తారీఖున కలెక్టరుగారికి, petition యిచ్చి ఉన్నారు. "మేము ఆ భూమిలో ఉన్నాము. మాకు పట్టా యిప్పించ"మని ఆ పిటిషన్‌ను dispose చేయకుండానే పట్టా యిచ్చారు. అది నేను కలెక్టరుగారి దృష్టికి తీసుకువచ్చాను. కలెక్టరు విచారించకుండానే చేశాడు. కాబట్టి దానిని పునరాలోచించడానికి ప్రభుత్వంవారు ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇక్కడ నుంచి కలెక్టరుకు రెండుసార్లు వ్రాశాను. ఇట్లా పిటిషన్స్ వస్తున్నాయని నా దగ్గరకు file వచ్చినప్పుడు నేను కూడ వ్రాసి పంపించాను. కలెక్టరునుంచి విచారణ చేసినాను అటువంటిది ఏమి జరగలేదు. "It is only subsequent encroachment అని specific "గా వ్రాసి పంపించడం జరిగింది. అటువంటప్పుడు పునరాలోచన చేయాలంటే- అవసరం ఉన్నట్లయితే చేస్తాముగాని, అవసరం ఉన్నదని అనుకోడానికి సందర్భం కన్పించడం లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :— విలేజ్ అడంగల్స్‌లో ఈ భూమినిగురించి ఏమి remarks వ్రాశారో తెప్పించి చూస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— చూడడానికి అభ్యంతరం లేదు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) :— బాధ్యత గలిగిన సభ్యుడు "ఋజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. సక్రమంగా జరగలేదు" అని చెపుతూ ఉంటే కలెక్టర్ వ్రాసినారు కాబట్టి నిలుపుదల చేయడం ఏమిటి? అదే విధంగా

ఉంటుందనే పద్ధతిమీద మంత్రిగారు చెప్పడం బాగుండలేదు. దానిని enquiry చేయిస్తారా అని అడుగుతున్నాను.

Mr. Speaker.— The hon. Member in this House is saying that he is prepared to get it proved that the report of the Collector is not correct. That is what he says.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— Appeal stage ఉన్నది. Appeal పెట్టుకోవచ్చు, records ఆ విధంగా ఉన్నాయని వ్రాశారు. ఎవరైన appeal పెట్టుకున్నట్లయితే మళ్ళా examine చేయిస్తాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అడంగల్స్‌లో ఏ remarks ఉన్నాయో చూస్తే ఎవరిక్రింద ఉన్నది, హరిజనులు ఎప్పుడు ప్రవేశించారు, వీళ్ళకు ఎప్పుడు allot చేయడం జరిగింది. ఈ రెండు విషయాలు మంత్రిగారికి తెలియడానికి అవకాశం ఉన్నది గదా!

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—కలెక్టర్ గారు అడంగల్స్ అన్ని చూచినామని అంటున్నారు. అన్యాయం జరిగినట్లయితే అప్పీల్ ఉండనే ఉంటుంది. అప్పీల్ చేసుకొనే అధికారం ఉన్నది అప్పీల్ చేసుకోవచ్చు.

All these things-all these adangals will thetaken into consideration.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అక్కడ వాళ్లు చాల సంవత్సరాల నుంచి సాగుచేసుకుంటున్నారు. అడంగల్స్‌లో వ్రాసి ఉన్నది. అది కలెక్టరుగారు చూసిచూడకో విచారణ చేశామని Office నుంచి report వచ్చినది. దానిమీద ఒక మెంబరు నేను ఋజువు చేయగలను. నా దగ్గర ఆధారాలు ఉన్నాయి. అడంగల్స reports ఉన్నాయి. అని చెపుతున్నప్పుడు అడంగల్స్‌లో ఏమి వ్రాసి ఉన్నదో తెప్పించడానికి మంత్రిగారికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అభ్యంతరం లేదు, పంపిస్తే చూస్తాము. చూడడానికి ఏమి ఉన్నది? అడంగల్స్‌కూడ చూచినాను అని చెప్పడానికి కలెక్టరుకు అంత అవసరం ఏమి కలిగింది? ఒకసారి కాదు, రెండుసార్లు reminders పంపిన తరువాత అడంగల్స్ చూచినాను నేను satisfy అయ్యాను అని report వస్తున్నది. ప్రత్యేకంగా ఋజువు చేస్తాము అంటే చూపెడతాను నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— కలెక్టరు చూసినట్లు — వ్రాశారు అని మంత్రిగారు చెప్పుతున్నారు. మంత్రిగారు కలెక్టరుగారిని report అడిగారు. కలెక్టరు, Deputy Collectorను report అడిగారు. Deputy Collector తాసిల్దారును అడిగారు. ఎవరైతే పట్టా యిచ్చారో వారినే report అడిగారు. వారు తాముచేసిన చర్యను సమర్థించుకుంటూ report పంపించారు. దానిని కలెక్టరు endorse కూడ చేశాడు. పిటిషన్ పెట్టుకున్న వాళ్లను కలెక్టరు విచారించారా? విచారించి తీర్పు చెప్పారా? విచారించకుండా తీర్పు చెప్పారా? మంత్రిగారు చెప్పగలరా? [illegible]

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— Routine Course జరిగే పద్ధతి వారు చెపుతున్నారు. కలెక్టర్ గారిని అడిగితే కలెక్టరు R.D.O. ను R.D.O. తాసిల్దారును అడుగుతారు అని, "I am personally satisfied" అని కలెక్టరు చెపుతున్నాడు కనుకనే యింతగా చెప్పవలసి వచ్చినది.

The Collector says, "I am personally satisfied". I think that the Collector never called for a report from the subordinate Officer. The Collector said that he was perseonally satisfied and gave a reply. If in spite of all that the Member says that there is some discrepancy, I have no objection to look into the matter.

శ్రీ ఉప్పల మల్సూరు (సూర్యాపేట) :—మొదటి ప్రశ్నకు మంత్రిగారు eviction చేయలేదు అని చెప్పారు. eviction చేయలేదుగాని రాజకీయ ఖైదీలకు ఆ భూమిని పట్టాయిచ్చినది వాస్తవమేనా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— అవును. Assign చేసినమాట వాస్తవమే.

REGROUPING OF VILLAGES FOR APPOINTMENT OF VILLAGE OFFICERS.

143—

*428 Q.—*Sri G. Rama Rao* [Put by Sri V. Visweswara Rao]: Will the hon. Minister for Revenue be pleased to state:

(*a*) whether there is any proposal before the Government for regrouping of the villages in the State for the appointment of Village Officers accordingly; and

(*b*) if so, the number of village munsifs, village karnams, and village servants to be retrenched thereby?

Sri N. Ramachandra Reddy:—(*a*) and (*b*) The matter is still under the examination of the Government and no decision has so far been taken.

శ్రీ వి. విశ్వేశ్వరరావు;—ఉన్నితన్ కమిటీ రిపోర్టులో దీని విషయం ప్రస్తావన ఉన్నది. దీని విషయంలో ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం తీసుకుంటుంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—సాధ్యమైనంత త్వరలో.

శ్రీ ఎస్. వేమయ్య:—Regrouping వల్ల గవర్నమెంటుకు ఏదైనా ఆదాయం వస్తుందా? వచ్చినట్లయితే నిరుద్యోగులయ్యే గ్రామాధికారులను ఏమి చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది?

Sri N. Ramachandra Reddy:—It does not immediately arise because the report of the Unnithan Committee is strictly confidential and no action has been taken by the Government and the report is under examination.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—Permanent గా confidential గా ఉంచేస్తారా? లేక బైట పెడతారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ఒక కమిటీ ఏర్పాటు చేసి report తెప్పించిన తరువాత పర్మనెంట్‌గా confidential గా ఉంటుందా అంటే నాకు తెలియదు.

దానిని scrape చేస్తేనే, తదుపరి అయినా గాని, వాళ్ళు report చూపెట్టవలసి ఉంటుంది. Cancel చేసినప్పటికి సభ్యులు report చూపెట్టవలసివస్తుంది. Permanent గా confidential గా ఉంటుందనే విషయం నాకు తెలియదు. ఆ report చూసి examine చేసిన తరువాత.

The report has been sent to the Board of Revenue and it is under examination of the Board and a decision will be taken afterwards.

Sri Pillalamarri Venkateswarlu:—Mr. Speaker, Sir, the question says: " If so, the number of village munsifs, village karnams and village servants to be retrenched thereby,"

ఉన్నితన్ కమిటీ report అసలు జరిగినట్లయితే ఎంత మంది కరణాలు, మునసబులు, village servants తగ్గించబడుతారు అని specific గా question ఉన్నది. దానికి సమాధానం చెప్పండి.

Sri N. Ramachandra Reddy:—I have no answer to that question. I have already said that the matter is strictly confidential and therefore the question does not arise.

Sri Pillalamarri Venkateswarlu:—It does arise, Sir.

Confidential matters అవునా కాదా అని decide చేసే హక్కు మీకు ఉన్నది. ఈ report వల్ల యింత మంది తగ్గించబడతారు అని చెప్పితే మన రాష్ట్రం అంతా తల్లక్రిందలు అయితే చెప్పకుండా ఉండవచ్చు. దీనిని బట్టి ఎంత మంది తగ్గించబడతారు అని specific question వేశారు. దానికి సమాధానం యిస్తే state అంతా తల్లక్రిందులు కాదు. ఆ విషయాన్ని confidential గా అట్టే పెట్టాల్సిన అవసరం లేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—తగ్గిస్తారని ఊహిస్తున్నారు. అందులో ఎక్కిస్తారని ఉన్నదో, తగ్గిస్తారని ఉన్నదో ఊహించి చెప్పమంటే సాధ్యం కాదు.

శ్రీ టి. పాపారావు (నాగరికటకము):—పరిపాలన సౌకర్యార్థం చేసిన వర్గీకరణ, గ్రామాల area ను బట్టి చేస్తారో, జనాభాను బట్టి చేస్తారో తెలవిస్తారా?

Sri N. Ramachandra Reddy:—These are all matters under consideration and I cannot give any reply as it is strictly a confidential report. No doubt some recommendations have been made and it is a big volume. The Board is considering all these aspects and the Government after reconsidering all these things will take a final decision.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—On a point of order, sir. Strictly confidential అని మీ దృష్టికి తీసుకువచ్చారంటున్నారు. ఈ విషయం strictly confidential గా ఉండడానికి అవకాశం ఉన్నదా లేదా దాని మీద మీరు ruling యివ్వాలని కోరుతున్నాను. ఒక వేళ తగ్గిస్తే తగ్గించాము అని చెప్పండి. హెచ్చిస్తే హెచ్చిస్తాము అని చెప్పండి. ప్రతి విషయం confidential అని వ్రాసి వేసేటట్లయితే మన అసెంబ్లీనే confidential అని వ్రాసి వేసేందుకు అవకాశం ఉన్నది.

Mr. Speaker:—What I understand from the Minister's reply is this. The Government are still examining the report and have not yet taken a decision. After a decision is taken, the Government will be in a position to make a statement. The matter is before the Board of Revenue and the Government is getting the report examined. After the recommendations are made, then the Government will be in a position to say definitely whether they are reducing the staff or increasing the staff. No. doubt, at present the Government is not in a position to make any definite statement regarding retrenchment.

Sri Pillalamarri Venkateswarlu:—The question raises the effects of Unithan Committee. What will happen to the village munsifs, karnams and village servants if the report is implemented The Minister says that it is a strictly confidential document On that I want you, Mr. Speaker, to give a ruling. The point is that how could that be kept a confidential matter.

శ్రీ జి. లచ్చన్న (సోమ్‌పేట) :—మంత్రిగారు Strictly Confidential అన్నారు. అయితే, ప్రస్తుతం ప్రభుత్వ జిరాయితీ ప్రాంతాలలోని పరిస్థితిని గూర్చి నేను చెప్పలేనుగాని, జమీందారీ అబాలిష్ అయిన ప్రాంతాలన్నింటిలోను సెటిల్మెంటు జరిగి, కొత్త సెటిల్మెంటు రికార్డులు జారీ చేయబడ్డాయి. ఆ విధంగా కొత్త సెటిల్మెంటు రికార్డులు జారీ చేయడంలో ఫలానా ఫలానా గ్రామాలు ఒక గ్రూపు అని ఫైనలైజ్ చేసి, డిక్లేర్ చేయడంకూడా జరిగింది. ఆ రికార్డుల ప్రకారం అక్కడ శిస్తు దస్తుల వసూళ్ళుకూడ జరిగిపోతున్నాయి. మరి, యిప్పుడు 'ఇంకా మేము చర్చిస్తున్నామని' ప్రభుత్వం అనడానికి అవకాశ ముందా ?

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :— 'చర్చిస్తున్నాం' అంటే బాగానే వుండేది. చర్చించిన తరువాత జవాబు చెప్పడానికి అవకాశం వుంటుందిగదా అనుకోవచ్చును. 'లేదు' అన్నా బాగానే వుండేది. కాని, Strictly Confidential అనడంలో వస్తున్నది చిక్కు అంతా. ఇందులో Confidential అంటూ ఏమీ లేదు. ఎందుకంటే — రి గ్రూపింగ్ ప్రపోజల్స్ ఇందులో వున్నవి. అవి publish అయ్యాయి కూడ. అందుచేత, ప్రభుత్వం ప్రతిదానికి Strictly Confidential అనకుండా వుండేందుకు సలహా యివ్వవలసిందిగా తమకు నా ప్రార్థన.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఇంకా నిర్ణయమేమీ తీసుకోలేదు.

The Board is examining. Afterwards the Government will consider. The matter is not open to the public immediately. That is why I said the matter is confidential. The decision of the Government will be published.

Mr. Speaker :— The matter is still under examination by the Revenue Board.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— Strictly Confidential అంటే వారు ఒక నిర్ణయానికి వచ్చిన తరువాతకూడ పైకి చెప్పడానికి వీలులేదు అనే అర్థం వస్తుంది. అసలు మేమీ అబ్జెక్షన్ తీసుకురావడానికికూడా కారణం అదే.

Mr. Speaker :—After the Government takes a decision, there is nothing confidential about it.

Sir N. Ramachandra Reddy :—Even the report of the Committee will be placed on the Table of the House. Even if the Government takes a decision, the decisions and the recommendations will be placed on the Table of the House and as a sympathetic measure theGovernment gave an interim relief to the village officers also.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు. ఎస్టేట్సు అబాలిష్ అయిన ప్రాంతాలలో సెటిల్మెంటు జరిపి, కొత్త రికార్డులు యిచ్చారు. అందులో రి గ్రూపింగ్ గూర్చి తెలియజేయడం కూడ జరిగింది. అది ప్రభుత్వంయొక్క ఫైనల్ డెసిషన్ క్రిందకు వస్తుందా, రాదా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— ప్రత్యేక ప్రశ్న వేయాలి.

PROPAGANDA UNITS IN ANIMAL HUSBANDRY DEPARTMENT.

144—

*153 Q.—*Sri P. Rajagopal Naidu* [*Put by Sri G. Latchanna*] :—Will the hon. Minister for Forests, Fisheries and Animal Husbandry be pleased to state :

whether propaganda units were established in the Department of Animal Husbandry ?

The Minister for Forests, Fisheries and Animal Husbandry (Sri M. Pallam Raju) : No, *Sir*.

DEVELOPMENT OF THE SHEEP.

145—

*253 Q.—*Sri P. Gunnayya* (*Kothuru*) :—Will the hon. Minister for Forests, Fisheries and Animal Husbandry be pleased to state :

(*a*) whether any schemes have been prepared or are under consideration by the Government for the purpose of development of the sheep in the State ;

(*b*) if so, the district-wise number of centres established by the Government for raising superior breeds of sheep ;

(*c*) the district-wise number of superior breeds of sheep at present in the whole State ;

(*d*) whether any steps are being taken by the Government for the purchase of superior breeds of sheep during the year ; and

(*e*) if so, the amount of expenditure to be incurred therefor ?

Sri M. Pallam Raju : (*a*) Yes, Sir.

(*b*)	1.	Hyderabad ..	1
	2.	Mahabubnagar ..	3
	3.	Medak ..	3
	4.	Karimnagar ..	5
	5.	Warangal ..	2

	6.	Anantapur	.. 11	
(c)	1.	Hyderabad	.. 311	
	2.	Mahabubnagar	.. 158	
	3.	Medak ..	.. 63	
	4.	Karimnagar	.. 67	
	5.	Warangal	.. 66	
	6.	Anantapur	.. 658	
	7.	Visakhapatnam	.. 103	Sheep sections attached to Government Farms.
	8.	Kurnool	.. 235	
	9.	East Godavari	.. 106	
	10.	West Godavari	.. 70	

(*d*) Yes, Sir.

(*e*) Rs. 10,500.

శ్రీ పి. గున్నయ్య :— అన్ని జిల్లాలలోను యీ గొర్రెల పెంపకం అవసరమే. ఇప్పుడు యిస్తున్న కోటా ప్రకారమే అన్ని సమితులు, బ్లాకుల లోను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఎమ్. పళ్ళంరాజు :—ఈ గొర్రెలలో రెండు తరగతులున్నాయి. ఉన్ని యిచ్చేవి ఒక తరగతి, మాంసం యిచ్చేవి రెండవ తరగతి. మాంసం ఎక్కువగా యిచ్చేవాటిని కొన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్నాం. కర్నూలు, అనంతపూర్ లలో మంచి వున్నినిచ్చే వాటిని ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్నాం. మాంసం యిచ్చే గొర్రెలు ఆ ప్రాంతంలో ఎక్కువగా వున్నవి గనుక మరల ఫారమ్స్ ఏర్పాటు చేసి డబ్బు వృధాగా ఖర్చుపెట్టడం అవసరమా, అనవసరమా అనే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఒక నిర్ధారణకు వచ్చిన తరువాత చెప్పబడుతుంది.

శ్రీ టి. పాపారావు :—ఈ కేంద్రాలలోనేగాక, యితర జిల్లాలలోకూడ కేంద్రాల నేర్పాటుచేసి, వీటిని అక్కడకూడ పెంచి ఎరువును తయారు చేయ డానికి ఉపయోగించే ప్రయత్నంకూడా చేస్తారా ? గొర్రెలేగాక, ఆయా కేంద్రాలలో పాలకు ఉపయోగపడే మేకలనుకూడ పెంచడానికి ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ ఎమ్. పళ్ళంరాజు :— ప్రతి జిల్లాలో వేలకువేలు గొర్రెలు పెంచ బడుతున్నాయి. అయితే యీ రకమైన గొర్రెలు మనం అన్నిచోట్ల పెంచడం అవసరమా, లేదా అనే విషయం ఆలోచించాలి. దీనికి కేంద్ర ప్రభుత్వం మొదట సగం, తరువాత నాలుగవ వంతు సహాయాన్ని యిస్తుంది. కనుక, వీటి వుప యోగాన్ని ఆయా ప్రాంతాలలో పరిశీలించే నిమిత్తం ఒక కమిటీని నియమించ డం జరిగింది. ఆ కమిటీవారు పరిశీలించినతరువాత నిర్ధారణ చేయబడుతుంది.

శ్రీ పి. గున్నయ్య :— ఈ సంవత్సరముకూడా గొర్రెలను కొనడానికి ప్రభుత్వం డబ్బు శాంక్షన్ చేసిందా; అయితే ఎన్ని గొర్రెలు కొంటారు ?

శ్రీ ఎమ్. పళ్ళంరాజు :—పదివేల అయిదువందల రూపాయిలు శాంక్షన్ చేయడం జరిగింది. అవి మాంసాభివృద్ధికొరకు ఏర్పాటు చేశారు. ఎంతవరకు ఆ ప్రాంతపు వాతావరణానికి అవి సరిపోతాయో చూసిన తరువాత, యింకా అభివృద్ధి చేయవలసిన అవసరముంటే చేస్తారు.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్టూర్) :— మన ఫారమ్స్‌లో వున్న గొర్రెలు విదేశాలనుండి తెప్పించబడినవా; అయితే అందుకు ఎంత ఖర్చు చేశాము ?

శ్రీ ఎమ్. పళ్ళంరాజు :— విదేశాలనుండి తెప్పించలేదు. అనంతపూర్, కర్నూలు ప్రాంతాలలో నల్లవూలు యిచ్చే గొర్రెలు వున్నవి. రాజస్థాన్‌లో తెల్లవూలు యిచ్చే గొర్రెలతో వాటిని కలిపి అక్కడి ఫారమ్స్‌లో ప్రయోగాత్మకంగా ఏర్పాటుచేయడం జరిగింది. అవి తెల్లవూలునే యిస్తున్నవి. దానివలన ఆ గొర్రెలకు మంచి ఖరీదు వస్తున్నది; ప్రయోగం బాగుగానే వున్నట్లుగా కనిపిస్తున్నది.

PRIMARY HEALTH CENTRE IN CHITVEL.

146—

*69 Q.—*Sri N. Penchalaiah* (*Kodur*) :—Will the hon. Minister for Planning be pleased to state :

(*a*) whether the Chitvel Panchayat Samithi sent up a resolution to the Government requesting to start a primary health centre in Chitvel, Rajampet taluk, Cuddapah district.

(*b*) the action taken by the Government thereon ;

(*c*) whether the Chitvel Panchayat Samithi requested the Government to approve the proposals to open rural dispensaries at Peddarachapalli, hamlet of Bommavaram and Chakrapa Nayanipeta, hamlet of Pondaluru, Rajampet taluk, Cuddapah district ; and

(*d*) if so, whether the approval was accorded by the Government to open the above dispensaries ?..

[The Minister for Labour and Transport deputised the Minister for Planning and answered the Questions]

The Minister for Labour and Transport (Sri B.V. Gurumurthy) : (*a*) No, Sir.

(*b*) Does not arise.

(*c*) No, Sir.

(*d*) Does not arise.

శ్రీ ఎన్. పెంచలయ్య :— ఎందుకని చేయలేదు ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—అసలు ప్రభుత్వం వద్దకు ఆ ప్రపోజల్ యింత వరకు రాలేదు. అక్కడ ఒక తీర్మానం చేయబడినట్లుగా రిపోర్టు వచ్చింది. పదివేల రూపాయల నగదు, రెండెకరాల భూమిని సేకరించిన తరువాత ఆ ప్రపోజల్ ప్రభుత్వానికి పంపుతామని వ్రాసివారు. అది వచ్చిన తరువాత ప్రభుత్వం ఆలోచిస్తుంది.

Sri K. Mara Reddy :— Has Nobody come forward for contribution ?

శ్రీ బి. వి. గురుమూర్తి :— ఒకరు రెండెకరాల భూమినిస్తామని ముందుకు వచ్చినారు. నగదుకూడ నాలుగువేల అయిదువందల రూపాయల వరకు వసూలైనది. మిగతా మొత్తంకూడ వసూలైన తరువాత వారు ప్రపోజల్ పంపుతామన్నారు. ఇంతవరకు అటువంటి ప్రపోజల్ ప్రభుత్వం ముందుకు రాలేదు.

శ్రీ ఎస్. సింగయ్య (అమ్మనబ్రోలు):—స్థాపించబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అన్నీ వైద్యులు కలిగి, ప్రజలకు సక్రమంగా వైద్య సౌకర్యాలు కలిగిస్తున్నాయా?

శ్రీ బి. వి. గురుమూర్తి :— వైద్యానికి దీనికి ఏమీ సంబంధం లేదు. ఆరోగ్యశాఖ మంత్రిగారికి ప్రత్యేక ప్రశ్న వేస్తే జవాబు చెబుతారు.

Sri K. Mara Reddy:— Where do they want to locate the Primary Health Centre.

శ్రీ బి. వి. గురుమూర్తి :—మాకు వచ్చిన రిపోర్టు ప్రకారం చిట్వేలులో పెట్టాలని....Block at Chitvel has passed a resolution to that effect on 26—9—1961.

శ్రీ ఎస్. వేమయ్య :— Health Centres స్థాపించేటప్పుడు contribution గాని, భూమి వగైరాలుగాని యిస్తేనే స్థాపిస్తాము అంటున్నారు. అన్నిచోట్ల contribution యివ్వడానికి వీలుండదు. జనాభా ఎక్కువవుండి, వెనుకబడిన ప్రదేశాలలో ప్రభుత్వం insist చేయకుండా ముందుకు వచ్చి open చేయడం ప్రారంభిస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి :— సాధ్యంకాదు.

శ్రీ జి. సి. వెంకన్న :— పంచాయతీ సమితులలో రెండవ హెల్తు సెంటరుకు ప్రజలే building కట్టించి ఉచితంగా యిస్తే నడపడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ బి. వి. గురుమూర్తి :—ఇప్పుడు వుండే పరిస్థితులలో అట్లా start చేయడానికి లేదు.

CESS DUE TO NANDIGAMA PANCHAYAT.

147—

*447 Q.—*Sri V. Visweswara Rao* :—Will the hon. Minister for Planning be pleased to state:

(*a*) whe ther cess due to Nandigama Panchayat, Vijayawada taluk, was adjusted by the Accountant-General; and

(*b*) if not, the reasons therefor ?

Sri B.V. Gurumurthy: (*a*) Advance payments have been made up-to-date. Adjustments have also been made upto Fasli 1368. For Faslis 1369 and 1370 action is being taken by the Collector for final adjustment.

(*b*) Delay in adjustment is due to non-receipt of particulars by the Collector from the Tahsildar.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— నందిగామ పంచాయతీ ఏర్పడి సుమారు 5 సంవత్సరాలయింది. ఈ ప్రశ్న వేసినతరువాతనే adjustment వచ్చింది. ఇంత ఆలస్యం కావడానికి కారణం ఏమిటి? ప్రభుత్వం వారు వెంటవెంటనే చేయించాలని కలెక్టరులకు instructions యిస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి :— ఈ మధ్య ఒక క్రొత్త procedure evolve చేశారు. Connected file మంత్రులకు circulation లో వెళ్ళింది. అది పూర్తి అయిన తరువాత తొందరగా చేయడానికి వీలుంటుంది.

‡ Question No. 148 (*924)

PROJECT ON THANDAVA RIVER IN VISAKHAPATNAM DISTRICT.

149—

*66 Q.—*Sri K. Govinda Rao* (*Anakapally*) :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(*a*) why the construction work of the project on Thandava river in Visakhapatnam district, has been stopped; and

(*b*) when the Government propose to re-start the same?

The Minister for Irrigation and Power (Sri A.C. Subba Reddy):—(*a*) The Government of India have issued instructions not to proceed with the execution of the Thandava Reservoir scheme until it has been finally approved by the Planning Commission for implementation.

(*b*) In view of the above fact, the Scheme may not be resumed until the approval of Planning Commission is received.

శ్రీ కె. గోవిందరావు:—ఈ project construction ప్రారంభమై, 9 లక్షల వరకు ఖర్చు చేసిన తరువాత Planning Commission వారు objection పెట్టారంటున్నారు. దానికి కారణాలు ఏమిటి? ప్రభుత్వంవారు ముందుగనే approval ఎందుకు తీసుకోలేదు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— Approval వస్తుందని ఒక డివిజను వేసి పని ప్రారంభించారు. తరువాత C. W. P. C. వారు స్కీము తయారు చేయలేదు, వెంటనే తయారుచేసి పంపించవలసిందని వ్రాశారు. అది రాగానే చేస్తారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అసలు మొట్టమొదటి plan ఏమిటి? తరువాత objection ఏమిటి? ఆ objection డిజైనుకు సంబంధించినదా; expenditure కి సంబంధించినదా? మొట్టమొదట approval వున్నమీదటనే పని ప్రారంభించారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—Scrutiny లో వున్నది. Medium Schemes అన్నీ 3rd Five Year Planలో వస్తాయి. Scrutiny ఐనతరువాత sanction ఇస్తూంటారు. 3rd Plan లో Preliminary enquiris మీదనే చేరుస్తూంటారు. అట్లా చేర్చినమీదట ప్రారంభించడం జరిగింది. తరువాత ప్లానింగ్ కమిషను scrutiny and green signal యివ్వవలసి వుంటుంది ఇచ్చేవరకు నిలుపవలసిందన్నారు.

‡ Not put and not answered in the House. Hence the Question and Answer are included in the procudingi at the end of the Question Hour.

శ్రీ టి. విశ్వనాథం:—Scrutiny డిజైనుల గురించా లేక finance కు సంబంధించా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—Designs లోనే.

శ్రీ ఎం. పిచ్చెయ్య:—సిమెంటు, రాయితో కట్టాలని మొదట రూపొందించబడ్డది. దానిని కె. ఎల్. రావుగారి సలహాపై మార్చి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు వదంతి వున్నది. అది ఎంతవరకు నిజం?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—ఆ information లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—అసలు estimated amount ఎంత? ఎంత ఖర్చు అయిన తరువాత ఆపడం జరిగింది?

Sri A. C. Subba Reddy:—I want a separate question, Sir.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—ఇది medium size scheme కదా! ఇక్కడ మనకు ఇంజనీర్లున్నారు. దీని designs వారు scrutinize చేయవలసిన అవసరం ఏమి వచ్చింది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—Medium schemes, major scheme Central Water and Power Commission scrutiny చేస్తుంది. Planning Commission కూడ ఒప్పుకోవాలి.

శ్రీ జి. లచ్చన్న:—Design విషయంలో objection వచ్చిందంటున్నారు. అర్థికంగా objection లేదని అర్థమవుతోంది. వారు చెప్పిన design ప్రకారం సవరించుకుంటే యీ సంవత్సరం ప్రాజెక్టు ప్రారంభించడానికి అవకాశం ఉంటుందికదా!

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—సవరించాలని వారు చెప్పలేదు. తనిఖీలో వుంది. చెప్పితే తప్పకుండా చేస్తాము; మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— తనిఖీలో వుంటేనే ఎందుకు ఆపు చేశారు? ప్రారంభించారు బాగానే వుంది. కట్టేయకుండా ఎందుకు ఆపారు? ఆపుమని వారు ఉత్తరువు పంపించారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—Yes, పంపించారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—దీనికి ప్రత్యేకంగా ఎందుకు పంపించారు. దీనికి ఆగతి ఎందుకు పట్టింది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—వారినే అడగండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మంత్రిగారు పోయి కనుక్కొని చెప్పాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Technical sanction, administrative sanction, money sanction అని మూడున్నాయి. ఇందులో ఏదిలేక పోయినా పని ఆపివేయడమేనా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—ఔను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఒక submission sir. మంత్రిగారు చలోక్తిగా కాబోలు "వారిని కనుక్కోండి" అన్నారు. ఈ సభలో మంత్రిగారిని ప్రశ్న వేస్తే ఆ మాదిరిగా సమాధానం చెప్పడం మంచిది కాదు. కాబట్టి మీరు అలా చేయవద్దని వారికి సలహా యివ్వాలని ప్రార్థిస్తున్నాను.

Mr. Speaker :—I am sure they would not repeat it in future.

LIFT IRRIGATION OF KOMMAMURU CANAL.

150—

*272 Q.—*Sri J.L.N. Chowdary* (*Chirala*) :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(*a*) whether the lift irrigation of Kommamuru canal in Bapatla taluk, Guntur district from Narasayapalem to Swarna villages are temporarily permitted;

(*b*) if so, whether they are to be renewed every year; and

(*c*) the reasons for not making them permanent?

Sri A.C. Subba Reddy: (*a*) Yes, Sir.

(*b*) After the expiry of the existing sanctions they will be renewed

(*c*) As the ayacut under some of these pumping instalations will be benefitted by the Nagarjunasagar Project Right canal and as the Government have taken up localisation under Kommamuru canal, the question of sanctioning continuance of all the pumping schemes on long term basis cannot be considered now. However, the question of their continuance has to be considered with reference to the further availability of water in Kommamuru canal after the requirements of the regular ayacut will be met.

జె. లక్ష్మీనారాయణ చౌదరి :—ప్రతి సంవత్సరం renew చేయడంకంటె ప్రభుత్వం ఏనాటికైనా ఆపివేయవచ్చుననే కొన్ని షరతులకు లోబడి పర్మనెంట్‌గా ఎందుకు చేయకూడదో సెలవిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఆ కాలువలోని నీళ్ళనుబట్టి పర్మనెంట్‌గా ఇవ్వడానికి లేదు, ప్రతి సంవత్సరం ఇస్తూపోతున్నారు. నీళ్ళున్న ప్రతి సంవత్సరం ఇస్తున్నారు.

శ్రీ జె. లక్ష్మీనారాయణ చౌదరి :—అలాంటి షరతులకు లోబడే పర్మనెంట్‌గా ఎందుకు చేయకూడదు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—నీళ్ళు ఉంటే ఇస్తారు, లేకపోతే లేదు, షరతు అంతే [illegible]

శ్రీ వి. శ్రీకృష్ణ :—నీరు లేదని చెబుతున్నారు, కృష్ణా బ్యారేజి వచ్చిన తరువాత ఒక లక్ష ఎకరాలకు surplus water ఉంటుంది. కాబట్టి నీళ్ళు లేవని చెప్పడం సబబు కాదు. ఆ షరతుమీద నాగార్జునసాగర్ వచ్చి నీరు సప్లై అయే వరకైనా పర్మనెంట్ బేసిస్ మీద ఇచ్చే వీలున్నదా? నీరున్నది లేదన్నది సరియైన కారణం కాదు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—సబబు అవునో, కాదో-ఇంజనీర్లు నీరున్నప్పుడు ప్రతి సంవత్సరం ఇద్దామని చెప్పారు. అందువల్ల ఇస్తున్నాము. సబబు అవునో కాదో నాకు తెలియదు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ చౌదరి :—ఈ lift irrigation యిస్తున్న ప్రాంతాలకు నందికొండ right canal క్రింద eliminate చేయబడ్డదని తమకు తెలుసా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—తెలియదు, Right canal క్రింద ఉందని తెలుసు.

RAISING OF SHUTTERS OF GODAVARI RIVER AT DOWLESWARAM ANICUT.

151—

*361 Q.—*Sri V. Visweswara Rao* :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(*a*) whether the Government propose to take steps to complete the raising of shutters of Godavari river at Dowleswaram Anicut; and

(*b*) if so, when it will be completed?

Sri A. C. Subba Reddy :—(*a*) The Government have formulated a scheme for raising the shutters of the Godavari Anicut at Dowleshwaram and referred it to the Central Water and Power Commission for technical advice. Their advice has been received and is being examined by the Chief Engineer (Irrigation). After his report is received, necessary further action will be taken in the matter.

(*b*) Does not arise in view of the reply given to part (*a*) of the question.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అక్కడ అవసరమని చాలా కాలంగా రైతాంగం ఆందోళన చేస్తున్నారు, ఎప్పటిలోపల చీఫ్ ఇంజనీరు రిపోర్టు రావాలని నిర్దేశించారు, ఎంతకాలంలో ప్రారంభిస్తారు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—అసలు రాదేమో అని భయం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—రాదనడానికి కారణాలు ఏమిటి?

Sri A. C. Subbareddy:—The Central Water and Power Commission have expressed some doubts about the capacity of the existing ayacut itself. దీనికంటె ఎక్కువ చేస్తే అసలు పోతుందేమో!

(*a*) whether there are any proposals with the Government to fix the pay scales of the Process Service Staff; and

(*b*) if not, why?

The Minister for Law and Information (Sri P. V. Narasimha Rao) :—(*a*) The Scales of pay of the process Service Staff in the Andhra area have recently been revised along with the scales of pay of other Government servants. The question of provincialising the services of the process Service Staff in the Telangana area, so as to enable them to get the same scales of pay, which their counterparts in the Andhra area are getting, is under consideration of the Government.

(*b*) In view of the above answer to clause (*a*) this does not arise

శ్రీ ఎస్. వేమయ్య:-రివైజ్డ్ స్కేల్సు ఏ విధంగా ఉన్నాయి?

శ్రీ పి. వి. నరసింహారావు:-ఈ మధ్యరివైజ్ అయిన స్కేల్సు ప్రకారం ఆంధ్ర ఏరియాలో చేవిఫ్స్, అమీనులు రూ 70-100లు, ప్రాసెస్ సర్వర్లు రు 50-1-59-2-65; తెలంగాణా ఏరియాలో వీరు ఇంతవరకు గవర్నమెంటు సర్వెంట్సుగా పరిగణింపబడ లేదు. work-charged establishment క్రింద పని చేస్తున్నట్లే పరిగణింపబడుతున్నారు. వారి స్కేల్సు-బేలిఫ్స్ వగైరాలకు రు 21 నుంచి రు 26ల వరకు (ఏవో అణాలు తేడాఉంది.) ప్రోసెస్ సర్వర్లు రు 12-17ల వరకు ఉంటోంది. ఆంధ్ర స్కేల్సు తెలంగాణాలో కూడా ఇవ్వాలనే ఆలోచనలో ఉంది. ఆ ప్రప్రోజల్సు examine అవుతున్నాయి.

శ్రీ ఎస్. వేమయ్య:— త్వరలో సమన్వయంచేయడానికి యోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:- త్వరలోనే అవుతుంది. ఆ ప్రపోజల్సు హైకోర్టునుంచి వచ్చాయి. 123 వేలు ఖర్చు అవుతుందని అంచనా వేసారు. ఫైనాన్సు డిపార్టుమెంటువారి consultation తో పరిశీలనలో ఉంది.

CONTOUR BUNDING IN AGRICULTURAL LAND.

154—

*161 Q.—*Sri P. Rajagopal Naidu* [Put by Sri G. Latchanna]: Will the hon. Minister for Agriculture be pleased to state:

(*a*) the names of taluks to be taken up afresh in the State for contour bunding in agricultural land during 1962-63; and

(*b*) the acreage to be covered by the scheme during that period?

The Minister for Agriculutre (Sri A. Balarami Reddy) :—(*a*) Gummalaxmipuram in Srikakulam District and Chintapalli in Visakhapatnam District.

(*b*) 45,000 Acres.

QUOTA OF AMMONIUM SULPHATE TO THE STATE.

155—

*365 Q.—*Sri V. Visweswara Rao*:—Will the hon. Minister for Agriculture be pleased to state:

(*a*) how many tons of Ammonium Sulphate quota was allotted to the State during 1961-62 and 1962-63;

(*b*) whether the allotted quota has been received by the State

(*c*) if not, why; and

(*d*) the action proposed to be taken thereon?

Sri A. Balarami Reddy:—(*a*) 81,000 tons of Ammonium Sulphate during 1961-62 and 52,800 tons during 1962-63 (so far) were allotted to this State.

(*b*) Out of the allotted quantity of 81,000 tons for 1961-62 75,368 tons were actually received in the State. Receipt of the allotments made for 1962-63, is expected shortly.

(*c*) Only a balance of 5,632 tons of Ammonium Sulphate out of the allotted quota for 1961-62 has not yet been received. The delay might probably be due to lack of adequate wagon space.

(*d*) All the consignors to whom despatch instructions were issued are being contacted regularly with a view to obtain stocks with the least possible delay.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— మంత్రిగారు చెప్పిన సమాధానంబట్టి 1962-63 లో ఏమిరానట్లే ఉంది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:— ఇంతవరకు ఏమి రాలేదు, కాని మనకు ఇంతకు ముందు సంవత్సరానికే రావలసిన స్టాక్సు ఉన్నాయి. అవి కూడా తొందరగా తెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- సీజన్ ప్రారంభం అవుతోంది. అన్నిరకాల పైరులకు అమోనియం సల్ఫేటు అవసరమని తెలిసినదే. క్రితం సంవత్సరం కోటా ఇంకా రావలసి ఉన్నదంటే దానిని అనేకరూపాలలో వినియోగించుకోవలసి ఉంటుంది. రైతులకు ఎక్కువ అమోనియంసల్ఫేటు ఇప్పించడానికి ఏ చర్యలు తీసుకున్నారో సెలవిస్తారా?

శ్రీ ఎ. బలరామి రెడ్డి:- మనకు 1961-62లో అలాట్ చేసిన దానిలోనే అయిదారు వేల టన్నులు రావాలి. వేగన్లులేక పోవడంవల్ల రాలేదు. తరువాత ఈ సంవత్సరం స్టాక్ వస్తుంది. తొందగా తెప్పించడానికి ప్రయత్నంచేస్తున్నాము. **Consignments** తొందరగా **despatch** చేయాలనే అడుగుతున్నాము.

శ్రీ ఎస్. వేమయ్య:—మనకు అలాట్ చేసినకోటా మనం తీసుకురాలేదు. దానిని రాబోయే కోటాలో కలిపి ఇస్తారా? మన **requirements** కు చాలినంత కోటా మనకు **fix** కావడంలేదు. దానిని **enhance** చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—అలాట్ చేసిన కోటా ఏ సంవత్సరంలోను రావడంలేదు. 1961-62 లోను అట్లాగే జరిపింది. 1960-61 కి సంబంధించిన 20 వేల టన్నులు 1961-62 లో వచ్చింది, 1962-63 లో 1961-62 కు సంబంధించిన స్టాకు వస్తుంది. ఏమైనా మన రాష్ట్రానికి ఎక్కువ అమోనియం సల్ఫేటు

అడుగుతున్నాము. మన అవసరాలకు ప్రపోర్షనేట్‌గా ఇవ్వడంలేదని దానిని హెచ్చు చేయాలని మంత్రిగారిని పర్సనల్‌గా కలుసుకుని మన requirements విపులంగా చెప్పడం జరిగింది. దానిని sympathetic గా consider చేస్తామని చెప్పారు. అందులో ఏమీ సందేహంలేదు. ఎక్కువగా వస్తుందనే ఆశిస్తున్నాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—వేగన్ల కొరతవల్ల పంపడం లేదని తెలియ చేసారు. మనరాష్ట్ర అవసరాలకు ఇది చాలా ముఖ్యమైనది. ఇందుకు వేగన్ల కొరత వుంటూ ప్రవేట్ ఇన్‌డివిడ్యుయల్సుకు కొరత లేకుండా ఎట్లా ఉంటున్నది ఈ విషయం రైల్వేబోర్డు దృష్టికి తీసుకురాబడిందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—రైల్వేబోర్డు వారికి ఉండే difficulties గురించి నేనేమీ చెప్పలేను. నావల్ల delay లేదు. వేగన్లు కావాలని కోరుతున్నాము. మన లోపం ఏమీలేదు.

WORKERS IN THUMMAPALA SUGAR FACTORY IN VISAKHAPATNAM DISTRICT.

156—

*63 Q.—*Sri K. Govinda Rao* :—Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(*a*) whether the Industrial Tribunal, Hyderabad passed an Award directing the reinstatement of 152 old workers in the Thummapala Sugar Factory in Visakhapatnam district in the year 1961;

(*b*) if so, whether the Award was implemented; and

(*c*) if not, whether any action has been taken against the management so far?

Sri B.V. Gurumurthy :—(*a*) Yes, Sir.

(*b*) The matter is before the High Court and is therefore sub-judice.

(*c*) Does not arise,

శ్రీ కె. గోవిందరావు:—హైకోర్టులో ఉంది కాబట్టి subjudice అన్నారు. ఇపుడున్న అవార్డును అమలు జరపడం విషయంలో హైకోర్టు ప్రభుత్వానికి స్టే ఆర్డరు ఇచ్చిందా ?

శ్రీ బి. వి. గురుమూర్తి:—ఇచ్చింది.

శ్రీ కె. గోవిందరావు:—ఎప్పుడు ?

శ్రీ బి. వి. గురుమూర్తి:— ఆఫీసు నుంచి వచ్చిన నోటు ప్రకారం The said petition is pending on the file of the High Court and no further action in the matter can be taken till the writ petition is disposed of.

మిస్టర్ స్పీకర్:—హైకోర్టు నుంచి స్టే ఆర్డరు వచ్చిందని అన్నారు. ఏ తేదీన వచ్చింది ? స్టే ఆర్డరు వచ్చినట్లు ఇన్‌ఫర్మేషన్ ఉందా ?

శ్రీ కె. గోవింద రావు:—మంత్రిగారు చెప్పినది సరియైనది కాదు. వర్కర్సు యూనియన్ కూడా ఇందులో ఒక పార్టీ కాబట్టి మాకు తెలుసు. స్టే ఆర్డరు పిటిషన్ పెట్టారు. కాని స్టే ఆర్డరు ఇవ్వలేదు. ఆ అవార్డు అమలు చేయడానికి ప్రభుత్వానికి ఆటంకం ఏమి ?

Mr. Speaker:—If the stay order has not been issued by the High Court, will the Government see that the award is implemented?

Sri B. V. Gurumurty:—The information that I have received from the Department is like this. The Special Officer, Evaluation and Implementation, has intervened in the matter and after considering the various points of view advised the management to take 22 perennial workers and 56 seasonal workers, pending consideration of the remaining cases. The management have reinstated 19 perennial workers and 45 seasonal workers. In the meantime the workers' union have filed writ petitions in the High Court and obtained stay orders.

Mr. Speaker:—Please get it examined.

శ్రీ కె. గోవిందరావు:—స్టే ఆర్డరు ఇవ్వలేదు. ఆ విషయం మరొకసారి విచారణచేసి స్టే ఆర్డరు లేనప్పుడు అవార్డును అమలు జరపాలనే విషయం దయచేసి ప్రభుత్వం గుర్తించాలని కోరుతున్నాను. మూడు సంవత్సరాలనుంచి కార్మికులు బాధపడుతూంటే wages లేకుండా, అవార్డును అమలు చేయకపోతే management పై ప్రభుత్వం చర్య తీసుకొనకపోతే Industrial Disputes Act క్రింద ఉన్న machinery పై confidence సడలిపోతుందని గుర్తించి చర్య తీసుకుంటారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి:—రెండు యూనియన్లు తగాదాపడి హైకోర్టుకు పోయారు. ప్రభుత్వం తరఫున ఆఫీసరు పోయి అమలుచేయాలనే చూచాడు, మరొక rival union హైకోర్టుకు పోయి స్టే ఆర్డరు తెచ్చుకున్నారు.

VACANCIES IN THE PRIVATE FACTORIES IN TWIN CITIES.

157—

*612 Q.—*Sri P. Rajagopal Naidu* [Put by Sri G. Latchanna]: Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(*a*) whether private factories in twin cities are compulsorily notifying the vacancies to the Regional Employment Exchange, Hyderabad; and

(*b*) if so, the number of vacancies notified by them during 1961-62?

Sri B.V. Gurumurthy:—(*a*) Yes, Sir.

(*b*) 514.

MONTHLY RETURNS REGARDING PLACEMENTS TO THE EMPLOYMENT EXCHANGE.

158—

*613 Q.—*Sri P. Rajagopal Naidu* [Put by Sri G. Latchanna]: Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(*a*) whether the Heads of Departments are sending monthly returns regarding placements to the Employment Exchange, Hyderabad ; and

(*b*) if not, the reasons therefor ?

Sri B.V. Gurumurthy :—The Heads of departments are not required to render monthly returns regarding placements to the Regional Employment Exchange, Hyderabad. The position is that the Regional Employment Exchange, Hyderabad submits candidates against notified vacancies to the Heads of Departments etc., and the appointing authorities intimate the results of their selection to the Exchange including the placements effected.

శ్రీ జి. లచ్చన్న:—ఇటువంటి returns వారిని పంపాలని కోరడంలేదు అంటున్నారు. అట్లా కోరడంవల్ల ఎక్కువ ఉపయోగం ఉంటుందని ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ బి. వి. గురుమూర్తి:—అసలు ప్రొసీజర్ ప్రకారం placements notify చేయడానికేకాని తరువాత ప్రైవేటు సెక్టరులోనైనా పబ్లిక్ సెక్టరులోనైనా తరువాత నిర్బంధాలు ఏమీలేవు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—ప్రతి పర్యాయం Heads of Departments, సెక్రటేరియటులలో Employment Exchanges పంపిన పేర్లే తీసుకుంటున్నారని చెప్పగలుగుతారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి:—తప్పకుండా తీసుకోవాలనే నిర్బంధంలేదు. నోటిఫై చేసేవరకేకాని తప్పకుండా తీసుకోవాలనిలేదు, పబ్లిక్ సర్వీసు కమిషన్‌కు సంబంధించి ఉంటే వారిని అడుగరు, సర్వీస్ కమిషన్ purview లో లేనంత వరకే Exchanges కు తెలియచేస్తారు.

శ్రీ జి. లచ్చన్న:—నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ఎన్ని నోటిఫికేషన్లు వచ్చాయి, ఎంతమందిని పంపించారు, ఎంతమందిని తీసుకుంటున్నారనే విషయమై ప్రతి నెల returns తెప్పించుకుంటే బాగుంటుందేమో, Exchanges సక్రమంగా పని చేయడానికి అవకాశం ఉంటుందేమో ఆలోచిస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి:—వారు చేసిన సూచన పరిశీలిస్తాము.

RURAL UNEMPLOYMENT.

159—

*615 Q.—*Sri P. Rajagopal Naidu* [Put by Sri G. Latchanna] :— Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(*a*) whether any information regarding rural unemployment is being collected by the Employment Exchanges ; and

(*b*) if not, whether there is any proposal with the Government to collect the same ?

Sri B.V. Gurumurthy :—(*a*) and (*b*) No regular survey has yet been undertaken to collect information regarding rural unemployment by the Employment Exchanges in this State.

(*b*) Employment Information and Assistance Bureau have been set up and these bureaus are expected to undertake collection of Employment statistics of the rural areas of the respective blocks where they were set up.

శ్రీ పి. బాపనయ్య:—అధ్యక్షా, గ్రామాలలోని నిరుద్యోగులయినవారు Employment Exchanges లో వారి పేర్లు register చేసుకొన్నపుడు ప్రతి మూడు మాసాలకు ఒకసారి renew చేయవలసి వుంటుంది. చాల దూరములో వున్న గ్రామాలవారు ప్రతి 3 మాసాలకు వచ్చి renew చేయాలంటే చాల కష్టము. కాబట్టి ఆ time ను పొడిగించడానికి ఆలోచిస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి:—అది అన్ని exchanges కు వర్తిస్తుంది కనుక పాలక విషయము వెంటనే ఆవిధముగా చేస్తారని చెప్పడానికి సిద్ధముగా లేను.

శ్రీ జి. లచ్చన్న:—Employment Exchanges లో register అయిన దాని ప్రకారం అటు గ్రామీణ ప్రాంతాలలోగాని, ఇటు పట్టణ ప్రాంతాలలో గాని unemployment ఎంత వున్నదీ ప్రభుత్వము చెప్పగలుగుతుందా?

శ్రీ బి. వి. గురుమూర్తి:—అది చాల పెద్ద ప్రశ్న. మొత్తం statistics సేకరించిన తరువాత చెప్పడానికి వీలు వుంటుంది. ప్రత్యేక ప్రశ్నవేస్తే చెప్పగలుతాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, Employment Exchanges లో ఎవరయిన పేరు register చేసుకొంటే 3 నెలలకొకసారి renew చేసుకోవాలని అన్నారు. గ్రామసీమలలోనివారు ఉత్తరము వ్రాస్తే extend చేస్తాము అని అంటే కొంత ఖరీదు తగ్గుతుంది. ఇది policy question కాదు policy implementation question కాబట్టి దానిని implement చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ బి. వి. గురుమూర్తి:—3 నెలల గడవుకంటె ఎక్కువ చేయాలని అన్నారు. ఉత్తరము వ్రాస్తే time ను extend చేయాలని అన్నారు అది వరిశీలన చేస్తాము.

Labour Welfare Centres.

160—

*622 Q.—*Sri P. Rajagopal Naidu* [Put by Sri G. Latchanna] :— Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(*a*) the number of labour welfare centres opened during Second Five-Year Plan period ;

(*b*) whether the Government propose to start a Labour Welfare Centre in Chittoor district, during 1962-63 ; and

(*c*) if so, where ?

Sri B.V. Gurumurthy : (*a*) Ten, Sir.

(*b*) No, Sir.

(*c*) Does not arise.

EXECUTIVE OFFICER TO THE PANCHAYAT BOARD, CHITTIVALASA

148—

*924 Q.—*Sri B. Sriramamurthy* :—Will the hon. Minister for Planning be pleased to state:

(*a*) whether it is fact that the Panchayat Board, Chittivalasa, passed a resolution during September 1961 requesting the Government to appoint an executive Officer in respect of the said panchayat; and

(*b*) if so, the action taken thereon?

A:—(*a*) Yes, Sir.

(*b*) Orders have been issued in G.O. Ms. No. 624, Planning and Local Administration (Panchayats IV) Department, dated 7th May 1962 notifying Chittivalsa Panchayat, Bheemunipatnam Taluk, Visakhapatnam district for the appointment of a whole time Executive Officer.

MESSAGES FROM THE COUNCIL.

The Andhra Pradesh (Andhra Area) District Municipalities (Amendment) Bill, 1962.

The Andhra Pradesh Transferred Territories (Repeal and Extension of Laws) Bill, 1962.

The Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1962.

Mr. Speaker :—I have received three messages from the Chairman of the Andhra Pradesh Legislative Council.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh (Andhra Area) District Municipalities (Amendment) Bill 1962 (L.A. Bill II of 1962) as passed and agreed to by the Legislative Council on 25th June 1962 without any amendment and signed by me".

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith a copy of the Andhra Pradesh Transferred Territories (Repeal and Extension of Laws) Bill, 1962 (L.A. Bill No. 9 of 1962) which was passed by the Legislative Assembly at its sitting held on 19th June,

1962, and transmitted to the Legislative Council for its recommendations, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the said Bill".

"In accordance with rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh (Andhra Area) Estates (Abolition and Conversion into Ryotwari) Amendment Bill, 1962 (L.A. Bill No. 19 of 1962) as passed and agreed to by the Legislative Council on 25th June, 1962 without any amendment and signed by me".

PRIVILEGE MOTION.

re: publication of the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962 before presentation of the Budget.

Mr. Speaker: Sr Vavilala Gopalakrishnayya has raised a privilege issue on the ground that the publication of the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill before the presentation of the Budget amounts to a breach of privilege. I would like to hear Mr. Gopalakrishnayya.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి).—అధ్యక్షా, బడ్జెటులో taxation proposals వుంటాయి కాబట్టి బడ్జెటు ఎప్పుడూ ముందుగా బయటకు రాకూడదని అసలు ఉద్దేశము. క్రిందటిసారి budget publication విషయము వచ్చినపుడు ముందు తీసుకురావడానికి వీలు లేదని అన్నారు. బడ్జెటులో taxation proposal ఏమీ లేదు కనుక ముందుగా బయటకు వచ్చినా ప్రమాదము లేదనే అభిప్రాయముతో press కు ఇచ్చినాము అని ఆర్థికమంత్రిగారు చెప్పారు. అది కాదని చెప్పినపుడు క్రిందటిసారి స్పీకరుగారు ఒక ruling ఇచ్చారు. అసలు రెండు రకాల బడ్జెటులున్నవి. లోక్‌సభలో రెండు రకాల బడ్జెట్సు ఇస్తున్నారు. కాని మనకు ఇక్కడ ఒక్కటే బడ్జెటు ఇస్తున్నారు. Part 'A' అని Part 'B' అని రెండు రకాలు. Part 'A' లో general survey, ఇతర proposals వుంటాయి. Part 'B' లో taxation proposals వుంటాయి. ఇతర రాష్ట్రాలలో అట్లా కాదు. Part 'B' proposals మన దానిలో లేవు కనుక మన బడ్జెటు

Agricultural Income Tax పెడితే బాగుంటుందని చెప్పారు. ఇదివరకు హైదరాబాదు రాష్ట్రంలో Agricultural Income Tax విధించుకుని చాలబాధ పడ్డాం. సిబ్బందిని పెంచుకోవడమేగాని ప్రభుత్వానికి వచ్చింది సున్న. ఏదో నామ మాత్రంగా కొద్దిగా వచ్చింది. రైతులను కూలీలకు ఏ రోజు ఎంత డబ్బు యిచ్చారో లెక్కలు వ్రాయండని బాధపెడితే లాభంలేదు. రైతులకు ప్రభుత్వానికి యిద్దరికీ బాధగా ఉన్న Agricultural Income Tax పెట్టడం మంచిది కాదు. సీలింగు ఆక్టు వచ్చిన తరువాత holdings తగ్గిపోయాయి. అందుచేత Agricultural Incom Tax వేయడం సాధ్యంకాదు, సందర్భంకాదు. ఇది అమలులో పెట్టడం impractical గా ఉంటుంది. చాల చిక్కులున్నాయి. కనుక దానిగురించి ఆలోచన చేయడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను. పరిశీలన చేయకుండా ఒకేసారి పన్ను వేశారని చెప్పారు. దానికి సమాధానం యిదివరకే మనవిచేశాను. Top heavy administration అని చెప్పారు. దానిగురించి యిదివరకే మనవి చేశాను. శ్రీ వాసుదేవరావుగారు తమ అభిప్రాయాన్ని చెబుతూ యిదివరకు చాలమంది గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయాలను చెప్పినారు. చెరువులు, కుంటలు బాగుచేయలేదని ఫెర్టిలైజర్లు సప్లై చేయలేదని చెప్పారు. ఇవి ఈ బిల్లుకు సంబంధించి లేకపోయినా వెనువెంటనే చర్చకైకొనబడుతోంది. రైతులకు సౌకర్యములను ఏ తీరుగా కలిగించాలో ఆతీరుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉన్నది. Land revenue బకాయీలను గురించి వాసుదేవరావుగారు సూచనలు యిచ్చినారు. శ్రీ కృష్ణగారు, సలా ఉద్దీన్‌గారు మొదలగు గౌరవసభ్యులంతా మాటలాడినారు. స్వపక్షం నుంచి శ్రీ మల్లికార్జునరావుగారు, శ్రీ సూర్యనారాయణగారు మాటలాడారు. కరువు పరిస్థితులను నివారించడానికి విశాఖపట్టణంలో చెరువులను బాగుచేయించాలని, రైతులకు తగిన relief యివ్వాలని చెప్పారు. గతసంవత్సరం కాక పై సంవత్సరం విశాఖ జిల్లాలో కరువు వచ్చినప్పుడు శ్రద్ధదీసుకుని Famine Relief Fund నుంచి సహాయం చేయడం జరిగింది. తరువాత శ్రీ కె. వి. నారాయణరెడ్డిగారు చాల extracts చదివినారు. వాటిలో కొన్ని విషయాలు చెప్పినారు. "ఇది సందర్భం కాదు. ఇప్పుడు పన్ను వేయకూడదు. Public opinion కి పంపించండి" అని చెప్పినారు. ఇవన్నీ జనరల్‌గా అందరూ చెప్పిన విషయాలే. నాగార్జునసాగర్ Central Sector లో తీసుకుంటే బాగుంటుంది. State Sector లో తీసుకుంటే యితర కార్యక్రమాలకు divert చేయలేక పోతున్నామని చెప్పారు. ఆ విధముగా జరిగితే బాగానే ఉంటుంది. దానికొరకు యిదివరకున్న ప్రభుత్వము, యిప్పటి ప్రభుత్వము ప్రయత్నము చేయనే చేసినారు. ఎవరు ఏ మాత్రం విడువలేదని మనవిచేస్తున్నాను. ప్రొహిబిషను విషయం చాలమంది మిత్రులు చెప్పినారు. ప్రొహిబిషను తీసివేస్తే లాభం వస్తుంది, ఆ ఆదాయంతో పన్నులు లేకుండా పోతవని చెప్పారు. శ్రీ సుబ్బయ్యగారు మాటలాడారు. కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన చాలమంది గౌరవసభ్యులు graded system of taxation బాగుంటుందని చెప్పారు. Graded taxation లో వున్న ఇబ్బందులన్నీ ఇదివరకే మనవిచేశాను. ఇస్మాయిల్

గారు, కృష్ణమూర్తినాయుడుగారు కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు ఇచ్చారు. ప్రణాళికా కార్యక్రమాలు కొనసాగించాలంటే పన్నులు వేయాలని చెప్పారు. వాటికి కొన్ని అనుమానాలున్నట్లు చెప్పారు. ఈ classification లో ఏమైన మార్పులు వస్తాయా అని, ఇప్పుడున్న taxes ను ఏమైన తప్పించేయడం జరుగు తారా అని వాటనిగురించి ఆలోచించమని సూచనలు ఇచ్చారు. తరువాత రామ గోపాలరెడ్డిగారు మాట్లాడారు. వారు మాట్లాడినది వారికి యితే అర్థమయిన దేమోగాని నాకు అర్థముకాలేదు. ప్రభుత్వాన్ని విమర్శచేయడానికే మాట్లాడారు తప్ప అంతకంటే వేరే ఏమీ కన్పించలేదు. కాంగ్రెసుమీద కాంగ్రెసు వారికంటె తమకు ఎక్కువ అభిమానము వున్నదని చెప్పారు. ఆ అభిమానము ఎక్కడనుంచి వచ్చినదో నా కర్థముకాలేదు. కాంగ్రెసుమీద అభిమానము వున్నదని చెప్పడము అంత న్యాయముగా కన్పించలేదు. రైతుల బాధలు తొలగించడానికి కావలసిన సూచనలు ఇస్తే ఈదశలోగాని లేక Select committee దశలోగాని ఆలోచించ డానికి వీలుంటుంది. ఒకరిని ఒకరు Challenge చేసుకొనేరోజు అయితే మార్గము ఇదికాదు. "ఇవాళ నేను resign చేస్తాను మంత్రిగారిని resign చేయమనండి. నా constituency లోకి వచ్చి నిలబడి గెలవమనండి" అని challenges చేయడం అంత భావ్యముగాలేదు. ఆ సమయము వచ్చినప్పుడు అది జరుగుతుంది. ఎప్పుడు ఎన్నికలు వస్తాయో, ఏ విధముగా జరుగుతుందో, ఏ factors ఉపయోగిస్తాయో ఏయే తత్వాలమీద ఎవరెవరు గెలుస్తారో వారికి తెలిసిన విషయమే. ఆ విషయా లన్ని ఈ బిల్లుకు సంబందించినవికావు. రైతులదగ్గరనుంచి coercive methods ఉపయోగించి పన్నుల బకాయీలు వసూలుచేస్తున్నారని, చాల అమానుషముగా ప్రవర్తించారని, హృదయములేని ప్రభుత్వము అని, నైతికబలములేని ప్రభుత్వము అని చెప్పడము అంత భావ్యముగాలేదు. ప్రభుత్వానికి అన్నీ తెలుసు. ఏయే విధ ముగా relief ఇచ్చినామో ఇదివరకే మనవిచేశాను. ప్రత్యేకముగా నిన్న కరీం నగర్ కలెక్టరను పిలిపించాము. నాకు నిన్న ఏదో ఒక రిపోర్టు వస్తే దానిమీద trunk call చేసి కొంతమంది కలెక్టర్లను పిలిపించాము. ఈ specific cases లో reports వస్తున్నవని చెప్పడము జరిగింది. కొంతమంది శాసనసభ్యులు వచ్చి నాతో చెప్పారు. కొంతమంది సభ్యులు చెప్పిన కేసులు కొన్ని సందర్భము లేకుండా వున్నవి.

శ్రీ టి. నాగిరెడ్డి :— మంత్రిగారు చెపుతూ వారు ఎప్పుడూ ఆ ప్రాంతాలకు పోతూవుంటాము అని చెప్పారు. పోతూవున్నమాట నిజమే. బలవంతముగా వసూలుచేయవద్దని ఆర్డర్సు పంపినామని ఇక్కడ చెపుతున్నారు. Instructions ఇస్తున్నారు. అయినప్పటికి అక్కడ బలవంతముగా ఎందుకు వసూలుచేస్తున్నారు? మంత్రిగారి మాటలకు పాటింపులేదా ? లేక గవర్నమెంటు ఆర్డర్సు చేయడం లేదా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—తుచ తప్పకుండ పాటిస్తున్నారని మనవి చేస్తున్నాను. మనము ఆలోచనచేసే విధానములో ఆ విధముగా అనిపిస్తుంది. 4, 5 సంవత్సరాలనుంచి పన్నులు ఇవ్వలేదు. ఇవాళ ఎందుకు ఇవ్వాలి అని

24. Sri K. L. Narasimha Rao.

Mr. Speaker:—Motion moved (Pause).

Mr. Speaker :—There are amendments to the motion. Sri Vavilala Gopalakrishnayya and Sri P. Rajagopala Naidu and Sri Ramachendra Rao Deshpande, have given notice of an amendmment that the Bill be deferred. May I know if they are moving their amendment.?

Sri Vavilala Gopalakrishnayya :—I beg to move.

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be deferred."

Mr. Speaker :—Amendment moved.

శ్రీ వావిలాల *గోపాలకృష్ణయ్య* :—భూమి శిస్తును పెంచినట్లైతే ఆంధ్ర ప్రజానీకానికి భారంగా వుంటుంది కనుక ఈ బిల్లును ఆపివేయాలని నా అభిప్రాయము. ఆపకపోతే చాలా అన్యాయం జరుగుతుంది. మేము ఎంత చెప్పినా వినిపించుకోకుండా rush through చేయాలని ఆలోచిస్తున్నారు. ఇంత త్వరగా వచ్చినదీ, ఇంత త్వరగా ముగించాలనుకొన్నది ఏ టాక్సేషన్ బిల్ యింతవరకు రాలేదు.

Sri N. Sanjeeva Reddy:—It is a negative aspect. No Speeches are necessary. There is an amendment that the Bill be dropped.

శ్రీ వావిలాల *గోపాలకృష్ణయ్య* :— మా ఎమెండ్ మెంట్ తీసుకురావటం నెగటివ్ యాస్పెక్ట్ (negative aspect) కాదు. అలా ప్రభుత్వం తీసుకువస్తున్నది. అసలు యీబిల్లు తీసుకురావటం పూర్తిగా అన్యాయం గనుక దీనిని అపోజ్ చేస్తున్నాము.

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be deferred."

The amendment was declared to have been lost.

Sri Vavilala Gopalakrishnayya pressed for a division.

The House divided: Ayes: 82. Noes: 128. Neutrals: Nil.

The amendment was negatived.

Mr. Speaker :—There is another amendment given notice of by Sri Vavilala Gopalakrishnayya that the Bill be deferred upto 1967.

Sri Vavilala Gopalakrishnayya :—I beg to move:

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be deferred upto 1967."

Mr. Speaker :—Amendment moved.

(Pause)

Sri Vavilala Gopalakrishnayya pressed for a division.

The House divided : Ayes :125. Noes : 82. Neutrals : Nil.

The motion was adopted.

Sri T. Nagi Reddy :—There is another motion, *i.e.*, the motion requesting the House to circulate the Bill for eliciting public opinion.

Mr. Speaker :—Under Rule 104, it is only after the member-in charge moves that the Bill be referred to a Select Committee, that another member can move that it be circulated for eliciting public opinion.

Sri N. Ramchandra Reddy :—Mr. Speaker, Sir, I big to move.

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be referred to a Select Committee, consisting of the following members :—"

1. Sri N. Ramachandra Reddy, Minister for Revenue.
2. Sri K. Brahmananda Reddy, Minister for Finance.
3. Sri M. Pallam Raju, Minister for Animal Husbandry.
4. Sri P. V. Narasimha Rao, Minister for Law.
5. Sri J. Vengal Rao.
6. Sri B. Lakshmikantha Rao.
7. Sri A. Lakshmikantha Reddy (Alur)
8. Sri Lakshmi Naidu.
9. Sri Alluri Bapineedu.
10. Sri B. Sriramamurthy.
11. Sri Allam Krishnayya.
12. Sri K. V. Reddy.
13. Sri Ramachandra Rao, Kalyani
14. Sri Chennapalli Ramakotayya.
15. Sri M. V. Subba Raju.
16. Sri K. V. Narayana Reddy.
17. Sri Kulasekhara Reddy.
18. Sri Tenneti Viswanatham.
19. Sri G. Latchanna.
20. Sri Simma Jagannadham.
21. Sri P. Sundarayya.
22. Sri K. Govinda Rao.
23. Sri K. Satyanarayana.

increase అంటే రైతుమీద మోయలేని భారము పడుతుందని చెప్పారు. Settlement జరిగినప్పుడు చుట్టుప్రక్కల ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేస్తారు. సరిగా జరగకపోతే ప్రభుత్వము వాటినిగురించి ఆలోచన చేస్తుంది. విశ్వనాథంగారు కూడ Select Committee లో వున్నారు. ఈ విషయము వచ్చినపుడు అక్కడ ఆలోచన చేసుకోవచ్చు. వందేమాతరం రామచంద్రరావు గారు, శ్రీమతి ఆరుట్ల కమలాదేవిగారు కొన్ని సూచన లిచ్చారు. వాటన్నింటిని Select Committee stage లో దీర్ఘముగా ఆలోచన చేసుకోడానికి అవకాశము వుందని మనవిచేస్తున్నాను. లచ్చన్నగారు మాట్లాడుతూ ఇక రైతులను తొలగించటమే ఆఖరి చర్య. ఇది ఒకటే మిగిలిపోయింది అని అన్నారు. అందరిని తొలగించిన తరువాత కోపరేటివ్ ఫార్మింగ్ పెడతామన్నారు. వారు అంతా చెప్పి చివరకు ఎక్కడ అవసరం వున్నదో అక్కడికే తీసుకువచ్చి ఆపారు. అందరిని తొలగించిన తరువాత కోపరేటివ్ ఫార్మింగ్, కలెక్టివ్ ఫార్మింగ్ పెడతామనే అనుమానం వారికి ఎందుకు కల్గిందో నాకు అర్థం కావటంలేదు. కోపరేటివ్ ఫార్మింగ్ అంటే వాలంటరీ బేసిస్ మీద జరుగుతుంది. రైతులు, ఇదివరకు వుండే కూలీలు, చేసుకోటానికి అవకాశం వుంటుంది. ఆ సిద్ధాంతాలు వారికి తెలియనివి కావు. కాంపాక్ట్ బ్లాక్స్ వున్నచోట కోపరేటివ్ ఫార్మింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నది. వారేదో ఘూరమైన ఉపన్యాసం చెప్పటం జరిగింది. అయినా సెలక్టు కమిటి స్టేజిలో అన్ని విషయాలూ సుధీర్ఘంగా ఆలోచించుకొన వచ్చును. వారు వెల్లడించినంత హృదయ విదారక పరిస్థితి లేదని, ఆందోళన కల్గించే పరిస్థితి లేదని మనవిచేస్తూ సెలక్టు కమిటీలో దీనిని సుదీర్ఘంగా పరిశీలన చేయటం జరుగుతుంది కనుక దీనిని సెలక్టు కమిటికి పంపించాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker :—The question is :

That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be read a first time :

The motion was adopted.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, దీనికి ఎవరు అనుకూలురో, ఎవరు ప్రతికూలురో తెలియటానికి పేర్లు తీసుకోవాలి. అవి రికార్డు కావాలి.

Mr. Speaker :— I can say it is not necessary. We will do that from next time. I am sure you are going to press for division in other cases also and it will take time for recording the names.

Sri Tenneti Viswanatham :— I would like to have the names recorded, at least once.

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be read a first time :

The motion was adopted.

ఖావిస్తే మన కళ్లకు ఆ విధముగానే కన్పిస్తుంది. ప్రభుత్వానికి హృదయము లేక పోలేదు. ప్రభుత్వానిది చాల జాలిగుండె. జాగరూకతతో, శ్రద్ధతో, కడు సానుభూతితో ఏ తీరుగా relief ఇవ్వాలి, ఏ యే చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వము ఆలోచిస్తూ వుంటుంది. ఏ చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు తీసుకొంటూనే వున్నది. గౌరవసభ్యుల సూచనలకు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి కలెక్టర్లను ఇక్కడకు పిలిపించడము జరిగింది. సుందరయ్యగారు వచ్చి చెప్పినపుడు ప్రత్యేకముగా కలెక్టర్లను పిలిపించాము. తహశీలుదార్లను కూడ పిలిపించడము జరిగినది. 20 సంవత్సరముల బకాయి కనుక stay order ఇవ్వాలని కరీంనగర్ సభ్యులు బి. రాములుగారు చెప్పినపుడు ఇప్పించడం జరిగినది. '80 ఏళ్లనాటి బకాయి వసూలు చేస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయము' అని కొల్లాపురం యమ్. యల్. ఎ. అయిన రంగదాసుగారు వచ్చినప్పుడు ఆవిధముగా చేయడము జరిగినది. Coercive methods ఉపయోగించకుండా 4 అణాలు ఇచ్చినా, 8 అణాలు ఇచ్చినా తీసుకోవలసినదని ఆర్డర్సు పంపినామని మనవి చేస్తున్నాను. గోపాలకృష్ణయ్యగారు కూడా సుందరయ్యగారు చెప్పిన విషయాలే చెప్పారు. Progressive taxation అయితే బాగుంటుందని, కరాచీ కాంగ్రెసు సిద్ధాంతము గురించి చెప్పారు. Epithets చాల ఉపయోగించారు. Compound interest tax అని, ready made coat దొరుకుతూంటే గుడ్డకొని ఎందుకు కుట్టించడము అని అన్నారు. అది న్యాయము కాదు. Principles of taxation ను దృష్టిలో పెట్టుకొని, minimum, maximum అని పెట్టడానికి నిర్ణయించుకొన్నాము. ఆ మధ్య 6 కోట్లు రూపాయలు పన్ను వేశారని చెప్పారు. దానికి ఇదివరకే సమాధానము చెప్పాను. గోపాలకృష్ణయ్యగారికి తెలియకుండా ఎన్నడూ పన్నులు వేయలేదు. కర్నూలులో 37½ % మాత్రమే వేసుకొన్నాము. 100 % కాదు. కాబట్టి ఇప్పుడు 62½ మాత్రమే వేసుకొంటున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అసలు పన్నులు వేయలేదని అన్నారు.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— 6 కోట్ల రూపాయలు వేయలేదని అన్నాను. Miscellaneous revenues, బకాయీలు వసూలు అయితే 6 కోట్లు అయివుండవచ్చు. అప్పుడు 37½ % increase చేసినమాట నిజమే. అప్పుడు వేసినవన్నీ దీనినుంచి repeal అవుతున్నవి. Surcharges గాని, tax on commercial crops గాని repeal అవుతాయి. తరువాత soil classification గురించి, settlement గురించి విశాఖపట్టణము జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎట్లావున్నారో, గుడిసెలలో ఎట్లావుంటున్నారో చెప్పారు. ప్రభుత్వానికి ఈ విషయాలన్నీ తెలుసు. గత రెండు సంవత్సరాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు పోయి చూస్తున్నాను. ఏయే ప్రాంతాలు ఏ తీరుగా వున్నవి నాకు తెలుసు. వారుకూడ సూచనలు ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. Taken - over estates లో settlement అయిన తరువాత చుట్టుప్రక్కల ప్రాంతాలకంటె ఎక్కువ పన్ను వేస్తున్నారని చెప్పారు. దానిపైన 100 %

ఒక్కటే వుంది అనే కారణముతో లోక్‌సభ ప్రథమముగా తీసుకొన్నదే మనము తీసుకోవచ్చును అని అన్నారు. క్రిందటిసారి 16-3-1961 నాడు స్పీకరుగారు ఇచ్చిన రూలింగు ఇలా ఉంది :

"..Part B (Taxation Proposals) of the Budget Speech, the Finance Bill, the Budget Statement and the Explanatory Memorandum are released to the Press representatives only at Delhi after the Finance Minister has finished his speech.."

అట్లా ఏమి లేదని చెప్పారు.

"..Under Article 194 of the Constitution the powers, privileges and immunities enjoyed by this Assembly are the same as those enjoyed by the House of Commons at the commencement of our Constitution. The prevailing view in the House of Commons is always that the Budget proposals are regarded as an official secret till they are presented to the, House of Commons by the Chancellor of the Exchequer. Therefore the Government is not justified to hand over copies of Budget Speech to the representatives of the various news-papers before the Budget is presented and the Budget speech is delivered by the hon. Finance Minister before this Assembly.."

అని చెప్పారు. అంటే ముందుగా ఇవ్వటానికి వీలు లేదని చెప్పారు. దానిలో **budget proposals** వుంటాయి కనుక ముందుగా ఇవ్వడానికి వీలు లేదని చెప్పారు. జూన్ 11 వ తేదీన 'విశాలాంధ్ర' పత్రిక చదువుతున్నాను. "వచ్చే శాసనసభా సమావేశములో భూమిశిస్తును హెచ్చించే బడ్జెటు ప్రతిపాదనను ఆంధ్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టగలదని ఇటీవల నెల్లూరు జిల్లాలో ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు చేసిన ప్రసంగాన్ని బట్టి ఇక్కడ భావించుచున్నారు. నెల్లూరు జిల్లాలో బ్రహ్మానందరెడ్డిగారు ఇటీవల బహిరంగ సభలో మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణా భూమిశిస్తు చట్టము సమన్వయము జరుగగలదని, ఈ సందర్భములోనే ఒక ఎకరాకు వేసే భూమిశిస్తు రేటు హెచ్చించడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందని తెలియ చేశారు" అని ఒక ప్రకటన ఉన్నది. గెజిట్‌లో కూడ అది notify చేయబడినది. జూన్ 8 వ తేదీ గెజిట్‌లో అది పడినది. పత్రికలకు 15 తేదీ నాటికి అందినది. సెంట్రల్ గవర్నమెంటు వారు బడ్జెటు యొక్క **proposals** ఇచ్చిన తర్వాత **Finance Bill** అని ఒకటి తెస్తారు. అట్లాగే రాజస్థాన్‌లో కూడ **Finance Bill** తీసుకొని వచ్చిన తరువాత **budget**

లో వున్న taxation proposals ఒకదాని వెంట ఒకటి ఉదహరిస్తున్నారు. మనకు మొట్టమొదట vote on account budget ఇచ్చారు. Taxation proposals తేవాలని సూచిస్తున్నాము అని చెప్పారు. specific గా ఏమీ లేదు. దానిలో specific గా వున్నట్లయితే తరువాత బిల్లు వచ్చినప్పుడు objections కు చోటు వుండదు. ఈ గవర్నమెంటు ఈ పన్నులు వేస్తుందని చెప్పడానికి వీలులేదు. ముందు బడ్జెటులో taxation proposals వేయకుండా gazette లో వేయడము మొదటి తప్పు. ముందగానే చెబితే ప్రజలకు సభ్యులంతా చెప్పుకొని రావడానికి వీలవుతుందనే ఉద్దేశము తో ఇలాచేసి వుంటారేమో అనే వాదనను ఎవరైనా తీసుకొనివస్తే దానికి అవకాశములేదని చెతుతున్నారు. శాసనసభ్యుకినివున్న హక్కు బడ్జెటు ప్రతిపాదనను వినడము ఆ బడ్జెటులో taxation proposals వుంటే వుంటాయి. ఏ మాత్రము leak అయినప్పటికి చాల ప్రమాదము వస్తుంది. Dalton case తమకు తెలుసు. ఒక నిమిషము ముందు ఈ taxation proposals గేటువద్ద ఇచ్చి House లోపలికి వచ్చి చదివేటప్పటికి అది పేపర్సులో పడినది. తరువాత రోజున అడిగారు. ఆయన వెంటనే resignation ఇచ్చారు. అటువంటి ప్రాధాన్యత ఈబడ్జెటుకు వున్నది. Budget proposals బ్రహ్మానందరెడ్డిగారు అక్కడ ఇచ్చారు. రామచంద్రారెడ్డిగారు రెవిన్యూ మినిష్టరుగా budget proposals గెజిట్‌లో publish చేశారు. శాసన సభకు రావడానికి ముందుగా నే ఇచ్చారు. ఇట్లాగే మహారాష్ట్రలో కూడ వస్తే మహారాష్ట్ర స్పీకరుగారు దీనిని గురించి చాల తీవ్రముగా చెప్పారు.

"Mr. T.S. Bharde Speaker of the Maharastra Lesgislative Assembly today administered a mild rebuke to the State Government for the premature pyblication of some of year's taxation proposals in the offieial gazeate before they are presented to the House. It would have been better from the point of view of Parliamentary etiquette to publish such measures after the presentation of the additional budget.

అక్కడ మూడు ప్రపోజల్స్ వచ్చాయి. వారిచ్చిన ప్రివిలేజ్ మోషన్‌లో ఒక్కటే ప్రపోజల్ వుంటే ఈ రూలింగ్ ఇచ్చివుండేవారు కారు. ఇంతకుముందు చేసిన వాటిని కలిపి ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేటప్పటికి ముందుగా ఇచ్చినందువల్ల శాసన సభ్యులు ప్రచారం చేసుకొనటానికి ఉపయోగపడుతుందేమోనని ఇచ్చామన్నారు. కాని ఇక్కడ అటువంటిది కాదు. బడ్జెటులో లాండ్ టాక్సేషన్ పెట్టాము అని దానిలో ఇంత డబ్బు వస్తుందని ఆర్థికమంత్రిగారి స్టేటుమెంటులో వుంది. కాని దానికి సంబంధించినది ముందుగానే బిల్లుగా తీసుకు రాబడింది. అది సాంప్రదాయ విరుద్ధం. టాక్సేషన్ ప్రపోజల్స్ విధిగా బడ్జెటులో వుండాలి. క్రిందటి శాసనసభలో బడ్జెటు ప్రపోజల్స్ ముందుగా పేపర్లో పబ్లిష్ అయినప్పుడు, ప్రివిలేజ్ మోషన్ తీసుకువచ్చినప్పుడు అప్పుడు స్పీకర్ గా వున్నవారు "బడ్జెటులో ప్రధానమైనది టాక్సేషన్ కనుక అది బయట పెడితే టాక్సేషన్ లీక్ అవు

తుందనే సమస్య వస్తుంది. దీనిలో టాక్సేషన్ ప్రపోజల్స్ లేవుకనుక లీకేజ్ అనేది లేదు. అయినా ముందుగా ఇచ్చారంటే దాని అర్థం ఈ సంవత్సరం టాక్స్ అనేది లేదని, ఆ రిఫరెన్స్‌కు కూడా చోటు లేకుండా టాక్సేషన్ ప్రపోజల్స్ వున్నా లేకపోయినా మనకు ఒక్క బడ్జెటులోని ఒక్క పార్టు మనకే ముందు రావాలి." అని చెప్పారు. భాధ్యత గలిగిన ఫైనాన్స్ మినిష్టర్, రెవిన్యూ మినిష్టర్లు రాబోయే టాక్సేషన్ ప్రపోపజల్స్‌ను బడ్జెటులో చెప్పకుండా బడ్జెటు ప్రపోజల్స్‌కు ముందు తేవటం సాంప్రదాయం కాదు, బడ్జెటుతోపాటు బిల్లు తీసుకువస్తే మాకు అభ్యంతరంలేదు. ఫైనాన్స్‌కు సంబంధించిన బిల్లు అందులో కాకుండా ముందు రాకూడదా సేల్స్‌టాక్స్‌లో కొంత భాగం మారిస్తే కాని ఇన్‌కమ్‌టాక్స్‌లో ఎడిషనల్ గా మార్పులు వస్తేకాని తీసుకురావటంలేదా అనే పాయింట్ మహారాష్ట్రలో వచ్చింది. కాని ఇది అలాంటి సబ్సిడరి పాయింట్ కాదు. ఒక మేజర్ పాలసీ క్రింద పెద్ద బిల్లు తీసుకువస్తున్నారు. ఏమైనా టాక్సేషన్ ప్రపోజల్స్ బడ్జెటులో మెన్షన్ చేయకుండా అంతకంటె ముందుగా లీక్ చేయటం బడ్జెటు యొక్క శాంక్టిటీని వైలేట్ చేయటం అవుతుంది. హౌస్ యొక్క ప్రివిలేజ్‌ని, సభ్యుల యొక్క ప్రివిలేజ్‌ని వైలేట్ చేయటం అవుతుంది కనుక సభ్యులయొక్క ప్రివిలేజ్‌ని రక్షించాలని, ఈ విషయాన్ని ఆలోచించటానికి దీనిని కమిటీకి పంపించాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker : You will please enlighten me on one point. Your contention is that unless new taxation proposals are first mentioned in the budget which is presented to the House, no new taxation measures can be introduced during the course of the year by the Government Now, if it is your contention that no new taxation proposals can be introduced during the course of the year unless they find place in the budget which is presented during the year, please let me know the relevant provision in the Constitution or in the rules framed under it. Under Rule 198 of the Constitution, a "Money Bill" shall not be introduced in a Legislative Council: that means, it can originate only in the Assembly. The Bill before us is clearly a Money Bill. As far as I can see, under the Constitution there is no bar or any kind of prohibition preventing the Government from introducing any Money Bill during the course of the year. We are all bound by the Constitution and the rules framed thereunder. Whatever the practice in the House of Commons or in the Lok Sabha or in other State Assemblies might be, the question is, does this amount to a breach of previlage on the ground that the Government has violated any of the provisions of the constitution.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— టాక్సేషన్ బిల్లు ప్రతిదీ మనీ బిల్లే అవుతుంది. అందువల్ల ఇదివరకు బ్రిటిష్ సాంప్రదాయాలన్నీ మూటకట్టుకొని మిగిలిపోయాయి. డెఫినెట్‌గా ఏది శాసనంలో చెప్పలేదో అవన్నీ సాంప్రదాయాలుగా వున్నాయి. We are more concerned with the practice and privileges. ఆ ప్రివిలేజెస్ ఇంతవరకు డిఫైన్ చేయలేదు. బ్రిటిష్ పార్లమెంటులో, హౌస్

ఆఫ్ కామన్స్‌లో ఏ ప్రివిలేజెస్ వున్నాయో అవే మనకూ వున్నాయి. అవే ఇండియన్ పార్లమెంటుకు వచ్చాయి. పార్లమెంట్‌తోపాటు మనకు కూడా సంక్రమించాయి. శాసనంలో మనీ బిల్లు తీసుకురావచ్చునని వుంది. కాని మధ్యాంతరంలో ఎప్పుడుపడితే అప్పుడు, గవర్నమెంటు కావాలనుకొన్నప్పుడల్లా తేవటానికి అధికారం వున్నదా లేదా అని తమరు అడుగుతున్నారు. అట్లా అయితే అసలు బడ్జెటుతోనే సంబంధంలేదు: బడ్జెటులో వున్న ప్రాధాన్యత ఏమిటంటే రాబోయే ప్రపోజల్స్ రావాలి. ఏ ఏ టాక్సెస్ వేస్తారో పాలసీస్ చెప్పాలి.

Mr. Speaker :— Article 202 simply says that the Governor shall in respect of every financial year cause to be laid before the House or Houses of the Legislature of the State *a statement of the estimated receipts and expenditure of the State for that year.* ... That is all that is says.

Sri N. Sanjiva Reddy :— May I also point out that the Finance Minister made a mention of it in his budget speech at the time of presentation of Budget, vote on account. There is nothing secret which is being revealed for the first time today. The Anantaraman Committee report is there and every one of us knows that money should be raised for implementation of the schemes. The Finance Minister has made mention of it in his speech. And if we want to bring a Bill now, naturally we have to publish it earlier; otherwise, we lose the whole year. We have been talking about it on the floor of the House. The Finance Minister himself has mentioned it on the floor of the House on a previous occasion. Therefore, if we have taken up some new taxation measures and surprised the House by publishing it outside for the first time, my friend can take objection; but, in this case, I am afraid it is not correct.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :— మాకు కన్పిస్తున్న సాంప్రదాయం ఏమిటంటే బడ్జెటు ప్రపోజల్స్ ముందు రాకూడదని. డాల్టన్ బడ్జెటు పుస్తకం తీసుకువస్తూ అయిదు నిమిషాలు ముందు పార్లమెంటులోని లాబిలో చెప్పేసరికి తరువాత రాజీనామా ఇవ్వవలసివచ్చింది. ఇవాళ వున్న పాయింట్ ఏమిటంటే బడ్జెటులో చేసే ప్రపోజల్స్ ముందుగా ఎవరికీ చెప్పకూడదు అని. మంత్రిగారు ఎనిమిదవ తేదీనాడు స్పీచ్ చేశారు. ఆ స్పీచ్‌లో బడ్జెటులో చేయబోతున్న ప్రపోజల్స్ చెప్పినట్లుగా పత్రికలలో వచ్చింది. అది రైటే అయినట్లయితే బడ్జెటులో వున్న టాక్సేషన్ ప్రపోజల్స్ బడ్జటు ప్రవేశపెట్టకుండా, సభలో చెప్పకుండా వేరే బయట స్పీచ్‌లో చెప్పినట్లయితే అది తప్పకుండా బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అవుతుంది.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) :— అధ్యక్షా, ఉన్న అభ్యంతరం అంతా ముందు పబ్లిష్ చేశారా? లేదా? అనే దానిలో వుంది. అది ఒకటి. ఇక రెండవది మన సభకు సంబధించిన అవమర్యాద సంగతి. బడ్జెటు నాలుగురోజులలో ప్రెజెంట్ చేయబడుతున్నది. ఏదో మూడు నాలుగు నెలలకాలం వుందంటే

క్రైమ్ అయిపోతుందనవచ్చు. కాని సరిగా నాలుగు రోజులలో బడ్జెటు ప్రెజెంట్ చేయబోతున్నప్పుడు, ఎలాగూ మెంబర్సు అంతా మీట్ అవుతున్నారు కాబట్టి దానికి నాలుగురోజులు ముందు పబ్లిష్ చేయటం సభను మర్యాదించటం కాదు అనే ఉద్దేశంతో ఎవరూ పబ్లిష్ చేయరు. ఒక విషయం నాకు జ్ఞాపకం. ఒకసారి పార్లమెంటు జరుగుతూవుండగా ప్రధానమంత్రి బయట ప్రెస్ కాన్ఫరెన్సులో ఒక ప్రధానమైన స్టేట్ మెంటు, పాలసీ స్టేట్ మెంటు కూడా కాదు, అయినా ఒక ప్రధానమైన స్టేట్ మెంటు చేసినదానికి ఆ రోజుననే ఆయన పార్లమెంటులో నిజమే అలాంటి స్టేట్ మెంటు చేసి వుండకూడదు, ఇక్కడే చేసివుంటే బాగుండేది, నేను పొరబాటు చేశానని అంగీకరించినా దృష్టాంతరము నాకు బాగా జ్ఞాపకం. బడ్జెటు అనేది నాలుగు రోజులలో ప్రవేశపెట్టబోతూవుండగా, శాసన సభ్యుల సమావేశం కాబోతూవుండగా ముందుగా ఇవ్వటం మానితే వచ్చిన నష్టం ఏమిటి? ముఖ్యమంత్రిగారు మాట్లాడకపోతే నేనేమీ పట్టించుకొనేవాడిని కాను. వారైనా సభామర్యాదను కాపాడటానికి అలా చేసివుంటే బాగుంటుందని చెబుతారని ఆశించాను. కాని వారు అలా చెప్పలేదు. కాబట్టి కనీసం ఇకముందు అయినా నాలుగురోజులముందు సమావేశం కాబోతూవుంటే ఈ విధంగా సభను అమర్యాద చేయవద్దని తమద్వారా వారిని కోరుతున్నాను.

Mr. Speaker :—Mention was made in the vote on account which was presented last time.

Sri T. Nagi Reddy :—All the same, even if the hon. Finance Minister makes a mention that there are going to be proposals for taxation in the coming Finance Bill or in the coming Budget, he has no right or privilege to publish any Finance Bill before the publication of the Budget itself. He might make a mention here and there that there are going to be proposals for increase of finances in the State. All the same even if he has made that statement, he has neither a right according to tradition—I am not speaking about the Constitution—nor the privilege to go out of Assembly and make a statement that he is going to bring out a Bill and publish it. It is impossible and it cannot be done. That apart, my contention is this : after all the Assembly was going to meet in five or six days. Could not the Government wait just for five or six days to give that much of respect to the Assembly by presenting the Budget and along with it the taxation proposals, instead of almost treating the Assembly as though it was non-existent? I would as well take it as one of the serious misbehaviours of Government for having treated the Assembly in the manner in which they did. All the same I did not want to raise it till I heard the hon. Chief-Minister.

*శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) :— అధ్యక్షా, పన్నులు ప్రతిపాదన, పన్నులు అదనంగా వేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే, అది ఏదైన బడ్జెట్ లో భాగముగా ఉంటే, దానిని ముందుగా బయట చెప్పడానికి వీలులేదనేది సామాన్యంగా మనము అర్థం చేసుకోగలిగే విషయము అటువంటి ప్రతిపాదన ఈ

బడ్జెట్‌లో తేనేలేదు. పన్నుల ప్రతిపాదన అంటే ఒక ఎకరామీద ఇంత అదనంగా వేస్తున్నామని గాని, లేకపోతే ఫలానా ఆదాయం వచ్చేవారికి, ఇంత మొత్తం పెంచుతున్నామని గాని ఒక specific proposal. అదనపు పన్నులు proposal రూపములో ఇందులో ఉండేటట్లయితే ఇది మనకు అందచేయకపూర్వము. బయట గాని, ఇతరత్రాగాని ప్రకటించి ఉంటే అది తప్పు అని ఎవరైనా అనడం బాగుంటుంది, అది సహజం కూడా, కాని ఇందులో ఉన్నటువంటిది ఆ రకమైనటువంటిది కాదు. అటువంటి proposal ఒకటి కూడా లేదు. ఇందులో ఉన్నదల్లా ఏమిటంటే ways and means position మాత్రమే discuss చేస్తున్నారు. ఆ ways and means position discuss చేసేటప్పుడు, ప్రభుత్వానికి రాబోతున్నటువంటి ఆదాయాలు ఏ ఏ పద్ధతులలో, ఏ ఏ రూపములలో రాబోతున్నవని ప్రభుత్వము చెప్పే ఉద్దేశం మాత్రం ఇందులో ఉన్నది. ఆ రకంగా చెప్పేటప్పుడు, nationalisation of taxation పద్ధతి తెచ్చారు. ప్రభుత్వము ముందు ఉన్నసూత్రం ఇది. rationalisotion of taxation పద్ధతిలో రాబోతున్నటువంటిడబ్బు ఈరకంగా వస్తుందని మాత్రం ఇందులో చెప్పడం జరిగింది. అది ఒక్క land revenue కు మాత్రమే సంబందించింది కాదు, Sales Tax రూపములో ఏమాత్రం ఇటుపైన రాబోతుందని ఊహించగలుగుతాము అన్న విషయం కూడా ఇందులో ఉన్నది. Land Revenue కు సంబందించి కూడా ఇందులో ఉన్నది. అదేరకంగా Motor Vehicles Tax కు సంబంధించినటువంటి చట్టాలు తయారు చేయడంలో అదనంగా రాగలిగే ఆదాయము ఉంటుందనే విషయం కూడా ఇందులో ఉన్నది. అంటే రేపు రాబోతున్నటువంటి ఆదాయము ఈ రూపములో ఉంటుందని ఇందులో సూత్రప్రాయంగా ways and means position ను discuss చేస్తూ rationalisation of taxation తెచ్చేటటువంటిది మాత్రం చూపించారు తప్ప ఇది Taxation proposal కాదు. Taxation proposals ఏ విధంగా ఉంటుందంటే బిల్లు మన దగ్గర ఉన్నప్పుడు, అది consider చేసేటప్పుడు, ఆ బిల్లులో ఉన్నటువంటి provisions మనం ఆలోచన చేస్తున్నప్పుడు అది Taxation proposal క్రింద తీసుకోవాలి తప్ప బడ్జెట్ ప్రతి పాదనకు పూర్వము ప్రభుత్వము ఆలోచన ఉండి, బిల్లు ప్రకటించబడి, బిల్లు ప్రతి ఒకరికి అందజేయబోయేటటువంటి సందర్భం ఉన్నప్పుడు ఇది ప్రత్యేకించి ఆ రకంగా బడ్జెటు తాలూకు recovery ని మనం బయట పెట్టినట్లు, శాసనసభ మర్యాదను భంగపరచినట్లు తీసుకోవలసిన అవసరం లేదు. అటువంటిది ఇందులో వుదయించదని నా అభిప్రాయము.

* శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—అధ్యక్షా, ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ రామమూర్తి గారు బడ్జెటు speech లో వున్నటువంటి proposal ముందు చెప్పడం జరిగిందా, లేదా అనే point మీద technical గా మాట్లాడుతున్నారు. సభా మర్యాదను, ఆ spirit ను మనం గౌరవించామా, లేదా అనేటటువంటిది కూడా మనము గమనించాలి. ముఖ్యమంత్రిగారు సెలవిస్తూ Vote on account లోనే Finance Minister గారు land revenue ను పెంచ

వలసియుంటుందనే సూచన ఉన్నదని, కనుక ఆ Land Revenue Bill సంగతి ఈ Budget సమావేశానికి ముందుగా ప్రకటించడం అనేది వచ్చే విషయాన్ని ముందుగా చెప్పడం అనేదానిక్రిందికి రాదని వారు చెప్పుతున్నారు. Budget లో finance bill రూపంగా ఈ విషయం లేదు కాబట్టి, ఇది ముందు అదివరకే ప్రకటింపబడింది కాబట్టి, ఈ బడ్జెట్ స్పీచ్‌లో mention చేసినటువంటిది సభా మర్యాదను భంగపరిచినట్లు కాదని వారు చెప్పుతున్నారు. ఏమైనా, మొత్తము point అదే. మన Deputy Leader of Opposition చెప్పినట్లుగా ఇప్పుడు బడ్జెట్ సమావేశము జరుగుతున్నదనేది స్పష్టం. Finances ఎక్కువ చేస్తున్నారు. గౌరవనీయ ఆర్థిక మంత్రిగారు Vote on account లోనే land revenue పెంచ బడునని ఆ మాట చెప్పకపోయినా, దేశానికి తెలుసు, మన ప్రభుత్వం ఏమి చేస్తుందోనని, అవసరమైనప్పుడు భూములమీద పడుతుందని. భూమిమీద పన్ను పడే సంగతి ప్రజలకు తెలియదని కాదు. కాని ఇప్పుడు సభా మర్యాదను, దాని spirit ను మనం సక్రమంగా పాటిస్తున్నామా అన్నవిషయమే ఇక్కడ గమనించాలి. బడ్జెట్ సమావేశము జరుగుతున్న సందర్భంలోనే రేపు ఒక Land Assessment Bill ను చర్చించడానికి పూనుకొంటున్నప్పుడు, మరి కాస్తో కూస్తో సభా మర్యాదను కాపాడదలచుకొంటే, ఈ బడ్జెట్‌లో మొదట చెప్పి, వెనువెంటనే ప్రకటిస్తాము అనే పాటింపు ఉన్నట్లయితే, అది సభకు ఎక్కువ గౌరవంగా ఉండేది. దానివలన, సభా మర్యాదను పాటించినవారుగా ఉండేవారము అనే విషయము ప్రభుత్వము గుర్తించడం అవసరమని నేను మనవిచేస్తున్నాను.

*రెవిన్యూశాఖా మంత్రి (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి):— Mr. Speaker, Sir, There is no disrespect or braech of privilege involved in the issue raised by Sri Vavilala Gopalakrishnaiah—(Interruption) ముఖ్య మంత్రి గారు ఇప్పుడు సెలవిచ్చినట్లు, Vote on Account లోనే దీనిని mention చేసినాము, ఈ తీరుగా taxation proposals తీసుకు రాబోతున్నాము అనేది ఒక point. రెండవది గోపాలకృష్ణయ్యగారు మహారాష్ట్ర అసెంబ్లీలో కూడా ఈ privilege issue raise చేసినారు అని అన్నారు. ఆ మహారాష్ట్ర అసెంబ్లీలో raise చేసిన privilege issue కు, ఈ issue కు సంబంధం చూచినట్లయితే, That Bill was published just 12 hours before the Budget was presented. కాని మన దగ్గర 5, 6, రోజులముందే దానిని ప్రకటించారు. There is no speculative measure in these taxtion proposals. Speculative measures ఏమైనా ఉంటే, అందులో Budget లో leakage ఉన్నట్లయితే, ఎవరికో లాభము లేక నష్టము జరుగుతుందనే విషయము ఉద్భవిస్తుంది. But here there are no such speculative measures in this taxation. The other point is in publishing this Bill. For this, the permission of the Speaker has been obtained. Without his permission, this has not been published. ఇప్పుడు ఏదో tax పెంచబోతున్నామంటే, దానిని ఏదో speculate చేసి, hoarding చేసి, లాభాలు పొందే విషయం దీంట్లో involve అయి ఉండ లేదు. That is one aspect. The other aspect is that the Speaker's per-

mission has also been obtained, And this has been mentioned in the Vote on Account proposals when they were presented in the last session. ఇది చాలా important Bill కాబట్టి, గౌరవ సభ్యులకు దీనిని చదువుకొని study చేయడానికి 5, 6 రోజులు time ఇచ్చి, నిన్ననే దీనిని introduce చేసుకొన్నాము. It is only for the convenience of the hon. Members that it has been published earlier and with the hon. Speaker's permission.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — అధ్యక్షా, స్పీకరు యొక్క permission తీసుకొన్నామని చెప్పారు. అసలు permission తీసుకోకపోతే publish చేయడానికి వీలులేదు. Permission అని చెప్పినపుడు అచ్చువేస్తున్నామని చెప్పలేదు. Permission ఎందుకంటే, abundant caution కోసం, ఎప్పుడు పడితే అప్పుడు, అది వాళ్ల చేతుల్లో ఉంచుకొని procedure అంతా నడపడానికని. అందుకని permission తమరు ఇచ్చినారు తప్పితే Budget లో ఉన్న proposal ను అసెంబ్లీని అగౌరవపరచి ముందుగా publish చేయమని ఇచ్చి ఉండరు. రెండవది Vote on Account లో చెప్పామని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

"We have undertaken to raise Rs. 45 crores through fresh taxation during the Third Five Year Plan. For various reasons, it has not been possible to introduce any new taxation in 1961-62. We have thus lost one year. It is therefore imperative that a bold taxation policy is evolved now to enable us to raise Rs. 45 crores during the next four years".

అందువల్ల మేము రు. 45 కోట్లు వేయబోతున్నామని చెప్పినంత మాత్రాన అది taxation proposal కాదు. అట్లయితే, అయిదు సంవత్సరాల కొకసారి, five year plan లోను, మేము ఇన్ని కోట్లు వేస్తున్నాము అని Central Government చెప్పుతున్నది. మనము ఇక్కడ చెప్పుతున్నాము. ఆ తరువాత Five Year Plan మూడు సంవత్సరాల క్రిందే తయారైంది. అందువల్ల, దాంట్లోనే అన్ని taxes గురించి చెప్పాము అంటే, agree అవుతమా, కాదు. Plan లో వేసుకొన్నప్పుడు, అది taxation proposal క్రిందరాదు. అట్లాగే దీంట్లోకూడా. శ్రీ రామమూర్తి గారు ఏమి చెప్పారు అంటే, దాంట్లో అసలు mention చేయలేదని అన్నారు. అది మరీ అన్యాయమన్నమాట. బిల్లులో ఇచ్చివేసి, taxation proposals ఏమీ తెలియకుండా ways and means discuss చేస్తున్నారన్నమాట, అంటే ఏమిటి, కనీసం country కోసమైన, ఒకవేళ పొరబాటున ముందు publish చేసినా మరల అయినా, అయ్యా మేము రివిన్యూ బిల్లుకూడా చేస్తున్నామండి అని చెప్పక పోవడం సరిఅయినది కాదు. ఈ విధంగా వారు చేసిన దానిని defend చేస్తూ, చేయవలసిన దానికి వ్యతిరేకంగా argue చేయడం చాలా అన్యాయం. అందువల్ల భూమిమీద పన్ను వేస్తున్నామని ordinary courtesy చూపి House ను గౌరవించి చెప్పిన తరువాత Taxation Bill తీసుకురావటమనేది లేకపోగా శ్రీ రామమూర్తి గారు చెప్పిన argument ఏమంటే అసలు మేము House కే చెప్పలేదు, ఎందుకు బాధపడతారు - అంటున్నారు. ఇది మరీ అన్యాయంగా

ఉన్నది. అందువల్ల Taxation Bill తెచ్చినప్పుడు Money Bill కాదా, దీనిలో ఎందుకు తీసుకురావలసిన అవసరం ఉన్నది? ముందు తీసుకోకూడదా ? అని అది Money Bill Provision. అంతేగాని Money Bill Provision Explanatory Memorandum లో mention చేసినంత మాత్రాన - Explanatory memorandum లో కూడా mention చేయలేదు — దీనివల్ల వచ్చే డబ్బు ఎంతో -Revenue income లో చూపించారు తప్పితే దీనివల్ల వచ్చే 5 కోట్లు Explanatory memorandum లో mention చేసిలేదు. అందువల్ల Explanatory memorandum లో ఉండిపోయింది. కనుక సర్దుకుందామంటే వీలులేదు. Vote on Demands లో speech లో చెప్పాముకదా అంటే అది broader outlook గా చెప్పారు Planning లో చెప్పినట్లు. సెంట్రల్ గవర్నమెంటు 14 కోట్లు వేయమన్నది మనవారు 40, 50, కోట్లు అయిదు సంవత్సరాలలో వేస్తామన్నారు. ఈ సంవత్సరం అని చెప్పలేదు. ఈ సంవత్సరం బడ్జెటులో ఏమి చేస్తారనేది చెప్పలేదు. రామచంద్రా రెడ్డిగారు చెబుతూ మహారాష్ట్ర స్టేటువారు 5 రోజులు ముందు వేశారన్నారు. దానికి స్పీకరుగారు చెప్పినదానిలో—అది democrat అంటున్నాం, దానిని వదిలి వేద్దాం అని చెప్పారు. అసలు శాసన సభకు ఉన్న హక్కును వదిలివేసి యింకొక రకంగా యివ్వటం—యిందాక చదివి వినిపించాను. taxation proposals in the official gazettee గురించి. "Perhaps it would have been better from the Parliamentary etiquette point of view to publish such measures after the presentation of the additional Budget. " ఒక additional budget యిచ్చారు. అందువల్ల దీనిక్రింద shelter కావటానికి వీలులేదు. అసెంబ్లీకి ఉన్న parliamentary etiqutte ను భగ్నం చేశారని, అది చేయకుండ ఉండాలని, తరువాత proposals చేయాలని చెప్పారు. Constitution లో ఉన్నది—Finance Bill ఎట్లా రావాలనేది. కనుక దానిలో ఉన్నది దీనిలో తీసుకురాకూడదు. బడ్జెటులో ఆ సంవత్సరం పద్ధతి యింత డబ్బు వస్తుందని, ఈ taxes వేస్తామని చెబుతారు. నాగిరెడ్డిగారు చెప్పారు. దీనిలో రెండు పాయింట్స్ ఉన్నవి — (1) టెక్నికల్ (2) మర్యాద. టెక్నికల్ పాయింట్ ఏమంటే శాసన సభకు బడ్జెటు యివ్వబోతూ, ఆ బడ్జెటు ముందు taxation proposals యిస్తే అంటే ఏమిటి? రామచంద్రారెడ్డి గారి పాయింట్ ఒప్పుకుంటే వారు చెప్పింది speculative కాకుండా ఉంటే యివ్వవచ్చును; speculative అయితే యివ్వము" అని. అసలు యివ్వటానికి ఒప్పుకున్నప్పుడు, speculative అవునో, కాదో, ఎవరు చెబుతారు? వారు వేసి యిస్తారు. దానికి జవాబు చెప్పేది ఏమున్నది? అందుచేత speculative అయితే యివ్వకూడదు, లేకపోతే యివ్వవచ్చును, అని ఎక్కడా లేదు. అందువల్ల వారు ఆ contention వప్పుకొన్నారు — Speculative Bill యివ్వకుండా ఉండటం అవసరమేగాని, ఇది అటువంటిదికాదు గనుక యిచ్చామని అన్నారు. అనగా Taxation Bill యివ్వడమనేది తప్పు అని ప్రధాన point గా వారుకూడ agree అవుతున్నారు. అయితే దానిని discriminate చేసి నష్టములేదని చెబుతున్నారు

అందువల్ల House కు హక్కు ఉన్నదా, లేదా? Money Bill కు ఇది procedure. సెంట్రల్ గవర్నమెంటులో అదే పద్ధతి; రాజస్థాన్ గవర్నమెంటు కూడ అదే అవలంబిస్తోంది. సెంట్రల్ గవర్నమెంటు Finance Bill అని తీసుకు వస్తుంది. దానిలో రెండవ భాగంలో ఏ ఏ issues చెబుతారో అవన్నీ detailed గా ఏ ఏ Acts, క్రింద demand చేశారో చెబుతారు. అదే పద్ధతి రాజస్థాన్ అవలంభించి Finance Bill కొత్తగా యీ సంవత్సరం తెచ్చారు. Parliament కూడ procedure లో మార్పులు తెచ్చి అమలుపరచామని చెప్పారు. దానిని గౌరవించి రాజస్థాన్ గవర్నమెంటు Finance Bill తెచ్చి Buddget proposals అయిపోయిన తరువాత, ఆ proposals అన్నీ వివిధ section అయా Act కు సంబంధించి amendments తెస్తున్నారు. అందువల్ల రెండూకూడ ముందే చెప్పామనే వారి పాయింట్ నిలవదు ఎందువల్లనంటే ముందు చెప్పలేదు. గనుక 5 సంవత్సలాలకు ముందే చెప్పామంటే సరిపోదు. (2) Finance Bill కు procedure ఉన్నది కనుక దానిని question చేయుటలేదు. ఎప్పుడు పడితే అప్పుడు తెచ్చుకోవచ్చును. Etiquette ఏమంటే—ఈ సంవత్సరం ఈ proposals తీసుకురాబోతున్నామంటే బిల్లు తీసుకురాలేదేమని మేము అడుగనక్కరలేదు. తమరు సెలవిచ్చింది ఏమంటే-Finance Bill provisions అడ్డం వస్తాయా అంటే అడ్డం రావు గనుక వారికి ఉపయోగపడతాయి. బడ్జెటులో proposals లేకుండ తీసుకురావటం Parliamentary Etiquetteను అగౌరవపరచటం అవుతుంది. Finance Bill కు Procedure ఉన్నది. దాని ప్రకారం ఎప్పుడు పడితే అప్పుడు బిల్లు తీసుకు రావచ్చును. అందువల్ల ఈ House కు తెలియజేయకుండ తీసుకురావటం అగౌరవమని మనవిచేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఈ బిల్లుకు స్పీకరుగారు పర్మిషన్ యిచ్చారు అని ఒక కొత్త పాయింట్ తీసుకు వచ్చారు. రూలు 103లో, స్పీకరుగారి పర్మిషన్ ప్రివిలేజితోగాని, Finance Bill procedure తో గాని సంబంధం ఉన్నట్లు కనబడదు దీనిలో. Even before it is introduced you may order publication" అని ఉన్నది. ఒకవేళ గవర్నరు పర్మిషన్ యిచ్చినా దీనికి కూడ యిచ్చే ఉంటారు కదా—ఇచ్చినప్పటికీ privilege కి ఏమీ అడ్డురాదు. అందువలన మంత్రిగారు కొత్త confusion తేవద్దని మనవిచేస్తున్నాను. ముందుగానే బడ్జెట్ ప్రపోజల్సు అనేవాటిని చెప్పివేయుట సభా మర్యాదకు తప్పకుండ లోపమే. ఇకముందు అటువంటివి జరగకుండ ఉంటే మంచిదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:— I will give my ruling tomorrow.

POINT OF INFORMATION.

RE: ANNOUNCEMENT OF POLICY STATEMENTS BY MINISTERS DURING THE LEGISLATURE MEETINGS.

Mr. Speaker:— Yesterday, hon. Sri T. Viswanatham raised another question with regard to hon. Minister for Prohibition having made a policy statement which amounts not exactly to a breach of privilege but atleast breach of good-faith, if I remember right. I do not have his note before me. I have considered about it and I have also read the statement made by the hon. Minister. It is not exactly a policy statement that he has made....

శ్రీ తెన్నేటి విశ్వనాథం:- అధ్యక్షా, నిన్న Indian Express లో హైదరాబాద్ జూన్ 24 వ తేదీ క్రింద వచ్చిన news item లోని సంగతులు చెబుతాను:

> "Hyderabad: June 24: Mr. M. R. Appa Rao, Minister for Excise, today announced here that he would convene a Conference on July, 5th to consider various issues arising out of Prohibition Policy...."

ఒకటి తరువాత ఒకటి ఏమి issues ఉన్నవో చెప్పారు. He would like to be guided by public opinion. అంటే ఆయన పిలవబోయే conference లో వచ్చే conclusions వీలైనంతవరకు అమలులో పెట్టుటకు ఆయనకు ఉద్దేశం ఉన్నది. ఆ conference లో ఆలోచించవలసిన విషయాలు వరుసగా చెప్పారు. 1. Partial prohibition or complete prohibition, 2. Neera Societies, 3. Dual supervision, 4. Social worker's role, 5. Excise areas, He thought that it was a valid one and the Committee headed by a senior officer of the Board of Revenue would go through all the representations and make recommendations to the Government. ఈ విధంగా ఆయన పిలవబోయే conference విషయమై definite announcement చేశారు. నిన్న నేను ఈసంగతి చెప్పినప్పుడు ముఖ్యమంత్రిగారు జోక్యం కలిగించుకొని చెప్పారు: ఇది కమిటీ కాదు, conference అన్నారు. కమిటీకి conference కు భేదము ఏమిటి? కమిటీ చాలరోజులు కూర్చుంటుంది. ఎప్పుడో రిపోర్టు చేస్తుంది. Conference అనేది ఒకటి రెండు రోజులు కూర్చొని కొన్ని conclusions కు వస్తుంది. ఆ conclusions బట్టి మంత్రిగారు guide అవుతామన్నారు. ఒకవేళ ఆ conclusions తో సంబంధం లేదు, ఊరికే conference పిలిచాము అంటే, అటువంటి వాదం నిరర్థకం అవుతుంది. అందువలన ఒక definite ఉద్దేశంతో ఆ conference పిలుస్తున్నాను. మేము ఇక్కడ అనేక పర్యాయాలు prohibition ను scrape చేయాలని చెబుతున్నప్పుడు, ఏమాత్రం public opinion తో, opposition opinion తో సంబంధం లేకుండా పట్టుదలగా prohibition ను అమలు జరుపుతామని ప్రభుత్వం తరఫున జవాబులు చెబుతూ, ఇప్పుడు దానికి మార్పులు సూచించుటకు conference పెట్టారు. Conference పిలవటంలో ఉద్దేశం మంచిదే. Conference conclusions మంచివి అయినప్పుడు మంత్రిగారు వాటిని అమలులో పెట్టుటకు సిద్ధముగా ఉంటే, conference idea తప్పులేదు. కాని ఇక్కడ శాసనసభలో మేము అడిగినప్పుడు ఎంతమాత్రం

వీలులేదని చెప్పి బయట అటువంటి announcement చేస్తే అది సభా మర్యాదకు లోపమని మనవిచేస్తున్నాను. ఇది కేవలం ఎవరో అడిగిన ప్రశ్నకు యథాలాపంగా చెప్పిన జవాబుకాదు. వారు ఎనౌన్స్‌మెంట్ చేశారు. ఏ ఏ పాయింట్స్ ఆ కాన్ఫరెన్స్ కన్సిడర్ చేయాలో చెప్పారు. "I would like to be guided" అని కూడ చెప్పారు. అది కమిటీలాంటిదే. దానికి టరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ కూడ ఉంది. కమిటీ అయితే చాలారోజులు కూర్చుంటుంది. కాన్ఫరెన్స్ అయితే ఒకటి రెండు రోజులు కూర్చుంటుంది; ఒక నిర్ణయానికి వస్తుంది. దానియొక్క ప్రభావము తప్పకుండా గవర్నమెంట్ పైన ఉంటుంది. ఇక్కడ కాదు కాదన్నదానికి ఆయన ఒక మార్పు చేశారు. మాకు ఇష్టమైన మార్పే అనుకోండి. అది ఇక్కడ చేయకుండా, బయట ఎనౌన్స్ చేయటం అన్నది సరైనది కాదు. ఎవరో మెంబర్లు వచ్చి గవర్నమెంట్ ఏదో మారుస్తున్నారటకదా అని అడిగారు. ఎందుకో?— అని అడిగాను. ఎక్సైజ్‌లో అన్నారు. వారెక్కడ మారతారండి అన్నాను. లేదండి, మంత్రి అప్పారావు గారు స్టేట్‌మెంట్ చేశారు అని పత్రికలో ప్రచురించబడింది నాకు చూపించారు. అంటే ఇతరులకు ముందుగా తెలిసిపోయింది అన్నమాట. మేము సభలో శనివారం కూర్చున్నాము. సోమవారం ఉదయానికి ఇతరులకు తెలిసినది మాకు తెలియకపోతే— చాలా కష్టపడి, బాధపడి, వ్యయప్రయాసలకు లోనై మేము మెంబర్లుఅయి, ఇక్కడకు వచ్చి కూర్చున్నప్పుడు— మాతో శనివారం ఒకలాగా చెప్పి, ఆదివారం ఇతరులకు మరొక సంగతి చెబితే— తప్పకుండా మెంబర్స్‌కు— నామటుకు నాకు కించపరచినట్లే కనుపించింది. మేమిక్కడ ఎన్నిప్రశ్నలు వేసినా, ఏమీ మార్పురాలేదని గట్టిగా ఇక్కడ సమాధానం చెప్పి, అవతల బయట ఎనౌన్స్‌మెంట్ చేస్తే— ఇంతేకదా, యీ మెంబర్స్‌యొక్క వేల్యూ అని అనిపించింది. నాకు అనిపించినపుడు అందరికీ అనిపిస్తుంది. అందుచేతనే ఇది సభా మర్యాదకు లోటని మనవిచేస్తున్నాను.

Sri N. Sanjiva Reddy :—Mr. Speaker, Sir, it is not a Committee. After all, Mr. Apparao wanted to consult some people. It is not a regular committee appointed in the sense of a Legislature Committee or a Government Committee. Mr. Apparao the Minister for Excise and Prohibition would certainly consult a few individuals—they may 'be leaders of the opposition, they may be his own party people, they may be some people unconnected with the Legislature completely' Therefore he just wanted to consult people so that he could take steps to make prohibition more effective; that is the intention. When press men asked him how he is going to take steps he said that. There is no intention of a Committee of the legislative type. A consultative committee is different from a regular committee either of the Legislature or the Government. Consulting a few people is entirely different. Mr. Apparao's intention was that he would consult a few friends—they may be opposition. leaders, they may be Sarvodaya people—he is also contemplating to consult some Sarvodaya people outside and some Congress members also. Consultation does not necessarily mean it is a regular House Committee or a Governmental Committee.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—నేను క్లియర్‌గానే చెప్పాను. వారు కన్సల్ట్ చేస్తామని యథాలాపంగా చెప్పిందికాదు. కాన్ఫరెన్స్ కన్వీన్ చేస్తామని చెప్పారు. ఈ ఇష్యూస్‌లన్నీ కన్సిడర్ చేస్తామని చెప్పారు. శనివారం యీ ప్రొహిబిషన్ గురించి ప్రశ్నలు వచ్చినపుడు కూడ "మేము కన్సిడర్ చేయము" అనిచెప్పారు. మిమ్మల్ని ఇక్కడ కన్సల్ట్ చేయముఅన్నారు. వెంటనే ఆదివారం బయట మరొక స్టేట్‌మెంట్ ఇవ్వటం సరిగా లేదు. శుక్రవారమో, శనివారమో దానికి సంబంధించిన ప్రశ్నలు వచ్చినపుడు "మేము ఆలోచిస్తాము; ఒక కాన్ఫరెన్స్ ఏదైనా పెట్టి ఆలోచిస్తాము" అని చెప్పినట్లయితే అది చాలా శుభ్రంగా ఉండేది. కాన్ఫరెన్సు పెట్టాలనే ఐడియాను మంత్రిగారు ఇక్కడ జేబులో పెట్టుకొని, తర్వాత బయట దానిని ఎనౌన్స్ చేయటం అది సభామర్యాదకు లోటని మనవిచేస్తున్నాను. ఇవాళ యీ విషయం అయింది. రేపు ఇంకా సీరియస్ ప్రపోజల్స్ ఇక్కడ చెప్పకుండా, బయట ఎనౌన్స్ చేయవచ్చును. అవి మాకు ఇష్టం లేనటువంటి ప్రపోజల్స్ కావచ్చును. కాబట్టి మన సభా మర్యాద మెయిన్‌టెన్ చేయటం కొరకు ప్రభుత్వం ఇక్కడే ఎనౌన్స్‌మెంట్స్ చేస్తే బాగుంటుందని ఇక్కడ చేయకుండా, బయట చేయటం సభా మర్యాదకు లోటని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి:—ఇప్పుడు రెండు విషయాలు ఉన్నవి. ప్రభుత్వ పాలసీకి సంబంధించిన ప్రకటన శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు శాసనసభలోనే ప్రకటన చేయాలిగాని బయట ప్రకటన చేయకూడదు. అది ఒక విషయము. ప్రభుత్వం తన పాలసీమీద ఇక్కడ శాసనసభ్యుల అభిప్రాయం తీసుకోవటం, బయట ఉన్న ప్రజల అభిప్రాయం తీసుకోవటం—ఇది రెండవ విషయము. ఇప్పుడు బయట జరగబోతున్న మీటింగ్‌గాని, కాన్ఫరెన్స్‌గాని వారి అభిప్రాయం తీసుకొనే మేరకే జరుగుతుంది తప్ప ప్రభుత్వం అభిప్రాయం మార్చుకొనే దానికి కాదు. అదేరకంగా శాసనసభ్యులు అభిప్రాయం చెప్పదలచుకొంటే వారిక్కడ తమ అభిప్రాయం తెలుపుకోటానికి ఆటంకమేమీ ఉండదు. అందుచేత శాసనసభ సమావేశము జరుగుతున్నప్పుడు బయటివారి అభిప్రాయం తీసుకోకూడదు అన్న అభిప్రాయం సరైందికాదు. ప్రభుత్వం తన పాలసీ మార్చుకోటానికే ఆ కాన్ఫరెన్స్ పిలుస్తున్నట్లు వారు చెప్పలేదు. ఆవిధంగా ప్రచురించబడలేదు కూడ. అయితే మంత్రులు యీపాటి చిన్న ప్రకటన కూడ శాసనసభ సమావేశం జరుగుతున్నప్పుడు బయట చేయనే చేయకూడదంటే, ప్రభుత్వానికి సంబంధించిన— రోజువారీ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన అనేక విషయాలలో మంత్రులు ఎన్నో ప్రకటనలు చేయవలసి ఉన్నప్పుడు అవన్నీ ఇక్కడనే చేయాలంటే అందుకు ప్రత్యేకంగా కొంతకాలం ప్రతిరోజు ఇక్కడ కేటాయించవలసి ఉంటుంది. (మంత్రులు ప్రతిరోజు స్టేట్‌మెంట్స్ ఇవ్వటానికి కొంతకాలం ప్రత్యేకించి ఇవ్వాల్సి ఉంటుంది). అట్లాంటి అవకాశం ఇక్కడ ఉండదని నేను అనుకొంటూ, వీలైనంతవరకు ఇక్కడ చెప్పటం మంచిదని నేను భావిస్తూ, ఇప్పుడు విశ్వనాథంగారు చెప్పిన

విషయంలో మాత్రం వేరకమైన పాయింట్ ఎరయిజ్ కాదని మీకు మనవిచేస్తున్నాను.

Mr. Speaker :—While I agree with many of the points raised by Mr. Viswanatham, so far as this particular statement is concerned I very much regret I am not able to agree with him. The hon. Minister while stating the exact conditions as prevailing today said that he would call for a conference of all prominent people of different shades of opinion and obtain their views; then after obtaining their views perhaps either he or the Government might decide their policy. It is not as though he was making a statement laying down or enunciating the policy of the Government to be followed in future. But all the same I feel that when the House is in sessions, it is not desirable or advisable for any member of the Government particularly any Minister of the Government to make any policy statement or any important statement because I consider that this House is not only the source but the fountain-head from which the authority and the power of the Government flow. For that reason when the House is in sessions, it is not advisable for the Government to make any statement. So far as this particular statement is concerned I consider that it is not an important policy statement but it might be argued and urged on behalf of the Government that there may not be an occasion for them to announce their policy or make a policy statement in the House. As all of us know, by putting questions, by calling attention of the concerned Ministers under rule 74 and by putting short notice questions in all these methods the attention of the Government is drawn to particular aspects as they exist. In all such cases Government certainly make a statement and the concerned Minister can make a policy statement. Even if there is no such occasion, still any concerned Minister can, with the permission of the Speaker, make a statement. So I am of opinion and it is my considered opinion that when the House is sitting it is not desirable for any Minister or Government to make any statement.

Sri K. Brahmananda Reddy :—In the last sentence of your ruling you were pleased to use the word "statement". I suppose you mean it as "policy statement".

Mr. Speaker : I meant "any important statement".

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

AMENDMENT TO THE ANDHRA PRADESH CEILING ON AGRICULTURAL HOLDINGS RULES, 1961.

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) :—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 24 of the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Act, 1961 a copy of the Amendment to the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Rules, 1961 published in the Andhra Pradesh Gazette, Rules Supplement Part, I, dated 17th May 1962.

Mr. Speaker :—Paper laid on the Table.

RULES ISSUED UNDER SECTION 7 OF THE ANDHRA PRADESH (TELANGANA AREA) IJARA AND KOWLI LAND CANCELLATION OF IRREGULAR PATTAS AND ABOLITION OF CONCESSIONAL ASSESSMENT ACT. 1961

(G.O. Ms. No. 683, Revenue, dated 1st May, 1962).

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to lay on the Table under section 7 of the Andhra Pradesh (Telangana) Area Ijara and Kowli Land Cancellation of Irregular Pattas and Abolition of Concessional Assessment Act, 1961, a copy of the rules issued in G.O. Ms. No. 683, Revenue, dated 1st May, 1962 and published at pages 163-164 of the Rules Supplement to Part I of the *Andhra Pradesh Gazette* dated 24th May, 1962.

Mr. Speaker :—Paper laid on the Table.

NOTIFICATION ISSUED UNDER SECTION 11 (1) OF THE ANDHRA PRADESH (ANDHRA AREA) MOTOR VEHICLES TAXATION ACT, 1931.

TheMinister for Labour and Transport (*Sri B. V. Gurumurthy*):—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the notification issued under section 11 (1) of the said Act, published at page 378 of Part I of the *Andhra Pradesh Gazette*, dated the 13th February, 1958.

Mr. Speaker : Paper laid on the Table.

NOTIFICATION ISSUED UNDER SECTION 11 (1) OF THE ANDHRA PRADESH (ANDHRA AREA) MOTOR VEHICLES TAXATION ACT, 1931.

(G.O. Ms. No. 446, Home (Tr. II) Department, dated 18th December, 1959.

Sri B. V. Gurumurthy :—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the notification issued under section 11 (1) of the said Act, with G.O. Ms. No. 446, Home (Tr. II) Department, dated 18th February 1959 and publishd in Part I of the *Andhra Pradesh Gazette*, dated 12th March, 1959.

Mr. Speaker : Paper laid on the Table.

[G.O. Ms. No. 101, Home (Tr. II) Department, dated 16th January, 1962].

Sri B.V. Gurumurthy :—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Taxation Act, 1931 (Act III of 1931) a copy of the notification issued under section 11 (1) of the said Act, with G.O. Ms. No. 101, Home (Tr. II) Department, dated 16th January 1962 and published in Part I of the *Andhra Pradesh Gazette* dated 15th February 1962.

Mr. Speaker :—Paper laid on the Table.

[G.O. Ms. No. 190, Home (Tr. II) Department, dated 29th January, 1962].

Sri B. V. Gurumurthy :—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the notification issued with G.O. Ms. No. 190, Home (Tr. II) Department, dated 29th January, 1962 and published in Part I of the *Andhra Pradesh Gazette* dated 15th February, 1962.

Mr. Speaker : Paper laid on the Table.

GOVERNMENT BILL.

The Andhra Pradesh Land Revenne (Additional Assessment) Bill 1962

* శ్రీ కె. వి. నారాయణ రెడ్డి ( ):— అధ్యక్షా, భూమిపై శిస్తును పెంచాలని రెవెన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన బిల్లుపై నిన్నటినుంచి చర్చలు జరుగుతున్నాయి. అసెంబ్లీ బైటకూడా తర్జన భర్జనలు బాగానే జరుగుతున్నాయి. ఈ బిల్లుపై ఎన్నో point of orders వస్తున్నాయి, objections వస్తున్నాయి. ఈ బిల్లులో Statement of objects and reasons లో చెప్పినవి సరిగా లేవు కనుక amendment తీసుకువచ్చి ఈ బిల్లును వాపస్ తీసుకుంటే బాగుంటుందని మొదతే చెబుతున్నాను. "There is considerable disparity in the standard assesment or the land revenue assessment payable in the Andhra and Telangana areas of the State and in the area transferred to this State from the Madras State under the Andhra Pradesh and Madras (Alteration of Boundaries) Act, 1959...." అని ఇంతవరకే Statement of objects and reasons లో యిచ్చి ఈ బిల్లు తీసుకువచ్చివుంటే దానికేమీ అభ్యంతరం లేదు. Assessment ఎక్కువ చేద్దామని కూడా చెప్పారు. ఇది తగదు. దీనికి యిది సమయం కాదు. Statement of objects and reasons లో దానికి schedule కావాలి. సమయం కావాలి. చర్చించవలసిన అవసరం ఉంది. పబ్లిక్ ఒపీనియన్ సేకరించవలసిఉంటుంది. దీనిపై ఎన్నో commissions

(*Sri K. Punnayya in the Chair*)

reports వచ్చినాయి. కొద్దిరోజులక్రితమే అనంతరామన కమిటి అని land reforms committee ఒకటి వచ్చినది. Land revenue assessment, old tax, దీనిని increase చేసినట్లయితే public opinion ఏ రీతిగా ఉంటుంది. ప్రభుత్వానికి ఏమైన ఉపయోగమా అనేది దానిలో వారు దీర్ఘంగా చర్చించినారు. Taxation Enquiry Committee అని ఒక కమిషన్ 1953-55 లో ప్రాంతాల వారీ reports అన్నీ Government of India కు submit చేసినారు. ఈ Commission యొక్క reports quote చేయకుండా నేను కొన్ని విషయాలు చేప్పదలచుకున్నాను. Statistics తీసుకువచ్చి ఈ విషయంలో ఎక్కువదీర్ఘంగా చర్చించవలసిన అవసరం లేదనుకుంటాను. ఈ బిల్లు Select Committee కి refer చేస్తున్నారు కాబట్టి ఆ level లో చర్చలు చాల close గా జరుగుతాయి కాబట్టి కొన్ని విషయాలే నేను చెబుతాను. అసలు ఈ బిల్లు తీసుకురావలసిన అవసరం ఎందుకు వచ్చింది? రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 1956 నుంచి 1961

వరకు 175 కోట్ల 34 లక్షలు ఖర్చు పెడదామని అంచనా వేసినది. అంచనాల కంటె ఎక్కువ ఖర్చుపెట్టవలసివచ్చినది. రు. 180, 65 లక్షలు ఖర్చుపెట్టినారు. 1491 లక్షల రూపాయలు ఎక్కువ ఖర్చు అయినది. Deficit financing కాబట్టి వాటిని ఎట్లా పూర్తి చేయాలి అని మూడవ పంచవర్ష ప్రణాళికలో taxes raise చేయాలనుకొని యిది తీసుకువచ్చినారు. ఆ 14 కోట్ల రూపాయలు కాక మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 305 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలెను కున్నారు. దానిలో State contribution 91 కోట్ల రూపాయలు అని చెప్పి నారు. తరువాత plan revise చేసి 91 కోట్ల రూపాయలు State contribute చేయజాలదు. 75 కోట్ల 41 లక్షలు మాత్రమే contribute చేయగలుగుతాము అన్నారు. 26 కోట్ల 6 లక్షల రూపాయలు కొరత వస్తుంది. ఈ financial gap ను ఎట్లా పూర్తిచేయాలి ? Third Finance Commission కు submit చేసిన memorandum లో clear గా ఉన్నది. దానిలో మన State finance position బాగాలేదు. దాదాపు 60 కోట్ల రూపాయలు కావలసి ఉంటుంది. 60 కోట్ల రూపాయలకు Government of India నుంచి ఎక్కువ resources వస్తేనే తప్ప మన State లో additional taxation capacity లేదని వారు clear గా చెప్పారు. Third Finance Commission కు మన State Finance Department సమర్పించిన memorandum లో ఈ విషయాలు చాలా చక్కగా ఉన్నాయి. దాదాపు 35 కోట్ల రూపాయలు tax లకు మనం ఖర్చుపెట్టవలసివస్తున్నది. 35 కోట్లు additional tax పోగా యింకా 60 కోట్లు మనకు అదనంగా అవసరం ఉంటుందని దానిలో mention చేసినారు.

Deficit in Third Plan resources	Rs. 26,60,00,000
Interest on the loan given to finance Nagarjunasagar project to end of 1960-61.	7,80,00,000
Additional grants to Zilla Parishads and Panchayat Samithis.	6,00,00,000
Improvement of salaries of Government Servents and Pensionary Benefits.	13,28,00,000
Maintenance of roads	6,00,00,000

ఈ రీతిగా 59 కోట్ల 65 లక్షల రూపాయలు—round figure 60 కోట్లు కావాలని చెప్పినారు. ఈ 60 కోట్ల రూపాయలే కాదు. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఒక సంవత్సరం అయిపోయింది. ఇంక 4 సంవత్సరాలలో 35 కోట్ల రూపాయలు additional taxation రావలసివస్తుంది. ఇప్పుడు ఈ 35 కోట్ల additional tax, 14 కోట్ల రూపాయలు రెండవ పంచవర్ష ప్రణాళికలో లోటు, అదికూడా యిప్పుడే పడుతుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో First year election వచ్చినది కాబట్టి అప్పుడు tax పెంచలేదు. ఇప్పుడు taxs పెంచాలనుకున్నారు. Land revenue arrears collect చేస్తున్నారు అని యిక్కడ adjournment motions వచ్చినాయి. Short notice questions వచ్చి

నాయి. అది సభవారందరికీ తెలిసిన విషయమే. ఇంతవరకు ఉన్న పన్నుల భారం కొంతవరకు మనవిచేస్తాను.

ఫినాన్స్ డిపార్టుమెంటు వారిచ్చిన మెమొరాండంలోని వివరాలను చూస్తే 1956 నుండి 1961 లోపల ఎన్ని రకాలైన పన్నులు విధించబడినాయో, సామాన్య ప్రజానీకం మోయవలసిన పన్నుల భారం ఎంత విపరీతంగా పెరిగి పోయిందో తమకు తెలుస్తుంది. 1956-57 లో స్టాండర్డైజేషన్ ఆఫ్ ల్యాండ్ రెవిన్యూ అనే పేరుతో 70 లక్షల రూపాయిలు వసూలు చేశారు. అదే సంవత్సరములో 25 శాతం వెట్ అసెస్‌మెంట్ అధికంగా పెంచారు. 1957-58లో అడిషినల్ వెట్ అసెస్‌మెంట్ (ఆంధ్రప్రదేశ్ అమెండ్‌మెంట్) ఆక్టును తీసుకు వచ్చారు. ఆదే సంవత్సరములో యింకా షుగర్ కేన్‌పైన పన్ను పెంచారు. ఇంక్రీజ ఆఫ్ వాటర్ రేట్ అని 50 శాతం పెంచారు. ల్యాండ్ రెవిన్యూపై సర్ ఛార్జి తెచ్చిని తీసుకు వచ్చారు. ఇంకా కొన్ని కమర్షియల్ క్రాప్స్‌పై స్పెషల్ అసెస్‌మెంట్ వేశారు. ఈ విధంగా రెండవ ప్రణాళికా కాలంలో 24 కోట్ల 49 లక్షల రూపాయలకు యీ పన్నులను పెంచారు. ఇందులో 10 కోట్ల 44 లక్షల వరకు భూమిపైన పన్నే వుంది. ఈ విధంగా పోనుపోను నేషనల్ ఇన్‌కంతో సంబంధం లేకుండా పన్నులు హెచ్చుచేసుకుంటూ పోవడం జరుగుతున్నది. నేషనల్ ఇన్‌కంకు, టాక్సేషన్‌కు సంబంధం వుండాలనే విషయం కూడా మనవాళ్ళు మరచిపోయినట్లుగా కనబడుతున్నది. ఇతర అండర్ డెవలప్డ్ కంట్రీస్ ఏ విధంగా వ్యవహరిస్తున్నారో చూడండి.

Haskel P. Wald, in his book "Taxation on Agricultural land in under-developed countries" says: "Statistics can be cited for any number of countries, illustrating the extent to which the land tax receipts tend to lag behind the growth in land values and crop production. In India, the land revenue of seven Part-A states rose by about 50 percent. పన్నులు విధించేముందు జాతీయాదాయాన్ని గమనించండి. దేశంలో యితర వస్తువుల ధరవరలు ఏ ప్రమాణంలో వున్నాయో చూడండి. సామాన్య ప్రజానీకం, తమ కనీస అవసరాలకు, యితర జీవనావసరాలకు ఏ విధంగా ఖర్చు చేయవలసి వస్తున్నదో పరిశీలించండి. ఈ ఆరు సంవత్సరాలలో 60 శాతం వరకు మనం పన్నును పెంచాము. ఇతర దేశాలను చూడండి. 1938-39 నుంచి 1951-52 వరకు ఇలా ఉంది.

"Although the index of wholsale prices of major agricultural commodities presumably provides the rough gauge to the trend in national income, the land values advanced by approximately 50 to 60 per cent during this period."

"In Mexico where economic growth has been rapid in recent years, revised assessments accounted for an increase of about 60 percent between 1943-49. The total national income of Mexico increased by 160 percent."

మన ప్రభుత్వంవారే అందజేసిన స్టాటిస్టికల్ బులిటెన్‌లో ఆ విషయాలన్నీ జిల్లావారీగా వున్నాయి.

At page 17 of the Statistical Bulletin, the statement showing provisional estimate of District-wise income, figures are given for the year, 1955-56 and 1960-61.

Anantapur District	5.56
Chittoor District	4.77
Cuddapah District	3.37
East Godavari District	7.16
Guntur District	8.67
Krishna District	7.76
Kurnool District	5.04
Nellore District	5.42
Srikakulam District	5.38
Visakhapatnam District	6.28
West Godavari District	6.19
Hyderabad	7.89
Khammam District	2.29
Karimnagar District	3.99
Medak District	3.30
Nalgonda District	3.79
Nizamabad District	3.48
Warangal District	3.33

తెలంగాణాలో ఒక్క నిజామాబాద్ ప్రాంతంమట్టుకు నిజాంసాగర్ నీటి వనరు కలిగివుంది. గనుక అక్కడ యావరేజి 3.33 వుంది. ఇక, మిగతా ఏ ప్రాంతములోను సరియైన వనరులు లేవు. కనుక, ఆ ప్రాంతములోని రైతాంగంపై యీ పన్నులు మోయలేని భారంగా వున్నది.

ఈ సందర్భంలో మన స్టేట్ యొక్క వేస్‌మీన్స్ పొజిషన్ బాగుండక పోవడానికిగల కారణాలనుకూడా మనం చూడాలి. రెండవ ప్రణాళికా కాలములో పవర్, ఇర్రిగేషన్‌ల క్రింద మనం చాలా డబ్బు కేటాయించాము. అంతకంటే, ఎక్కువే ఖర్చు అయింది. అంతేగాక, నాగార్జునసాగర్ యొక్క నిర్మాణానికికూడా మనం పెద్ద మొత్తాన్ని కేటాయించుకొనవలసి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం గనుక ఆ ఖర్చు భరిస్తే మనకు ఆ మొత్తమంతా మిగిలి, దానిని మైనర్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులకు మళ్ళించడానికి అవకాశముండేది. ఇప్పటి విధానం ప్రకారమే యికముందుకూడా కొనసాగితే 20,24 ఏళ్ళవరకు యీ భూములు అభివృద్ధి చెందడానికి అవకాశమే వుండదు. చేసిన ఖర్చును తిరిగి సమకూర్చుకొనడానికి ప్రభుత్వం తిరిగి తిరిగి భూమిపై పన్నులు పెంచుకుంటూ పోవలసి

వస్తుంది. కనుక, ఇప్పటికైనా కేంద్రం ఆ ఖర్చును భరించే విధంగా చేస్తే బాగుంటుందని మనవిజేస్తున్నాను. స్వాతంత్ర్యం పొందిన యితర దేశాలను గమనించండి. వారు ఎంతవరకు భూమిపై పన్ను వేస్తున్నారో చూడండి. అన్ని దేశాలలోకి మన దేశం ఆ విషయంలో ముందు వుంటున్నది. యు. కె. లో యీ విషయమై ఏ ఏ దేశాలు ఎంతెంత భూమిపై పన్ను విధిస్తున్నాయనే విషయంపై రిసెర్చి జరుగుతున్నది. ఇతర అభివృద్ధి చెందవలసివున్న దేశాలలో భూమిపై వారు ఎంతెంత పన్ను విధిస్తున్నారో 62వ పేజీలో వుంది.

At page 62, figures for some of the countries are given :

	Percent
India	9
Panama	8
Mexico	5
Burma	5
Costa Rica	5
Pakistan	5
Chile	4
Cuba	4
Iran	4
Nicaragua	3
Guatamala	3
Brazil	1

ఒక్క ఇండియాలోనే అన్ని దేశాలలోకంటే ఎక్కువగా వుందని దీనివలన తెలుస్తుంది. 'అభివృద్ధి కార్యక్రమాలు మనం అనేకం చేపట్టాము గనుక యీ విధంగా అధికంగా పన్నులు వేసుకొనవలసి వస్తున్నది' అని ప్రభుత్వం అనవచ్చు. 'మద్రాసునుండి, ఆంధ్ర ఏర్పడడం, ఆంధ్రనుండి ఆంధ్రప్రదేశ్ ఏర్పడడంలో వచ్చిన సెటిల్మెంటు వ్యత్యాసాలను సరిజేయడంలో కొంత యీ విధంగా అవుతున్నదని, ఆ తరువాత, ప్రొడక్షన్‌కూడ పెరిగింది కాబట్టి ఆ మేరకు టాక్స్ పెరగక తప్పదని'కూడ ప్రభుత్వం చెప్పవచ్చును. కాని యీ విషయంలో ప్రభుత్వానికి ఒక ప్రిన్సిపుల్ వున్నట్లుమాత్రం కనబడడంలేదు.

Land tax పెంచడం సులభంకాదు. మన భారత దేశం predominantly agricultaral country. అంతేగాక, మన ఆంధ్ర ప్రదేశ్‌లో 80-90 శాతం ప్రజలు direct గానో, indirect గానో వ్యవసాయం వృత్తిగా ఆధారపడి వున్నారు. పన్నులు పెంచడానికి యిదిసమయం కాదు; యీ study చాలదని మనవి చేస్తున్నాను. Planning Commission, లోకనాథన్‌గారు ఢిల్లీలో start చేసిన Applied Economic Bureau మున్నగు ప్రభుత్వ ప్రయివేటు సంస్థలు కొన్ని

వున్నాయి. 1, 1½ సంవత్సరాలు research చేసి చూచి, భారత దేశం మొత్తం పైననే ఎట్లా చేయాలో అనేది Planning Commission కే suggest చేసినట్లయితే చాలా బాగుంటుందని నేనను కొంటున్నాను. Land tax పెంచడానికి కారణాలు ఏమిటి; incidence of taxation ఎక్కువవుతుందా; తక్కువవుతుందా అనేది చూడాలి. Canons of taxation వున్నాయి. Tax payer కు ability (to pay) వుందాలేదా అనేవి చూడడం immortant canon. Taxes వేయడంలో adminstrative difficulties లేకుండా చూచుకోవలసి వుంటుంది. ఎంత collection అవుతుందో, దానికి ఎంత ఖర్చు అవుతుందో చూడాలి. Tax పెంచేటప్పుడు కొన్ని principles వుండాలి——from the view point of equity (justice), from the view point of economic policy, from the view point of administration—యీ మూడు ముఖ్యమైనవి. ఈ మూడింటిని దృష్టిలో పెట్టుకొని చూస్తే land tax ను యిప్పుడు increase చేయవలసిన అవసరం నాకు కనబడుట లేదు. ప్రభుత్వం publish చేసిన బిల్లులో schedule లేదు. ఏ formula పైన ఆధారపడి తెచ్చారో నాకు గోచరించడం లేదు. బిల్లులో కొన్ని క్లాజులున్నాయి. Select Committee లో వస్తుంది; కాబట్టి యిప్పుడు విపులంగా నేను చెప్పడం లేదు. ఈ బిల్లుపైన చాల agitation వున్నది. దాని ద్వారా ప్రభుత్వం ఎంత సంపాదిస్తుందనే ప్రశ్న వున్నది. మొత్తం land revenue, cess కలిపితే 10, 11 కోట్లులేదు. వచ్చేది ఎంతో అంచనాలేదు. 5-6 కోట్లు అని ప్రభుత్వం వారంటున్నారు. మంత్రిగారు 10 కోట్లు రావచ్చునంటున్నారు. కొంత మంది గౌ॥ సభ్యులు 100 కి 100 పాళ్లు పెంచారు కాబట్టి ఎకరానికి 60 రూపాయల శిస్తు కట్టితే 20 కోట్లు రావచ్చు అంటున్నారు. నిజంగా 20 కోట్లు రూపాయలు వచ్చేటట్లయితే, మనది planning period కాబట్టి కొంత sacrificing spirit వుండాలని నేనిప్పుడు చెప్పుతాను. కాని, 5 కోట్లు కూడా రాదు. Cost of administration పెరిగి పోయింది. మిగతా States కంటే తక్కువే వుండవచ్చు. మన దగ్గర tax వసూలు చేసేందుకు సరైన విధానంలేదు. అసలు land tax అనవసరమా కాదా అనే విషయపై అనేకమంది economists చెబుతున్నారు. Land tax కంటే purchase tax వేస్తే బాగుంటుంది. Regulated marketing system పెట్టి, రైతు అమ్మేదానిపైన పన్ను వేస్తే బాగుంటుంది. ఇది యింకా preliminary stage లో వుంది. ప్రభుత్వం దానికి కొంత సమయం యివ్వాలి. Cost of administration తక్కువ చేసుకోవాలి. ఇప్పుడు కొన్ని డిపార్టుమెంటుల వల్ల ప్రయోజనం లేదు. 10 కోట్ల రూపాయల భారాన్ని రైతుల మీద వేయకుండా plan expenditure తగ్గించుకోవలసి వుంటుంది. అంతేగాని, యీ మాదిరిగా పెంచుతూపోతే, యిక దీనికి అంతం వుండదు. వచ్చే 5 సంవత్సరాలలో 50 కోట్ల రూపాయలు additional tax రూపంలో వసూలు చేస్తాము. ఇదంతా ఎక్కడ నుంచి వస్తుంది! Sales tax కంటే మనకు మరొకటి లేదు. ఎక్కువ ఆదాయం వచ్చేవన్నీ కేంద్ర ప్రభుత్వం చేతుల్లో వున్నాయి. కేంద్రం నుంచి మనం ఎక్కువ డబ్బు తీసుకోవలసి వుంటుంది. ఆ విషయం Statistical Bulletin లో clear గా mention చేశారు. Income-Tax, Excise duty, Estate

duty and Grants-in-aid. ఈ నాల్గింట్రి క్రింద యిదివరకు 17 కోట్లు 29 లక్షలు మాత్రమే వున్నది. Financial memorandam లో ఇండియా గవర్నమెంటు నుంచి దాదాపు———income tax 6 కోట్ల 16 లక్షలకు బదులు 18 కోట్ల 56 లక్షలు, Union excise duties 5 కోట్ల 97 లక్షలకు బదులు 12 కోట్ల 83 లక్షలు, Estate duty 19 లక్షలు, grants-in-aid మాత్రం 4 కోట్ల రూపాయలకు బదులు 10 కోట్ల రూపాయలు రావాలని వుంది. మొత్తం సంవత్సరానికి suggest చేసినది 42 కోట్ల 55 లక్షలు. Taxes లో elasticity లేదు. అందువల్ల ఎక్కువ పన్నులు వసూలు చేసేటట్లు లేమనని 30 వ పేజీలో clear గా వున్నది. "The State do not possess any elastic sources of revenue, except perhaps the sales tax." అన్నారు Land tax ఎక్కువ చేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందో నాకర్థం కావడం లేదు. Memorandum లో suggest చేసిన ప్రకారం 42 కోట్ల 55 లక్షలు రావలి. ఖర్చు చేసేదిపోగా అదనంగా 126 కోట్ల 30 లక్షలు అదనంగా రావాలి. మూడవ పంచవర్ష ప్రణాళికకు 110 కోట్ల రూపాయలు తక్కువ అవుతుంది. దీని ప్రకారం additional revenue సంవత్సరానికి 126 కోట్లు రావాలి. Central నుంచి వచ్చేది 17 కోట్ల 29 లక్షలు యిదివరకే యిచ్చారు. Central Government నుంచి aid మాత్రం తృప్తికరంగా వచ్చిందని బాహాటంగా ప్రకటనలు చేశారు. నేను అది యోగ్యం కాదనుకుంటాను. మన స్టేటు గవర్నమెంటుకు bargaining power తక్కువ అయినదా? ఇది వ్యవసాయ రాష్ట్రమని రైతాంగంపైన tax ఎక్కువ వేద్దామని చూస్తున్నారా? మామూలు రైతుకు కావలసిన కర్ర, కొడవలి మున్నగు వాటికి కావలసిన యినుము దొరకడంలేదు కాని tax పెంచుకుంటూపోతే ఎక్కడనుంచి తెస్తారు? ప్రభుత్వం యీ బిల్లును యింతటితో ఆపేసి, వారి ఖర్చులు తగ్గించుకోవాలి. Prohibition scrap చేసి డబ్బు సేకరించాలి తప్ప భూమిపన్ను పెంచడానికి యిది సమయంకాదు. All India level లో యీ విషయం ఆలోచించాలని ఇండియా గవర్నమెంటుకు వ్రాయాలి. Land tax ఎక్కువ చేయము అని ఇండియా గవర్నమెంటుకు గట్టిగా చెప్పాలి. 3rd Finance Commission కు submit చేసిన మెమొరాండంలో 45 కోట్ల రూపాయలు ఎక్కువగా రావాలని ప్రతిపాదన చేసిన దానిపై గట్టిగా వాదించి తీసుకురావాలని కోరుతున్నాను. మంత్రిగారు కూడ రైతాంగంనుంచి వచ్చినవారు, దీనిని prestige సమస్యగా తీసుకో కూడదు. ఈ 300 మందిలో నూటికి 90 మంది రైతాంగంనుంచి వచ్చిన వారే కాబట్టి, అందరూ బాగా ఆలోచించి, యీ బిల్లును వాపసు తీసుకుంటే బాగుంటుందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య:— అధ్యక్షా, ఇది ప్రజావ్యతిరేకమైన బిల్లు. పైగా రైతులను కలవరపెట్టే బిల్లు, ఈ బిల్లును నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లు సామ్యవాద సూత్రాలకుగాని ఆర్థిక సూత్రాలకుగాని canons of taxation లోని equity principle కుగాని సమన్వయపడి ఉన్నదా అనేది ఆలోచన చేయాలి. ఈబిల్లు origion ఏమిటో దేనిమీద ఆధారపడి తీసుకువచ్చారో కొంచెం ఆలోచించాలి. బిల్లు basis రెండు విధాలుగా చెప్పారు—మొదటిది అనంతరామన్ కమిటీ

రిపోర్టు, రెండవది Taxation Enquiry Committee report. వాటిలోని అన్ని అంశాలను పరిశీలించారా అంటే ఆవిధంగా చేయలేదు. వారు తీసుకున్నది కొన్ని అనుకూలమైన విషయాలను మాత్రమే. భూమిధర పెరిగింది, ధాన్యంధర పెరిగింది అన్నది మాత్రమే తీసుకుని ఈ బిల్లును బలపరుస్తున్నారు. అది న్యాయమా ? అనంతరామన్ కమిటీ రిపోర్టును ఆధారంగా చేసుకున్నపుడు తక్కిన విషయాలను కూడా తీసుకోవాలికదా. Production, cultivation కు సంబంధించి వారు చేసిన సూచనలను తీసుకోలేదు. Cost of cultivation బ్రహ్మాండంగా పెరిగిపోయింది. Ploughing cattle, manure, seeds, population impact, incidence విషయంలో చెప్పినవన్నీ తీసుకోకుండా పంట ధర పెరిగింది కాబట్టి పన్ను పెంచవచ్చునని చెప్పడం సబబుకాదు. ఏ logical deduction గా చూచినా రిపోర్టులలోని అన్ని అంశాలను ఆలోచన చేసి cumulative effect తో చట్టం తీసుకురావాలి కాని అనుకూలమైనవి మాత్రమే తీసుకుని చట్టానికి ఆధారం అనడం సబబుకాదు. 1954 లో Taxation Enquiry Committee 34 సంవత్సరాల క్రితం సెటిల్మెంటు ఆధారం చేసుకుని మెట్టపైన రెండు అణాలు మాగాణిపైన నాలుగు అణాలు పెంచి అంతకంటె పెంచడానికి లేదంటే 1954 లో కంటె ఇపుడు విపరీతంగా ధరలు పెరిగాయా ? 1954 కు ఇప్పటికి ధరలలో పెద్ద వ్యత్యాసం కన్పించడంలేదు. Taxation Enquiry Committee వారు graded taxation సూచించారు. One of the progressive methods of taxation గా క్రమానుగతంగా పన్నులు వేయడం సూచించారు. దానిని అంగీకరించారా ? పోనీ, ఈ చట్టం equitable consideration తో ఏమైనా తెచ్చారా అనేది ఆలోచించుదాము. 1960 వ సంవత్సరంలో చెప్పుకొన్నాము - జాతీయాదాయంలో వ్యవసాయోత్పత్తి 600 కోట్ల నుంచి 1200 కోట్ల వరకు పెరగాలంటే వ్యవసాయంపై ఎక్కువగా కేంద్రీకరించి ఎన్నో రకాలుగా సహాయం చేయాలని చెప్పారు. వ్యవసాయాదాయం జాతీయాదాయంలో రెట్టింపుకు పెరగాలంటే మనం ఇచ్చే ప్రోత్సాహం ఏమిటి ? ప్రోత్సాహం లేదు కాని అదనపు taxation ద్వారా ప్రోత్సాహం సన్నగిల్లి జాతీయాదాయం పడిపోయే అవకాశం ఉంది. దాని ప్రభావం, impact సర్వత్రా పడితే సర్దుకోవడం కష్టం అవుతుంది. Taxable capacity of ryots చూచినపుడు ఏ tax అయినా economic surplus, taxable surplus ఉంటేనే వేయాలి - according to economics, రైతుకు taxable surplus, economic surplus ఉందా? Economic Review of State లో 1960-61 లో వ్యవసాయోత్పత్తి తగ్గిందని అన్నారు. 1959-60 లో కొంత మెరుగు అని అన్నారు. 1961-62 లో బొటాబొటిగా ఉంది; అంత మెరుగు కాదు, తక్కువ కాదు అన్నారు. వ్యవసాయదారుని ఆదాయంలో ఋతుపవనాలమీద fluctuations మీద ఎరువులమీద ఎద్దులపైన జనాభా ఉత్పత్తి వల్ల కలుగుతూండే మార్పులను తీసుకుంటే ఆ economic surroundings data తీసుకుంటే taxable surplus రైతుకు ఉందా అని చూడాలి. అనంతరామన్ కమిటీలో కూడా సభ్యులైన రఘోత్తమరెడ్డిగారు, సీతారామరెడ్డిగారు చక్కని సూచనలు చేసారు. వాటిని మంత్రిగారు ఆలోచించినట్లు లేదు. మెట్ట

ప్రాంతాలలో విధి విరామం లేకుండా continuous crops వేస్తూండడంవల్ల fertility పోయిందని అన్నారు. Soil Erosion గురించి చెప్పారు. జనాభా పెరుగుదల గురించి కూడా చెప్పారు. బంజరు భూములను పేదలకు పంచి పెట్టాలనేది ప్రభుత్వ విధానం కాబట్టి రైతులు పశువులను మేపుకోవడానికి పచ్చిక బీళ్లు కాబట్టి ఆక్రమించుకున్న బంజరు భూములను పేదలకు ఇచ్చేటపుడు రైతు తన పశువులకుగాను పట్టాభూములలోనే కొంత బీడుగా పెట్టుకోవాలి. దానివల్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. ఆ మేరకు రైతు ఆదాయంకూడా తగ్గిపోతుంది. ఆ విషయంకూడా దృష్టిలోనికి తీసుకోవాలని చెప్పారు చాలా practical గా చెప్పారు. మాగాణి, మెట్ట వుండే రైతు మాగాణిపైన ఎక్కువ సారాన్ని వేస్తాడు. మెట్ట విషయం అంత లెక్క పెట్టుకోడు. మెట్టపైనకూడా సారం వేయాలంటే ఆదాయంకూడా తగ్గుతుంది. దానినికూడా పరిగణించాలని చెప్పారు. వీటి నన్నింటిని దృష్టిలో పెట్టుకుని taxable capacity ఉందా లేదా అని చూడాలి. Taxable surplus వుంటేనే రైతుపై పన్ను వేయాలి కాని లేకపోతే లేదు. Statement of objects and reasons లో ఎప్పుడో 30, 40 సంవత్సరాలనుంచి ఉంటున్న పాత పద్ధతి అని దానిని మార్చాలని భూముల ధర, ధాన్యం ధర పెరిగిందని చెప్పారు. కాని అది సరి అయిన పద్ధతి కాదు. Scientific data తో పన్ను వేస్తున్నామంటే అన్ని విధాలుగా Scientific గా ఉండాలి. Definite గా ఉండాలి. ఇది ఎవరికీ అనవసరంగా దెబ్బ తగిలేదిగా ఉండకూడదు. అలాంటి పద్ధతిలో scientific enquiry జరపాలి. ఏ sasib మీద జరగాలి? ఎప్పుడో 1954 లోనో 1934 లోను జరిగిన సర్వే సెటిల్మెంటును పరిగణలోకి తీసుకున్నారు. అప్పుడున్న భూముల స్థితికి యిప్పటి స్థితికిని soil erosion లో మార్పు వచ్చిందేమో చూడాలి. అదే కాకుండా ఒక గ్రామంలో రకరకాల భూములున్నాయి. ఆ భూములన్నీ చిలవలు పలవలుగా విభజింపబడినప్పుడు ఏది ఏ category క్రింద వస్తుందో ఏది ఏ category క్రిందకు రాదో అనే విషయాన్నికూడా పరిగణనలోకి తీసుకోవాలి. తరువాత local conditions ను దృష్టిలో పెట్టుకోవాలి. రైతుల economic conditions ను study చేయాలి. రాష్ట్రం మొత్తంమీద భోగట్టా సేకరించుకుని దానిని అనుసరించి రైతులమీద పన్ను వేయడం ఉపయోగకరంగా ఉంటుందో లేదో ఆలోచన చేయాలి. భోగట్టా ఏమీ లేకుండా అస్పష్టంగా ఉన్న అంశాలపైన ఆధారపడి తీసుకువచ్చిన పన్నును సామ్యవాద దృక్పథంలో చూచినా economic principles of taxation దృష్ట్యా చూసినప్పటికీ ఈ tax సమర్థించడానికి వీలులేదు. వేయడానికి వీలు లేదని చెబుతున్నాను. "Taxation లేకపోతే మూడవ పంచవర్ష ప్రణాళిక ఎలా జరుగుతుంది? ప్రాజెక్టులు కావాలంటే పరిశ్రమలు కావాలంటే, మీ నియోజకవర్గంలో పనులు చేయమంటారు. వరుసగా మాలమాదిరిగా కోరికలు చెబుతారు. అట్టి పరిస్థితులలో పన్నులు లేకుండా ఎట్లా" అంటారు ప్రభుత్వ పక్షమువారు. మనం ఏ బడ్జెటులో చూసినప్పటికీ రైతులమీద పన్ను పడని బడ్జెటు అంటూ వుండదు. అన్నింటికన్న ప్రధానమైన బరువు రైతుమీద పడుతోంది. వరుసగా మనం

పన్నులు వేసుకుంటూపోతే యీ బిల్లు last straw on the camels back వంటిది. ఈ బిల్లుద్వారా వేసిన పన్నుతో రైతు - మునిగిపోతున్నాడు. ఈ బిల్లు సక్రమంగా పాసైతే రైతు తప్పకుండా అణగిపోవలసిన సమయం వస్తుంది. ఆ రీత్యా కూడా యీ బిల్లును బలపరచడానికి వీలులేదు. ఇక సూచనలు చేస్తున్నాను. graded taxes ఎందుకు అమలుపరచరో అర్థం కావడంలేదు. సుందరయ్యగారు చెప్పారు. క్రమానుగతంగా వేయాలనే principle ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో తెలియదు. మోసేవాడిమీద మోసినంతబరువు పెట్టడం ధర్మం, న్యాయం కదా ? అది ఏమీ చేయరు. Fifteenth Labour Tripartite Conference లో 125 రూపాయలు నెలకు తిండికి అవసరమన్నారు కనుక ఆ taxes పైన సంవత్సరానికి 1,500 రూపాయలు అని ఒక హద్దు పెట్టి రైతులకు 1,500 రూపాయల తరువాత వచ్చే ఆదాయమును బట్టి పన్ను వేయడం సబబని చెప్పారు. Taxation Enquiry Committee ఆ విధముగానే చెబుతోంది. Economic principles of taxation కూడా అదేవిధముగా ఉన్నాయి. క్రమానుగతంగా పన్ను వేస్తే తప్పనిసరిగా వారు అనుకున్నంత రాకపోయినా ఒక scientific method మీద ఉంటుంది కనుక దానినిగురించి ఎవరూ బాధపడడానికి వీలుండదు. కాబట్టి ఒక హద్దుపెట్టి graded taxation వేయడం చాల సబబైనది. దానిని గురించి ఆలోచనచేయాలి.

* శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ (సామర్లకోట) :—అధ్యక్షా, ఈ Land Revenue (Additional Assessment) బిల్లును బలపరచడం అంటె చాలకష్టంగానే ఉన్నది. ఎంతకష్టం ఎంత బాధ ఉందంటే నిజంగా చెప్పరాని బాధ కలుగుతోంది. అయితే ప్రతిపక్ష సభ్యులు బాధపడేదానికంటె ఏమాత్రం తక్కువ బాధ పడడం లేదు. రైతులమీద assessment వేస్తున్నారు. అయితే రాష్ట్ర జనాభాలో 80 % ఉన్న రైతు, కూలి కుటుంబాలను పూర్తిగా బాగుచేయడానికి additional assessment అవసరమైనదనేది తర్జనభర్జన చేసుకుని అన్ని విషయాలు ఆలోచించిన తరువాతనే రాష్ట్రప్రజల దృష్ట్యా అవసరమనుకొని ప్రభుత్వం ఈ బిల్లును తెచ్చింది. అయితే రైతులను బాధపెడదాం, Camel నెత్తిమీద ఎక్కువ గడ్డివేసి చంపేద్దాం అని ప్రతిపక్ష సభ్యులు చెప్పినట్లు చులకనగా అనుకొని Land assessment తీసుకురాలేదని మనవిచేస్తున్నాను. అయితే ఈ బిల్లు ప్రతిపాదన జరిగిన తరువాత అసెంబ్లీలో నిన్నటినుంచి చర్చ జరుగుతుంది. మొట్టమొదట సుందరయ్యగారు చాల విషయాలు మాటలాడారు. ఆ విషయాలలో చాలవరకు డాక్టర్ చలపతిరావుగారు సమాధానం చెప్పారు. అయితే పదేళ్లలోపల వారి పార్లమెంటరీ జీవితంలో యిలాంటి retrograde step, retrograde legislation తీసుకురాలేదని ప్రజలను పీడించడానికి తీసుకువచ్చారని, ప్రజావ్యతిరేకమైనవని వారు చెప్పారు. అది ఎంతవరకు సబబుగా ఉందని కారణాలు కొంచెం చర్చించినట్లయితే తెలిసిపోతుంది. ఇది ప్రజావ్యతిరేకమైన బిల్లు అయితే drop చేయవచ్చు, కాంగ్రెసు ప్రభుత్వం దీనిని drop చేయడానికి సిద్ధంగా ఉన్నారు. నిన్న గోపాలకృష్ణయ్యగారు వుయ్యూరులో ఇళ్లు కాలిపోయాయని అక్కడ చాలనష్టం అయిపోయిందని వారికి డబ్బు యివ్వాలని

కోరారు. కొంతమంది ఎలక్ట్రిసిటీ చాల కొరతగా ఉంది. డబ్బులేక కొన్ని సెక్షన్సు 4-5 వేలమందిని retrench చేశారు. వారికి పనులు యిప్పించండి అని కోరారు. ప్రైమరీ హెల్తు సెంటర్సు, ఇండస్ట్రియల్ ఎస్టేట్సు ప్రతి ఊర్లోను కావాలని కోరుతున్నారు. మొత్తంమీద రెండవ ప్రణాళికలో అనుకున్న దానికంటె 14 కోట్ల రూపాయలు హెచ్చు ఖర్చుచేయడం జరిగింది. ways and means position పాడుచేసుకునే పరిస్థితి వచ్చినప్పటికి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేస్తున్న legislation కాబట్టి పది ఎకరాలకంటె యెక్కువలేని నాలాంటి రైతులు కూడా మాటలాడి సమర్థిస్తున్నామంటే మాకు బీదరైతుల పరిస్థితి తెలుసును. కాంగ్రెసు ప్రభుత్వానికి రైతులకు తల్లి పిల్ల వంటి సన్నిహిత సంబంధం ఉన్నది. ఎల్లప్పుడు రైతుల మంచికోసమే పని చేస్తున్నాం. అలాంటి పరిస్థితులలో యీ చట్టం అవసరం ఏమి వచ్చిందంటే యిది ప్రజాస్వామ్య విరుద్ధముగా చేయడంలేదు. ప్రజలచే ఎన్నుకోబడిన అత్యధిక మెజారిటీ సభ్యులు ఒక నిర్ణయానికి వచ్చి తర్జన భర్జన చేసుకొని ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఏ విధముగా పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందనుకుని ఈ చట్టాన్ని తీసుకొని వచ్చామని మనవి చేస్తున్నాను, ఇది ప్రజా వ్యతిరేకచట్టం కాదని, ప్రజలను పీడించడానికి తీసుకొని రాలేదని. రైతుల శ్రేయస్సుదృష్ట్యా యీ చట్టాన్ని తీసుకువచ్చామని మనవి చేస్తున్నాను. అయితే ఇంకా చాల విషయాలున్నాయి. అనంతరామన్ కమిటీ గురించి, కాంగ్రెసు manifesto గురించి కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. కాంగ్రెసు పాలసీకి అనుగుణంగా కాంగ్రెసు వెళ్ళుతోంది. అయితే భూవిధానంలో కాంగ్రెసు పార్టీయొక్క పాలసీ అందరికీ తెలుసునుకాని దురదృష్టవశాత్తు ప్రతిపక్ష సభ్యులు కాంగ్రెసు manifesto ను quote చేశారు. కాంగ్రెసు చేసిన వాగ్దానాలు జ్ఞాపకం చేశారు. కాబట్టి నేను ఒక విషయం చెప్పడం అవసర మనుకుంటాను. కమ్యూనిస్టుపార్టీ విధానం ఏమిటి? భూమిని జాతీయం చేసి collective farming, joint farming పెట్టడమేకదా? దానికి ప్రజలు సమ్మతించలేరు. ప్రజలు వారి భూములు వారు సాగు చేసుకొంటూ వారి చేతుల్లోనే వుంచుకోవాలని అనుకొంటున్నారు కాబట్టి ఈ tax ఇవ్వడానికి సందేహించరని నేను నమ్ముతున్నాను. అందుచేత ఇది ప్రజా వ్యతిరేక చట్టముకాదని మనవి చేస్తున్నాను. Socialistic pattern of society ని మనము పెట్టదలుచుకొన్నాము. 305 కోట్లతో మూడవ ప్రణాళికను తయారు చేసుకొన్నాము. ఈ రోజున 45 కోట్లు తక్కువ వచ్చిందని స్టేటుమెంటులో మంత్రిగారు చెప్పారు. సుందరయ్యగారు గాని, ప్రతిపక్ష సభ్యులుగాని వారి ప్రసంగాలలో 305 కోట్ల రూపాయలు ఖర్చు చేయవద్దని 200 కోట్ల రూపాయలతో సర్దుబాటు చేయండని చెప్పలేదు. రు. 1,000 కోట్లవరకు పెంచినా సంతోషమే అన్నారుకాని ఈ tax వేయడము విషయములో policy కి వ్యతిరేకముగాని మరొకటి కాదు. Prohibition scrap చేయాలని అంటున్నారు. Prohibition scrap చేయాలనేవారితో నేను ఏకీభవిస్తున్నాను. కాని వారికి నాకు తేడా వుంది. Prohibition సిద్ధాంతాన్ని గాంధిగారు ఇచ్చారు. ఇది national policy దేశవ్యాప్తముగా అమలు పరచడానికి సిద్ధముగా వున్నాము. కాని ఆ

policy సక్రమముగా జరగడము లేదు. అన్యాయాలు జరుగుతున్నవి. అయినా దీనిమీద డబ్బు తీసుకొనడముగాని, auction system పెట్టించడానికి గాని నేను అంగీకరించను. ప్రజలను స్వేచ్ఛగా వదలివేయాలి. Department ను తీసివేస్తే సిబ్బందికి అయ్యే ఖర్చు తగ్గుతుంది. ప్లానుయొక్క ఖర్చు అయినా తగ్గించాలి. లేకపోతే taxes అయినా వేయాల్సి వుంటుంది. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినపుడు ఈ land revenue మన రాష్ట్రములో చాల తక్కువగా వుందనే చెప్పాలి. మద్రాసు రాష్ట్రములో కూడ తక్కువగానే వుందని అనుకొంటాను. అయితే మంత్రిగారు వారి జవాబులో చెపుతారని అనుకొంటాను. నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ ఇతరదేశాల్లో వున్న taxes గురించి చెప్పారు. గ్వాటిమాలాలో 3%, 4% tax వుందని చెప్పారు. ఇక్కడ 7% వుందని చెప్పారు. కాని facts and figures present చేయడములో లోపము వుండేదేమో అనిపిస్తున్నది. భూమి ఎక్కడ ఎక్కువగావుందో చూడాలి. దానినిబట్టి ఎంత taxation వుందోకూడ చూసుకోవాలి అని మనవి చేస్తున్నాను. 1890 కి 1957 కి సుందరయ్యగారు పోలిక చేసినట్లు ఎవ్వరూ చెయ్యరు. ధాన్యము ధర 5 రెట్లు పెరిగితే వ్యవసాయ ఖర్చులు 20 రెట్లు పెరిగాయని, రైతులకు ఏమీ లాభము రావడము లేదని సుందయ్యగారు చెప్పారు నేనుకూడ లెక్కలు collect చేశాను. రైతులకు ఆదాయము బాగానేవుంది. ఖర్చులుపోగా పూర్వము మిగిలేదానికన్న ఇప్పుడు ఎక్కువగానే మిగులుతోందనేమాట వాస్తవము. ఎకరానికి రు. 250/- లు ఖర్చు అవుతుంది ఎలా చూసినప్పటికి రైతులకు మంచి ఆదాయాలే వస్తున్నాయి. కాని నిత్యజీవితానికి కావలసిన అన్ని విధాల సౌకర్యాలు తగ్గిపోయినవి. మూడు Finance Commissions ఇచ్చిన రిపోర్టులు నాదగ్గర వున్నాయి. అవి స్థూలముగా చూశాను. మన రాష్ట్రములో land revenue ఎక్కువ చేయడము లేదని sales tax వగైరా taxes ఎక్కువ చేస్తున్నారని మూడవ ఫైనాన్సు కమీషన్ రిపోర్టులో వ్రాయబడివుంది. Land revenue హెచ్చించకపోతే చాల బాధలకు గురికావలసి వుంటుందని చెప్పారు మూడవ ప్రణాళికను 1000 కోట్ల రూపాయలకు పెంచినా అభ్యంతరము లేదన్నారు అంటే అసలు taxes ను పెంచడమనే పాలసీని కమ్యూనిస్టు పార్టీవారు అంగీకరించారన్నమాట. అయితే ఈ taxes ఎవరిమీద వేయాలి అనేది సెలక్టు కమిటీలో చర్చించుకోవచ్చు. 10 ఎకరాలు మాగాణిభూమి వున్నవారికి ఇప్పుడున్న taxes మాత్రమే వుండాలి. రైతులమీద కమ్యూనిస్టు పార్టీవారికంటె మాకు ఎక్కువ అభిమానము, ప్రేమ వున్నాయి. ఈ additional taxation వల్ల ప్రభుత్వానికి అసలు ఎంత ఆదాయము వస్తుందనేది ఎవ్వరూ చెప్పలేకపోతున్నారని శ్రీ సుందరయ్యగారు, శ్రీ నారాయణరెడ్డిగారు ఒక అపవాదు వేశారు. Revenue Secretariat తప్పు figures ఇచ్చిందని చెప్పారు. 5 నుంచి 6½ కోట్ల రూపాయల వరకు ఆదాయం వస్తుందనే అంచనా వున్నట్లు నాకు తెలుస్తున్నది. 10, 11 కోట్లు రూపాయలు రావడానికి అవకాశం వుందని వారు చెపుతున్నారు. అంత ఆదాయం రావడానికి అవకాశము వున్నదా ? అలాంటి అవకాశము వుంటే additional assessment ను 50% మాత్రమే చేయాలని కోరుతున్నాను.

ఈ రోజున 45 కోట్లు మాత్రమే కావాలి. దానికొరకు ఈ బిల్లును ప్రవేశ పెట్టాము. మూడవ ప్రణాళిక మేరకే ఈ tax ను పెంచాలి. తరువాత settlement చేయవలసిన అవసరము వున్నది. Settlement చేయడము ఇప్పుడు మొదలుపెడితే పూర్తికాదని మంత్రిగారు చెప్పారు. కాబట్టి settlement చేయడము ప్రారంభించి ఒకే ప్రాతిపదిక మీద పన్నులు వేయాలని మనవి చేస్తున్నాను. ఈ హెచ్చించే పన్నును ఒక temporary measure గా పెట్టాలని మనవి చేస్తున్నాను. ఎందుచేతనంటే ఎచ్చే 5 సంవత్సరాలలో మనకు ఏదో ఆదాయము రావడానికి అవకాశము వుంది. ఎన్నోవిధాలయిన అభివృద్ధి కార్యక్రమాలు చేసుకొంటున్నాము. ఈ కార్యక్రమాలన్నింటివల్ల ఎక్కువ ఆదాయము రావడానికి అవకాశము వుంది. ఎన్నో ఇండస్ట్రీస్‌ను ప్రభుత్వము తరఫున నుంచి నెలకొల్పుకొంటున్నాము. దానివల్ల ఆదాయము ఎక్కువ అవుతుంది. కాబట్టి ఈ tax ను ఒక temporary measure గా మాత్రమే వుంచాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

* శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు (బలిజిపేట):—అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుపై రైతాంగములోనూ, ప్రజలలోనూ ఆందోళన వున్నమాట సత్యమే. ఇప్పుడు నేను దీనిని రైతుగా సమర్థించటం మానటమా, లేక ప్రభుత్వ పక్ష సభ్యుడిగా సమర్థించటమా అనే తేల్చుకోలేని సమస్యలో పడ్డాను. అయినా నా బుద్ధికి తోచిన కొన్ని విషయాలను మనవి చేయాలనుకొంటున్నాను.

ఎష్యూర్డ్ వాటర్ సప్లయి (assured water supply) అంటూ ఎనిమిది మాసాలు నీరు వున్న భూములపై ఇరవై రూపాయల నుండి ఇరవై ఎనిమిది రూపాయల వరకు టాక్స్‌ను నిర్ణయించారు. ఎనిమిది మాసాలు అంటే కొన్ని చోట్ల ఒక సంవత్సరం టాక్స్ క్రింద కొన్ని భూములకు వుంటుంది. ఒక సంవత్సరం వుండదు. దానికి సంబంధించి సరైన క్లారిఫికేషన్ లేదని మనవి చేస్తున్నాను. మినిమమ్ మాగ్జిమమ్ విషయములో మాగ్జిమమ్ పదిహేను రూపాయలు వున్న దానిని పన్నెండు రూపాయలకు తగ్గించాలని మనవి చేస్తున్నాను. జమిందారి ఏరియాలో వున్న భూములలో ఎక్కువ భాగం చెరువుల మీద ఆధారపడి వున్నాయి. ఆ చెరువులకు పది పదిహేను సంవత్సరాల నుండి మరమ్మత్తులు లేకుండా వున్నాయి. వాటిని మరమ్మత్తు చేయించిన పిదప వెట్‌లాండ్ రేట్లనుబట్టి క్లాసిఫికేషన్ చేయాలని మనవిచేస్తున్నాను. క్లాసిఫికేషన్ ఆఫ్ సాయిల్ కూడా చాలా ముఖ్యం. ఎనిమిది మాసాలు నీరు సప్లయి వున్న భూములలో కొన్ని ఇసుక భూములు వున్నాయి. అటువంటి వాటికి కన్సెషన్ ఇవ్వాలి. అందువల్ల క్లాసిఫికేషన్ ఆఫ్ సాయిల్ బట్టి శిస్తును నిర్ణయించాలని కోరుతున్నాను.

ఇక, కమ్మర్షియల్ క్రాప్స్ విషయం చూస్తే ఎక్కువ ఆదాయం ఇచ్చే క్రాప్స్ వున్నాయి. ఆ కమ్మర్షియల్ క్రాప్స్‌మీద వున్న వానిని తీసివేయటం కంటె మాగ్జిమమ్ మినిమమ్‌గా వున్న 28 రూపాయలు, 20 రూపాయలను 24

రూపాయలు, 15 రూపాయలుగా వుంచి కమ్మర్షియల్ క్రాప్స్‌మీద కొంత రేటు విధిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కొన్ని ఎకరానికి 2,3 వేల రూపాయల ఆదాయం ఇచ్చే క్రాప్స్‌వున్నాయి. ఈ క్రాప్స్‌మీద సెస్ వుంచి ఈ టాక్స్‌ను తీసివేస్తున్నారు, అదికూడా వుంచితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. శిస్తు రెమిషన్ 0-4-0 పంటపోతే ఇస్తున్నారు. అలా కాక ఆ రెమిషన్ 0-8-0 వరకూ ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. ప్రారంభంలో పంట సరిగా వచ్చినా వెన్ను వచ్చేసరికి నీరు లేకుండా పంటలో తరుగు ఏర్పడుతుంది. అందువల్ల రెమిషన్ ఇవ్వటం 0-8-0 పంట పోయినప్పుడు కూడా ఇస్తే అటువంటి వారికి కొంత ఉపయోగకరంగా వుంటుందని మనవి చేస్తున్నాను. ఎస్యూర్డ్ వాటర్ సప్లయి వున్నప్పటికీ కొన్ని భూములకు 250 రూపాయలకంటె ఎక్కువ ఆదాయం రాకుండినప్పటికీ ఈ ఎస్యూర్డ్ వాటర్ సప్లయి వుంది కాబట్టి వాటిపై 30,40, రూపాయలు పెంచినట్లయితే వ్యవసాయ ఖర్చులు పంద రూపాయలు, శిస్తు పోగా రైతుకు ఏమీ మిగలని పరిస్థితులు వున్నాయి. పది, ఇరవై ఎకరాల లోపు వున్న కుటుంబాలు ఈ రాబడితో జీవించటం సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. అటువంటి పంటలకు యావరేజ్‌గా వున్న పంట తీసుకొని కొంత కన్సెషన్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. రైతులలో అలజడిని కొంత తగ్గించడానికి ప్రయత్నం చేయాలి. దానికి గానూ చెరువులను రిపేర్ చేయించటం, వాటర్ సప్లయి ఎక్కువ చేయించటం, రెమిషన్ ఇచ్చే విషయంలో కొంత కన్సెషన్ ఇవ్వటం మొదలైనవి చేయిస్తే రైతులలో కొంత అలజడితగ్గి సంతృప్తి పడటానికి అవకాశం వుంటుందని మనివిచేస్తూ ఇంతటితో సెలవుతీసికొంటున్నాను.

* శ్రీ రామగోపాలరెడ్డి(మైదారం):—అధ్యక్షా, ఈ బిల్లు ప్రజా వ్యతిరేక బిల్లు అని కొందరు విమర్శించారు. ఇది ప్రజా వ్యతిరేక బిల్లేగాక శ్రేయోరాజ్య వ్యతిరేక బిల్లని, మహాత్మాగాంధి కలలు కన్న రామరాజ్యమునకు వ్యతిరేక బిల్లని, ముఖ్యంగా కాంగ్రెసు ఏ ఆశయాలకు, ఏ సిద్ధాంతాలకు ఇంతకాలం పోరాటం సలిపిందో వాటికి వ్యతిరేక బిల్లని చెప్పటానికి నేను సాహసిస్తున్నాను. గాంధిగారి ప్రథమ సూత్రం పేదలమీద పన్నుల భారం వేయకూడదు అని. ఆ సూత్రాన్ని ఆధారం చేసుకొనే ఆయన ఉప్పు సత్యాగ్రహం చేశారు. ఈ నాడు వారి ఆశయాల ననుసరించి నడిచే కాంగ్రెసు ప్రభుత్వం భూమి మీద పన్నును రెట్టింపు చేశారు. ఈ నాడు జమిందారులు, జాగిర్దార్లు పోయారు. సామాన్యమైన రైతులు వ్యవసాయం చేసుకొంటున్నారు. అటువంటి పేద రైతులు సాగు చేసుకొంటున్న భూములపై పన్నును రెట్టింపుకు పెంచటం చాల అన్యాయం. గ్రామీణ జీవితం గురించి అంతవరకు తెలుసు. అక్కడ వున్న వారందరూ బీద ప్రజానీకమే. దేశంలో అందరికంటె బీదవారు వ్యవసాయ కూలీలు. ఆ తరువాత వ్యవసాయం చేసేవారు. ఆ పిదప నాల్గవ తరగతి ఉద్యోగులు, వారి పిదప ఎన్. జి. వోలు వస్తారు. ఈ విధంగా అందరికంటె క్రింది అంతస్థులో వున్నవారిపై ఈ నాడు ఎంతో అధిక భారం వేస్తున్నారు. మనదేశంలో ఒక వ్యక్తి పర్ కాపిటా ఇన్‌కమ్ చూసుకొంటే 180 రూపాయలు వుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో 235 రూపాయలు, బీద దేశం అనబడే కేరళలో 361

రూపాయలు, మద్రాసులో 262 రూపాయలు, మైసూరులో 279 రూపాయలు, మహారాష్ట్రలో 142 రూపాయలు, పంజాబులో 252 రూపాయలు, ఢిల్లీలో 483 రూపాయలు వెస్ట్ బెంగాల్‌లో 391 రూపాయలు వుంది. అంత మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో పర్ కాపిటా ఇన్‌కమ్ అందరికంటె తక్కువగా వున్నట్లు అర్థమవుతున్నది. ఈ విధంగా చూసినప్పుడు గ్రామంలో 100, 120 రూపాయల ఆదాయం వున్నవారినుండి ఈ డబ్బు వసూలు చేయటానికి పూనుకోవటం చాలా అన్యాయం. ఈ విధంగా చేసే మొత్తం 5 కోట్ల రూపాయలని ఫైనాన్స్ మంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు, అంటారు. ఆరున్నర కోట్లని ఆఫీసర్లు అంటారు. పద్నాలుగు కోట్లని సుందరయ్యగారంటారు. మొత్తానికి 7 కోట్ల కన్న ఈ భారం తగ్గదని నేను అనుకొంటున్నాను.

అయితే, రైతులకు ఆదాయం పెరిగిందని 7, 8 కోట్ల రూపాయలు పన్ను అధికంగా వేస్తున్నారు. రైతులకు ఎంత ఆదాయం పెరిగింది ? గత పది సంవత్స రాలలో 40 percent increase అయింది out-put. ఇది నిర్వివాదాంశం. ఇది Government figure అయితే, ఇదే పది సంవత్సరాలలో 22 percent population increase అయింది. దానిని దీనికి సంబంధంలేదని Revenue Minister గారు అంటున్నారు. కాని సంబంధం ఉన్నదని ప్రత్యేకంగా చెప్పదలచుకొన్నాను. ఎప్పుడైతే 22 percent population increase అయిందో, అప్పుడు 40 percent out-put increase అయింది. అంటె, 22 percent మంది ఎక్కువగా ఆహార ధాన్యాలను consume చేసినప్పుడు, ఇంకా 18 percent surplus గా ఉన్నదన్న మాట అయితే, ఈ అయిదేళ్లలో, ప్రతి సంవత్సరం 6 percent చొప్పున, అయి దేళ్లకు 30 percent prices పెరిగినాయి. 30 percent prices పెరిగినప్పుడు, 30 minus 18 అంటె 12 percent వాళ్ల బ్రతుకు దిగజారిపోయిందని నేను సాహసించి చెప్పుతున్నాను. అయితే భూమి ధర పెరిగిందని అంటున్నారు. దానికి నేను వ్యతిరేకంగా argue చేయదలచుకొన్నాను. ఈవేళ నేను ఫిరంగి పురములో భూమి తీసుకోదలచుకొంటె, ఎకరానికి కనీసం 2 వేలు కావాలి. ఒకవెయ్యి రూపాయలు కనీసం పెట్టుబడి కావాలి. ఎద్దులకు, విత్తనాలకు, ఎరువులకు వగైరాలకు, ఇంత ఖర్చుపెట్టి చేస్తే ఎకరాకు 10 బస్తాలు చొప్పున, నూరు రూపాయలు మిగులుతాయి. ఈ దేశంలో మూడువేల రూపాయలు ఖర్చుపెట్టి, 100 రూపాయలు సంపాదించినవాడు ఉన్నాడా ? అదికూడా ఓర్వ లేకుండా పోతున్నది ఈ గవర్నమెంటు, అందువల్ల ఈబిల్లు ప్రవేశపెడతామని election ముందు వారు చెప్పవలసింది మన శాసనసభ్యుడు, డాక్టరు, అనుభ వజ్ఞులు, 13 కోట్ల రూపాయలు మేము అదనపు పన్నులు వేస్తున్నామని చెప్పి నారు. కాని ఎట్లు చెప్పినారు, చెప్పవచ్చు. వారు చెప్పిన దానిని అబద్ధం అనడా నికి వీలులేదు. వారికి మర్యాద ఇవ్వవలసిందే. అక్కడ బిర్లావాళ్ల దగ్గరపోయి మేము భూమిమీద పన్ను వేస్తున్నామని, భూమి ఉన్నవాళ్ల దగ్గరపోయి మేము బిర్లావాళ్లమీద పన్ను వేస్తున్నామని ఆవిధంగా చెప్పవచ్చు. కాని నేను మాత్రం ఖచ్చితంగా చెప్పాను. భూమిమీద పన్ను పెంచబోతున్నారని. 3, 4 సంవత్సరముల నుంచి వ్యవసాయకుల capitalists మీద direct taxes indirect taxes వచ్చేశాయి.

ఇక భూమి ఒకటే మిగిలిపోయింది. భూమికి ధర పెరిగింది, out-put పెరిగింది, ధరలు పెరిగినాయి, కనుక ఇక దానికి tax పెరుగుతుందని రైతులకు చెప్పాను. మునుపు పల్లావడ్లు పది రూపాయలు అమ్మినప్పుడు, పది రూపాయలు tax ఇచ్చినారు. ఇప్పుడు 35 రూపాయలు పల్లా అమ్ముడు పోతున్నప్పుడు, 35 రూపాయలు tax ఇవ్వాలనే ఒక వాదన బయలుదేరింది, దానికి వ్యతిరేకంగా చెప్పడానికి నేను శాసనసభకు పోతున్నాను, కనుక నాకు వోట్లు ఇవ్వండని చెప్పాను. ఎక్కడైతే ఈమాట చెప్పానో అక్కడ వోట్లు ఇచ్చినారు. ఈమాట అబద్ధమైతే నేను resign చేయడానికి తయారుగా ఉన్నాను. నేను ఇదివరకే నా constituency లో ఒకసారి resign చేసినాను. ఇప్పుడు కూడా నేను తయారుగా ఉన్నాను. I am really to face anybody. ఈవిధంగా అన్యాయముగా అక్రమముగా రైతులమీద పడితే, తప్పకుండా దీనిని ప్రతిఘటించవలసి యుంటుంది. ఇంకొక వాదన కూడా తీసుకొని వచ్చారు; ఆంధ్రప్రాంతములో సర్కారు జిల్లాలలో taxes తక్కువగా ఉన్నాయి. వాటిని హెచ్చింపు చేయడానికి ఈవిధంగా చేస్తున్నామని ఆంధ్ర ప్రాంతమునుంచి ఒక రైతు ఇక్కడికి వస్తే ఒక రూపాయపెట్టి Tajmahal Hotel లో భోజనము చేస్తాడు కాని ఇదే తెలంగాణానుంచి రైతులు వస్తే మురిగిపోయిన రొట్టెమూట కట్టుకొని వచ్చి ఎక్కడో ఒకచోట కూర్చొని తింటాడు. ఆంధ్ర ప్రాంతములోని రైతులు ఆవిధముగా ఉన్నారంటె నిజముగా సంతోషిస్తున్నాము. కాని, వారి ఆ పరిస్థితిని ఓర్వలేక వారి పరిస్థితి కూడా దిగజార్చడానికి ఈవిధంగా ప్రభుత్వము చేస్తుందా? వాళ్లస్థాయికి మేము కూడా రావాలని కోరుతున్నాను. ఎందుకంటె వాళ్లు ఆవిధంగా ఉండడం సంతోషము. రైతులు కష్టపడి కొద్దోగొప్పో చేసుకొంటె, దానికి గవర్నమెంటు ఏమి సహాయం చేయడంలేదు. Co-operative Societies 7. 5 percent ఋణము ఇస్తే వీళ్ళెమో 6. 4 percent ఇస్తున్నారు. తక్కిన ఋణము బజార్లలో ధనికుల దగ్గర తీసుకొంటున్నారు. ఆవిధంగా రుణము తీసుకొని కొద్దోగొప్పో అభివృద్ధిని తమ స్వయంకృషితో చేసుకుంటున్నారు. దానికి గవర్నమెంటు సహాయం చేసింది ఏమీలేదు. అటువంటప్పుడు, నిన్న రాజగోపాలనాయుడుగారు చెప్పినట్లు, దానిమీద tax వేయడం చాలా అన్యాయం. భూమి ధర పెరిగింది కాబట్టి tax వేస్తున్నామని అంటున్నారు. అంటె ఒక motor car ధర పెరిగితె, motor vehicles tax పెంచుతామంటారా ? ఇది ఎట్లున్నదంటె, మాదగ్గర ఒక తాటిచెట్టు ఉంటె. మీదగ్గర ఒక కొబ్బరచెట్టు ఉంది. తాటిచెట్టు ఎందుకు ఎక్కేవురా అంటె దూడకు గడ్డికోసం అన్నట్లు, వారు చేస్తూ ఉండే argument అంతా బడిపిల్లలు చేసినట్లు ఉన్నది గాని నిజంగా, న్యాయంగా ధర్మంగా కాంగ్రెసు ఆదేశానుసారం లేదు. ఈ argument ఈనాడు ఏ రైతు బిడ్డ అయినా I. A. S. అయినాడా, లేక ఇంజనీరు అయినాడా లేక డాక్టరు అయినాడా ? లేదు. ఎవరైనా రైతు బిడ్డ ఒక డాక్టరుగా అయినాడంటె, ఇతరవిధంగా, P. W. D. contract ద్వారానో, excise contract ద్వారానో, ఏదో ఒకవిధంగా additional గా ఆదాయం ఉన్ననాడే ఆవిధముగా తన పిల్లవానిని చదివించగలిగి యుంటాడు. కేవలం భూమిమీద ఆధారపడేటటువంటి రైతు ఎవరూ చదివించగలగలేదు.

ఈవేళ గ్రామాలలో పాఠశాలలు పెట్టినారు. అందరు పదుకొండవ క్లాస్ fail అయినవారే ఉన్నారు. వారు మహా కాగలిగితే, ఏ teacher గానో, Village Level Worker గానో కావచ్చుగాని, అంతకంటె పెద్దపనులు వారికి అందుబాటులో ఉండవు. ఎవ్వరైనా ఒకడు ఒకవేళ I. A. S. కావాలని M. A. చదివితే, వాడు M. A. pass అయ్యేటప్పటికే 29 ఏళ్లు వయస్సు అయి ఉంటుంది. కాని పట్టణాలలో ఉండేవారికి అన్నివిధాలా సౌకర్యాలు ఉన్నాయి. వాళ్లకు income కూడా ఉన్నది. వాళ్లకు ఉద్యోగం కావాలంటె Employment Exchange అక్కడనే ఉంటుంది. ఏదో తంటాలుపడి సాధించు కొంటారు. కాని గ్రామాలలో ఉండేవాడు ఉద్యోగాలకొరకు district head-quarters కు రావలసియుంటుంది. అక్కడ వాని నల్లబట్టలు చూచి, వానిని మాట్లాడించే వారుండరు, వానికి interview ఇవ్వడం కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో వారు ఉన్నప్పుడు, ఈరోజు రైతులమీద ఈ విధంగా భారము వేసినట్లయితే, ప్రభుత్వమువారు ఏమీ ఘనకార్యము చేసినవారుకారు. ఈవేళ మనం ఆహారధాన్యం ఇతరదేశాల నుంచి import చేసుకోడానికి 1.70 లక్షల వరకు import చేయడానికి నిర్ణయించుకున్నాము. అయితే, ఈవేళ అయిదు కోట్ల రూపాయలు పన్నువస్తే, దానిని 20 కోట్ల రూపాయలు పంట తక్కువ పండుతుంది. మనదేశములో 20 కోట్ల రూపాయల పంటకు 40 కోట్ల రూపాయలు పంటను import చేసుకోవలసియుంటుంది. అటువంటప్పుడు మరి ఏమిటి ఈ పన్నువేసే విధానము ? అయిదు కోట్లకోసం ప్రభుత్వం 40 కోట్ల రూపాయలు విదేశీ ద్రవ్యాన్ని ఖర్చుపెట్టుకొంటున్నారు. ఇప్పటికే ఈ foreign exchange 80 కోట్లకు వచ్చింది. అటువంటి ద్రవ్యాన్ని ఎందుకు వృథాగా పాడుచేస్తారు ? రైతుకు ఇంకా సౌకర్యం ఇవ్వాలి, ప్రోత్సాహం ఇవ్వాలి, పరపతి వసతి కల్పించాలి. రైతు నాయకుడు రంగాగారు ఉన్నారు. వారికి పోటీగా కాంగ్రెసు నాయకులు ఉన్నారు. నీవు ఎవరయ్యా మాకు పోటీపడే దానికి, మేము రైతుకు సేవచేస్తున్నాము అని 1951 నుంచి 1962 వరకు వారి మీద రాజకీయంగా విజయం సాధించినారు. కాని ఈవేళ అదేరైతు మీద భారమువేసి కష్టాలకు గురిచేస్తున్నారు. ఈ వేళ మన Chief Minister 22 వేల వోట్ల majority తో గెలిచారంటె, రైతులకు వారిమీద సంపూర్ణమైన అభిమానం ఉన్నది కాబట్టె, ఆ విధంగా వారు అంత majority తో గెలువ గలిగారు. కనుక రైతులను ఈ వేళ కష్టాలకు పాలుచేయకూడదు. ఈవేళ కాంగ్రెసు అనుసరిస్తూన్న పద్ధతి తప్పు అని మనవిచేస్తున్నాను. ప్రభుత్వానికి 5 కోట్ల రూపాయలు ఒక పెద్ద విషయంకాదు. ఎన్నో ఇతర విధాలా సంపాదించవచ్చు, కాని ఈవిధంగా మాత్రం వద్దు. 14, 15 సంవత్సరాల నుంచి బీదరైతులవద్ద బకాయీలు 3 కోట్ల రూపాయలు వసూలు చేయడానికి వారిని ఎంతో కష్టపెట్టవలసి వచ్చింది. దానికొరకు ఆడవాళ్లమీద పోగులు కూడా లాగుకొన్నారు; వాళ్ల బండ్లు వేలము వేసినారు. మూడుకోట్ల రూపాయలు బకాయీలు వసూలు చేయవలసి వస్తేనే ఇంత కష్టమైనప్పుడు. మరి ఈ 5 కోట్ల రూపాయలు వసూలు చేస్తామంటే, ఇక వారు నరకము అనుభవించ

వలసినదే తప్ప మరేమికాదు. వారి పరిస్థితి చాలా దారుణంగా ఉంటుంది. నేను కూడా కాంగ్రెసుమీద చాలా అభిమానం ఉండేవాడిని, కాంగ్రెసుకు సహాయం చేసినవాడిని. ఇప్పటికి కూడా కాంగ్రెసుమీద నాకు అభిమానం ఉన్నది. కాని, ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వము అనుసరిస్తున్న ఈ పద్ధతి మాత్రం తప్పు అని చెప్పక తప్పదు. లోకసభలో ఒక సాంప్రదాయము ఉన్నది. ఎప్పుడైనా పన్నును ప్రవేశపెట్టినప్పుడు, ప్రతిపక్షవారు, అన్య గ్రూపులవారు ఆది పనికిరాదని అంటె, సహృదయంతో ప్రభుత్వంవారు దానిని withdraw చేసుకొంటూరు. కనుక అటువంటి లోకసభా సాంప్రదాయము ఇక్కడ కూడా ఈ ప్రభుత్వము పాటించి ఈ బిల్లును వాపసు తీసుకోవలెనని తమద్వారా మనవిచేస్తున్నాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:-అధ్యక్షా, ఇంగ్లీషులో ఒక సామెత ఉన్నది- 'పన్నులు' 'చావు' రెండు తప్పవని. అయితే చావు అనేది ఒకసారే వస్తుంది, అంతటితో తీరిపోతుంది. పన్నులు మాత్రం ఎప్పుడు వస్తూనే ఉంటాయి: దాంతో సగం చచ్చి; సగం చావకుండ ఉంటాడు-సామాన్య మానవుడు. అతడిని ప్రభుత్వం చంపదలచుకుంటే రోజూ చంపడానికి ప్రయత్నిస్తూనే వుంటుంది. ఆ విధానాన్నే మన ప్రభుత్వం అవలంభిస్తోంది. ఇది సంక్షేమ రాజ్యమని చెబుతుంది గాని, అతడు రోజూ ఎట్లా చస్తాడా అని చూస్తూ కూర్చుంటుంది. రోజు కొక రకం పన్నువేస్తూ, అది వసూలు చేయడానికి వెళ్తే అతడు అప్పుచేసి పన్నులు చెల్లించటం, తిర్రిగి ఆ అప్పు తీర్చటానికి అతనికి పంట రాగానే అప్పులవాళ్లకు యివ్వటం, ఇంట్లో తిండికిలేక వాకట్లోవచ్చి కూర్చొనటం, మళ్లీ అతనివద్ద పన్నుల వసూళ్లకు ప్రభుత్వ ఉద్యోగులు రావటం, చివరకు జరిగేదేమంటే- అతడు జైలుకు పోవలసిన పరిస్థితి ఏర్పడటం సంభవిస్తోంది; అంతకన్న ఏమీ కనబడుట లేదు. ఇప్పుడున్న భూమి పన్ను చాల పాత పద్ధతిలో ఉన్నదని, అది తీసివేసి కొత్త పద్ధతి అవలంభిస్తున్నామని చెప్పారు:- అది ఏమిటంటే—మీ వద్ద డబ్బు ఉన్నది కాబట్టి మాకు ఇవ్వండి అంటున్నారు. రేపు ఏమి జరుగుతుందంటే, ఒక వేళ పొరపాటున బ్యాంకు డబ్బు నేను తీసుకుపోతుంటే—గవర్నమెంటు ఏజంటు ఎవరైనా ఉండి- ఈ డబ్బు నీవద్ద ఉన్నది కాబట్టి నేను కాజేస్తున్నాను అంటే ఈ సిద్ధాంతమే దానికి అప్లై అవుతుందంటే, కోర్టుకు పోయినాకూడా- అక్కడ, సోసలిస్టిక్ పాటర్న్ అంటే ఇదే కనుక తప్పకుండ డబ్బు తీసుకోవచ్చునని చెప్పవచ్చును. ఎందువల్లనంటే గవర్నమెంటు పాలసీ ప్రకారమే కదా, జడ్జి గారు తీర్పు యిచ్చేది. అందువల్ల గవర్నమెంటు- ఎవరి జేబులో డబ్బుఉంటే వారివద్ద కొట్టేయడానికి ఆధారంగా ఈ బేసిస్ తయారు చేస్తున్నారు. ఇందులో ప్రధానమైన పాయింట్ ఒకటి వ్రాసారు. ధరలు ఎక్కువై landlords ఎక్కువ సంపాదిస్తున్నారన్నారు. భూమి ధర ఎక్కువైతే సబ్-రిజిస్ట్రార్సు ఆఫీసులో- భూమిధర ఎన్నివందలు వుంటే అన్ని వందలకు Stamps రు. 7-8-0 చొ॥ కట్టుట లేదా? కనుక ప్రభుత్వానికి ఏమి నష్టం వచ్చింది? అయినా భూమి ధరకు పంటకు సంబంధం ఏమిటి? మా తాలూకాలో కొన్ని గ్రామాలలో ఎకరం మూడు వేలు ఉన్నది. కాని పంట లేదు. రైతు వత్తిడివల్ల భూమి ధర పెరిగింది. అసలు

పంట మాత్రం ఎంత ఎక్కువైంది; ఇవాళ కొంత ఎక్కువైన మాట నిజమే. కాని లెక్కలు చూస్తే అనుమానంగా ఉంది. Average తీసుకుంటే తగ్గుతుందని చెప్పారు. Seasonal Crops Report చదివితే పంట తగ్గుతూ వస్తున్నట్లుంది. కాని ప్రభుత్వం చెబుతున్నది—అధికాహారోత్పత్తికి గాను ఎరువులు సప్లై చేస్తున్నాము. గనుక మాకు డబ్బు యివ్వనక్కర లేదా?—అంటున్నారు. అయితే ఈ ఎరువులు బస్తా ధర రు. 30/- లు అయితే రైతు కొనుక్కోవాలంటే రు. 70/- లు, 90/- లు అవుతున్నది. ఈ ఎక్కువ ధర ఎవరికి పోతుంది? ఇప్పుడు ఒక (unsocial) Middle-Class తయారయినది. అది ఎవరు? కాంగ్రెసు యొక్క నాయకత్వమును అనుకొని పర్మిట్సు సంపాదించుకొని లారీలలో ఎత్తుకుపోయి అమ్ముతుంటే అడిగే వాడు లేడు. అది ఎక్కువ ధరకు కొనక పోతే వేరే గత్యంతరం లేదు. రు. 30/- ల ఎరువుల బస్తాకు రు. 90/- లు ఇస్తున్నాడు. ఈ రు. 60/- లకు tax ఎవరిమీద వేస్తారు? ఎక్కువకు అమ్మిన వానిమీద వేస్తారా? అతను చాల పెద్ద మనిషిగా తిరుగుతూంటాడు. మంత్రుల వెంట తిరుగుతూ నాయకుడుగా చలామణి అవుతున్నాడు; అతని మీద పన్ను వేస్తారా? వేస్తే సంతోషమే. కాబట్టి ధరలు పెరిగినందున ఎవరికి ఉపయోగం అవుతోంది? క్రిందివానికేమీ ఉపయోగం లేదు; అతను కొనే ప్రతి వస్తువు ధర చాల ఎక్కువైనది. ప్రభుత్వం Cost of living index లెక్కలు బస్తీలకు మాత్రమే తీసి చెబుతున్నారు. పల్లెటూళ్లకు సంబంధించి ఆ అంకెలు లేవు; అయిదారు ఊళ్లకే తీస్తున్నారు: టెట్టంగి—శ్రీకాకుళం జిల్లా; అడివివరం—విశాఖపట్టణం జిల్లా; ఆలమూరు—తూ. గో. జిల్లా; మాధవరం-కర్నూలు జిల్లాలో తీస్తున్నారు. 100 పాయింట్సుతో ప్రారంభించినట, మే 1962 నాటికి టెట్టంగిలో 657, అడివి వరంలో 574, ఆలమూరు 506; మాధవరం 595 వరకు పెరిగింది. ఇప్పుడు Cost of living— ఆరు రెట్లు పెరిగింది. దీనివల్ల చిన్న రైతు నష్టపడుతున్నాడు. ఆనాడు బి. వి. నారాయణస్వామి గారి రిపోర్టులో ఏమి వ్రాశారంటే యుద్ధం వచ్చింది కనుక inflation వల్ల ధరలు పెరిగాయని, ఆ కాలంలో ఎవరికి లాభం వచ్చిందో లెక్కలు తీయమన్నారు; ఆయన చెప్పింది ఇది:

"Recent events have pointed out that the rise in prices of food-grains alone is not sufficient to ensure the economic stability of the ryots in villages. During the last four or five years the price of paddy has increased by 100% but prices of all other necessaries, even pulses, chillies, etc. have gone up by 300 to 400%. Now I say it has gone up to 500%. The cost of cultivation has also increased out of proportion to the increase in prices of food-stuffs. This affected poor and middle class ryots. The recent investigation by Sri B. V. Narayanaswamy Naidu has disclosed a higher percentage of indebtedness among pattadars of small holdings. Increase in prices has benefited only persons owning large extents of land." This is what he has observed. "It is thus clear that war time factors have been more beneficial to the big than the small holders, while the small holders have actually suffered."

దానికి, ఇవాళ దానికి ఏమీ తేడా లేదు. ఇంకా inflation పెంచాము గనుక మనం ఏమిచేయాలి? Deficit budget తయారు చేస్తున్నాము. Deficit budget

గురించి టి. టి. కృష్ణమాచారిగారు చెప్పారు—జబ్బుకు మందు క్రింద వాడవలసినది రోజూ భోజనం క్రింద పెడుతున్నాము, మనిషి చచ్చి పోతాడేమో—అని చెప్పారు. Deficit budget అని చెప్పి మితిమీరిన పన్నులు వేస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటు అందరిమీద indirect గా వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్నాయి—నిన్న రామచంద్రారెడ్డిగారు చెబుతూ పాతబకాయిలు మూడు కోట్లు వసూలు చేశామన్నారు అది సంతోషమేగాని ఇక ఆ రైతు ఏమితింటాడు? బకాయి సొమ్ము ఆ రైతు ఏవిధంగా చెల్లించాడు? అధికారులు అతనివద్దకుపోయి యిస్తావా, లేదా, అని కూర్చుంటే, పక్కవాని వద్దకుపోయి అప్పుతెచ్చి యిచ్చాడు—లేకపోతే ప్రమాదం వస్తుందని భయపడుతూ యిచ్చాడు. బీదవారి నుంచి వసూలు చేస్తున్నారుగాని, ధనవంతులు తప్పించుకుపోతున్నారు. నాకు తెలుసు. తాడేపల్లిగూడెం తాలూకాలో 150 వేలు యివ్వవలసిన రైతువద్దకు గవర్నమెంటు ఉద్యోగులు attachment కు పోతే ఆ రైతు అన్నాడు: "ఏమండీ మీకు తెలియదా, మీకు తెలియదేమో, వెళ్లండి ఇంటికి" అన్నాడు. అది ఏమిటో తెలియక తిరిగి ఇంటికి వెళ్లిపోయారు; వెంటనే తాశిల్దారుకు టెలిఫోను వచ్చింది "ఆ ఊరు ఎందుకు వెళ్ళావు? ఎవరు వెళ్లమన్నారు?" అని. వసూలు చేయకుండ నోరుమూసుకు ఊరుకోమన్నారు. అట్లాగే మా తాలూకాలో కూడ రెండు మూడు సంవత్సరాల క్రిందట జరిగింది. ఆ వసూలు చేసే ఉద్యోగికి తెల్లవారేటప్పటికి టెలిఫోను వచ్చింది. అంతటితో ఆ ఉద్యోగి—నాకెందుకు వచ్చింది? నేను ఎవరివద్దకు వెళ్ళను, అందరూ నన్ను తిడతారు—అని ఊరుకొన్నాడు. అందువల్ల మూడుకోట్లు వసూలు చేశారంటే ఇవన్నీ చెప్పవలసివస్తోంది. కేంద్ర ప్రభుత్వం వసూలుచేసే income tax విషయంలో నిన్న మొరార్జీదేశాయిగారు చెప్పారు. 1956 లో 156 కోట్లు income tax arrears వసూలు కావలసినవి ఉన్నవి. ఆ arrears లో ఇప్పటివరకు recover చేయగా ఇంకా మిగిలినది 136 కోట్లు అన్నారు. అనగా మూడు సంవత్సరాలలో 20 కోట్లు మాత్రమే arrears వసూలు చేయగలిగారు. ఇంకా 136 కోట్లు వసూలు చేయాలి. డబ్బు లేదంటారు, inflation పెరుగుతోంది అంటారు. ధరలు పెరగటంవల్ల రైతాంగం డబ్బు సంపాదిస్తోంది అంటారు. ఇప్పుడు సర్‌చార్జీ రద్దుచేసింది. కరాచీ కాంగ్రెసులో progressive taxation అనేది కాంగ్రెసుయొక్క fundamental policies లో ఒకటిగా తీర్మానించారు. ఆ విధానం యింతవరకు అమలు జరుగుటలేదు. ఎందువల్లనంటే highestman అధికారంలో ఉంటున్నాడు. వారి interest protect చేసే వారున్నారు. అట్లాంటి వారిలో రామచంద్రారెడ్డిగారు ఒకరు. అట్లాంటివారు progressive taxation తెస్తారని అనుకోవటంలేదు. అయితే పొరపాటుగా ఇదివరకు progressive taxation జరిగింది. అదే సర్‌చార్జి, ఆ సర్‌చార్జి తీసివేశామన్నారు—అంటే అందరికీ సమానంగా tax వేస్తామంటున్నారు. ఇవాళ ఎక్కువ ధరలున్నందున లాభపడుతున్నది ఎవరు? 10 ఎకరాలలోపు ఉన్నవాడు తన పంటను అమ్ముకునే ధరకు, తిరిగి తనకు కావలసినవి కొనుక్కునే ధరకు ఉన్న తేడావల్ల అతనికి మిగులుతున్నదేమిటి? అనేది చూస్తే సంవత్సరానికి ఒక ఎకరం చొప్పున అమ్మివేసుకోవటం జరుగుతోంది.

ప్రభుత్వం ఇప్పుడు లోన్స్ అమోఘంగా ఇస్తున్నారు. ప్లానింగ్ క్రింద కోట్లాను కోట్ల రూపాయలు అప్పులు ఇస్తున్నామన్నారు. నిజమే గాని, ఆ అప్పులు ఎవరికి ఇస్తున్నారు ? పేదవారికి, డబ్బులేనివారికి ఇవ్వటంలేదు. బాగా డబ్బు ఉన్నవారికి, ఎక్కువ ప్రాపర్టీ ఉన్నవారికి ఇస్తున్నారు. చిన్నరైతులకు ఇవ్వటంలేదు. పెద్ద రైతులు ప్రభుత్వంనుండి అప్పులు తెచ్చుకొంటే, వారి దగ్గరనుండి 25 % వడ్డీకి చిన్న రైతులు లోన్స్ తెచ్చుకొంటున్నారు. అంటే దీనివల్ల మధ్యలో పెద్ద రైతులే బాగుపడుతున్నారన్నమాట. చిన్న రైతులు 20 % వడ్డీ తన ఆదాయంలోంచి ఇచ్చుకొంటున్నాడు. ఇక చిన్న రైతుకు మిగిలిందేమిటి ? ముందు సంవత్సరానికి చీరె కొనుక్కొందామని భార్య, ముందు సంవత్సరం పెళ్లిచేసుకొందామని కొడుకు, నేనెప్పుడు చనిపోతానా ? అని ఆ రైతు చూస్తూఉంటాడు. ఈ భూమిశిస్తు ఎలా పెంచుతున్నారు. తేలిక పద్ధతి అవలంభిస్తున్నారు. టైలర్ ను పిలిచి, గుడ్డలిచ్చి, మెజర్ మెంట్స్ ఇచ్చి చొక్కాలు కుట్టించుకోటానికి వారంరోజులు పడుతుంది. కాని వెంటనే అయితే బజారుపోయి రెడిమేడ్ చొక్కాలు కొనుక్కోవచ్చును. ఆ రకంగానే మన ప్రభుత్వం రీసర్చిచేసి రికార్డులుచూసి, జాగ్రత్తగా పరిశీలించి ఎసెస్ మెంట్ ఎంత పెంచవచ్చునో ఆలోచించాలనే పద్ధతి కాకుండా, రెడీమేడ గా-మేథమేటిక్ కేలిక్యులేషన్ ప్రకారం ఇన్ని రెట్లు అని. నూటికి నూరు పాళ్లు టాక్స్ పెంచటం ఏమాత్రం సమంజసంకాదని మనవిచేస్తున్నాను. రెడీమేడ్ కోట్ వేసుకొంటే సరిపోతుందన్నట్లు ఒకేసారి ఇప్పుడు ఉన్న శిస్తును పదిపెట్టి హెచ్చవేసి, శిస్తును పెంచటంచూస్తే నాకు చిన్నప్పుడు చదువుకొన్న ఎక్కాలపుస్తకం జ్ఞాపకం వచ్చింది. ఆ పద్ధతి చాలా తప్పు. ఔన్యూర్ ను, లాండ్ రెవిన్యూను విచారించటానికి మద్రాసులో ఇదివరకు ప్రభుత్వం రాఘువేంద్రరావును ఎపాయింట్ చేసింది. ఆయన "At every stage in the working of the rates, moderation of the incidence of the burden and not the mathematical accuracy is the guiding principle." అని చెప్పారు. ఇక ఇవాళ మనకు మిగిలింది మేథమేటికల్ కేలిక్యులేషన్. ఇదివరకు ఇంత ఉన్నది కాబట్టి ఇప్పుడు దీనికి ఇన్నిరెట్లు పెంచండి అని చెప్పటం జరుగుతున్నది. ఇది ఎట్లా ఉన్నదంటే బళ్లో పిల్లలు "కొంత అనుకో అనుకొన్నంత అప్పు తెచ్చుకో- అప్పు తెచ్చుకొన్న దాంట్లో సగం తీసివేయి..." అని అడిగినట్లు ఉంది. ఇక అప్పుడు మిగిలేదేమిటి? వాడు మిగులుతాడు; అప్పు మిగులుంది. అయితే ప్రభుత్వం అనంతరామన్ కమిటీ ప్రసక్తి తెస్తున్నది. కాని అనంతరామన్ "యీ టాక్సెస్ పెంచమని మేము చెప్పలేదు; మీరెవరూ మా రిపోర్టు చదివినట్లులేదు" అని చెప్పారు అనంతరామన్ కమిటీలో చెప్పింది ఏమిటంటే భూమి పన్నులోనుండి వాటర్ రేట్ తీసిపారవేయండి అన్నారు. వాటిని నాలుగు తరాలుగా చేయండి అన్నారు. దానిమీద టాక్స్ పెంచండి అన్నారు. భూమితరానికి, నీటితరాని వేరువేరు టాక్స్ వేసుకోమన్నారు. ఇదంతా ఆలోచించి శిస్తులు పెంచడమంటే ఇదంతా కంబర్ సమ్ బిజినెస్ కాబట్టి తేలిక పద్ధతి ఏమిటంటే, ఇప్పుడున్న శిస్తున ఉన్నది ఉన్నట్లు పెంచటమేనని ప్రభుత్వం భావించింది. ఇదివరకు మన

16 వ ఎక్కం, 12 వ ఎక్కం చదవవలసి వచ్చేది. ఇప్పుడు ఒక్క పదవఎక్కం చదివితేచాలు. అదేపద్ధతిలో ప్రభుత్వం సెంట్‌పర్సెంట్ భూమిశిస్తు హెచ్చించటం జరిగింది. లాండ్ రెవిన్యూ టాక్సేషన్ విషయం ఆలోచించేటప్పుడు దాని వెనుక ఉన్న బేసిక్ ప్రిన్సిపుల్ ఏమిటి, ఇంతవరకు భూమిలో వచ్చిన మార్పు ఏమిటి? ఏ పొలానికి ఏ మార్పు వచ్చింది అన్న విషయాలు ఆలోచించవలసి ఉంటుంది. రి-సెటిల్‌మెంట్ పద్ధతిని తీసేపారేస్తున్నారు. రి-సెటిల్‌మెంట్‌ను మనం ఆపోజ్ చేశాము. కాంగ్రెస్ ప్రభుత్వంకూడ రి-సెటిల్‌మెంట్‌ను ఆపోజ్ చేసింది. కాంగ్రెస్ సిద్ధాంతంకూడ రి-సెటిల్‌మెంట్‌ను అపోజ్ చేసింది. తర్వాత కాంగ్రెస్ గవర్నమెంట్ రాబోతున్నప్పుడు ఆ క్రెడిట్ వాళ్లకు పోతుందనే ఉద్దేశ్యంతో కె. వి. రెడ్డినాయుడు గవర్నమెంట్ మార్షల్‌బ్యాంక్స్ కమిటీ అని వేసి రి-సెటిల్‌మెంట్ రద్దుచేశామని చెప్పారు. ఈనాడు భూమి తరం ఎంత ఉన్నది? ఈనాడు భూమిలో ఏమి మార్పులు వచ్చాయి?- అనే విషయాలన్నీ ఎప్పుడో తేలుస్తారట! ఈ పన్నులన్నీ హెచ్చించిన తర్వాత ఎప్పుడో తేలుస్తారట! ఇది సోషలిస్టు పేట్రనా? లేక కాంపౌండ్ ఇంటరెస్ట్ పేట్రనా? అన్నది నాకు అర్థం కావటంలేదు. ఆంధ్ర ప్రదేశ్ వచ్చాక, ఇంతవరకు పన్నులు వేయలేదు; ఇప్పుడు పన్నులు వేయకపోతే ఎట్లా?-అని చెప్పి, సెంట్‌పర్సెంట్ టాక్సేషన్ పెంచుతున్నారు. 1956-57 లో ఆంధ్ర ప్రదేశ్‌లోకి మనం వచ్చాము. ఆనాడు మన లాండ్ రెవిన్యూ 7 కోట్ల 52 లక్షలు, ఇవ్వాళ లాండ్ రెవిన్యూ 12 కోట్ల 65 లక్షలు. దీంట్లో మినహాయింపులెక్కడా కనబడటంలేదు. ఇంతవరకు మేము టాక్సెస్ పెంచలేదని చెప్పారు. పెంచకపోతే యీ లాండ్ రెవిన్యూ అంతా ఎట్లా వచ్చింది? టాక్సెస్ రోజురోజుకు పెంచుకుంటూ వచ్చారు. తెలంగాణా ఏరియాలో టాక్సెస్ హెచ్చుగా ఉన్నాయిగనుక, ఆంధ్ర ప్రాంతంలోకూడ అంతవరకు తీసుకుపోతామన్నారు. అయితే తెలంగాణా ఉద్యోగస్థునికి హెచ్చుజీతం ఉన్నదిగనుక ఆంధ్ర ఉద్యోగస్థుని జీతంకూడ ఎక్కువ చేస్తారా అంటే దానినిగురించి చెప్పారు. ప్రభుత్వం కాంపౌండ్ ఇంటరెస్ట్ పద్ధతిలో టాక్స్ పెంచుతున్నారు. మొట్టమొదట వేసినపుడు 7 కోట్లు. దానికి 7 కోట్లు కలిపితే 14 కోట్లు అవుతుంది. దానికి మళ్లా 14 కోట్లు కలపండి అన్నారు. కాంపౌండ్ ఇంటరెస్ట్ మూడు సంవత్సరాలకు ఎంత అవుతుందో తమకు తెలుసు. కాంపౌండ్ ఇంటరెస్ట్‌తో నోట్ వ్రాసేటటువంటి బజారులో చెట్టుక్రిందవాడి వ్యవహారం లాగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నది తప్పితే ఇంకొకటి కాదని మనవిచేస్తున్నాను. అయితే అనంతరామన్ కమిటీగురించి చెబుతారు. ఆ కమిటీ రిపోర్టు ఎవరూ చదవలేదు. ఎందుకంటే అది 670 పేజీలున్నది. అదంతా చదివితే ఏదన్నా ఉపయోగపడుతుందాఅంటే, ఉపయోగపడేదిలేదు. అది మంచి రిపోర్టు. మొత్తం అన్ని వివరాలతో ఫాక్చువల్ రిపోర్టు చాలా బాగా ఇచ్చారు. "మేము ప్లానింగ్ అమలుజరుపుతున్నాము; దానికి డబ్బు లేకపోతే ఎట్లా అమలు జరుపుతాము?"—అని ప్రభుత్వంవారు అడుగుతున్నారు. ప్లానింగ్‌కు డబ్బు కావలసినదే, దానికి డబ్బు ఎక్కడనుండి తెస్తారు? ఆ ప్లానువల్ల ప్రయోజనం

ఎవరికి వస్తున్నదో చూడండి. ఈ ప్లానువల్ల ఫలితం, ప్రయోజనం ఎవరికి వస్తున్నదని ప్రభుత్వం ఇంతవరకు ఆలోచించారా? జవహార్లాల్ నెహ్రూగారు పార్లమెంట్‌లో చెబుతూ, "యీ ప్లానుయొక్క రిజల్ట్ ఎవరికి పోతున్నదో తెలియటంలేదు. ఎవరో మధ్యదళారులకు వెడుతున్నట్లు ఉన్నది, అది పరిశీలించటానికి ఒక కమిటీ వేస్తాము" అని మహలానబిస్ కమిటీ వేశారు. కాని, ఆ కమిటీ రిపోర్టు మనం బ్రతికుండగా రాదు. అది ఎన్నడూరాదు. ఎందుకంటే పెద్దపెద్ద భూస్వాములు, వ్యాపారస్థుల నెత్తిన యీ యదార్థం పడుతుందేమో, ఉన్న యదార్థం నలుగురికి తెలిసిపోతే, అందరికీ జవాబుచెప్పటం కష్టమేమోననే భావంతో ఆ రిపోర్టు ఎప్పుడూ అట్లాగే ఉంచబడుతుంది. ఆ రిపోర్టు ఎప్పటికీ బయటపడదు. ప్లానువల్ల లాభం ఎవరికి వచ్చింది? టాక్స్ వేసేది చిన్నవాడి మీద. ఆదాయం లాభం వచ్చేది మధ్యదళారులకు. కొద్ది నెలల క్రిందట జాతీయ నమూనా సర్వేవారు కొన్ని పరిశీలనలు చేశారు; వారు ప్రకటించిన అంకెలవల్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నది. వారి అంకెలప్రకారం దేశంలో 2 కోట్లమంది ప్రజల సగటు సాలీనా ఆదాయం రు. 38 లు మాత్రమే. 4 కోట్ల మంది ప్రజల సగటు ఆదాయము షుమారు రు. 78 లు. 6 కోట్లమంది ప్రజల సగటు ఆదాయము రు. 101 లు. 8 కోట్ల మంది ప్రజల సగటు ఆదాయము రు 118 లు. 10 కోట్లమంది ప్రజల సగటు ఆదాయము రు. 125 లు. మూడు కోట్ల మంది ప్రజలు సంవత్సరానికి రు. 60 లు ఆదాయం కూడ లేకుండ బాధపడుతున్నారు. జనాభాలో సగంమంది ప్రజలకు రోజుకు 0-8-0 కన్నాకూడ హెచ్చు లభించటం లేదు. గవర్నమెంట్ లెక్క ప్రకారం పర్ కేపిటా ఇన్‌కమ్ రు. 240 ల నుండి రు 260 ల వరకు ఉన్నదని చెబుతున్నారు. దీనినిబట్టిచూస్తే యీ ప్లాను ప్రయోజనం సామాన్యప్రజానీకానికి రాలేదని తెలుస్తుంది. పెద్దపెట్టుబడిదారులు, భూస్వాములు, ధనవంతులు మాత్రమే యీ ప్లానుయొక్క ప్రయోజనం పొందుతున్నారు. ప్లాను ఖర్చులు ఎక్కువ అవుతున్నాయంటున్నారు. ప్లానులో మనం తలచుకోలేనంత అనవసరమైన ఖర్చులు అవుతున్నవి. గవర్నమెంట్‌కు ప్లాన్‌కోసం ఇచ్చినడబ్బు ప్లానుకోసం ఖర్చుచేయటంలేదు; ఇతరవిధాల ఖర్చుచేస్తున్నారు; అది పనికిరాదు అని నిన్నటిరోజున మొరార్జిదేశాయ్‌గారు చెప్పారు. ప్లానింగ్ కోసం పన్నులువేసి వసూలుచేస్తున్న డబ్బును, ప్లానింగ్‌కోసం తీసుకువస్తున్న అప్పులు ప్లానింగ్‌కు ఉపయోగించటంలేదని మొరార్జీదేశాయ్‌గారన్నారు. ఈ బిల్లులో నూటికి నూరుపాళ్లు పన్ను హెచ్చిస్తామన్నారు. ఎంత ఉదారమండీ ఇది! గ్రామాలలోని ప్రజలకు నూటికి నూరుపాళ్లు అధికంగా సౌకర్యాలు కలుగజేస్తామనిచెబితే అది బాగుంటుంది. లేక, నూటికి నూరుమందిని చంపేస్తామని చెప్పినా అది బాగుంటుంది. టాక్సేషన్ ప్రపోజల్స్ తెచ్చే ఏమంత్రి అయినా తెలివిగలవాడైతేతప్ప పిచ్చివాడైతే మొత్తంయదార్థమంతా చెబుతాడు. ఇక్కడ అందరూ తెలివిగలవాళ్లే. ఎందుకంటే, పిచ్చివాళ్లు అంసెబ్లీకి రారుగా! ఈ బిల్లువల్ల ఎంత ఆదాయంవస్తుందో నిజమైన సంఖ్య చెప్పరు. ఏదో ఆరులక్షలు ఏడులక్షలకన్నా ఎక్కువరాదు; అని చెబుతారు. అంతేగాని అసలు ఫిగర్ చెప్పరు.

అందువల్ల గవర్నమెంటు యివ్వలేదు. దక్కన్ క్రానికల్ వారికి యిచ్చారట. అదికూడ 7 లక్షల వరకు యిచ్చారు. దీనిమీద surcharge తీసివేశారు గాని సెస్సులు తీసివేయలేదు. సెస్సులు పెంచలేదని అంటున్నారు. సెస్సులు పెంచలేదుగాని ఆ సెస్సు దేనిమీద వేస్తారు ? భూమిశిస్తు ఎంత ఉన్నదో దానికి double వేస్తారు. ఇది 12 కోట్లు పెరిగితే అది 12+12 కోట్లు అయి తీరాల్సిందే. Concession ఏమైనా యిచ్చారా అంటే అదీలేదు. Planning లో జరుగుతున్న దుర్వినియోగాన్ని తగ్గించాలి. ఆఫీసర్స్ పెరిగిపోయారు. ఒక్కొక్క ఊళ్ళో యిదివరకు ఒక్క తాసిల్దారుతో పని జరిగేది. ఇప్పుడు 8 మంది తాసిల్దార్లు ఉన్నారు. Block Development కోసం జీపులు యిచ్చాము అంటే నిజమేనను కొన్నాము. ఈ జీపులు అధికారులకు యిచ్చి తిరగమన్నారు. అందువల్ల Planning Department లో ఉన్న

(*Mr. Speaker in the Chair*)

అనవసర ఖర్చు తగ్గించాలి. Development schemes అన్నీ settle అయిపోయాయి. అసలీ Block Development అంతా ఎత్తిపారేసి అక్కడ ఉన్న తాసిల్దారును ఒక position లో ఉంచి చుట్టుప్రక్కల ఉన్న Extension officersను సగం మందిని తగ్గించి యిదివరకు చేసిన పనులన్నీ యింకా కాస్త ఎక్కువచేస్తే సరిపోతుంది. అందులో డబ్బుకూడ ఎక్కువ త్రలేదు. ఉద్యోగస్థులను పెంచుతున్నాము. ఉద్యోగస్థుల grade పెంచి, ఉద్యోగస్థుల జీతాలు పెంచుతున్నాము. ఆ జీతాలమీద ఇంక్రిమెంట్లు పెంచి, daily allowances పెంచుతున్నాము. ఇందాక యిస్మాయిల్ గారు చెపుతున్నారు workers కు డబ్బు అడుగుతున్నాడు గోపాల కృష్ణయ్య ఇళ్ళు కాలిపోతే డబ్బు అడుగుతున్నాడు అని ఇళ్ళు లేక పోతేమీ ? పెట్రోలు కొనుక్కువచ్చి అసెంబ్లీ తగలబెట్టేయండి. మేము అడగము, వాళ్ళు అడగరు. Welfare State అంటారు. Welfare State ఎందుకుఉన్నది? ప్రజల కష్టాలను ఆదుకోడానికి ఉన్నది. Regressive గా ఉంటూ Taxation వేయడానికి అధికారంలేదు. Progressive taxes వేయదలచుకొన్నారా ? వేయండి. Taxation Enquiry Committee, Agricultural income tax వేయమని చెప్పింది. రామచంద్రారెడ్డిగారు నిన్న చెపుతూ Agricultural income tax వసూలు కాదు అన్నారు. ఇచ్చిన మహానుభావుడు లేడు, వసూలు చేసిన మహానుభావుడు లేడు. రాలేదు అంటే ఎట్లా వస్తుంది. మన చేతులో Sugar mill దగ్గరనుంచి డబ్బు వసూలు చేయలేదు. ఎందుకంటే calculation కాలేదు అన్నారు. మూడు సంవత్సరాలు వాళ్ళు suspense account లో ఉంచుకొని తరువాత యిచ్చారు. Administrative report యివ్వమనండి నేను చూపిస్తాను. Agricultural income tax వేసేటట్లయితే ధనవంతులమీద పడుతుంది. కేవలం ధనవంతులమీద పడకూడదు. అందరిమీద సమానంగా పడాలి. మోయలేని వాడిమీద, మోయగలిగినవాడిమీద అందరిమీద పడాలి. రైతు వెన్నెముక అని చెపుతారు. ఆ వెన్నెముకను ఒక్కసారి విరిచి పారేస్తే యిక అడగవలసిన పనే ఉండదు. శాసన సభ్యులు అసెంబ్లీకి వచ్చే సమయానికి బిల్లు తీసుకువస్తారు.

అసెంబ్లీనుంచి యింటికి వెళ్లేడప్పుడుకూడ బిల్లు యిచ్చి పంపుతున్నారు. ఈ విషయం elections కు ముందు చెప్పకపోయిరి. చెపితే వారి పని ఏమయ్యేదో తెలిసేది. Interim Budget లో తమరు చూసే ఉంటారు. 'కొన్ని కారణాల వల్ల 1961-62లో మేము చెప్పలేదు. ఇప్పుడు ధైర్యంగా చెపుతున్నాం' అని అన్నారు. 5 సంవత్సరాలవరకు మళ్ళీ వాళ్ళ దగ్గరకు పోము, "నందో రాజ భవిష్యత్" తరువాత ఏమి అవుతుందో చూద్దాం. Considerations చాల వస్తాయి. ఈ లోగా జనం మరచిపోవచ్చు. ఈ పద్ధతి Progressive taxationకు వ్యతిరేకం, రామచంద్రారెడ్డిగారు చెపుతూ Village officers calculalionsలో చాల తప్పులు చేస్తున్నారు. ఆ తప్పులన్నీ పోవడానికి cent percent అని పెట్టాము అన్నారు. ఇంతవరకు calculations లో ఎక్కడా పొరపాటులేదు. అక్కడ గ్రామాలలో Village officers ప్రభుత్వం surcharge తీసివేసినదని చెప్పరు. Concessions యిచ్చినవి చెప్పరు, మీరు పత్రికలలో చూశారుకదా 100 కి 100 పెంచారు. క్రిందటి సంవత్సరం 86 రూపాయలు అని చెప్పారు. ఇప్పుడు 86+86 యిచ్చి పొమ్మంటారు. రసీదులు యివ్వడంలో దేనికి ఎంత యిచ్చారో చెప్పేవాళ్ళు లేరు. రైతు వెళ్ళి అయ్యా, నేను యివ్వడానికి తయారుగా ఉన్నాను. 2వేల రూపాయలు పట్టుకు వచ్చాను నాకు ఏ పొలం క్రింద ఎంత యివ్వాలో చెప్పండి అంటే,—యిప్పుడు నాకు సమయంకాదు. కలెక్టరు వచ్చి కూర్చున్నాడు. నీవు డబ్బు యివ్వు. ఇచ్చిన డబ్బుకు రసీదు యిస్తాను. వెంకయ్యగారు 60 వేల రూపాయలు నాచేతికి యిచ్చినారు తీసు కున్నాను అని రసీదు యిస్తాడు. దీనిలో మిగిలితే ఫసలీ కడతాము, లేకపోతే జాయింటు పట్టాలలో కడతాము లేకపోతే మొత్తం మింగేస్తాము అనే పద్ధతిలో జరుగుతున్నది. మేము ఎంతో scientific గా చేశాము అన్నారు. ఇది scientific కాదు, ప్రజలను సంతోషపరచేది కాదు. Planning ను అమలు పరచడానికి కాదు. ఇది Planning లో వచ్చే ఉత్సాహాన్ని నిరుత్సాహ పరుస్తుంది. బస్సు లను nationalisation చేసినందువల్ల జనం ఎట్లా తిట్టుకుంటున్నారో అట్లాగే యిదికూడ Planning మీద, గవర్నమెంటుమీద విశ్వాసం కలిగించేదానికి బదులు విశ్వాసం పోయేటట్లు చేస్తుంది. ఈ బిల్లు compound interest tax bill తప్పితే assessment కాదు. ఏ పద్ధతిలో చూసినా యిది తప్పు. ప్రజలు దీనిని ప్రతిఘటించి తీరుతారు. మంత్రిగారు చాల సౌమ్యులు రామచంద్రారెడ్డి గారు చాల మంచి స్వభావము గలవారు చెపితే వింటూ ఉంటారు. రామదాసు రామచంద్రుణ్ణి ప్రార్థించినట్లు నేనుకూడ రామచంద్రారెడ్డిగారిని కరుణించమని కోరుతున్నాను. భద్రాచలానికి వెళ్ళే దారిలో ఉన్నారు. వారి పేరుకూడ రామచంద్రారెడ్డి గనుక రాముణ్ణి తలచుకొని అసెంబ్లీలో మేము చెప్పింది జ్ఞాపకం ఉంచుకొని బిల్లును ఉపసంహరించుకుంటే వారు మనం హాయిగా ఉంటాము. లేకపోతే వారు మనం serious repercussions ఎదుర్కోవలసిన అవసరం వస్తుంది. ఆ స్థితి రాకుండా చేసేందుకు చూడాలి. ప్రతిపక్షం తరఫున నామట్టుకు నేను ప్రతిఘటించి తీరుతాను. ఈ అవకాశం యిచ్చినందుకు మీకు నా ధన్య వాదాలు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ;—అధ్యక్షా, ఇందాక ఒకరు మాట్లాడుతూ 'Land revenue బకాయిలు మూడు కోట్లు 4 కోట్లు అయిపోయి coercive process హెచ్చు అయిపోతూ ఉంటే adjournment motions తీసుకువస్తే వీరు యిక్కడ నుంచి Special instructions యివ్వవలసిన అగత్యం వచ్చింది. అంతమందిని మందలమీద కొట్టకండి కొంచెం కొంచెంగానే coerce చేయండి' అని చెప్పారు. అలాంటిది యిప్పుడు tax ను double చేసినట్లయితే coerce process మరీ హెచ్చు అయిపోతుందని చెప్పారు. అది చాల ముఖ్యమైన point. నేను దానినే మరొకమారు mention చేసి మిగిలిన విషయాలలోకి వెడుతున్నాను. Statement of objects and reasons లో "The existing rates of Land revenue assessment which were settled thirty or forty years ago are outmoded ...." అని ఉన్నది. Outmoded అయినప్పుడు modern moded ఏదో వీరు చెప్పవలసింది. ఏమిటి outmoded అయింది ? ఇదివరకు settlement చేసినప్పుడు ఏ Principles పైన land revenue అంతా ఏర్పాటు అయిందో యిందులో వ్రాసి ఉన్నాయి.

"The Settlement Department divides the soils into certain classes with reference to their mechanical composition, sub-divides them into sorts or grades with reference to their chemical and physical properties and other circumstances affecting their fertility and attaches a separate grain value to each grade after numerous examinations of the actual outturn of the staple products in each class and sort of soil. The grain value is then converted into money; the cost of cultivation and a certain percentage on account of vicissitudes of season and unprofitable areas is deducted and then the assessment is made." అని వ్రాసివుంది బోర్డు స్టాండింగ్ ఆర్డర్సులో. అది రద్దుకాలేదు; రద్దు కాదుకూడా. ఇప్పుడు యింతకంటె హెచ్చు అయిన సాయిల్ కన్సర్వేషన్ ఉద్దేశాలేమైనా చెప్పారా; కెమికల్ సంబంధమైన విషయాలేమైనా యింతకుముందుకంటే ఎక్కువగా చెప్పారా; లేకపోతే గ్రెయిన్ వాల్యూ కట్టడములో కొత్త పద్ధతులేమైనా అమలుజరుపబోతున్నట్లు చెప్పారా ? అంటే ఏమీలేదు. మరి 'out moded' "outmoded" అని ఎందుకన్నారు ? బహుశా దానికి వారి అభిప్రాయం వేరుగా అయివుండవచ్చును. అది "out dated" అని అనుకున్నారేమో అనుకుంటాను. తప్పకుండా అది ఔట్ మోడెడ్ యే అవుతుంది. ఎప్పుడు అవుతుంది ? ప్రస్తుతం వున్న విధానంకంటే కొత్తవిధానం ఏమైనా చెబితే అప్పుడవుతుంది. ఊరికే ఔట్ మోడెడ్ అంటే అదికాదు. సెటిల్మెంటు చేస్తున్నాం అంటున్నారు. సెటిల్మెంటు చేశారా ? ఎస్టేట్సు అబాలిష్ అయినచోట్ల సెటిల్మెంటులు యిదివరకు జరిగాయి. వాటిపై కూడ, ఎందుకని హెచ్చు జమాబంది వుంటుంది ? వాటిని ఎందుకని మినహాయించలేదని అడుగుతున్నాను. ఇటువంటివి విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ఎక్కువగా వున్నాయి. కొత్తగా సెటిల్మెంటు అయిన వాటిని కూడా యిందులోనుండి మినహాయించలేదు. అందుచేత, వారు వాడిన మాటలో వారి మనసులోని అర్థం రావడంలేదని మనవిజేస్తున్నాను. అంతేగాక, దీనిలో వాడిన మాటలవలన అప్పటినుండి యిప్పటివరకు అసలు లాండ్ రెవెన్యూ

హెచ్చించనేలేదనే ధ్వని కూడా యిందులో వుంది. ఇంతకుముందే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మూడవ ఫినాన్స్ కమిషన్‌కు మన ప్రభుత్వం సమర్పించిన రిపోర్టునుండి చదివి వినపించిన దానివలన మన ప్రభుత్వం యింతవరకు లాండ్ రెవిన్యూ ఏవిధంగా హెచ్చిస్తూపోయిందీ తమకు తెలిసివుంటుంది. అంతేగాక, ప్రస్తుతం వున్న బడ్జెటు ప్రపోజల్స్‌కు సంబంధంలేకుండా యింకొక 12 కోట్ల రూపాయలవరకు యీ బిల్లులో వ్రాసివుంది. అందువలన యిందులో 30, 40 ఏళ్ళక్రిందట అని వాడిన మాటలవలన, అప్పటినుండి యిప్పటివరకు అసలు లాండ్ రెవిన్యూ హెచ్చు చేయలేదనే తప్పు ధ్వని వస్తున్నదని అది న్యాయం గాదని చెబుతున్నాను. స్టేట్‌మెంటు ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ వ్రాసేటప్పుడు మనమేగాక, మన తరువాతవారు, వచ్చేతరాలవారు వీటిని చదువుతారని గుర్తించి చాలా జాగ్రత్తగా ఆలోచించి వ్రాయాలి. ప్రభుత్వంనుండి వచ్చే ప్రతి అక్షరం శిలాక్షరంగా వుంటుందనే విధంగా వ్రాయాలి. అందువలన యీ విధంగా వ్రాయడం న్యాయంకాదు. స్టాట్యూట్‌లో కూడ 'రద్దుచేస్తున్నాం' అన్నారు. వాటిక్రింద వచ్చిన లాండ్ రెవిన్యూ మాత్రం - అంటే ఇన్‌సిడెంట్స్ ఎంతయితే పెచ్చుపెరిగిందో ఆ పెచ్చును కాన్సిల్ చేయలేదు. అంటే అదంతా లాండ్ రెవిన్యూలో అంతర్భాగంగా కలిసిపోయిందన్నమాట. పాతలాండ్ అసెస్‌మెంటును కొట్టివేసి మిగిలిన దానిపై డబుల్ - అంటే నూరు శాతం చేస్తాం అని చెప్పడంలేదు. అందుచేత. స్టేట్‌మెంటు ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ వ్రాసేటప్పుడు యిదంతా లాండ్ రెవిన్యూ చరిత్రలో చిరస్థాయిగా వుంటుందని, మన తరువాతి తరాలవారు దీనిని చదువుకుంటారని గుర్తించి, కాస్త జాగ్రత్తగా ఆలోచించి వ్రాయవలసి వుంటుందని చెబుతున్నాను. "Have no little relation to the productivity of the soil and the prices which the landlords are getting for the produce" ధరవరలను గూర్చి ప్రతిపక్షనాయకులు నిన్న చాలా విపులంగా చెప్పారు. ఈ విషయం అందరికి తెలుసు. కొంతవరకు ధాన్యంధర హెచ్చు అయినప్పటికి, మిగిలిన జీవితావసర వస్తువుల ధరలు కూడ దానికంటె అయిదారింతలు హెచ్చు అయినవనే విషయం గుర్తించాలి. అందువలన దీనిలో అసలు లాభమే కనబడడంలేదు. మిగిలిన వస్తువులు వుత్పత్తిచేసే వారందరూ పట్టణాలలో వుంటూ వుంటారు. అక్కడనుండి అవన్నీ బొంబాయో, కలకత్తాయో వెళ్ళి అక్కడి పెద్దపెద్ద కాపిటలిస్టుల చేతిలో ఆ లాభాలన్నీ చిక్కుకుంటాయి. రైతు యితరులవద్దకుపోయి కొనుక్కోవలసిన వస్తువుల ధరలన్నీ తానుత్పత్తి చేస్తున్న దాని ధరకంటే అయిదారింతలు ఎక్కువ అయిపోయినప్పుడు యింక అతనెట్లా బ్రతకాలి. అందువలన, ఏదయినా ఒక కారణం చెప్పినప్పుడు, చెప్పవలసి వచ్చినప్పుడు అది సమగ్రంగా చెప్పవలసివుంటుంది. ఈనాడు రైతు పరిస్థితి ఏవిధంగా వుందో గమనించండి. మంత్రులు గనుక నా వెంటవస్తే మా ప్రాంతాలకు తీసుకువెళ్ళి చూపిస్తాను. నేను మాడుగుల నియోజకవర్గంనుండ వచ్చాను. మంత్రులు నా వెంటవస్తే నేను తీసుకుపోయి చూపిస్తాను. నా నియోజక వర్గానికి ప్రక్కనేవున్న విశాఖపట్నంలో చాలావరకు మెట్టప్రాంతమే వుంది. పంట చాలా తక్కువ వస్తుంది. శారద, వరాహా నదులున్న ప్రాంతం తప్ప

తక్కిన ప్రాంతమంతా మెట్టప్రాంతమే. అక్కడకువచ్చి గత 40, 50 ఏళ్ళలో ఒక్క తాటాకుకొంపయినా పెద్దదైనదేమో చూడండి. ఎవడికైనా జత ఎడ్లకు మించి ఎక్కువ వున్నదేమో చూడండి. రైతుకు వస్తున్నది, వస్తున్నది, ధాన్యంధర పెరిగిపోయింది అంటారు. నిజమే. ప్రతివాడూ రైతే. నెలకు రెండువేలు, మూడు వేలు సంపాదించేవారి దగ్గరనుండి, మేము రైతుబిడ్డలమేనని అమెరికా మొదలైన విదేశాలకు విమానయానాలు చేసేవారి వరకు అంతా రైతులే. నిజానికి యీ నాడు నూటికి ఎనభైమంది చిన్నరైతులే. ఇళ్లు, వాకిళ్లు లేనివారే. పెంకుటిళ్లు కట్టుకోలేక 50, 60 సంవత్సరాలనుండి కూడా తాటాకు పాకలలోనే వున్నవారే. నాతోవచ్చి ఎదురుగా కూర్చునే రైతును చూడండి. అతని పొట్ట ఎంత లోతుకుపోయిందో, అతని కళ్ళు ఎంత లోతుకు వెళ్ళిపోయాయో చూడండి. వారికి కడుపునిండా తిండిలేదు. ప్లాను ప్లాను అనండి, ప్లాను లేకపోనివ్వండి. దీనికి అనేక కారణాలున్నాయి. ప్లానుపై చర్చవస్తే యీ ప్లాను పేరుతో ఎవరెవరు ఎంతెంత లాభాలు తీసుకుంటున్నారో కూడ నేను చెప్పగలను. అయిదు, పది ఎకరాలుగల చిన్నరైతులు యీనాడు నూటికి ఎనభైమంది వున్నారు. అందువలనగాని, భూమి శిస్తులు పెంచవద్దని ఎవరూ అనరు. ప్రతిపక్షాలేగాదు, కాంగ్రెసులోనే దీనికి వ్యతిరేకత వుందనడంలో సందేహంలేదు. అయితే వారు అక్కడ కూర్చునారుగనుక అటువైపే ఓటు చేయవచ్చుననుకోండి. ఇగ్లాండులో ఒక సభ్యుడు "I have voted for forty years at my party's call, and never thought of thinking for myself at all;" అని అన్నాడు. ఫ్రీ ఓట్‌ను యివ్వమన్నారు మంత్రిగారు. ఫ్రీ ఓట్ అయితే కాంగ్రెసు పార్టీలోనే నూటికి 75 మంది దీనిని సమర్థించరని నేను మనవిజేస్తున్నాను, 'మాకు తెలుసు పరిస్థితులు' అంటున్నారు. తెలియదని మేము అంటున్నాము. వారికి తెలిస్తే యిది యీ మోస్తరుగా వచ్చివుండేది కాదని మనవిజేస్తున్నాను మన దేశంలోవున్న రాష్ట్రాలలో ఎవరు లాండ్ రెవిన్యూ ఎక్కువగా విధిస్తున్నారో చూడండి. అది మనమే అని తెలుతుంది. ప్రతి రాష్ట్రంలోని రాబడిని. ఆ రాష్ట్రంలోని జనాభాతో భాగించి చూడండి, ఆ విధంగా చేస్తే ప్రతి రాష్ట్రంలో ప్రతితలకు 24 అంతకంటె తక్కువ, మనరాష్ట్రంలో 30 వున్నట్లు తెలుస్తుంది. ఇండియా దేశంలోని ఏవరేజి ఇన్సిడెన్స్ఆఫ్ టాక్సేషన్‌కంటె మన ఆంధ్రరాష్ట్రంలో నూటికి ఆరు వంతులు హెచ్చుగా వున్నది. మిగిలిన రాష్ట్రాలలో టాక్సేషన్ పర్సంటేజ్ తక్కువగావున్నది. తక్కువగా వున్నచోట్ల హెచ్చు చేయవలసినదేగాని హెచ్చుగా వున్నచోట్లనే యింకా హెచ్చు చేయడం మంచిది కాదు. ఇండియా ఏవరేజికంటె ఆంధ్ర ఏవరేజి ఇన్సిడెన్స్ ఆఫ్ టాక్సేషన్ పర్ హెడ్ ఎక్కువగా వున్నదని మనవి చేస్తున్నాను. హెచ్చు టాక్సేషన్‌లో వున్న మనలనే యింకా పన్నులు వేసుకోమని ప్లానింగు కమిషన్‌వారు చెప్పడం, మనం చేయడం సమంజసమైనవి కావు. ప్లానింగు కమిషను పదేపదే చెబుతున్నారని ప్రతివానికికూడ భరించలేనంత టాక్సేషను వేసినట్లయితే అది మంచిదికాదని మనవి చేస్తున్నాను. మనకు 30 రూపాయలు పర్ హెడ్ వుంటే ఆల్ ఇండియా ఏవరేజి 24 రూపాయల పర్ హెడ్ వున్నది. మిగతాచోట్లకూడా 6 పర్సంట్

హెచ్చు అయిన తరువాత ఆంధ్ర దేశంలో టాక్సేషన్ హెచ్చు చేయడానికి ఆలోచించాలి కాని అంతవరకు చేయడానికి వీలులేదు. ప్లానింగు కమిషనువారు ఎందుకు వచ్చారో తెలియదు. వారు ప్లాన్ చేస్తున్నది ఒక్కటి నాకు తెలుసు. వారిమీద వారు పెట్టుకుంటున్న ఖర్చు ప్రతి సంవత్సరం 15, 20 లక్షలు ఎక్కువ అవుతోంది. స్టాట్యూట్ అయినా లేకుండా అకస్మాత్తుగా పార్లమెంటు స్ట్రీటులో ఉద్భవించి బ్రహ్మాండమైన భవనం కట్టుకున్నారు. వారిపైన వారు బాగా ఖర్చుపెట్టుకుంటున్నారు. మనం యీ మాటలు అంటూవుంటామని ప్లానింగు కమిషను చాల మంచిదని చెప్పడంకోసం వారి విషయమై ప్రొపగండా మషీనరీకూడా వేరే తయారు చేసుకున్నారు. మన బడ్జటులోకూడ ప్లాన్ ప్రొపగండా అని వున్నది. ప్లాను బాగుందని చెప్పడానికి అది ఉపయోగిస్తుంది. ప్లాన్ వేసేవారు ఢిల్లీలో ఎయిర్ కండిషన్డ్ రూములో పెద్ద పెద్ద జీతాలు తీసుకుంటూ కూర్చుని పల్లెటూళ్లలో ఏ విధంగా వుంటుందో, రైతుల సంగతి ఏమిటో తెలియకుండా, ప్రజలు కమ్యూనికేషన్స్, వైద్య సహాయం లేక, 40, 50, 100 సంవత్సరాలుగాకూడ తాటాకు పాకలలోనే వుంటూ వుండి. జబ్బులతో మలమల మాడుతూ వుంటే, యింకా పన్నులు వేయండి, యింకా పన్నులు వేసుకోండి అని చెప్పడం జరుగుతోంది. ఆ ప్లానువల్ల ఎవరికి లాభం? ఢిల్లీవారికి, కలకత్తావారికి, బొంబాయివారికి లాభం. వారితోపాటు వారి స్నేహితులైన కంట్రాక్టర్లకు లాభం. మా లాభంకోసం మీరు పన్నులు వేసుకోండి అన్నట్లుగా వారు చెబుతున్నారు. గౌరవ సభ్యులు ఒకరు వారికి శాచురేషన్ పాయింటు వచ్చేసిందని చెప్పారు. 5, 10 ఎకరాలున్న రైతులు 60 ఏండ్లనుంచి తాటాకు పాకలలోనే వుంటూ, వారిని కాస్త వృద్ధి చేసుకోడానికి శక్తి లేక బాధ పడు తుంటే వీరికి మాత్రం శాచురేషన్ పాయింటు లేదు. అవతలవారికి, ఇన్‌కం టాక్సు ఎగ్జంప్షన్ వున్నది. 1832 లో రైత్వారీ సెటిల్మెంటు వచ్చింది. అప్పటి నుంచి యిప్పటివరకు ప్రతి ఎకరంమీదా పన్ను యిస్తున్నాడా, లేదా గమనించాలని కోరుతున్నాను. ఇన్‌కం టాక్సు విషయంలో 2 వేలకో, 3 వేలకో ఎగ్జంప్షన్ లిమిట్ పెట్టుకుంటారు. ఎంతసేపూ బీదవారినే నొక్కాలంటారు. శాచురేషన్ పాయింట్ వచ్చిందని మెమోరాండం పబ్లిష్ చేసి, ప్లాన్ పబ్లిసిటీ మాట అట్లా వుండగా, వారికి బ్రహ్మాండమైన ప్రెస్ పబ్లిసిటీ వస్తుంది. నిజమేనని అందరూ భ్రమించడానికి వీలుంటుంది. అసలు వారికి ఏమి శాచురేషన్ పాయింటు వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొట్టమొదట ప్రోగ్రెసివ్ టాక్స్ గ్రేడెడ్ ఇన్‌కం టాక్సు వేస్తే, యిప్పుడు ఇన్‌కం టాక్సు తగ్గిస్తున్నారు. ఎక్స్పోర్టు ప్రమోషను అనే మెజర్ క్రింద స్పెషల్ పర్మిట్స్ యివ్వడం బాగానే వున్నది. అట్లా యిస్తే ఉత్పత్తిదారునికి ఎక్కువ లాభం వస్తుంది. కాని ఎక్స్పోర్టుకు మెటీరియల్ యిచ్చారని వారిమీద ఇన్‌కం టాక్సుకూడ తీసేయాలని చెబుతున్నారు. ఇన్‌కం టాక్సు తగ్గించి సహాయం చేయడమే కాకుండా లాభం వచ్చినప్పుడు కూడా ఇన్‌కం టాక్సు వదిలేవి శాచురేషన్ పాయింటు అని చెప్పి మనలను, మనమంత్రులను నమ్మించి రైతులమీదే యీ భారం వేస్తున్నారనిమనవి చేస్తున్నాను. ఇండియా మొత్తంపైన ఏవరేజి టాక్సు పర్ హెడ్ 24రూ. వున్నది.

మన రాష్ట్రానికి 30 రూపాయలున్నది. ఇతర రాష్ట్రాలలో బీహారులో సగటున టాక్సేషన్ తల ఒక్కంటికి 18 రూపాయలు. టోటల్ టాక్సును టోటల్ పాపులేషన్‌చేత విభజిస్తే బీహారులో 18, మదరాసు 15, మైసూరు 19, ఒరిస్సా 12, పంజాబు 20, యు.పి. లో 28, పశ్చిమ బెంగాల్ 15, వున్నది. మధ్య ప్రదేశ్‌లో మాత్రం మనమాదిరిగా 30 రూపాయలు వున్నది. దేశంలోని ఇతరుల అందరికంటే మనం ఎక్కువగా యిప్పటికే పే చేస్తున్నాము. నూటికి 70 మందిగా వున్న రైతులనుంచి, నూటికి 80 మందిగా వున్న చిన్న రైతులనుంచి వసూలు చేస్తున్నారు. అందువల్ల, ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచి నప్పుడు land revenue assessment is very low అనేటటువంటిది half truth. ఇటువంటి తప్పుడు వ్రాతలు యిందులో వ్రాయకూడదని మనవి చేస్తున్నాను. ఈ ఫిగర్సు మేము చెప్పేవి కావు. వారు ప్రతి రోజు మాకు సప్లయి చేసే డాక్యుమెంట్లలో వున్న అంకెలే. వాటిని చూచుకోకుండా, ఆబ్జక్ట్సు అండ్ రీజన్స్ చూచేవారు లేరుకదా, వినేవారు లేరుకదా అనే పద్ధతిగా యిది వ్రాసి నట్లున్నది. ఇట్లా వ్రాసినదానిని మంత్రిగారు ప్రకటన చేశారు. ఈ మాదిరిగా డ్రాఫ్ట్ చేయడం మంచిది కాదు. తెలంగాణాలో స్టాండర్డ్ అసెస్‌మెంటు వున్నదనే విషయం చాలమంది చెప్పారు. తెలంగాణా ఆంధ్ర ఏరియాలలో డ్రై రేటుకు సంబంధించి అట్టే భేదం లేదనే సంగతి మనందరకూ తెలుసు. వెట్ ఏరియాలో చాల తక్కువ. ఎక్కువ అయితే తగ్గించడం న్యాయంగాని ఆంధ్రలో కూడ పెంచడం మంచిది కాదు. ఇండియాలోని ఏవరేజి రేటుకంటె యిప్పుడే హెచ్చుగా మనం చెల్లిస్తున్నాము. ఇతర రాష్ట్రాలకంటెకూడ హెచ్చుగా చెల్లిస్తున్నవారిమీదనే యింకా హెచ్చు చేయడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. అట్లా పెంచితే యూనిఫార్మిటీ అనిపించుకోదు, దానికి యింకెవరైనా యివ్వవలసి వుంటుంది. తెలంగాణాలోకూడ హెచ్చుగా వున్నట్లయితే తగ్గించవలసినదే కాని ఆంధ్ర ప్రాంతంలో హెచ్చు చేయడం మాత్రం న్యాయం కాదని మనవి చేస్తున్నాను. పాతది అవుట్ మోడెడ్ అన్నారు. సర్చార్జి అనేది గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు ప్రొగ్రెసివ్ పద్ధతి ననుసరించి వేసినటువంటిది. ఈ సర్చార్జి రేట్సు కొన్నాళ్ల క్రితం మేమంతా అంగీకరించినవే. ఒకప్పుడు అగ్రికల్చరల్ ఇన్‌కం టాక్సుకు సంబంధించి లెక్కలన్నీ హెచ్చు అయిపోయి, పేద రైతులకు అక్కౌంటింగులో ఢిఫికల్టీస్ వచ్చి, ఎన్నాయెన్స్‌కు, కరప్షన్‌కు దారి తీస్తుందని సర్వే అయిన భూములేకదా, శిస్తుపైన సర్చార్జి అంటే ప్రొగ్రెసివ్ మెథడ్‌లో వేస్తే పెద్దవారు ఎక్కువ యిస్తారనే ఉద్దేశంతో చేశాము. అది యిప్పుడు తీసేయడం చాల పొరబాటు. ఈ మెజరులో వున్న అన్ని పొరపాటులకంటే యిది చాల గట్టి పొరపాటని నేను మనవి చేస్తున్నాను. అందుచేత, దీనికి ప్రిన్సిపుల్ ఏమీ లేదు. నూటికి నూరు పెంచుతున్నారని అంటున్నారు; అది పొరపాటు అంటున్నారు. మరి మా భాష పొరపాటో, అచ్చు పొరపాటో మాకు ఏమీ తెలియడం లేదు. వందకు వంద వేస్తామని అందులో వ్రాశారు. మరి అది కాదు అంటే మనం ఏ రామానుజం వంటి మాథమెటీషియనును తీసుకురావలసిందే తప్ప మనకు తెలియదు.

ఇందులో వంద పర్సంట్ అని వుంది, కాదు అంటే మనం ఒప్పుకోడానికి వీలు లేదు. లాండు రెవిన్యూ అంటే సెస్ తప్ప మిగతాదంతా వస్తుంది. ఈ బడ్జటు మెమొరాండంలో లాండు రేవిన్యూ అన్న ఐటమ్ క్రింద చూస్తే ఏవేవి వస్తాయో తెలుస్తుంది. Ordinary revenue; revenue assessment on land held under ryotwari tenure; receipts from Madras Estates Abolition & Ryotwari Act; fixed peishkush in permanently settled Estates revenue on account of levy of full assessment and revenue on accouut of levy of surcharge and miscellaneous revenue. There is considerable disparity in the standard assessment or the land revenue payable in the Andhra and Telangana. ఇందులో ఏ ఐటములు తీసేస్తారు ? ఇవన్నీ కలిస్తేనే అసెస్‌మెంటు అవుతుంది. ఏవీ తీయరు కదా. అసెస్‌మెంటు వేస్తే డబ్బు రాక తప్పదు. అసెస్‌మెంటుమీద వందకు ఏభై రూపాయల సెస్ హెచ్చు కావడంలో సందేహం ఏమీ లేదు. మొట్టమొదట లాండు రెవిన్యూ అసెస్‌మెంట్సు చేసినప్పుడు Moderation should be the cause of the Ryotwari system అన్నారు. Moderation in assessment అనేది ఒక ముఖ్య సూత్రం. రైత్వారీ సెటిల్మెంటులో మొట్టమొదట వ్రాసినదిది. మోడరేషన్ వున్నట్లయితే లాండ్ రెవిన్యూ సక్సీడ్ అవుతుందని వ్రాశారు. నిజంగా కూడా అంతే. తామంతా చూచిఉండవచ్చు. ఎక్కడెక్కడ రైత్వారీ బాగా, ప్రబలంగా ఉన్నదో, అంటే గోదావరి, కృష్ణా, గుంటూరు ప్రాంతాలు, దక్షిణాదిన తంజావూరు ప్రాంతాలు, అటువంటిచోట్లలో రైతాంగం ఎంతబలంగా ఉందో మనకు తెలుసు-అక్కడ మామూలుగానే కాక సాంస్కృతికంగా కూడా పెరగడానికి వీలు అవుతుంది. వారిభావం స్వేచ్ఛాభావంగా ఉంటుంది. 1920 లో మన స్వాతంత్ర్యోద్యమం ప్రారంభమైనపుడు హెచ్చుగా బాగా త్యాగం చూపించిన వారందరూ రైత్వారీ ప్రాంతాలనుంచే రావడానికి వీలైనది. అక్కడ స్వాతంత్ర్యాభిలాష ఎక్కువగా ఉంటుంది. దేశం లోని రైతులు స్వతంత్రాభిలాషతో ఉన్నారంటే దేశం మొత్తం మీదనే స్వతంత్రాభిలాష, స్వతంత్ర భావం హెచ్చుఅయి వారికి ఉదారమైన భావం, ప్రజ్ఞావిశేషం కలగడానికి అవకాశం ఉంటుంది. మొదట్లోనే చెప్పాను-moderation is the cause of success in all taxation. లాండ్ రివెన్యూ విషయంలోనేకాదు. ఏ taxation లోనైనా అంతే. తీర్చలేని అప్పులు తీసుకువచ్చి అక్కరలేని ఖర్చులు పెట్టి లంచాలు పెరిగేమో స్తరుగా రాజ్యం నడిపిస్తూ కంట్రాక్టర్లు చెప్పినదానిని బట్టి ఇంజనీరు డిమాండునేయడం, దానిని స్క్రూటినీచేయకుండా అదేమాకు కావలసిన ఖర్చు అని దానికై పన్నులు వేసుకోవాలని ఒప్పుకోవడం తల క్రిందులు వ్యవహారంగా పది సంవత్సరాల నుంచి జరుగుతోంది. ఆ కారణంచేత ఇబ్బంది వస్తోంది. అప్పులు హెచ్చుఅయిపోయాయి. పెట్టే ఖర్చుకు ప్లాన్‌లేదు. మాట్లాడితే ప్లాన్ అంటారు. ఎక్కడ ప్లాన్ ? అంతా iron shortage, cement shortage, స్టీల్ ప్లేట్సు లేక హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో వర్క్ ఆలస్యం అవుతోంది. సిమెంటు లేక బ్రిడ్జిలు ఆగిపోవుతున్నాయి. Iron లేక projects works ఆగిపోతూంటాయి. ప్లాన్ అంటారుకాని ప్లాన్ ప్రకారం అయితే సిమెంట్ షార్టేజ్, sugar surplus ఇంకా

ఏమిప్లాన్ ? Sugar surplus అయినా ఇంకా హెచ్చుగా లైసెన్సులు ఇస్తూనే వున్నాము. నేను మనవి చేసేది, ప్లాన్ లేదు మనదేశంలో, ప్లాన్ పేరుపెట్టి మనకు తోచిన మోస్తారుగా చేసుకునే ఉద్దేశంతోనే ప్లాన్, ప్లాన్ అని పేరు పెట్టడం జరుగుతోంది. కాని ప్లాన్ ప్రకారం ఏ ప్రొడక్షనూ కాలేదు. Shortages వస్తూనే ఉన్నాయి. Prices spiral మనం ఎప్పుడూ ఆపడానికి యత్నం చేయలేదు. మామూలు జనసామాన్యానికి అవసరమయ్యే prices control చేసే ప్లాన్ అంటూ లేదు. ప్లాన్ దేనిని బట్టి ? Projects cost ను బట్టి, Projects cost ఎవరునిర్ణయించారు ? ఇంజనీర్లు, ఇంజనీర్లు దేనినిబట్టి నిర్ణయించారు ? కంట్రాక్టర్లు అడిగినదానినిబట్టి. లేకపోతే కంట్రాక్టర్లు మేము రాము అంటారు. ఈ మధ్య కంట్రాక్టర్లు ఇండియాలో బాగా తెలివి మీరారు. జిల్లాపరిషత్తు మొదలు ఢిల్లీ వరకు ఎవరిని పిలిచినా వారందరు కట్టుకడితే రేట్లు హెచ్చు చేయవలసిందే. జనవరి నెలలో fresh rates కోసం higher estimates తో అర్జంటుగా మంత్రుల దగ్గరనుంచి శాంక్షన్ తెచ్చుకుని చూస్తూండగానే ఖరీదులు హెచ్చుఅయిపోతూంటాయి. ఆరంభంలో 40 కోట్లు అనుకున్న డి. వి. సి. కి 120 కోట్లు అయిపోతుంది. నిన్న మొన్నటి నాగార్జునసాగర్ ఖరీదులు హెచ్చుచేసారు. గవర్నమెంటే హెచ్చు చేస్తారు అనవసరంగా, iron కు హెచ్చుచేసారు. సిమెంటుకు హెచ్చుఇస్తాము అన్నారు. దానివల్ల ఏమిజరిగింది - ప్రాజెక్టు కాస్టు హెచ్చు అయింది అన్నారు. నాగార్జునసాగర్ కాస్టు ఇప్పుడు 122-146 కోట్లు అయిపోతుంది, ఇంకా హెచ్చు కావచ్చునని వారు రిపోర్టు వ్రాసారు మరల taxes అంటారు. ఈ taxation అయిపోయిన వెంటనే మన నాగార్జునసాగర్ కోసం పన్ను ఇవ్వకపోతే ఎట్లా, అప్పు అంటారు, తప్పకుండా వేస్తారు. ఇది ఒక పనికిరాని పద్ధతిన రాజ్యం నడిపిస్తూ, మాట్లాడితే డబ్బు కావాలంటూ—ఇంతటితో అయినదా, మరల 4వ ప్లానుతో ఏదో అడుగుతారు; అది కావాలి, ఇది కావాలి అని అడుగరా; మరల రెండింతలు, మూడింతలు వేస్తామంటారు, ఎక్కడ ఇది ?? మన ప్లానింగ్, మన రాజ్య విధానం, ఖర్చు విధానం, అప్పు చేసే విధానం పునరాలోచించుకుని నూతనమైన శకం ఆరంభించి, లంచగొండితనం లేకుండా, wastage లేకుండా, పొదుపుగా రాజ్యం నడిపించే పద్ధతిలో మనకు ఉన్న డబ్బుతో ఏ ప్లాను పెట్టుకోగలమో ఆ ప్లాను ఏర్పాటు చేసుకోవడం నేర్చుకోవాలి. అంతే కాని ఆ దృష్టి అంతా పోయి కేవలం కంట్రాక్టరు చెప్పిన రేటును ఇంజనీరు, ఇంజనీరు చెప్పిన దానిని మంత్రి ఒప్పుకొని మాకు taxation కావాలంటే అది తల క్రిందుల పద్ధతి అవుతుంది; ఈ రాజ్యం కంట్రాక్టరులది, ఇంజనీర్లది అవుతుంది కాని ప్రజాసామాన్యానిది కాదు. ఆ ఖర్చులన్నీ ప్రజలమీద మోపడం న్యాయం కాదు. రైత్వారీ సెటిల్మెంటు వ్రాసినపుడే, moderation is the cause of success in all taxation అని చెప్పడంతో బాటు promotion of higher standards of living for the ryot అని కూడా చెప్పారు, సెటిల్మెంటు చేసినా land revenue reforms చేసినా taxation చేసినా రైతులకు higher standard of living వస్తున్నదా, లేదా అనేది ఆలోచించాలి, ఇపుడు అటువంటిదేమైనా వస్తున్నదా, లేదా అనేది ఆలోచించాలి.

ఇపుడే మనవి చేసాను కదా, మా గ్రామాలకు రండి, చూద్దామని, కేవలం అక్కడ అక్కడా పెంకుటిళ్లను మేడలను చూచి డెల్టా ప్రాంతాలలోని వారిని చూచి రైతులు పరిస్థితులు బాగా ఉన్నాయని భ్రమించడం మంచిది కాదు. నూటికి 70 మంది రైతులు ఎట్లా ఉంటున్నారో నాతో వస్తే తీసుకువెళ్లి నెల రోజులలో చూపిస్తాను. 50, 60 సంవత్సరాలుగా వారు ఎట్లా ఉన్నారో నాకు తెలుసు, అంతకు పూర్వం ఏ విధంగా ఉన్నారో నాకు తెలియదు. నాకు జ్ఞానం వచ్చినప్పటినుంచి వారు ఆ విధంగానే ఉంటున్నారు. ఇరుకు ప్రాంతాలలో, కుళ్లు కాలువలలో, మట్టిలో వెలుతురులేని ఇండ్లలో ఇదివరకు ఎట్లా ఉండే వారో ఇపుడు అట్లాగే ఉన్నారు. ప్రతి ఏడాది ఇదివరకు ఎన్ని పర్యాయాలు ఇండ్లు కాలుతూండేవో ఇపుడు కూడా అట్లాగే కాలిపోతున్నాయి. ఇండ్లు కాలిపోయిన వారికి సదుపాయం చేయడానికి ప్రభుత్వం అవకాశం లేని పరిస్థితిలో ఉంది: ఇపుడున్న పన్నులతోనే ఈ విధమైన పరిస్థితులుంటే హెచ్చు పన్నులు వేస్తే ఇంకా ఎట్లా వుంటాయో మంత్రిగారిని దూరదృష్టితో ఆలోచించ వలసిందని మనవి చేస్తున్నాను. మనం ఏమి చేసినా ఢిల్లీలోని ప్లానింగ్ కమిషన్ మెంబర్ల సంతృప్తికోసం కాదు. ఇక్కడ ఉండే 350 లక్షల ప్రజల సంతృప్తి చాలా ముఖ్యమైనదని మనం మరచి పోకూడదని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఈ బిల్లు సెలక్టు కమిటీకి వెడుతోంది కాబట్టి బిల్లు drafting గురించి ఒక చిన్న వాక్యం చెప్పి ముగిస్తాను. ఒక బిల్లు చదువుకుంటే మాకు అర్థమయేటట్లు వుండాలి. నిన్న ఈ బిల్లు అర్థం తెలుసుకోవడానికి వారిని అడిగితే ఇన్ని పుస్తకాలు ఇవ్వవలసి వచ్చింది. Land revenue అనే మాటకు definition ఇందులో వ్రాయాలంటే వ్రాయలేరా? ఆరు Acts reference గా వ్రాసారు. అదేదో ఇక్కడ వ్రాస్తే సరిపోతుంది కదా! ఎన్ని పుస్తకాల కోసం వెదకడం, ఆ కారణం చేత drafting పద్ధతి సెలక్టు కమిటీ స్టేజ్‌లోనైనా మార్చాలని- మనవి చేస్తున్నాను. ఎన్నెన్నో పుస్తకాలు వెదికితే తప్ప difinition దొరకని మోస్తరుగా వ్రాసారు. ఇందులో land reforms object లేదు. Tenants living conditions improve చేసే object లేదు, కేవలం రాబడి. ఇందులో minimum, maximum అని ఒక క్రొత్త principle తీసుకు వచ్చారు. ఇది చాలా పొరపాటు అని నా వినయపూర్వకమైన విజ్ఞప్తి. నిన్న మంత్రిగారు అన్నారు, ఏమండీ, dry land ఎకరానికి రూపాయి లేకపోతే ఎట్లా? మా ఊళ్లల్లో కొండ ప్రాంతాలలో ఏ జవారైనా గంటెలైనా పండుతాయేమో అని అనుకోవచ్చు. అనేక వేల చదరపు మైళ్లలో ఏమీ పండవు. ఆ భూమిలో వారు అలాగే ఉంటున్నారు! ఎక్కడో, ఏ తాడి చెట్టో, చింత మొక్కో పెరిగితే కొంత రాబడి వస్తుంది. మేకలు కాచుకుంటాడు, కూలికి వేడుతూంటాడు. ఎలాగో జీవనోపాధి చేసుకుంటాడు. రూపాయి లేకపోతే ఎట్లా అన్నారు, వారి స్థాయిలో అట్లాగే అనిపిస్తుంది. కాని 60% ప్రజల స్థాయిలో చాలా కష్టంగా ఉంటుంది. బ్రిటిషు గవర్నమెంటువారి time లో జరిగిన వ్యవహారం. బాగా మన్యాన్నిసారం అంతా పీల్చి పిప్పిచేసి తీసుకు పోవడానికి సిద్ధంగాఉన్న బ్రిటిషు గవర్నమెంటు కూడా అటువంటి ప్రాంతాలకు

తగ్గిస్తే ఎకరానికి ఒక రూపాయి అయినా లేకపోతే ఎట్లా అంటే కోడి గ్రుడ్డు అంత బంగారం లేనివాడున్నాడా అన్నట్లున్నది. అటువంటి భావం మంచిది కాదని మనవి చేస్తున్నాను. Minimum, maximum అనే principle చాలా పొరపాటు. సెటిల్మెంటు నిన్ననో మొన్నో అయింది. కావాలంటే మరల మామూలుగా చేయవచ్చు. మొన్న సెటిల్మెంటులోని అవకతవకలే యింకా సరిగా దిద్ద లేదు. కొన్ని గ్రామాలలో మూడవ క్లాస్ water source వుంటే ఏకంగా 2 వ క్లాసు water source గా సెటిల్మెంటు ఆఫీసరు వ్రాసినవి ఉన్నాయి. ఈ నోటీసు రైతులకు ఎపుడు వెడుతుంది? అప్పీలు టైము యింకా రెండు రోజులుందనగా నోటీసు అందుతుంది. దానిని చదివించుకునేసరికి time అయిపోతుంది. సెటిల్మెంటు ఆఫీసరువద్దకు పోయి మహాప్రభూ, ఏమిటంటే time అయిపోయింది. నన్ను ఏమిచేయమన్నావు. law ఈ మోస్తరుగా ఉంది, ఏమీ చేయలేము అంటారు. మావైపు taken over estates లో ఇటువంటివి చాలా జరిగాయి. వీటితోనే బాధపడుతూంటే ఈ assessment పెంచడం ఏవిధంగాను న్యాయంకాదని మనవి చేస్తున్నాను. రైతుల శ్రేయస్సు, ప్రజల శ్రేయస్సు, బీద ప్రజల శ్రేయస్సు ముఖ్యమని ఆలోచించే ప్రభుత్వం దూరదృష్టితో నిదానంగా ఆలోచించి సెలక్టు కమిటీనైనా తొందర పెట్టకుండా నెల రోజులలోనే అయిపోవాలనుకోకుండా, ప్రజలకు బాగా అర్థం అయేరీతిగా, ప్రజల విజ్ఞప్తులను వినే మోస్తరుగా ఆలోచించి చేయించండి. ప్రభుత్వానికి ఎట్లాగు మెజార్టీ ఉంది. ఎప్పుడు పాస్ చేసినా జూలై ఒకటినుంచి అమలులోనికి వస్తుంది. ప్రజల గోడు విని, వినడమే కాదు, అర్థం చేసుకుని, వారి కష్టాలు తమ కష్టాలుగా ఆలోచించుకుని ఏదైనా శాసనం చేస్తే బాగుంటుంది. ఆవిధంగా చేసేందుకు తగిన ధైర్య స్థైర్యాలు దైవం గవర్నమెంటుకు ప్రసాదిస్తాడని ఆశిస్తూ విరమిస్తున్నాను.

श्री. वंदेमातरम रामचन्द्र राव (मेडचल) :—माननीय अध्यक्ष जी। यह जो लेंड रेवेन्यु एडीशनल अेसेसमेंट बिल हमारे सामने प्रस्तुत है वह हमारे सरकार की दूसरी देन है। रेवेन्यु एरियर्स कलेकशन के नाम पर हमको पहला गिफ्ट (gift) मिलचुका है। इसके नतीजे के तौर पर हमको कितनी यातनाअें भुगतनी पडीं वह सब को मालूम है और अभी हम उसकी मुसीबतों से बाहर नहीं निकलने पाये थे कि "a bolt from the blue" उसके सदृश्य हमारी सरकार यह दूसरी देन भी हमें देनेके लिये प्रस्तुत है। बदकिस्मती यह है कि जो मिनिस्टर साहब इस बिलको प्रस्तुत कर रहे हैं वे तेलंगानाके हैं और अैसे तो वे बडे अच्छे स्वभाव के हैं। इसके बारे मे उनके ताल्लुख से प्रतीति है। लैकिन सरकार के तीन चार महीने के इस कार्य-काल में उनके द्वारा यह जो बिल प्रस्तुत हो रहा है उससे हमें बडा खेद होता है।

इस बिल को प्रस्तुत करते हुअे जो उद्देश्य और कारण बतलाये गये हैं उसके संबन्ध मे श्री. टी. विश्वनाथम साहब ने बहुत ही अच्छे ढंग से अपने विचार आपके सामने रखे। मै उन बातों को दोहराने की आवश्यकता नहीं समझता। लैकिन इतना कहदेना आवश्यक

समझता हूं कि श्री. विश्वनाथमजी ने जो कहा है कि बिल की भाषा बड़ी डिफेक्ट्यु (defective) है यह बात बिलकुल सही है। यह बिल सर्वसाधारण व्यक्ति के लिये इतना अन-इनटेलिजबल (un-inteliegible) है कि वह उसकी समझ में नहीं आसकता इस बिल को समझने के लिये किसी वकील को बिठाना पडेगा जो अितनी बडी बडी किताबें अपने पास रखकर उनको रेफर करके इस बिल को समझा सके। मैं यह कहूंगा कि जब आप सर्वसाधारण मनुष्य के लिये कोअी बिल लाते हैं या उसके लिये कोअी विधान बनाते हैं तो वह उसके समझ में आने योग्य होनी चाहिये। वह इतना पेचीदा क्यों होता है मेरी तो समझ में नहीं आता। यह कहा जा सकता है कि किसी कानून की परिभाषा लम्बी चौडी नहीं की जासकती, उसमें रेफरेंस देकर छोडदेते हैं एक आदमी किताब पढकर उसको समझ सकता है - लेकिन मुझे यह बात दोहराना पडता है कि आज के युग में जो कानून बनाये जाते हैं वे सर्वसाधारण समाज के लिये होते हैं न कि वे वकीलों के फायदे के लिये बनाये जाते हैं। इस लिये जब सर्वसाधारण समाज के लिये आप कानून बना रहे हैं तो उसकी भाषा इस तरह से डिफेकटिव और अन-इनटेलिजबल नहीं होनी चाहिये। मैं इस ओर मंत्री महोदय का ध्यान आकर्षित करना चाहता हू।

इसके बाद मैं यह कहूंगा कि बिल का कोअी आधार होना चाहिये उसके लिये कोअी प्रिन्सपल होना चाहिये। मैं यह कहूंगा कि इस बिल को लेन्ड रेवेन्यु एडीशनल असेसमेंट बिल का नाम देने की बजाय यदि इसका नाम रीग्रेसिव टक्सेशन बिल रखा जाता तो बहुत ही अच्छा होता। क्योंकि एक गरीब जिसकी हालत आज बहुत बुरी गुजरी हुअी है। उसीपर इस बिल का बुरा तरह से असर पड रहा है। यू तो टक्सेशन के कोअी प्रिंसिपल्स हैं उन सबका बयान करके हाउस का समय व्यर्थ करना नहीं चाहता। लेकिन आज जो टक्सेशन पद्धति सर्वसाधारण होचुकी है उसको छोडकर मिनिस्टर साहब ने अैसी पालिसी एडाप्ट की है जिसको हम रीग्रेसिव कहे बिना नहीं रहसकते और जिसकी सब ही लोगों ने निंदा की है और जिसको सब ने त्यागीय समझकर छोड दिया है। यह अैसी पालिसी है जिसका सर्वसाधारण समाज पर बुरा असर पडता है। मैं इस बातको स्पष्ट करनेके लिये स्टाटिस-टिक्स के झमेलों में नहीं जाना चाहता। किन्तु इस बिल के सबन्ध में कुछ बाते सभा के समक्ष रखना उप्युक्त समझता हू। मैं आपको यह बतलाऊगा कि एक देहाती इस बिल के सबन्ध में अपने क्या विचार रखता है। मै तेलगाना प्रान्त के हैदराबाद जिले से और उसमें भी हैदराबाद वेस्ट ताल्लुके के एक ग्राम पेद्दा मंगलारम का उदाहरण रखूगा जो कि एक्स डिप्टी चीफ मिनिस्टर साहब का ग्राम है। उस ग्राम में रेट आफ लेन्ड रेवन्यु नाकिस जमीन के लिये कम से कम छः आने प्रति एकर है। अब इस बिल के अनुसार कम से कम रेट पर-एकर एक रूपया होगा। इस तरह से एक गरीब किसान जो आज अपनी जमीन के लिये फीएकर छः आने देता है वह कल पर एकर एक रुपया देने पर मजबूर होजायेगा। यह प्रचारित किया जाता है कि इस बिल के द्वारा केवल १०० प्रतिशत इजाफा हुआ है यह सही नहीं है। बल्कि मेरा दावा है कि यह इजाफा १६६ प्रतिशत है। मैं वर्णनात्मक ढगसे आपको बतलाऊगा वह किस तरह होता है। पहले किसान ६ आने फी एकर देता था। उसपर लोकल फन्ड सेस एक रुपया

पर १ आने के हिसाबसे ६ आने पर दोआने, इसतरह कुल ८ आने प्रतिएकर लिया जाता था। कल यह एक्ट बनजाने के बाद उसको एक रुपया मालगुजारी देना पडेगा और उसपर ५ आने लोकल फन्ड सेस इस तरह एक रुपया पाच आने देने पर वह विवश होजायेगा। आप बतलाइये कि यह १०० परसेन्ट कहाँ हुआ। यह तो १६६ प्रतिशत है।

यह भी कहा जाता है कि ३०, ४० साल की मुद्दत में जो तबदीलियां देश में हुयी है उसको दृष्टिगत रखते हुये यह अवश्यक होगया है कि हम लेंड रेवेन्यु को बढाये। लेकिन इसके साथ ही साथ हमारी गवनमेंट बदली हुयी परिस्तिथियों पर विचार नहीं कर रही है। मैं यह बतलाना चाहता हूं कि साथ ही साथ लेंड रेवेन्यु मे भी इजाफा हुआ है। मैं वहीं पेद्दा-मंगलारम का उदाहरण आपके सामने रखूंगा। वहा पहले लेंड रेवेन्यु पूरे गांव के लिये ६,०००से कुछ ऊपर देना पडता था। लैकिन आजके हालात है वहां ९ ००० रुपये देना पड रहा है। इस तरह वहां पहले ही से तीन हजार रुपये बढगये है। और अब जब कि यह बिल एक्ट बन जायेगा तो यहां ९ ००० मे यदि मेरे कथन अनुसार १६६ प्रतिशत इजाफा न भी हो और गवर्नमेंटके अनुसार १०० प्रतिशत ही बढे भी तो वहां के लोगों को १८,००० रुपये रेवेन्यु देना पडेगा। इस ग्राम में हजार दो हजार रुपये रेवेनिव एरियर्स की वसूली के लिये ही काफी एडीशनल स्टाफ रखना पडा और कभी साधन देने पडे। रेवेन्यु मिनिस्टर साहब ने इस खर्च की तफसील हमारे सामने नहीं रखी है। लेकिन यह समझने आने वाली बात है कि कुछ न कुछ खर्चा जरूर हुआ है। अगर एरियर्स के लिये इतना खर्च करना पड रहा है तो फिर इस बढे हुये रेवेनिव के लिये क्या कुछ न करना पडेगा। मैं कहूंगा कि यदि किसान के पास पैसा होता तो वह पहला आदमी होता जो खुशी से सरकार की रकम अदा करदेता क्योकि वह देने का इरादा तो रखता है लैकिन उसके पास पैसा ही नहीं होता तो वह कहासे अदा करे। वह सरकार के सामने गिडगिडाता है मिन्नत करता है कि कम से कम उसको इन्सटालमेंट से अदा करने का मोका दिया जाये। कभी उसको यह मौका दिया जाता है और कभी तो यह मोका भी उसको नहीं दिया जाता। और उसकी प्रापरटी हराज कर दी जाती है और उसका सब कुछ हराज करने पर भी सरकार की लगायी हुयी रकम उस से वसूल नहीं होसकता। इस तरह से अगर रविन्युटक्स इस तरह से इम्पोज करें तो मैं रेवेन्यु मिनिस्टर श्री. रामचन्द्र रेड्डी से प्रार्थना करूगा कि वह इसपर विचार करे। मैं उनके ताल्लुकसे अपशब्द कहदेना या गवनमेंट को क्रिटिसाइज करना उचित नहीं समझता। किन्तु कन्स्ट्रक्टयु ढंगसे इसपर विचार करने के लिये ध्यान आकर्षित करना अपना परम कर्तव्य समझता हूं। आज जब कि किसान को अपनी मालगुजारी और उसपर उसका बकाया ही देना असंभव होगया है तो फिर उनके लिये यह एडीशनल टक्स अदा करना कितना कठिन होजायेगा यह विचार करने की बात है। आज तेलगाना की यह हालत है कि अगर कोओी यहां के किसान के पास जाये और उसके सामने यह बिल रखकर कहे कि किसान आज की बदली हुओी परिस्तिथि अैसी है, नागार्जुनसागर प्राजेक्ट बन चुका है; बडी बडी फेक्ट्रीज बन चुकी है। फस्ट फाइव इयर प्लान पूरा हो चुका; सेकन्ड फाइव इयर प्लान पूरा हो चुका; हम तीसरे प्लान में खदम रख चुके है; देश

बहुत प्रगति कर चुका है, बहुत आगे बढ़ चुका है इस लिये हम चाहते हैं कि तेरे पास से पैसा छीनें तू देने के लिये तैयार होजा, तो आप विचार कीजिये कि वह आपको क्या उत्तर देगा। वह आपसे यही कहेगा कि आप ४०,५० करोड रुपयेसे नागार्जुनासागर बना रहे होंगे लेकिन इससे मुझे क्या फाएदा हुआ। आप बडी बडी फेक्टरीज बनारहे हो तो बना रहे होंगे लेकिन इससे मेरा फाएदा क्या हुआ, यह बतलाइये। कल क्या होगा इसके बारे में तो वह सोचने के लिये तैयार नहीं। वह तो वर्तमान के बारे मे सोचता है। वह यही देखता है कि आज मेरा किस ढंगसे फाएदा होने वाला है या हो रहा है। आप उसको विवश नहीं करसकते। यदि आप उसको मजबूर करें तो आपकी हालत उसी जमीनदार की सी होजायेगी जो कल तक किसानों से बरबरता का व्योहार करता था। उन जमींदारों के ताल्लुके से कहते हुये किसी ने यह कह दिया था They are a distinct section like pumps who are sucking the wealth from the rural areas. आज हमारी गवर्नमेंट की हालत भी वैसी ही होगई है। इस से ज्यादा और कुछ नहीं है। पैसा वसूल करने का कोओी और तरीका नहीं मिलता तो किसानों पर टेक्स लगा दिये। टेक्सेशन का यह सिद्धान्त है कि वह नेसेसरीज आफ लाइफ पर हेवी (Heavy) नहीं होना चाहिये। हां आप लगजरी गुड्स पर हेवी टेक्स लगा सकते है। अगर आप अैसा करें तो इसपर कोओ एतेराज नहीं करेगा। लेकिन आप नित्यप्रति व्योहार की चीजों पर इस तरह से हेवी टेक्स लगाते जाये तो सोचिये कि लोगों को क्या हालत होगी। आप शायद यह समझते हो कि इससे केवल किसान ही पिटता है लेकिन अैसा नही है। इससे वह साधारण गरीब भी पिटता है जो किसान नहीं है जो एक या दो या तीन एकर जमीन पर अपनी उपजीविका चलाता है। इस बिल के पास होने के बाद वह मजबूर होजायेगा कि अपनी जमीन छोडकर हैदराबाद आजाये या किसी और नगर चला जाय और वहां जाकर रक्षा चलाये। आप यह रेवेन्यु कलेक्शन्स के बाद की हालत देखिये, अरबन पापुलेशन की तरक्की के स्टेटिसटिक्स देखिये तो आपको मालूम होगा कि ग्रामों से कितने लोग भाग कर शहरों में आकर छुप गये हैं। तेलंगाना के रूरल एरियाज की यह हालत नहीं है कि वहां गरीब किसान अपनी उप जीविका प्राप्त कर सकें।

आप यह समझते हैं कि जमीनोंकी कीमतें यहां बहुत बढ गई हैं, लेकिन यह भी सही नहीं है। आप आंध्र की जमीनों की कीमत से यहां की कीमतों की तुलना कीजिये। यहां जमीन २०, ४०, ५०, १००, २०० रुपये एकर तक मिलजाती है जब कि आंध्र एरिया में एक एक एकर के लिये ५,००० देना पडता है। मैं यह भी कहने के लिये संसिद्ध हूं कि इस बिल का एफेक्ट डिस्क्रिमिनेटरी (discriminatory) है। यदि मैं अैसा कहूं तो आंध्र के भाई मुझको गलत न समझें। मैं यह कहदेना जरूरी समझता हूं कि इस बिल के नताएज बुरे होंगे। इससे तेलंगाना का किसान बुरी तरह से पिटने वाला है। आप बिल पास करलेना चाहते हैं तो पास कर लीजिये। लैकिन यह समझ लीजिये कि 'मरता क्या नहीं करता' इस से आप देखलेंगे कि आपका एडमिनिस्ट्रेशन मुशकिल होजायेगा। मैं यह कहते हुये अपने भाषण को समाप्त करता हूं।

* శ్రీమతి ఎ. కమలాదేవి (ఆలేర్):— అధ్యక్షా, రైతులపై బడే పన్నుల భారాన్ని గురించి రెండు రోజులనుంచి చర్చిస్తున్నాము. రెవెన్యూ మంత్రి తెలంగాణావారుగా వున్నారు. వారికి జాతీయోద్యమముతోగాని, ఆంధ్ర మహా సభతోగాని సంబంధము వున్నట్లయితే తెలంగాణాలోని రైతుల పరిస్థితి ఏమిటి అని ఆలోచించేవారు. రెండు ప్రాంతాల పన్నుల విధానము ఆలోచించి తేవలసి వుండె. కాని ఎకరము వున్న రైతుకు 100 ఎకరాలు వున్న రైతుకు ఒకే విధమైన పన్నులు వేయడం న్యాయము కాదు. జాగీరు దారులకాలంనుంచి ఇక్కడ పన్నులు అధికముగా వున్నాయని, వాటిని తగ్గించాలనే ఉద్దేశముతో పోరాటము చేయడము జరుగుతోంది. స్వతంత్రము వచ్చిన తరువాత ఈ పన్నుల విధానాన్ని మార్చాలని పోరాటము చేస్తూ వచ్చాము. కాని ఇంతవరకు ఈ పన్నులను ఏమాత్రము తగ్గించకుండా వుండటము, ఇప్పుడున్న పన్నులకంటె ఎక్కువ చేయడం ఏమాత్రం సమంజసముగా లేదని మనవి చేస్తున్నాను. ఈనాటి పరిస్థితులను బాగా ఆలోచించాలి. నూటికి నూరు పాళ్లు అని బిల్లులో అన్నామేగాని నూరు పాళ్ళు పెరగదని రెవెన్యూ మంత్రిగారు తమ ఉపన్యాసములో చెప్పారు. ఈ బిల్లునుబట్టి dry lands కు నూటికి నూరు పాళ్ళు పెరుగుతున్నది. తెలంగాణలో నూటికి 80 పాళ్ళు భూములలో వర్షాలు బాగా పడినప్పుడు ఎకరానికి ఒక బస్తాకు మించి పండించడం కష్టము. నూటికి 20 % నల్ల రేగడి భూములు వుంటాయి. మిగిలిన భూములన్నీ మామూలు భూములే. వాటిలో ఎకరానికి బస్తాకు మించి పండదు. ఇదివరకు 4 అణాలు, 8 అణాలు పన్ను వుంటే ఇప్పుడు రెట్టింపు పెరిగిన సందర్భములో రైతు ఎలా కట్టగలుగుతాడనేది ఆలోచించాలి. దేవరకొండ ప్రాంతాలలో గడ్డి కూడా పండని భూము లున్నవి. ఇంతవరకు ఆ భూములు వారు వుంచుకొని 'ఇంత భూమి' వుందని చెప్పుకొంటున్నారు. ఇప్పుడు ఈ పన్నుల పెరుగుదల వల్ల ఆ భూములను వదలుకొని పోయే పరిస్థితి వుందని మనవి చేస్తున్నాను.

నిజాం కాలంలో, ఆనాటి జాగీర్‌దార్ల పరిపాలనా కాలంలో పన్నుల భారాన్ని భరించలేక రైతులు తమ భూములను విడిచిపెట్టి వెళ్ళగా జాగీర్‌దార్లు, ఆ భూములను ఆక్రమించుకొన్నారు. సీలింగు బిల్లు వచ్చినప్పుడు ఆ భూములనే తమ భార్యల పేర, బిడ్డల పేర వ్రాశారు. అప్పటినుండి కూడా ఈ పన్నుల విధానాన్ని తగ్గించటానికి ఎవరూ ప్రయత్నించ లేదు. పర్రె కాలువల క్రింద, ఊట కాలువల క్రింద, బావుల క్రింద సాగు అయ్యే భూములకు తగ్గించా మంటున్నారు. తెలంగాణాలోని dry land కు రు. 3-0-0 నుండి 4-0-0 వరకు వుంటే ఇప్పుడు దానిని రు. 6-0-0 రు. 8-0-0 వరకు పెంచటం జరుగుతున్నదంటే అది రైతులకు ఎంత భారంగా వుంటుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. తెలంగాణాలో నీటి వసతులు చాలా తక్కువ. మోట నుండి తోడుకొని సాగు చేస్తువుంటారు. ఈనాడు రైతుల ఆదాయం పెరిగింది కాబట్టి పన్ను వేస్తున్నామని చెప్పటం సరైనది కాదు. రైతుకు ఖర్చులుపోనూ మిగిలేది

ఎక్కువ వుండదు. తెలంగాణాలో 50 ఎకరాలున్న రైతుకూడా తన ఖర్చులు భరించుకొన్న పిదప తన ఒక్క పిల్లవాడిని హైదరాబాదులో వుంచి చదివించు కొనే స్థితిలో లేకుండా వున్నాడు.

ఆ విధంగా వ్యవసాయంలో ఖర్చులు విపరీతంగా పెరిగి పోతున్నాయి. ప్రణాళికల పేరుతో ప్రజలపై, ముఖ్యంగా రైతులపై ఇంత భారాన్ని వేస్తే వారు మోయలేని స్థితిలో వున్నారని మనవి చేస్తున్నాను. పెద్దపెద్ద భూస్వాములు, రైతులు బ్లాక్‌మార్కెటులో ఎరువులుకొని ఎక్కువ పంట పండించవచ్చు. కాని సామాన్య రైతు పండించే పంట తన కుటుంబాన్ని పోషించు కొనటానికే సరిగా సరిపోదు. ప్రభుత్వ విధానం చూస్తుంటే ఈ పన్నులతోనే ఆగేటట్లు కన్పించటం లేదు. మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోగా తెలంగాణా ప్రాంతంలో ప్రొహిబిషన్ తీసుకురావాలని ఆలోచిస్తున్నారు. ఆ విధంగా చేస్తే తెలంగాణాలో 8 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది అంతేగాక ప్రొహిబిషన్‌ను అమలులో పెట్టటానికి ఒక కోటి రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ 9 కోట్ల రూపాయల లోటును తిరిగి రైతులే భరించవలసి వస్తుంది. ప్రొహిబిషన్ తీసుకురావాలనే వారందరూ ఈ విషయాలన్ని ఆలోచించాలని కోరుతున్నాను. ఆంధ్రలో ప్రొహిబిషన్ పెట్టాము. కాని అక్కడ ఎంతవరకు జయప్రదమైంది? ఉదయంనుండి సాయంత్రం వరకు ఎన్ని సార్లు బస్సులు పని చేయటం లేదు? గాంధీగారి సిద్ధాంతాలను వర్ణించే వారందరూ, సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలనే వారందరూ ప్రజలలోకాని, రైతులలోకాని వున్న ఆర్థిక వ్యత్యాసాన్ని తగ్గించటానికి ప్రయత్నిస్తున్నారా? అట్టడుగున వున్న ప్రజల ఆర్థిక పరిస్థితిని బాగు పర్చటానికి, పై వారితో సమాన స్థితిని తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నారా అని అడుగుతున్నాను. చెప్పే మాటలను ఆచరణలో పెట్టటం లేదు. ఇప్పటికే ఎన్నో పన్నులను భరిస్తున్న రైతులను ఇంకా భరించమని చెప్పటం సబబుకాదు. మనం మొదటి రెండు ప్రణాళికలు ముగించి మూడవ ప్రణాళికలో ఒకటిన్నర సంవత్సరాలు గడిపిన ఈ నాటివరకు గ్రామాల స్థితి మారలేదు. ఏవో ఒకటి రెండు పాఠశాలలు, రోడ్లు వేయటం కాదు. రైతులందరకూ కోపరేటివ్ సొసైటీల ద్వారా అప్పులు దొరకటం లేదు. కేవలం కాంగ్రెస్ వర్కర్స్‌కు, పలుకుబడి వున్నవారికి మాత్రమే దొరుకుతున్నాయి అటువంటి వారే బాగుపడుతున్నారు. ఈ ప్లానింగువల్ల సామాన్య ప్రజానీకానికి ఏలాంటి సౌకర్యములు లభించటం లేదు. దానిని బట్టి ప్లానింగ్ అవసరం లేదని నేను చెప్పటం లేదు కాని దానిని సక్రమంగా అమలు జరపాలి. ప్రజానీకం అందరికి వసతులు/పదుపాయాలు కలిగేటట్లుగా ఖర్చు పెట్టాలి. కేవలం రైతులపై ఎక్కువ పన్నులు వేసి డబ్బును సంపాదించాలనుకోవటం అన్యాయం కనుక ఆ బిల్లును ప్రస్తుతం తీసుకురావటం సమంజసంగా లేదు కనుక దానిని ఉపసంహరించు కోవాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

श्री. नागनाथ राव (जोक्कल) :—पूजनीय अध्यक्ष महाशय। माननीय रेवेनिव मंत्रीजी ने जो लेंड रेवेनिव एडीशनल एसेसमेंट बिल पेश किया है मैं उसकी ताईद करता

हूं। यदि हम इसपर विचार करें तो मालूम होगा कि हमारा भारतवर्ष एक कृषिप्रधान देश है और उसमें भी हमारा आंध्र प्रदेश विशेषकर कृषि प्रधान प्रान्त है। इस लिये हमारी तमाम आर्थिक व्यवस्था कृषि सुधार ही से संबंधित है। इस नाते जो बिल सभा के सामने पेश हुआ है मैं उसकी ताईद करते हुये अपने विचार संक्षिप्त में रखना चाहता हूं।

आज देश की हालत को सुधारने के लिये हमारे पास कई योजनायें हैं और मैं यह कहे बगैर नहीं रह सकता कि इन सब को पूरा करने के लिये जो रखम की जरूरत है वह टेक्सेस के द्वारा ही प्राप्त करना पडता है। मैं यह भी कहूंगा कि हमारे आंध्रप्रदेश ने कृषि सुधार की दृष्टि से काफी प्रगति की है। हमने पहली पंच वर्षीय योजनाको पूरा किया, उसके बाद दूसरी योजना पूरी हुयी और अब हम तीसरी योजना द्वारा आगे बढ रहे हैं। हर एक व्यक्ति आज यही चाहता है कि उसका प्रान्त खुशहाल हो उसके प्रान्त से गरीबी दूर हो। यह बात उसी समय संभव है जब कि हम हमारे रेवेन्यु मिनिस्टर साहबके लाये हुये प्रोपोजल को स्वीकार करें। इससे रेवेन्यु की आमदनीमें इजाफा होगा। मैं समझता हूं कि काश्तकार इससे असंतुष्ट नहीं होंगे। क्योंकि मैं भी एक छोटा काश्तकार हूं और कृषिमे मेरा भी कुछ अनुभव है। मैं नहीं समझा कि रेवेनिव एसेसमेंट बढाने से हमारी गरीबीमें इजाफा होगा या यह कि इसके कारण लोग भूके मर जायेंगे। मैं यह बात माननेके लिये तैयार नहीं हूं। आज हमारा देश स्वतंत्र है। और हमारे देश के स्वतंत्रता की प्राप्ति के लिये हमने बहुत कुछ बलिदान दिया है बहुत कुछ त्याग किया है। इसको दृष्टिगत रखते हुये आज भी हमारा यह कर्तव्य है कि जब हमारे सामने देश की प्रगति के लिये एक सुझाव रखा गया है तो हम उसको सफल बनाने के लिये हम कुछ त्याग करें इसमे अपना भाग अदा करें। हमें इस विचार को और लोगों तक भी पहुंचाना है। यदि हम इस समय ऐसे सुझावोंका विरोध करें तो आखिर हमारी यह योजनायें किस प्रकार सफल होगी।

हमें इस बातको भी ध्यानमे रखना चाहिये कि हमारे भारत वर्ष ने काफी बडी रखमें बाहेर के देशोंसे ब्याज पर प्राप्त की हैं जो बडे खेद की बात है। इसके लिये हमको प्रति वष काफी रखम ब्याज के रूप में भरना पडता है। जब हम अपने देश की आजादी के लिये खून बहाये हैं काफी बलिदान दिये हैं तो क्या आज हम अपने देश की इतनी सहायता नहीं करसकते।

आप इस बात पर भी विचार कीजिये कि आज जमीन से किसान को कितनी आमदनी होती है। मैं आपको बतलाऊं कि एक एकर में चार थैले जवार पैदा होती है। इस जमीन का टेक्स ६ आने से दो रुपये तक है। और कहीं ज्यादा से ज्यादा तीन रुपये भी है। यह चार थैले जवार की कीमत १२० रुपये होती है। जब यह १२० रुपये आमदनी होती है तो क्या किसान इसमें से सरकार को पांच रुपये नहीं बांध सकता। इसमे किसी पार्टी या व्यक्ति का प्रश्न नहीं है। हमको तो अपने देश के हित के नाते सोचना है। हमारी जो योजनाऐं बन रही हैं उनको सफल बनाने के लिये हमें सरकार की मदद करना है। इस लेहाज से मैं इस बिल की ताईद करता हूं।

मैं आनरेबल रेवेन्यु मंत्री जी का ध्यान इस ओर जरूर आकर्षित करना चाहता हूं कि हमारे पास कुछ जागीर के या पाएगाहों के या सर्फखास के इलाके हैं वहां लेंड रेवेनिव कुछ ज्यादा है। मैं यह कहूंगा कि इस कानून के द्वारा इन इलाकों की मालगुजारी में इजाफा नहीं होना चाहिये। क्योंकि इन इलाकों में जागीरदारों ने और निजाम ने मनमाने टेक्स लगाया था। इस लिये इनको दृष्टिगत रखना आवश्यक है। इस हद तक मैं भी सहमत हूं। यह जो कहा गया कि यदि यह बिल पास किया जाये तो असेंब्ली के सामने प्रोसेसस लायेंगे या देहातों में इनका विरोध किया जायेगा यह कोई ठीक बात नहीं है। इसको तो सफल बनाना हमारा कर्तव्य है। मैं आपको यह बतलाऊं कि मेरा संबंध मदनूर ताल्लुके से वहां कोडास नाले पर एक प्राजेक्ट बन रहा है जिसकी पैमाइश भी हो रही है। अगर वह तालाब बन जाये तो मैं समझता हूं कि मेरे ताल्लुके के लोग इस प्रपोजल का विरोध नहीं करेंगे बल्कि मैं समझता हूं वे हैदराबाद आकर हमारे मिनिस्टर का स्वागत करेंगे। क्योंकि इसके द्वारा हमारे काश्तकारों को बहुत फायदा पहुंचेगा। इस एतेबार से मैं कहूंगा कि यह बिल बहुत अच्छा है मैं इसका अनुमोदन करता हूं और अध्यक्ष महोदय ने मुझे इस संबंध में अपने विचार प्रकट करने का जो अवसर दिया है उसके लिये मैं उनका आभार मानते हुये अपने भाषण को समाप्त करता हूं।

*శ్రీ కె. అప్పలనాయుడు (రేపడి):—అధ్యక్షా, మన రివిన్యూ మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్లుకు నా అసమ్మతిని తెలుపుతూ నిరాశగా కొన్ని విషయాలు వారితో నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు దీనిని వ్యతిరేకించిన నాయకులందరు కూడా దీర్ఘోపన్యాసాలు చేసినారు. కాని దానిలో ప్రయోజనం ఉంటుందని నాకు మాత్రం ధైర్యం లేదు. ఈ రోజున మన ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ప్రముఖ నాయకులు రైతు వర్గానికి చెందినవారే అనుకొంటున్నాను. కనుక వారికి తెలియని విషయాలు నాకు తెలుసునని నేను అనుకోను. నాకుకూడ సర్వము తెలుసును. భారతీయ దేశములో రైతుల పరిస్థితి లేదా ప్రత్యేకంగా మన రాష్ట్రములో ఉన్నటువంటి రైతుల పరిస్థితి వారికికూడా తెలుసును. అయినప్పటికినీ, వారు Government ఇచ్చిన plan ప్రకారం చేయక తప్పదనే భావనతో చేస్తున్నారు అని నేను అనుకొంటున్నాను. మరి స్వరాజ్య సంపాదనలో రైతులు మన భారత దేశానికి వెన్నెముక అని చెప్పిన వారు వారే. ఈనాడుకూడా, రామచంద్రారెడ్డిగారు కూడా రైతులే మన రాష్ట్రానికి వెన్నెముక అంటున్నారు. ఆ విషయం గ్రహించికూడా ఈ బిల్లును ప్రతిపాదించారని నేను చాలా బాధపడుతున్నాను. ఈ 27 వేల గ్రామాలలో, పల్లెలలో ఉన్న రైతులుగాని, రైతు కూలీలుగాని ఏ స్థితిలో ఉన్నారో వారు బాగా తెలుసుకొనే ఉంటారు. ఈ పరిస్థితులలో ఈ పన్ను భారాన్ని పల్లెలలో బ్రతుకుతున్న రైతులమీద, రైతు కూలీలమీద వేయవద్దని మనవిచేస్తున్నాను. రైతులే కూలీలు, కూలీలే రైతులు ఒక తరంలో రైతులుగా ఉండవచ్చు. ఇంకొక తరంలో రైతు బిడ్డలు కూలీలుగా ఉండవచ్చు ఇంకొక తరంలో కూలీలు రైతులు కావచ్చు. అటువంటి పరిస్థితులలో ఉన్నవారు ఇంత పన్నూ భారాన్ని ఎలా భరించగలుగుతారని విచారిస్తున్నాను. ఆ కారణంచేత దీనిని ఉపసంహరించుకొమ్మని చెప్పడానికి సాహసం ఉన్నది గాని

నిస్పృహ, నిరాశ మాత్రం మిగిలిపోతున్నది. ఇటువంటి ఈ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముతో ప్రజల తాలూకు బాగోగులను నిర్మొగమాటముగా చర్చించి, ఆ చర్చలలో నెగ్గగలిగితే ఆనాడు ఈ బీద జనాన్ని మంచి స్థితిలో పెట్టగలుగుతారని ఆశిస్తున్నాను. ఆవిధంగా వారితో నిర్మొగమాటంగా మాట్లాడడానికి కావలసిన బలము, శక్తి వారికి ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దాంట్లో మాకు పార్టీ విబేధాలేమి లేవు. కాని, ఆ Planning Commission కు గాని, కేంద్ర ప్రభుత్వానికిగాని భయపడో లేక మొగమాటంపడో ఈలాంటి పన్నులు ప్రణాళికల పేరట, బీద ప్రజానీకంపైన వేసి కొనసాగించినట్లయితే, వారు ఇప్పుడు ఉన్న కష్టాలకంటె ఇంకా హెచ్చు కష్టాలు, ఇంకా హెచ్చుమంది అనుభవిస్తారని నేను విచారిస్తున్నాను. వ్యవసాయంలో రైతు ఎండనక, వాననక, రాత్రింపగళ్లు కష్టించి పనిచేస్తే తప్ప, పంట పండదనే విషయము వారికి తెలిసినదే. అది తెలిసికూడా, మేము ఏదో మీకొరకే వేస్తున్నాము, పల్లె ప్రాంతాలను బాగుచేస్తాము, మీకొరకే ఆడబ్బు ఖర్చుపెడతాము అని చెప్పే మాటలలో సత్యం ఉన్నట్లు నాకు కన్పించడంలేదు. ఎందుకంటె, ఒక ప్రక్కన socialistic pattern ప్రణాళిక అంటూనే, 3,600 రూపాయిలకంటె హెచ్చు ఆదాయం రైతుకు రాకూడదని మన ప్రభుత్వంవారే సీలింగు పెట్టారు. ఇంకొక ప్రక్కనేమో 1, 2, 3, 4, ఎకరాల సేద్యం చేసే రైతు, చాలా బీదరైతు గనుక పెట్టుబడి పెట్టలేడు, సారవంతమైన భూమిని తయారు చేయలేడు, అందుచేత co-operative farming పెట్టాలని అంటున్నారు. ఈ పరిస్థితులలో బ్రతుకుతున్నటువంటి బీద రైతులమీద కాంగ్రెసు ప్రభుత్వము నిర్దయగా దీనిని అమలుచేసి వారిమీద ఈ పన్నును రుద్దడమంటె అన్యాయమని నేను చెప్పక తప్పదు, ఈ ప్రభుత్వము బీద రైతులపట్ల పక్షపాతముతో వ్యవహరిస్తున్నదని చెప్పక తప్పదు. తప్పనిసరిగా, ఏ రూపములోనో ఒక రూపములో ఏ రకంగానో ఒక రకంగా రైతులుగా బ్రతుకుతున్నటువంటి, పల్లెసీమలలో ఉన్న బీద జనాన్ని ఉద్ధరిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ వి. సన్యాసినాయుడు (ఎలమంచిలి) :-అధ్యక్షా గౌ॥ రెవిన్యూ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన Additional Assessment Bill, యీ ప్రణాళికల కాలములో ముఖ్యావసరమని, ఆమోద యోగ్యమని, సమర్థిస్తున్నాను. ఈ రోజులలో ముక్కోటి ఆంధ్రులు ప్లానింగ్ విషయంలో సౌకర్యాలకొరకు ఎదురు చూస్తున్నారు. గ్రామాలలో పాఠశాలలు లేవని, సీటిపనర్లు లేవని, రోడ్లు లేవని, విద్యుచ్ఛక్తి లేదని, ఆ సౌకర్యాలు కలుగజేయమని కోరుతున్నారు. ఇవన్నీ నిర్వర్తించుటకు ముఖ్యంగా డబ్బు అవసరమని సోదర శాసన సభ్యులందరికీ తెలిసిన విషయమే. ఈ డబ్బు ఎలా సమకూర్చాలనేది ఆలోచించినప్పుడు, భూముల మీదగాని, మోటారు బళ్లమీదగాని, ఇతరత్రాగాని, మనం పన్నులు విధించకపోతే మనం ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు ఎలా నిర్వహించుకోగలం? అది జయప్రదం చేసుకోవాలనే దృష్టితో ఆలోచిస్తే ఈ బిల్లులోని ముఖ్యాంశాన్ని బలపరచవలసిన అవసరం ఉన్నది. మన రాజ్యానికి ముఖ్యంగా రైతులు వెన్నెముక అని అందరికీ తెలుసు. రైతులకు ముఖ్యావసరమైనది నీరు.

నీటి ఆధారంగా వారి పొలాలు సేద్యంచేసి ప్రభుత్వానికి పన్నులు సక్రమంగా చెల్లించవలసిన అవసరం ఉన్నది. ఏ ప్రాంతానికి వెళ్లినా వారికి reservoirs కావాలని, చెరువుల మరమ్మతులు కావాలని, drainage schemes అమలు జరపాలని కోరుతున్నారు. వాటన్నింటికి ముఖ్యంగా డబ్బు అవసరం. దానికోసం రైతులకు కావలసిన నీటిపారుదల సౌకర్యాలు కల్పించినట్లయితే పన్నులు చెల్లించటానికి సిద్ధముగా వున్నారు. పన్ను అధికమైనదని బాధపడేవారు లేరు. నీటిపారుదల సౌకర్యాలు లేవని బాధపడుతున్నారు. మన ప్రభుత్వం పెద్ద తరహా ప్రాజెక్టుస కట్టిస్తున్నారు. కొన్ని లక్షల ఖర్చుతో అయ్యే చిన్నతరహా ప్రాజెక్టుస కట్టించి రాష్ట్రం అంతటా అన్ని తాలూకాల ప్రజల అవసరాలను తీరిస్తే స్వతంత్రం వచ్చిన తరువాత వ్యవసాయరంగంలో ప్రభుత్వం చేసిన ఇర్రిగేషన్ సదుపాయాలవల్ల అభివృద్ధి చెందుతున్నామనే ఆశ కలుగుతుంది.

భూమిపన్ను విషయంలో, 1918 లో రి-సెటిల్‌మెంటు అయింది, 40 సంవత్సరములు గడిచిపోయింది. అప్పుడున్న భూములమీద వచ్చే ఫలసాయం ఇంత అని లెక్క మదింపువేసి ఇన్నోవంతు ప్రభుత్వానికి రైతు చెల్లించాలనేటి ప్రతి గ్రామ డైగ్లాట్‌లో అచ్చువేసి ఉంచారు. స్వతంత్రం వచ్చిన తరువాతకూడ రి-సెటిల్‌మెంట్ చేయించలేదు. ఆనాడు వచ్చిన ఫలసాయం తాలూకు రాబడికి ఇప్పటి రాబడికి చాల వ్యత్యాసం ఉన్నది. అప్పుడు బస్తా ధాన్యం రు 4/ లు ఉంటే ఇప్పుడు రు. 28/-, 29/2 లు ఉన్నది. ఆ నిష్పత్తి ప్రకారం యితర వస్తువుల ధరలుకూడ పెరిగినవిగాని భూమిపన్ను మాత్రం పాత డైగ్లాట్‌లో ఉన్న రేటే అమలు చేస్తున్నారుగాని కొత్తగా సెటిల్‌మెంట్ చేసి కొత్త రేట్లు విధించలేదు. చిల్లరచిల్లరగా ఏదో సర్‌చార్జి అని తదితరంగా 37½ % వరకు అదనంగా విధించారుగాని సరైన హెచ్చింపు జరగలేదు. ఈ బిల్లు ప్రవేశపెట్టి అవన్నీ రద్దుచేసి ఒకే ఒకపన్ను వేయటానికి ప్రభుత్వం ఉద్దేశించింది. అప్పుడు బాగా పండే భూములు ఇప్పుడు కొన్ని పర్రలుగా మారాయి, అప్పుడు బాగా పండని భూములు ఇప్పుడు బాగా పండే పరిస్థితిలోకి వచ్చాయి. ఈ భూమిపన్ను వ్యత్యాసం తీర్చే ఉద్దేశంతో రి-సెటిల్‌మెంట్ చేయుట చాల అవసరం. రి-సెటిల్‌మెంట్ చేసేవరకు ఆగి, పన్నులు హెచ్చించాలంటే ప్రణాళిక జయప్రదం కాదు. కాబట్టి ఇప్పుడు ప్రభుత్వం తలపెట్టిన ప్రకారం పన్నులు హెచ్చిస్తూ నాలుగయిదు సంవత్సరాలలో రి-సెటిల్‌మెంట్ ఉద్యమానికి ఉపక్రమించి ఏ భూమికి ఎంతసారం ఉన్నది, ఎంతపన్ను విధిస్తే బాగుంటుంది, అనేది దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామానికి డైగ్లాట్ తయారు చేయిస్తే ఇటు ప్రభుత్వానికి, అటు పన్ను చెల్లించే రైతుకు సుఖంగా ఉంటుంది. ఇప్పుడు రైతుకు, గవర్నమెంటుకు ఎంతపన్ను చెల్లించాలో సరిగా తెలియదు. గ్రామాధికారులు కూడ సరిగా చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. రి-సెటిల్‌మెంట్ చేసి ప్రతి గ్రామంలో ఏప రైతుకు ఎంతెంత భూమి ఉన్నది, ఆసామీ వారిగా పట్టాలు యివ్వటం అవసరం. అప్పుడు రైతుకు తన భూమికి land assessment ఎంత, అదనపు పన్నులు ఎంత, అనేది తెలుసుకొని చెల్లించటానికి వీలుగా ఉంటుంది. గ్రామాధికారులు కూడ హెచ్చుతగులు లేకుండ వసూలు చేయటానికి వీలుంటుంది. అందువలన రి-సెటిల్‌మెంట్

చేయించి ఇవన్నీ ఒక సరైన పద్ధతిలో పెడతారని ఆశిస్తూ, ప్రణాళికా నిర్వహణ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని సోదర సభ్యులందరూ ఈ బిల్లుకు ఆమోదం తెలుపుతారని మనవి చేసుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Speaker :—The House will now rise for lunch and meet again at 4-30 p. m.

1-30p.m. The House then adjourned at Half Past Four of the Clock.

The House re-assembled at Half Past Four of the Clock.

(*Mr. Speaker in the Chair*)

ANNOUNCEMENT

RE-BUSINESS OF THE HOUSE.

Mr. Speaker :—I am to announce the decisions of the Business Advisory Committee held today. The Demands for Grants for the year 1962-63 will be taken up in the following order :

Demand No./Nos. (1)	Subject (2)	Days allotted (3)	Date/dates (4
XII.	Jails	.. One day ..	3-7-1962
XXIV.	Industries	.. Do. ..	4-7-1962
XX.	Agriculture	.. Do. ..	5-7-1962
XXI.	Fisheries.		
XXII.	Animal Husbandry.	Do. ..	6-7-1962
XXXVII.	Forest Department.		
L.	Capital Outlay on Forests.		
XVII.	Education	.. Do. ..	7-7-1962
	Holiday (Sunday).		8-7-1962
XXIII.	Co-operation	.. Do. ..	9-7-1962
XXV.	Community Development Projects		
	National Extension Service and Local Development Works.	Two days ..	10-7-1962
XXXIX.	Local Administration.		11-7-1962
XXVII.	Welfare of Scheduled Tribes Castes, etc.	.. Do. ..	12-7-1962
	Discussion on the Andhra Pradesh Tenancy Bill, 1962 and referring the Bill to a Joint Select Committee		13-7-1962 14-7-1962
	Holiday (Sunday)	.. ..	15-7-1962
I.	Land Revenue		
X.	District Administration and Miscellaneous	Two days ..	16-7-1962
XLI.	Compensations to Zamindars		17-7-1962

(1)	(2)	(3)	(4)
XXIX.	Irrigation	Two days ..	18-7-1962
XLV.	Capital Outlay on Multipurpose River Schemes.		19-7-1962
XLVI.	Capital Outlay on Irrigation		
XXX.	Electricity	One day ..	20-7-1962
XLVII.	Capital Outlay on Electricity Schemes		
XVIII.	Medical	One day ..	21-7-1962
XIX.	Public Health		
	HOLIDAY (SUNDAY)	.. ..	22-7-1962
II.	Excise Department	..One day ..	23-7-1962 (Morning).
	Introduction of the Andhra Pradesh Co-operative Bill, 1962.		23-7-1962 (Evening).
XXVI.	Labour and Employment ..	..One day ..	24-7-1962
VIII.	State Legislature.	Two days ..	25-7-1962
IX.	Heads of State, Ministers and Head-quarters Staff.		26-7-1962
	Introduction of the Andhra Pradesh Village Panchayats Bill and referring it to the Joint Select Committee	..	27-7-1962
	Appropriation Bill	..	28-7-1962
	HOLIDAY (SUNDAY)	..	29-7-1962
	Consideration of the Select Committee Report on the Andhra Pradesh Land Revenue (Additional) Assessment) Bill, 1962	..	30-7-1962 31-7-1962

ఒక గౌరవ సభ్యుడు:—ఆ ప్రోగ్రామ్ కాపీ గౌరవ సభ్యులకు సప్లయి చేయిస్తారా?

Mr. Speaker : I will get them circulated.

Now, we will resume disussion on the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962. We have got hardly three hours. I would like to allow another three hon. members to speak. Before I allow any hon. member to speak, I consider that atleast 10 minutes should be allowed to him. Otherwise,it will not be possible for any hon. member to express what is really in his mind. So, the minimum time I would like to give to any hon. member when he wants to speak is 10 minutes. Previously, of course even five minutes were allotted. I do not think five minutes will be enough for any hon. member to express his views.

Now I would like three hon. members to speak one from Congress Party, one from Communist Party and another from other parties.

Hon. Sri G. Latchanna wanted half an hour. I do not think I can give him half an hour. I will give him 25 minutes. For the hon. Deputy Leader of Opposition, I will be able to give 35 minutes. So, let them please adjust.

GOVERNMENT BILL.

The Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962.

* శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— అధ్యక్షా, ఈ బిల్లును చాలా మంది ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకిస్తూ, యీ బిల్లు శాస్త్రీయ ప్రాతిపదిక మీద తయారు చేయబడలేదని, ప్రజల యొక్క వాస్తవిక పరిస్థితిని, పేద రైతుల యొక్క ఆర్థిక పరిస్థితిని గమనించకుండా తయారుచేయబడిన బిల్లుఅనీ విమర్శించిన విషయము అందరికీ తెలిసినదే. ప్రభుత్వ పక్షమైన కాంగ్రెస్ పార్టీ నుండి మాట్లాడిన సభ్యులు కూడ ఏదో మాట్లాడటానికి మాట్లాడటమే తప్ప, యీ బిల్లును బలపరుస్తూ బలమైన వాదన ఏ ఒకటీకూడ యీ హౌవుస్ ముందు పెట్టలేక పోయారనేది నిన్నటి నుండి జరుగుతున్న చర్చలలో స్పష్టమవుతున్నది. కొంత మంది తమ ప్రాంతాన్ని మినహాయింపు చేయమని కోరారు. మరి కొందరు ఏదో విధంగా యీ బడ్జెటులోటు పూడ్చమని చెప్పారేగాని, యీ బిల్లులో ప్రభుత్వం చెప్పిన కారణాలను ఏ ఒక్కరు కూడ ప్రత్యేకంగా సమర్థించటానికి పూనుకోలేదు. కొంతమంది అధికారపార్టీకి చెందిన సభ్యులు బాహాటంగా చెప్పకపోయినా, తమ మనోవేదనను వ్యక్తం చేశారు. వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడుగారు, గంట్ల సూర్యనారాయణగారు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా, ప్రజలకు వ్యతిరేకంగా తీసుకురాబడుతున్న యీ బిల్లును సమర్థించటం ఎలాగా అన్న మీమాంసలో పడి రేపు ప్రొద్దున ప్రజలకు మొగం చూపించేదెలాగని వారికి నచ్చచెప్పేదెలాగని బాధ పడుతూ మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం ఒకే ఒక ఆర్గ్యుమెంట్ చెబుతున్నది. "మూడవ పంచవర్ష ప్రణాళిక నిర్వహించాలి, అందుకు మనం డబ్బు సంపాదించాలి; దానికొరకు పన్ను వేయాలి" అని అంటున్నారు. అందుకొరకు యీ ఒక్క పన్నుల బిల్లే కాకుండా, ఇంకా అనేక ఇతర పన్నుల బిల్లులు తీసుకు రావటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఒక్క భూమిశిస్తు హెచ్చింపు బిల్లుతో ఆ సమస్య పరిష్కారం కావటంలేదు. ఈ బిల్లువల్ల ఐదుకోట్ల రూపాయల ఆదాయం వస్తుందని మంత్రిగారు చెబుతున్నారు. మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రైతాంగాన్ని, ముఖ్యంగా నూటికి 80 మంది ఉన్న పేద రైతులను బాధించే పద్ధతిలో యీ బిల్లు తీసుకువచ్చే బదులు, యీ ఐదుకోట్లు సంపాదించ టానికి మరి ఇతర మార్గాలు ఆలోచించరాదా అని అడుగుతున్నాను. ఈ హౌవుస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని, వివిధ పార్టీ నాయకులను పిలిచి, యీ ఐదు కోట్లు సంపాదించటానికి ఇతర మార్గాలు ఏమిటి అన్నది వారితో ఆలోచించటానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఒకసారి స్టేట్యూట్ బుక్‌లోకి యీ బిల్లు పోయిన తర్వాత యీ ఐదుకోట్లు పదికోట్లు కావచ్చును. ఈ బిల్లులో చాలా లూప్‌హోల్స్ కనుపిస్తున్నవి. రైతుల యొక్క ఆర్థిక పరిస్థితులను

గమనించకుండా యీ రోజున శాశ్వతంగా యీ పన్ను హెచ్చింపు బిల్లును స్టాట్యూట్ బుక్ లోకి తీసుకువెళ్లటం చాలా దారుణమైన విషయమని నేను అనుకొంటున్నాను. ఇది ప్రజలకు చాలా నష్టాన్ని కలుగచేస్తుంది. పేద రైతులకు యీ బిల్లు చాలా హాని కలిగిస్తుంది. ఇప్పటికే మోయలేని పన్నుల భారంతో కృంగిపోతున్న వారిపై ఇంకా అదనంగా భారం వేయటం అన్నది ఎంతమాత్రం ప్రజలు హర్షించలేరు; ఆమోదించలేరు. ఒకటి, రెండు రోజులు time తీసుకున్నప్పటికీ వేరుగా కూర్చుని ఇతర మార్గాలు ఏమైన ఉంటే అన్వేషించడానికి ప్రయత్నం చేయాలి. Prohibition కాకపోతే యితరమైనవి అనేక మార్గాలు ప్రతిపక్ష నాయకులు చాల వివరంగా సూచించారు. ఇతర మార్గాలు ఆలోచించడం మంచిదిగాని, ఏదో దొరికిందిగదా అని పేదరైతులపైన పడి ఈ విధంగా 100% increase చేయడానికి పూనుకోవడం చాలా సాహసం అని నేను భావిస్తున్నాను. Objects and reasons లో ఒకటి రెండు ప్రధాన విషయాలు చెప్పారు. వాటన్నిటి గురించి ప్రతిపక్ష సభ్యులు చాల మంది విమర్శించారు. నేను ఒక్క విషయం మాత్రమే చెప్పదలచుకున్నాను. ధరలు పెరిగినాయి, భూమి విలువ పెరిగింది. కాబట్టి రైతు యొక్క ఆదాయం పెరిగినప్పుడు పన్ను ఎందుకు వేయకూడదు, చాల out moded rates (పాత settlement rates) ఉన్నాయి. కాబట్టి ఎందుకు వేయకూడదు అని అన్నారు. చాల మంది సభ్యులు పెట్టుబడి ఖర్చులు పెరిగాయి గదా, దాని సంగతి ఏమిటి? దానిని గురించి మాట్లాడరేమిటి అని చెప్పారు. ఈ సందర్భంలో నేను ఒక విషయం తమ దృష్టికి తీసుకురాదలుచుకున్నాను. Studies in agriculture-Volume III. అనే పుస్తకాన్ని Government of India వారు ప్రచురించారు. దానిలో 18 సంవత్సరాలు 1939-40 సంవత్సరం దగ్గర నుంచి 1956-57 సంవత్సరం వరకు లెక్కలు తీశారు. రైతుకు అందుతున్న మొత్తం ఎంత? అతను పెట్టే ఖర్చు ఎంత అనే దానిపైన చాల వివరంగా లెక్కలు తీసుకున్నారు. అందులో వ్రాసిన conclusions ఒకటి రెండు sentences చదువుతాను.

"It may be observed from column (2) that out of the 18 years only during five years the terms of trade happen to be favourable to the farmer. Even during these years if the average parity ratio for April-June the period during which the major part of the total marketable surplus of Rabi crops is sold by the farmer is alone taken into account, the parity ratio falls below 100, during 1948-49 and 1953-54. However, on this basis the parity index shows favourable barter terms of exchange during 1942-43 and 1955-56 in addition to the fore mentioned years. During the remaining years, the farmers had been at a disadvantage due to the disparity in the movement of prices of commodities offered for sale by them and the prices of commodities purchased by them to an extent varying between 7 per cent to 11.5 percent as compared with the conditions prevailing in 1938-39. It may, further be seen that barter terms of exchange in favour of the farmer during the aforesaid five years have been mainly due to the comparatively low prices of food articles. The price parity during the middle of the 8 years moved against the farmer with the exception of the year 1948-49",

కొద్దిగా ధరలు పెరిగి నప్పటికీ మరొకవైపున తాను పెడుతున్న పెట్టుబడులు, ఎరువులకోసం పెడుతున్న ఖర్చు, black market rates వీటన్నిటినీ తీసుకొన్నప్పుడు స్పష్టంగా బోధపడేది, సామాన్యమైన పేదరైతుకు మిగిలేది చాల తక్కువేనని, రైతు చాల బాగుపడ్డాడు అని అనుకోవడం కేవలం ఊహాజనితం తప్ప, వాస్తవంకాదు అని నేను సవినయంగా తెలియజేస్తున్నాను.

విశాఖపట్టణం జిల్లాలో రైతాంగానికి యిది ఏరకంగా దెబ్బతీస్తుందో అనుభవంలో తెలియజేస్తున్నాను. విశ్వనాథంగారు చెప్పినట్లు settlement operations 20, 30 సంవత్సరాల క్రితం జరగలేదు. మాజిల్లా జమీందారీ, ఈనాందారీ area కావడంవల్ల ప్రభుత్వం ఎస్టేట్‌లన్నీ తీసుకొన్న తరువాత settlement operations మొదటిసారిగా చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో ఏనాడో చేసినటువంటి out moded rates ను అట్లాగే ఉంచేయడం ఎందుకు అనే సమస్య estate areas కు సంబంధించి నంతవరకు రావడానికి అవకాశం లేదు. 1919 లో విశాఖపట్టణం జిల్లాలో ఒకటి రెండు తాలూకాలలో settlement జరిగింది. ఇప్పుడు settlement జరుగుతున్నటువంటి ప్రాంతాలలో ఆ రేట్స్ వేస్తారుకదా దానినే దీనికి వర్తింప చేయవచ్చుగదా అని ప్రభుత్వం అనవచ్చు. 1947 వ సంవత్సరం నుంచి, 1962 వరకు వచ్చిన మార్పులు, విశాఖపట్టణం జిల్లాలో రైతాంగం యొక్క ఆర్థిక పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో వాళ్లయొక్క జీవిత పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒకటి రెండు విషయాలు తమ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను. మొత్తం భూమి 38 లక్షల ఎకరాలు అయితే అందులో సాగు అవుతున్నది 8 లక్షల ఎకరాలు మాత్రమే. మిగిలినది అంతా సాగులేకుండా ఉన్నది. ఈ 8 లక్షల ఎకరాలలో నీటిపారుదల సౌకర్యం ఉన్నది 4 లక్షల ఎకరాలు మాత్రమే. ఈ నాలుగు లక్షల ఎకరాలలో రెండు లక్షలు estate కాలవ క్రింద ఉన్నది. Estate కాలవలు సక్రమమైన పద్ధతిలో ఉన్నాయాలేదా అనే దానికి తరువాత వస్తాను. 2 లక్షల ఎకరాలు ఏటి కాలవల క్రింద ఉన్నది. మిగతా రెండు లక్షల ఎకరాలు చెరువుల క్రింద పండుతోంది. పంట ఎకరాకు 5 నుంచి 12 బస్తాల వరకు ఉన్నది. అంతకు మించి పండడం లేదు. 10, 15 సంవత్సరాల నుంచి అక్కడ రైతాంగం రోజురోజుకు ఋణగ్రస్తులై పోతున్న పరిస్థితి కన్పిస్తున్నది. శారదానది క్రింద కొద్దిగా పల్లపు ఆయకట్టు క్రింద చెరకు వేసే చోట పచ్చగా కనబడుతుంది, తప్ప మిగతా జిల్లాఅంతా ఒక సంవత్సరం పండితే ఒక సంవత్సరం పండడం లేదు. కరువులువస్తున్నాయి. ఒక సంవత్సరం వరదలు వచ్చినాయి. 1958 లో 1959 లో 1960 లో పంటలు పోయినాయి. 1961 లో పంటలు పోయినాయి. వివిధ ప్రాంతాలలో కరువు ఏర్పడి రైతులు రోజురోజుకు ఋణగ్రస్తులై పోతున్న పరిస్థితి కన్పిస్తున్నది. settlement operations ప్రారంభించిన తరువాత రైత్వారీ ప్రాంతాలలో ఉన్న పద్ధతులు అన్నీ- జూన్ 1వ తేదీనాటికి నీరు నారుమళ్ళకు వదిలేటటువంటి ప్రాంతాలలో ఉన్న పద్ధతులన్నీ- మాకు కూడ వచ్చినవి. Ryotwari settlement వచ్చిన తరువాత land revenue కాక standardisation tax, ఫసలీ జాస్తి, తీరువా జాస్తి, surcharge యివన్నీ

లెక్కకట్టుకుంటే estate లో లోగడ 11, 12 రూపాయలు చెల్లించేది ఈరోజున 29 రూపాయల వరకు, అనకాపల్లి తాలూకాలో చెరుకు పండించే ప్రాంతాలలో 28, 29 రూపాయలవరకు చెల్లిస్తున్నారు. మిగిలిన ప్రాంతాలలో కూడ అదేవిధంగా పెరిగింది. మెట్ట ప్రాంతాలలో వ్యవసాయం ఏమాత్రం బాగా లేనప్పటికి అక్కడకూడ చాల పెరిగిపోవడం జరిగింది. రైత్వారీ settlement అమలు జరుపుతున్నారు. బాగానే ఉన్నది. చెరువులు, కాలవలు మరమ్మతు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నదా అంటే అదేమీ కనబడడం లేదు. విశాఖపట్టణం జిల్లాపరిషత్ రెండవ పంచవర్ష ప్రణాళిక report సమీడు చేశారు. 7 వేల చెరువులు ఉన్నాయి. వాటిలో మూడవవంతు సుమారు రెండు వేల చెరువులకు పైగా, గత 15 ఏళ్ళనుంచి ఒక్కసారికూడ మరమ్మతు జరగకుండా పూర్తిగా శిథిలదశకు వచ్చినాయని ఆ report లో ఉన్నది. అదేవిధంగా ఏటి కాలవలకు కూడ మరమ్మతు చేయడం లేదు. చిన్నచిన్న పిల్ల కాలవలన్నీ రైతులే చేసుకుంటున్నారు. పూర్వం జమీందారు చేస్తున్నటువంటివన్నీ ప్రభుత్వం తీసుకున్నది. ప్రభుత్వం, ప్రజలు ఒకటే కాబట్టి ప్రజలే చేసుకోవలసి ఉంటుంది అంటున్నారు. Water sources అన్నీ జిల్లాపరిషత్ లకు, సమితులకు యివ్వడం మూలంగా ప్రజలు కొంత contribution యిస్తేగాని ఏచెరువు మరమ్మతు చేయము. ఏ కాలవ మరమ్మతు చేయము, అనే పరిస్థితి ఈ రోజున వచ్చినది. ఎంత దారుణమైన స్థితి వచ్చినదో గుర్తించమని కోరుతున్నాను.

ఈనాముల విషయంలో నేను ప్రత్యేకంగా చెప్పవలసి యున్నది. మైనర్ ఈనాములు మా జిల్లాలో వేలకొలది ఉన్నాయి. ప్రతిగ్రామంలో మైనర్ ఈనాములు ఉన్నాయి. 1956 లో Inam Abolition Act వచ్చినది. దానికి ఒక సంవత్సరం ముందు 1955 లో Inam Assessment Act ను pass చేశారు. పాత రిజిస్ట్రర్సులోని లెక్కలు తీసుకోకుండా, చూడకుండా, సర్వే సెటిల్మెంటు తోను, సర్వే చేసిన విస్తీర్ణంతోను సంబంధం లేకుండా జిల్లా వ్యాపితంగా అమాంతంగా యీ రేట్లు వేసేస్తున్నారు. ఇది సైంటిఫిక్ బేసిస్ తో జరగడం లేదు; వారి యిష్టము వచ్చిన విధముగా వేసేస్తున్నారు. ఇంతకుముందు వున్నదానికంటే యిప్పుడు మూడింతలు, నాలుగింతలు రైతులు చెల్లించవలసి వస్తున్నది. ప్రభుత్వం యీ విషయాలన్నీ వెంటనే గమనించాలి.

శ్రీ కె. అప్పారావు :— అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లు రైతాంగములో తీవ్రమైన అలజడి, ఆందోళన కలిగించిందనడంలో సందేహం ఏమాత్రం లేదు. అయితే, వెల్ ఫేర్ స్టేట్ ను ఏర్పాటు చేసుకొనటానికి గాను ప్రణాళికలను రచించుకుంటూ, వాటి అమలుకు కావలసిన ద్రవ్యాన్ని సంపాదించుకొనడానికిగాను పన్నులు వేయక తప్పదని వారు చెప్పడం, ఆ విషయాలన్నీ మనం యిక్కడ చర్చించుకొనడం జరుగుతున్నది. ప్రభుత్వానికి వున్న సాధక బాధకాలు, ప్రజా క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చేయవలసిన పనులు చూసినప్పుడు, అందుకు కావలసిన డబ్బును రాబట్టడానికిగాను యీ పద్ధతులు గాకుండా, కొన్ని పద్దులక్రింద వున్న లీకేజ్ ని అరికట్టడంద్వారాను,

కొన్ని పద్దులలో వున్న అతి దుబారాను, ఎటూ తేలకుండా వివాదగ్రస్థంగావున్న మద్యపాన నిషేధంలాంటివాటిని పునరాలోచించి పరిష్కరించుటద్వారాను కొంత అదనంగా ఆదాయాన్ని పొందవచ్చును. తద్వారా యీ కార్యక్రమాలను నెరవేర్చవచ్చునుగదా అని రైతులుకూడ అనుకుంటున్నారు. ఉదాహరణగా కంపోస్టును తీసుకోండి. గోతుల్లో కంపోస్టు ఎంత వుందో మన ప్లానింగ్ డిపార్టుమెంటులోకూడ అంత దుబారా వుంది. అలాగే యితర శాఖల్లోకూడ దుబారా వుంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. అంతమాత్రంచేత పెట్టుబడి ఖాతాలోగాని, ఖర్చు ఖాతాలోగాని తక్కువ వున్నదనేమీకాదు. ఇర్రిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి కానివ్వండి, మురుగునీటి పారుదలను బాగుచేయుడానికి సంబంధించి కానివ్వండి, పంటలు మొదలైనవాటి అభివృద్ధికి గతంలో కేటాయించుటున్నదానికంటే యీనాడు నాలుగైదింతలు అధికంగా ఖర్చు చేయడం జరుగుతూనే వున్నది. ఒక మురుగుకాల్వలో సిల్ట్ తీయడానికి పదివేల రూపాయలయ్యేది. అందుకు యీనాడు నలభై వేల రూపాయలు అవుతూనే వున్నది. ధాన్యం ధరలు పెరిగినవి. డెల్టా ఏరియాలో ధరలు బాగానే వస్తున్నాయి. రైతుకు లాభం వస్తున్నది. ఇదేమీ రైతు మోయలేని భారంకాదని స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ లో అన్నారు. అయితే ఆ ధర రైతు అనుభవించడం లేదనే విషయం గుర్తించాలి. చివరకు రైతు ఋణగ్రస్థుడైపోయి, యింక వున్న భూమిని అమ్ముకోనకతప్పని పరిస్థితి ఏర్పడిననాడు అతను దానిని అనుభవిస్తాడుతప్ప అతనివద్ద ఆ భూమి వున్నంతకాలముకూడ దానినాతడు అనుభవించలేకపోతున్నాడు. ఆ తరువాత కూడ బాకీదార్లకు ఎంతెంత జమ కడుతూండవలసివస్తుందో నేను కొత్తగా యిక్కడ చెప్పనక్కరలేదు. ఉత్పత్తి పెరిగిందని అంటున్నాం. ఎంతో కొంత పెరిగినమాట వాస్తవమే. ముంపునీటి సౌకర్యాలు కల్పించడం, నీటి పారుదల పథకాలు చేపట్టడం, పంటల చీడలు నివారించడం మొదలగు కార్యకలాపాలను కొన్నింటిని మనం చేపట్టాము. తత్ఫలితంగా రైతుకు కొంత ఆదాయం వస్తున్నమాట వాస్తవమే. అయితే దానికి అయిదారురెట్లు అతని ఖర్చుకూడ పెరిగిందనే విషయాన్నికూడ మనం గమనించాలి. కుటుంబ పోషణకు కానివ్వండి, వ్యవసాయానికి కావలసిన యితర అవసర వస్తువులకు కానివ్వండి దాదాపు పదిరెట్లవరకు కూడ అతని ఖర్చు పెరిగింది. అయితే, మేముకూడ రైతుకు నచ్చచెప్పడానికి ప్రయత్నం చేశాము. కాని, అది సరిపోవడంలేదు. తీవ్రమైన ఆందోళన చెలరేగుతున్నది. కర్నూలులో వున్నప్పుడు 'పావలాయే గదా' అని శ్రీ గోపాలరెడ్డిగారు అన్నప్పుడు నేను తీవ్రంగా వ్యతిరేకించినవాడనే. ఆ సమస్యపై రాజీనామా యివ్వమనికూడా రైతాంగం కోరుతున్నారనే విషయంగా ఆనాడు శాసనసభలో చెప్పినవాడనే. మధ్యేమార్గంగా ఒక బేడ పెంచుదామని అప్పుడు పెంచడం జరిగింది. ఆ విధంగా అనేక రకాలుగా పన్నులు పడుతూ వచ్చినప్పటికి, అప్పటికప్పుడు రైతాంగం వాటిని భరించడానికి కాస్తకాస్త అవకాశంకూడ కలుగుతూ వచ్చింది. అది సైకలాజికల్‌గా కలిగిన అవకాశం కావచ్చును. ఏదో సంక్షేమ రాజ్యం ఏర్పాటు చేయడానికి ఖర్చు పెడుతున్నారు అనే విధంగా అనుకోనడం కూడా జరుగుతూ వుంటుంది. కాని, యీనాడు ఏకదమ్మున రూపాయికి,

రూపాయి అంటే—నూటికి నూరుగా పెంచుతామనడం తీవ్రమైన అలజడి ఆందోళనకు గురి అవుతున్నారని మనవి చేస్తున్నాను. అదృష్టవశాత్తు యీ పన్ను శ్రీ సంజీవరెడ్డిగారి హయాంలో జరుగుతున్నది. సంజీవరెడ్డిగారు కేవలం శాసన సభ్యులు ఎన్నుకున్న ముఖ్యమంత్రి మాత్రమేగాదు, ప్రజానాయకుడు అనిపించుకున్న వ్యక్తి ఆయన. సర్కారు జిల్లాలు కానివ్వండి, రాయలసీమ జిల్లాలు కానివ్వండి, తెలంగాణా జిల్లాలు కానివ్వండి, ఏ ప్రాంతానికి ఆయన వెళ్ళినప్పటికి లక్షలాది ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడాయన. ఆయన హయాంలో యిది రావడం మంచిదని ఎందుకన్నానంటే—దీనిని ప్రజలకు నచ్చచెప్పడానికి సరియైన నాయకుడు, ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న నాయకుడు ఎంతయినా అవసరం. ఈనాడు దీనిపై రైతులోకంలో తీవ్రమైన అలజడి వుంది. వారికి నచ్చచెప్పడం మాతరం కావడంలేదు. అంత విపరీతమైన ఆందోళన వుంది. సమయం తక్కువగా వున్నదిగనుక నేనింకా వివరాలలోకి పోవడంలేదు. నేను కృష్ణా డెల్టాకు చెందినవాడిని. కైకలూరు తాలూకా కొల్లేటి ప్రాంతం మాది. డెల్టా అనగానే మంత్రిగారికి ఒకవిధమైన భావన వుండవచ్చును. అందుకనే యీ విషయాన్ని మనవిజేస్తున్నాను. కృష్ణకు శివారుప్రాంతం మాది. పైన గుడ్లవల్లేరు, యింకాపైన బెజవాడ తాలూకాలో ఊడుస్తూ వుంటే, మావాళ్లు యింకా ఆకు మళ్ళలో తడుముకుంటూనే వుంటారు. నీటికి మాది శివారుప్రాంతం అనిచెప్పాను. మెరకకుమాత్రం ముందుప్రాంతం. పశ్చిమ గోదావరిలో కానివ్వండి, కృష్ణలో కానివ్వండి అక్కడ ముంపు వచ్చినప్పుడల్లా, మా నెత్తిపైకి వచ్చే ప్రాంతం. గత 25 సంవత్సరాలుగా నాకు వున్న అనుభవంలో దాదాపు పది సంవత్సరాలు ప్రభుత్వం రెమిషన్ యిచ్చిన ప్రాంతం. రైతులోకం క్రుంగిపోయింది. సంజీవ రెడ్డిగారు ఉపముఖ్యమంత్రిగా వుండగా కొన్ని మురుగుకాల్వల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేశారు. బుడమేరు డైవర్షన్ స్కీము వుంది; ఉప్పుటేరు వైడెనింగ్ స్కీము వుంది. వాటి విషయంలో ముఖ్యమంత్రిగారు, గవర్నరు త్రివేది, సచార్‌గారలు చూసిన కోటి రూపాయల స్కీము అది. 7, 8 సంవత్సరాల క్రితమే మంజూరైనటువంటిది. 4, 5 లక్షల పెట్టుబడి పెట్టాము. ఇటువంటి పెద్ద స్కీమునుగాని, ఉప్పుటేరు స్కీమునుగాని అమలు చేసివుంటే, యింత ఖర్చు చేశాము కాబట్టి కొంత భరించండి అని రైతులకు చెప్పడానికి సావకాశం వుండేది. ఆనకట్టలున్నాయి. యిదంతా అభివృద్ధే అంటే వాటి మీద వరుమానం వచ్చేసింది. అదనంగా పెట్టుబడి పెట్టడం లేదు. కృష్ణా బ్యారేజి కట్టితే దాని క్రింద కొంత అదనంగా సాగులోకి తెస్తున్నాము. అభివృద్ధి పన్నులు వేస్తున్నాము. కాని బుడమేరు డైవర్షను స్కీముకు, ఉప్పుటేరు స్కీముకు 90 పాళ్ళ పని జరగవలసియున్నది. బస్తా వడ్లు ఖరీదేదా అంటున్నారు. కాని లోతుకు వెడితే 40, 42 రూపాయల పన్ను ఎక్కువయ్యే పరిస్థితి వున్నది. బస్తా ఖరీదు 20-30 రూపాయల మధ్య vary అవుతూ ఉంటుంది. పేద రైతాంగం కళ్లాలలోనే ధాన్యం అమ్ముకుంటూ ఉంటారు. మొన్న రోహిణీ కార్తెలో వర్షాలు పడటం వల్ల వరి కుప్పలలోని ధాన్యం మొక్కలు మొలిచింది. దీనిని తిరగవేసుకోడం, బోర్ల వేసుకోడం జరిగి

బస్తా వడ్లు 20, 21 రూపాయలకే అమ్ముకున్నారు. నిలవవేసుకుంటే 27, 28 లేక 30 రూపాయలు కూడ వస్తాయి. దానిని బట్టి పన్ను క్రింద బస్తా, 1½ బస్తా అవుతూ వుంటుంది. టెనెన్సీ బిల్లు తెచ్చాము. అందులో పంటలో నాలుగింట 3 వంతులు కౌలుదారుకు, ఒకవంతు భూస్వామికి అనేది వున్నది. చిన్న రైతులకు కూడ అందులో exemption వున్నట్లు కనబడదు. వితంతువులు, బిడ్డలు, ఉద్యోగాలున్నవారు కౌలుకు ఇచ్చుకోడం కద్దు. Averag= న 10, 12 బస్తాల పంటలో 3 బస్తాలే యజమానికి వస్తుంది. ఇటువంటి సాధక బాధకాలన్నీ వున్నాయని మనవి చేస్తూ, నేను సెలవు తీసుకుంటున్నాను.

شری ایم - ایم - ھاشم (آصف نگر) : عالی جناب صدر محترم - مین آندھرا پردیش اڈیشنل اسسمنٹ بل کی تائید کرتے ہوئے اپنے خیالات کا اظہار کرنا چاھتا ہوں - اس میں شک نہیں کہ ہمارے سامنے کے لوگ یہ بتا رہے ھیں کہ اس ٹکس کے نافذ ہونے کی وجہ سے عوام میں آج بےچینی کا اظہار کیا جا رہا ہے اور اس ٹکس کی وجہ سے ان کے دکھ درد اور تکالیف میں اضافہ ھو جائیگا - مین سمجھتا ہوں کہ صرف اوپری سطح سے دیکھکر یہ ریمارک پاس کیا جا رہا ہے ورنہ مین یقین رکھتا ہوں کہ جب ہم سب کے سب بیٹھکر کسی منصوبے کو کامیاب بنانا چاہیں گے تو ہمیں اس کو کامیاب بنانے کے لئے ہر رکاوٹ کا مقابلہ کرنا پڑیگا - کیونکہ ہم یہ چاہتے ہیں کہ ہر ہر گاؤں میں دوا خانے ہوں ، پڑھائی کا معقول انتظام ہو ، آبرسانی کا انتظام ہو ، نل ہوں ، باؤلیاں ہوں ان ساری سہولتوں کی فراھمی کے لئے ظاہر ہے کہ ہمیں ذرائع آمدنی ڈھونڈھنا ھی پڑیگا - اگر پنجسالہ منصوبوں کی عمل آوری کے لئے ٹکسس نہ نافذ کریں تو کیا ہوگا - ہوگا یہ کہ لین دین کی غلط پالیسی میں پڑ کر ہم دوسروں کے تابع ھو جائیں گے - مین جانتا ہوں کہ ٹکس کے نفاذ سے تھوڑی دیر کے لئے تکلیف ہوگی لیکن مین سارے لوگوں سے پوچھنا چاھتا ہوں کہ کیا ہماری ان تکالیف کا صلہ ہمارے ان منصوبوں کا پھل آنے والی نسلوں کو نہیں ملیگا یقینا وہ آنے والی نسلیں اس کا پھل کھائیں گی - کہا جاتا ہے کہ نگر جونا ساگر بنا رہے ہیں تو اس سے عوام کو کیا فائدہ ہے - اس کے بارے میں ہم کو سمجھنا پڑیگا کہ آنے والی نسلوں کے لئے نگر جونا ساگر

تر ہوگا - عوام کو بہکانے کے لئے یہ سب کچھ کہا جا رہا ہے - محض عوام میں غلط فہمی پیدا کرنا چاہتے ہیں- لیکن ہم عوام کو بتائیں گے ان کو سمجھائیں گے کہ عوام کی بھلائی کے لئے ہم جو کچھ کرنا چاہتے ہیں اسکو روبعمل لائیں گے- ہم سے کہا جاتا ہے کہ یہ کیا ساری محنت کے بعد باؤلی کھود کر چوہا نکالتے ہیں - اس طرح کی باتیں کی جاتی ہیں لیکن اس پر غور نہیں کیا جاتا کہ حکومت پر عوام کی حفاظت کی - صحت کی اور تعلیم کے انتظام کی ذمہ داری ہے - لوگ کہتے ہیں کہ آج جو اسٹنٹ (stunt) ہے اس کو چلائیں گے- ایسی صورت میں اس کے نفاذ میں مشکل ہوگی - مین کہونگا کہ کوئی مشکل نہں ہوگی - ہم عوام کو بتائیں گے کہ آپ کے لئے ہم جو گھر بنا رہے ہیں اس گھر سے جو آرام ملیگا [وہ آپ کو ملیگا ہم کو نہیں ملیگا - اس ٹکس سے میری جیب میں یا منسٹر صاحب کی جیب میں پیسہ آنے والا نہیں ہے - یہ کوشش اس لئے نہیں ہو رہی ہے کہ کچھ اپنا فائدہ ہو - بلکہ عوام کی بھلائی کے لئے ہو رہی ہے - بات یہ ہے کہ اس سارے شور و غل کا مقصد یہ ہے کہ ہماری اچھائیوں پر کسی طرح پردہ ڈالنے کی کوشش کی جائے - لیکن ہم اس پردے کو چاک کردیں گے - ان چند الفاظ کے ساتھ مین اس بل کی تائڈد کرتے ہوئے عالی جناب کا شکریہ ادا کرتا ہونکہ آپ نے مجھے آج تقریر کا موقع دیا -

*జి. లచ్చన్న (సోంపేట):— అధ్యక్షా, ఈ బిల్లు మీద ప్రతిపక్షంలో వున్న పెద్దలు అనేక మంది విపులంగా ఇప్పటికే మాట్లాడి వున్నారు. ఇప్పుడు నేను వాటినే చర్వితచర్వణంగా చెబితే కాలవ్యవధి అవుతుందేమో. తమరిచ్చిన వ్యవధి కూడ తక్కువగా వున్నందు వల్ల నేను సాధ్యమైనంత వరకు క్లుప్తంగానే మనవి చేస్తాను. ఈ నాడు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రైతులను భూముల నుంచి తొలగించడానికి అనుసరిస్తున్న ప్రయత్నాలన్నింటిలో యిది ఆఖరి ప్రయత్నమని చెప్పవలసి వుంటుంది. సహకార సేద్యమని, రైతులకు బలవంతం పెట్టము, వారికి యిష్టమైతేనే చేరవచ్చును, కష్టమైతే మానేయవచ్చును అని నేతిబీరకాయలాగ తీపి మాటలు బయటకు చూపిస్తూ పరోక్షంగా ఎన్ని విధాల నిర్బంధాలు, యిబ్బందులు పెట్టాలో అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. వారిని కష్టాలలోనికి దించినట్లయితే మాకు యీ భూములు అక్కర లేదు. మేము

దున్నుకొని బ్రతకలేము. మీరే దున్ని మాకింత పెట్టితే పెట్టండి లేకపోతే లేదనే విధంగా రైతులు దిగవలసి వుంటుంది. సాధారణ రైతాంగం అంతా దున్నుకొని బ్రతకడానికి వీలు లేకుండా చేసే ప్రయత్నాలలో యిది ప్రధానమైన ప్రయత్నమని చెప్పక తప్పదు. ఈ బిల్లు యొక్క స్వరూపం యీ నాడు సోషలిస్టు ప్యేట్రన్ ఆఫ్ సొసైటీ యొక్క పర్యవసానం ఏదో అర్థం చేసుకోడానికి ఒక ప్రబల నిదర్శనం. ప్లాను పద్ధతులు, ప్లానింగు యొక్క నిజస్వరూపం ఏమిటనేదికూడ ఈ బిలు వల్ల రుజువు అవుతోంది. చాలమంది పెద్దలు యిందుకు కారణాలు కూడ చూపించారు. Objects of the Bill లో ఎప్పుడో ఈ శిస్తులు నిర్ణయించారు, దరిమిలా భూముల ధరలు పెరిగాయి, భూసారం పెరిగింది అని కొన్ని మాటలు చెప్పారు. పంటలో అభివృద్ధి లేదని, తగ్గుతోందనీ ప్రభుత్వం దగ్గర రిపోర్టులున్నాయి. ఆ ఆర్గ్యుమెంట్సు ప్రతిపక్షమువారు చేశారు. ప్రభుత్వం ఈ బిల్లు ప్రతిపాదించే ముందు నూటికి ఎంతమంది రైతులు పండించుకున్న పంటలో మిగుల్చుకొని అమ్ముకొని లాభపడుతున్నారనే విషయం గమనించిందా అని మీ ద్వారా వారిని అడుగుతున్నాను. నూటికి 80 నుంచి 85 వరకు ఉండే రైతాంగం తాము పండించుకుంటున్న పంటపై వచ్చే ఆదాయంచాలక ఇతరత్రాకూలినాలి చేసుకుని, బండ్లు తోలుకుంటూ మరికొన్ని ఉపవృత్తులను అనుసరించి కుటుంబ జీవనం సాగించుకుంటున్నారు. మూడవ ప్రణాళిక వచ్చింది. 500 కోట్లు ఖర్చుచేయాలి, కాబట్టి అదనంగా ఆదాయం ప్రభుత్వానికి కావాలి కాబట్టి భూమిమీదనే శిస్తు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని అభిప్రాయపడ్డారంటే రైతులను భూముల నుండి తమంత తాముగా వదలుకొని వెళ్ళడానికి చేస్తున్న పెద్ద ప్రయత్నం అని చెప్పకతప్పదు. ఉర్దూలో మాట్లాడిన గౌరవసభ్యుల భావాలు అంతగా అర్థం కాకపోయినా, గ్రామాలలో అది కావాలి, ఇదికావాలి, ఆసుపత్రులు కావాలి, స్కూల్సుకావాలి అని అడుగుతున్నారు; డబ్బు సంపాదించడానికి శిస్తులు లేకపోతే ఎట్లా అన్నారు. శిస్తులు వేయడానికి గొర్రెతోక వాటంగా ఎదుగుబొదుగు లేని సామాన్య రైతులే ప్రభుత్వానికి దొరికారా అని అడుగుతున్నాను. ప్లానింగ్ ఖర్చులు ఎక్కువైనాయి, ప్లానింగ్ లో అది కట్టుకుంటాము, ఇది కట్టుకుంటామని ప్లాన్ వేసుకుని అందుకు డబ్బుకావాలి కాబట్టి 10 కోట్లు పన్నులు వేస్తామంటే ఎట్లా ? దేశాన్ని మనం ఎంత అభివృద్ధిచేసుకున్నాము; అందులోనుండి ప్రభుత్వం ఎంత మాత్రం లాభంగా సంపాదించుకోవచ్చును అనే దృక్పథం ఇందులో లేశమాత్రం లేదు. మనశక్తి ఎంత, మన ఉత్పత్తి ఎంత, సగటున మనదేశంలో ఆహార పదార్థాలలో కాని ఇతరత్రాగాని ఆర్థికస్తోమతు ఎంత పెరిగింది, ఎంత అదనంగా పెంచుకున్నాము, అందులో ఎంత ప్రభుత్వానికి రావాలి అనే పద్ధతిలో ఆలోచించడంలో ఎవరూ కాదనడానికి వీలుండదు; అందరూ అంగీకరించే సహజమైన ధర్మసూత్రం పన్నులు వేయకూడదని ప్రతిపక్షాలవారు వాదిస్తున్నారని అధికార పక్షంవారు చెప్పుకోవడం ఆచారమైనది. దుర్మార్గపు పన్నులు వేయకూడదని అందరూ ఆందోళన చేస్తున్నాం. ఇంతకు ముందు మాట్లాడిన ప్రభుత్వ పక్ష సభ్యులు కమ్మిలి అప్పారావుగారు రైతాంగం ఇబ్బందులను గూర్చి తెలియజేసారు. అధి

కార పక్షంలోని వారే గాక రాజగోపాల నాయుడుగారు, విశ్వనాథంగారు అనేక మంది చెప్పారు. ప్రభుత్వ పక్షంలో నైనా freedom of vote ఇస్తే వారి అభిప్రాయం తెలుస్తుంది అంటున్నారు నేనసేది నచిటంటే-కాంగ్రెసు పార్టీ మీటింగులో సీక్రెట్ వోటు ద్వారా పన్ను మీద అభిప్రాయం తీసుకుంటే అటువంటి అభిప్రాయానికి అర్థం ఉంటుందని మనవి చేస్తున్నాను. మీరందరు వోటు చేయాలంటూ లీడర్ గారు నిలబడి చెప్పడం కంటె శాసనసభా కాంగ్రెసు పక్షం లోనే సీక్రెట్ బాలట్ ద్వారా పన్ను వేయడం న్యాయమో, అన్యాయమో తేల్చుకుంటే ప్రజల అభిప్రాయం తరువాత ఆలోచించుకోవచ్చు, ఇది అక్రమమని వేసిన మంత్రులకు కూడా అంతరాత్మలో తెలుసు. ఏదో కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి చేస్తోంది, అదనంగా ఆదాయం చూపించాలంటున్నారు కాబట్టి చూపించక పోతే మన పని సాగదు అని వేస్తున్నట్లు కనిపిస్తున్నది, ఈ నాడు కేంద్ర ప్రభుత్వం కాని, పార్లమెంటు కాని, శాసనసభలు కాని మనలను పరిపాలించడం లేదు. అందరికంటె నెత్తి పై ప్లానింగ్ కమిషన్ ఉంది, వారు చేసిన నిర్ణయానికి అటు పార్లమెంటు ఇటు శాసనసభలు యావత్తులోబడి పని చేయవలసిందే, వికేంద్రీకరణ చేస్తున్నామని చెబుతున్న రోజులలో కేంద్రీకరణ సిద్ధాంతం, తత్వం రోజు రోజుకు మరింత మితి మించి పోతోంది. ఇందుకు భూమి శిస్తుపై అదనంగా వేసిన పన్ను ప్రబలమైన నిదర్శనమని మనవి చేయవలసివస్తోంది. ఇది ప్రమాదకరమైనది; అన్నింటి కంటె శోచనీయమైనది, ఈ సెషన్‌లోపలనే సెలక్టు కమిటీ రిపోర్టు ఇవ్వాలని ప్రథమ సమావేశంలోనే Business Advisory Committee లో నిర్ణయం జరిగింది. ఆ సమావేశానికి నేను హాజరు కాకపోయినా ఆ నిర్ణయాన్ని నేను కాదనను కాని ఆ నిర్ణయం చేశామని కాక దానిని సవరించుకోవడం అవసరం కాదా అనేది ఆలోచించుకోవాలి. ఇది చిన్న విషయంకాదు, తొందరపడి ఆతురతలో మెజారిటీ ఉందికదా అని చేస్తే ప్రజలలో అసంతృప్తి తెచ్చిపోతుంది. బడ్జెటు సెషన్‌లోనే దానిని శాసనంచేయాలనుకుంటే ప్రజలలో అసంతృప్తి రెచ్చిపోయి వారిని శాసనోల్లంఘనానికి ప్రోత్సహించడం అవుతుంది తప్ప మరొకటి కాదు. ఒకప్రక్క బడ్జెటునకై 28 రోజులు ఉదయం $8\frac{1}{2}$ గంటల నుండి $1\frac{1}{2}$ గంటలవరకు కూర్చుంటూ సాయంత్రం సెలక్టు కమిటీలో కూర్చుని 28 వ తారీఖు లోపలనే రిపోర్టు ఇవ్వాలని జూలై 30 నాటికి బిల్లు పాసు అవాలనుకున్నారంటే మెజార్టీ ఉంది కాబట్టి పాస్ చేయడానికి ప్రయత్నం చేస్తే చేయవచ్చు కాని సెలక్టు కమిటీలో ఆత్మ విశ్వాసం కల ఏవ్యక్తి దానిని అంగీకరించడని మనవి చేస్తున్నాను. తప్పనిసరిగా పునరాలోచన చేయాలి, సెలక్టు కమిటీ ద్వారా దానిని తీసుకురావడం అసాధ్యమైన విషయం. రివెన్యూ మంత్రిగారు ఆర్థిక మంత్రిగారు దానిని పునరాలోచన చేయకుండా సెలక్టు కమిటీలో తేవాలని ప్రతిపాదన నెగ్గించుకోడానికి ప్రయత్నం చేస్తే ప్రతిపక్ష సభ్యులు అవసరమైనన్ని వీలైనన్ని మార్గాలను అనుసరించి సెలక్టు కమిటీ రిపోర్టు పూర్తి కాకుండా ప్రయత్నం చేయడానికి నెట్టిన వారవుతారని మనవిచేస్తున్నాను. సాధ్యం కాదు. ఈనాడు నూటికి నూరు శిస్తు దస్తులు సామాన్య రైతుల మీద రుద్దడానికి సిద్ధమై ప్రజల అభిప్రాయం కనుక్కోవడానికి అవకాశం లేనిస్థితి

కల్పిస్తున్నారు. ఈ విధంగా ముదిరిపోయిన ప్రజా స్వామ్య తత్వం ఎవరైనా సమర్థించు కోగలుగుతారా అని అడుగుతున్నాను. చాలా తప్పుడు పని, తొందరపని, అనవసరమైనది. ఉత్తరోత్రా దేశంలో చాలా తీవ్రమైన ఆందోళనకు ప్రమాదకరమైన పరిస్థితులకు దారితీసేది అవుతుందని మనవి చేస్తున్నాను, చాలా తొందరపాటు. రూపాయికి రూపాయి పెంచడానికి ఇదివరకు చెప్పిన కారణాత్రే పదేపదే చెప్పడం కంటె దీర్ఘంగా దూరంగా ఆలోచించాలని కోరుతున్నాను. మనశక్తి ఎంత ఉన్నదో అంతవరకే ప్లాన్ చేసుకుందాము. ఆకలితో కడుపు మండుతున్నది కదా అని దొరికినది అంతాతింటే అజీర్తిరోగంవచ్చి బ్రతుకే మాయుమయే పరిస్థితులు వస్తాయి. తొందరపాటు అవుతుంది. మన శక్తినిబట్టి ఆదాయాన్ని బట్టి ప్లాన్ చేసుకోవడం నిజమైన ప్లాన్ అవుతుంది. ఇపుడు ప్లాన్ ఖర్చులో అనేక దుబారా ఖర్చులు జరుగుతున్నాయి. అనేకమంది పెద్దలు చెబుతున్నమాటే ఇది, కల్వర్ట్సు కట్టామని check measurements, estimates pass అయి draw చేసుకున్న తరువాత తనిఖీకివెడితే ఏది కల్వర్టు అంటే మొన్నవర్షం వచ్చి కొట్టుకుపోయిందని సమాధానం వ్రాసిన ఘట్టాలు మన దేశంలో ఉన్నాయని మంత్రిగారికి ప్రభుత్వంలోని పెద్దలకు తెలుసు. ప్లాన్‌లోని దుబారా తగ్గించండి. అంతకు సంబంధించినంతవరకు ప్రభుత్వ ఆదాయం పెంచుకోడం, తద్వారా ఎక్కువ పనులు చేసుకోవడం మంచిది. ఆసంగతి పెద్దలకు కూడా తెలుసు. ఏమాత్రం తొందరపడకుండా కొంచెం దూరదృష్టి వుండి సామాన్య రైతులపట్ల ఆదరం, అభిమానం, ఉదారతవుంటే ఈ బిల్లును ఉపసంహరించు కోవడం పెద్ద మనుష్యుల లక్షణం అని మనవి చేస్తున్నాను. ప్రజాభిప్రాయాన్ని కనీసంగానైనా తీసుకోవలసిన ధర్మం ఉంది. ప్రజాభిప్రాయం మాకు అక్కరలేదు. మా మెజార్టీయే మాకు లెక్క అంటారా, కాలమాన పరిస్థితులను ఆలోచించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇది చిన్న విషయం కాదు, తేలిగ్గా ఆలోచించేదికాదు. ఈ ఆలోచనకు ఎందుకు వచ్చారో తెలియదు. ఇప్పటికే ఎన్నో పన్నులు చేసారు. రూపాయికి మూడు అణాలు పెంచారు. మూడు అణాలు పెంచి ఎన్నికలముందు వసూలు చేస్తె ప్రమాదం వస్తుంది అని ఎన్నికల వరకు ఆపి ఫిబ్రవరి 28న ఎన్నికలు అయినాయో, లేదో, అదనంగావేసిన రూపాయకి మూడు అణాలు సెస్సులను పాత బకాయిలతో దమ్మిడీలతో సైతంగా కమ్చీ పట్టుకొని కొట్టి వసూలు చేయాలని drive నడిపించారు. కాన్‌ఫరెన్సులలో కమ్చీ పుచ్చుకొని కొట్టాలని చెప్పలేదు. బలవంతం లేకుండా వసూలు చేయాలని చెప్పామని రివెన్యూ మంత్రిగారు చెప్పవచ్చు. కాన్‌ఫరెన్సులలో చెప్పకపోవచ్చును. కాని ప్రతి ఆఫీసరును ఫలానా ఇంత target వసూలు చేయాలని, వసూలు చేయకపోతే నీవు unfit, ప్రమోషన్‌కు యోగ్యుడవు కావు, demote అవుతావని అన్నారు. రివెన్యూ మంత్రి గారి నోటీసులోనికి వచ్చిందో, లేదో కాని చీపురిపల్లి తాలూకాలో ఒక రివెన్యూ ఇనస్పెక్టరు ఆత్మహత్య చేసుకున్నాడు, ఈ revenue drive వల్ల. ఆయన జబ్బుపడి సెలవు అడిగాడు, రెవెన్యూ డ్రైవ్ వల్ల సెలవు ఇవ్వడానికి వీలులేదు అన్నారు. అందుచేత duty లోనికి వచ్చాడు. వచ్చిన తరువాత జీతాలు ముట్టలేదు. ఆయన కలెక్టరుకు రిపోర్టు వ్రాస్తే—నాకు 6 గురో, 7 గురో

బిడ్డలు; జీతాలు రావడంలేదు అంటే సమాధానంలేదు. ఆయన ఆత్మహత్య చేసుకుంటున్నాను, ఇక నన్ను మీరు చూడబోరు అని ఉత్తరం వ్రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. వారంరోజుల వరకు ఆత్మహత్య చేసుకున్న సంగతే తెలియదు. కలెక్టరు జీతం చేతిలో పట్టుకుని మూడు రోజులు కారులో తిరిగాడు. చీపురపల్లి పార్వతీపురం డివిజనంతా రివెన్యూ ఇనస్పెక్టరు ఎక్కడున్నాడో వెతకడానికి, విశాఖపట్నం హార్బరు సముద్రపు టొడ్డున శవం తేలినది. ఇది రివెన్యూ డ్రైవ్ ఫలితం, ఇలాంటి ప్రాణాలు ఎన్నిపోయాయో, ఎంత మంది demote అయినారో; బలవంతం చేయకుండా మూట మాత్రం మీ చేతికి ఇవ్వాలంటే ఎట్లా సాధ్యం ? ఆ పాలసీ అందరికీ తెలిసిన పరమ రహస్యం, ఇంత డబ్బు ఈ తేదీ లోగా వసూలు చేయాలని Small savings drive మాదిరిగా జరుగుతూ ఉంటే రైతులు ఘోష పెడుతున్నారు. ఇప్పటికి మూడు సంవత్సరాలైనది మేము ఘోష పెడుతున్నాం; గోదావరి కృష్ణ డెల్టాలలో రూపాయికి అరణాలు చొప్పున water cess పెంచి 8 మాసాలు continuous గా నీరు సరఫరా అయితేనే రైతు దగ్గర పుచ్చుకుంటామని చెప్పి 8 మాసాలుకాదు 8 వారాలైన సప్లయి లేని పల్లపు భూముల మీద రెండు సంవత్సరాల నుంచి జబర్దస్తీగా వసూలుచేసి ఏమిన్యాయమని అడిగితే "అయ్యో, అలాగా ! ఆలోచిస్తాం" అని గత ఇరిగేషన్ మినిస్టరుగారు శ్రీ జే. వి. నరసింగరావుగారు జిల్లా ఇరిగేషను సభలో ప్రకటించి మూడు సంవత్సరాలైనది; జబర్దస్తీగా వసూలు సాగిపోతున్నది. ఎక్కడైతేనేం, ఏ విధముగా నైతేనేం, అక్రమమో దుర్మార్గమో డబ్బు రాబట్టు కోవడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పం. జరిగినంతకాలం జరిగిపోతుంది, ఎదురు తిరిగిననాడు అనేక మార్పులు వచ్చాయి. చూశాము. అనేక సామ్రాజ్యాలు పోయినాయి. అనేక పద్ధతులు మారిపోతున్నాయి. అనేక వ్యక్తులు ఒక పార్టీ లోనే ఒక ముఠాగా ఉండి మాయం అయిపోతున్నారు. నిముషానికి ఒక మార్పు వస్తుంది. ఇది శాశ్వతమని ఆలోచించకుండా న్యాయంగా దూర దృష్టితో ప్రజలయందు సానుభూతితో ఆలోచించండి. ఎంతటి అధికారంచేతుల్లో ఉన్నప్పటికీ ఆవేదన ప్రజ్వరిల్లిననాడు ప్రమాదానికి దారితీస్తుంది. నూటికి నూరు వేసే సందర్భంలో కొన్ని తీసివేస్తామని చెప్పారు అది బ్రతికి ఉన్నవారు చూడాలి. ప్రభుత్వ వాగ్దానాలు పన్నులు తీసివేస్తామని చెప్పిన మాటలు అమలులోనికి రాని ఘట్టాలు నిత్యం వందలకొలది ఉన్నాయి. ఎకరానికి 60 రూపాయలు వేసి వసూలు చేయడం ఏవిధముగా ? ఉదయం చెప్పారు విశ్వనాథంగారు. వేలకొలది సంపాదించుకొని పెట్టుబడిపోను, జీతాలు పోను మూడు వేలు రూపాయలు నికరాదాయం ఉంటే దానికి ఇన్‌కంటాక్సు. అరసెంటు భూమి ఉంటే ఎకరానికి 40 రూపాయలలో దామాషాగా కట్టాలా ? అంటే ఈ దేశంలో భూమి దున్ను కున్నందుకు పంట పండించినందుకు, వృత్తి చేసుకొని బ్రతుకుతున్నందుకు కట్టాలా ? మరి రికార్డులు అక్కరలేదా, స్వతంత్రపార్టీ భూమి శిస్తులు రద్దు చేయ మంటున్నది, ఎవరు ఏ భూమిని సాగుచేస్తున్నారో ఎట్లా తెలుస్తుంది అంటారు. స్వతంత్ర పార్టీకి ఆ మాత్రం ఆలోచన లేకపోలేదు. వెనుక ఆచరణలో ఉన్నాయి. సామ్రాజ్య వాదులని పేరుపొందిన భారతదేశాన్ని పీల్చి పిప్పిచేసి

జానిసత్వంలో ఉంచిన బ్రిటిషు సామ్రాజ్య వాదులు క్విట్ రెంట్ అని పెట్టినారు ఫలానా భూమి ఫలానా వారిదని క్విట్ రెంట్ అనో, సెస్సు అనో ఏర్పాటు చేసుకొని ఉండవచ్చు. దీనికి ప్రధానం ఆలోచించ వలసినది వ్యవసాయ వృత్తి మీద పన్ను ఉండకూడదని కాదు మా ఉద్దేశం. ఇతర వ్యాపారాల మీద ఏ విధముగా ఆదాయమునుబట్టి పన్ను వేస్తారో అదే విధముగా వ్యవసాయం మీద కూడా ఆదాయమును బట్టి పన్ను వేయండి. గ్రేడేషన్ పద్ధతిలో వేస్తారా ఆలోచించండి. లేదు, ఇన్‌కంటాక్సు పద్దతిలో వేస్తారా ఆలోచించండి. ఒక ప్రక్కన 3600 రూపాయలు ఆదాయంకంటె ఎక్కువ ఉంటే 'సఫా' చేస్తామని సీలింగు పెట్టారు. మీ చదువులు సంధ్యలు వ్యవహారాలు ఎట్లా ఉన్నా 3,600 రూపాయలకు సీలింగు ఒక సెక్షనులో పెట్టారు. మరొక సెక్షనులో తోటలున్న వారికి ఫరవాలేదు. గొప్పవారికి సీలింగులేదు, ఆధునిక శాస్త్ర పద్ధతులపైన వ్యవసాయ farm పెట్టిన వారి జోలికిపోము. అంటున్నారు. ప్లానులో సోషలిజము తెస్తామని చెప్పి వందల కొలది వ్యాపారం చేసుకొనే చిన్న వ్యాపారస్తులను కాదని ఏ ఒక్కరికో లైసెన్సు యిచ్చి కోట్లకొలది వ్యాపారం చేసుకోడానికి అవకాశం ఎలా యిస్తున్నారో అలానే సీలింగు పేరుతో సామాన్య రైతులను నేలమట్టంచేసి వారి అభిమానులకు భూకామందులను ఉద్ధరించి సరాసరి బ్రతికుండగానే విశ్వామిత్రుని స్వర్గంలాగ తయారు చేద్దామంటే యిది వారికే భస్మాసురుని కథగా పరిణమిస్తుందని మనవి చేస్తున్నాను. ఇది మంచిపని కాదు. చాల తేలికగా తమాషాగా నవ్వుకుంటున్నారు. చాలమంది యిదివరకు నవ్వినవారు ఏడ్చినవారు ఉన్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిడుతూరు):- గౌరవ సభ్యులు శ్రీ లచ్చన్నగారు "మీరు" "మీరు" అనే పదాన్ని ఉపయోగిస్తున్నారు. అవి అధ్యక్షులవారికి వర్తిస్తుందా లేక వేరేవారికి వర్తిస్తుందా?

శ్రీ జి. లచ్చన్న:—"మీరు" అన్న పదం ప్రభుత్వ పక్షం అని చెప్పడానికి బదులు "మీరు" అంటున్నారు. అది అధ్యక్షులవారికి వర్తిస్తుందేమోనని భయపడుతున్నారు. అధ్యక్షులవారికి తెలియనిది కాదు. "మీరు" అంటే ప్రభుత్వాన్ని నడిపించేవారిని ఉద్దేశించి నేను మాట్లాడుతున్నానని అధ్యక్షులవారు గమనించే ఉంటారని నా విశ్వాసం. వారి విశ్వాసంకూడా అదేగాని టెక్నికలుగా point of order లేవ దీయాలని చెప్పారు గాని "మీరు" అంటే అధ్యక్షులు కారని అందరికి తెలిసినదే. ఈవిధముగా ఇది నవ్వులాట వ్యవహారం కాదని మరొకసారి వినయపూర్వకంగా వేడుకుంటున్నాను. మీరు మరొకసారి పునరాలోచన చేయండి, బడ్జెటు మీటింగు $1\frac{1}{2}$ గంటవరకు చేసి సాయంత్రం సెలెక్టు కమిటిని నడిపించి 28 తేదీన రిపోర్టు తెప్పించి 30వ తేదీన దీనిని పాస్ చేద్దామనుకుంటున్నారు. అది జరుగదు. దానిని జరుగనివ్వం, జరుగనివ్వం అని మనవి చేస్తున్నాను. అది చాల తప్పుపని, చేతులో అధికారం ఉందికదా, మెజారిటీ ఉందికదా అని నల్లేరుమీద బండి సాగిస్తామంటే నల్లేరుమీద నడిచిన బళ్లు గాలిలో ఎగిరి పోయాయి. విమానాలకు కూడా కనపడకుండా పోతున్నాయి.

ఇది మంచిపనికాదు. ఆ విధముగా తొందర పడకుండా ఏమాత్రం అవకాశమున్నా withdraw చేసుకుని public opinion కి విడిచి పెట్టండి. స్వరాజ్యం వచ్చి 14 సంవత్సరాలయినది. అధికార వికేంద్రీకరణ గురించి ప్రభుత్వపక్ష పెద్దలు చేసిన ఉపన్యాసాలు తప్ప ఎక్కడ చూసినా మరేమీలేదు. పన్నులు విపరీతంగా పెంచినప్పుడు ప్రజలు అభిప్రాయం చెప్పడానికి అవకాశం యివ్వాలి. సెలెక్టు కమిటీ ఆయా జిల్లాలకు వెళ్లి ప్రజాభిప్రాయం తెలుసుకోవాలి. రివిన్యూ రికార్డులో double wet అని ఉంటే చాలు ఎకరానికి 60 రూపాయలు వేస్తామనడం న్యాయంకాదు. రివిన్యూ రికార్డులలో ఏ విధముగా ఉంటుందో మనకు తెలియనిది కాదు. ఎస్టేట్లు స్వాధీనం చేసుకున్న ప్రాంతాలలో సెటిల్మెంటు రికార్డులలో మెట్ట మాగాణి అయిపోయింది. మాగాణిమెట్ట అయిపోయింది. భూమిలేని వారికి పట్టాలు యిచ్చారు. పట్టాలు లేనివారికి భూములు యిచ్చి ఉన్నారు. ఈవిధముగా అనేకరకాలుగా అవక తవకలున్నాయి. వాటిగురించి తరువాత చూసుకోవచ్చు. డిపార్టుమెంటు ద్వారా చూసుకుందామని చెప్పవచ్చు అదికాదు. ఈనాడు కృష్ణా డెల్టాలో రెండు పంటలు పండిన భూమికి ఎక్కడో చెరువుక్రింద రెండు పంటలు పండే భూమికి ఒకటే ఆదాయమని చెబుతున్నారు. అది తప్పుకదా. అక్కడ పది బస్తాలు పండుతాయి. తరువాత పెసర వేసుకుంటే రెండు పంటలు అయినది. కాబట్టి దానికి 60 రూపాయలంటున్నారు. 30 బస్తాలు పండించుకుని తరువాత పసుపు పండించితే అది రెండు పంటలని అంటున్నారు. ఈ విషయాలన్నీ సెలెక్టు కమిటీలో విచారించాలి. అంతేగాని సెలెక్టు కమిటీని కాళ్లు, చేతులు కట్టి పడేసి కమిటి రూములో పూర్తిచేయించ దలచుకుంటే అది సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. అది చాల తప్పుడు పని, నిరంకుశమైన పని అవుతూంది. జరుగదు, జరుగదు, జరుగదు, అని మనవి చేస్తున్నాను. అందువల్ల యిది చాల పొరపాటు. కనీసం withdraw చేసుకొనడానికి ప్రయత్నించ మనండి.

మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అంటారా public opinion కు విడిచి పెట్టమనండి మొదట Business Advisory Committee లో నిర్ణయమైన మాట నిజమే మేము హాజరు కాలేదని, కాబట్టి మాకు binding కాదని చెప్పడము తప్పు అవుతుంది అది నేను కాదనను. ఒకవేళ ఏదయినా నిర్ణయం చేసుకొన్నా దానిలో తొందరపాటు వున్నదని గుర్తించిననాడు సవరణ చేసుకొన్న ఉదాహరణాలు అనేకము వున్నవి. ఆలోచించండి select committee report వెంటనే వచ్చేటట్లు తొందర పెట్టవద్దని మనవి చేస్తున్నాను వీలయితే లీడరు గారిని సలహా ఇవ్వమని కోరుతున్నాను. వినయపూర్వకముగా వేడుకొంటున్నాను. withdraw చేసుకోండి లేకపోతే కనీసము public opinion కు అయినా విడిచి పెట్టమని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

* శ్రీ యస్. ప్రసాదరావు (ఖమ్మమ్):— అధ్యక్షా, ఈ భూమిశిస్తును పెంచుతామని ప్రభుత్వము తీసుకొని వచ్చిన బిల్లుపై ఇప్పటికే మన రాష్ట్రములో ప్రజాభిప్రాయము ఈ బిల్లుకు అనుకూలంగా వుందో, వ్యతిరేకముగా వున్నదో

కొంతవరకు ప్రభుత్వానికి అర్థమయి వుంటుంది. శాసనసభ్యులుకూడ ముఖ్యముగా ప్రతిపక్షము వైపునుంచి పాల్గొన్న ప్రతిసభ్యుడు ఈ బిల్లు రైతాంగానికి, వ్యవసాయానికి, మొత్తము మన రాష్ట్ర పరిస్థితికి ఎటువంటి నష్టాన్ని తీసుకొని

(Sri K. Punnaiah in the Chair)

వచ్చి పెట్టేది వివరముగా చెప్పారు. అయితే ప్రభుత్వపక్షము నుంచి మాట్లాడిన సభ్యులు ఏదో అలవాటుగానో, అవసరముకొద్దో support చేసిన వారిని మినహాయిస్తే మిగిలినవారు తాము ఏ ప్రజా పతినిధులుగా ఈ శాసన సభకు వచ్చారో ఆ ప్రజల అభిప్రాయముగా ఈ బిల్లును బలపరచడానికి తగిన కారణాలను చెప్పలేదని నేను భావిస్తున్నాను. చాలామంది మాటవరసకు బలపరిచినా దీనిలో ఎన్నిలోపాలున్నవో, వాటివల్ల రైతాంగానికీ ఎలానష్టము జరుగబోతోందో తెలియచేశారు. ఇందాక మాట్లాడిన అప్పారావుగారు ఈ బిల్లు రైతాంగానికి ఏరూపములో పరిణమిస్తుందో చెప్పారు. భూమిశిస్తు అదనముగా పెంచితే రైతులు చెల్లించుకోలేరని వారికి బాగా తెలుసు. అయితే వారికి వున్న ధైర్యము ఏమంటే ముఖ్యమంత్రి సంజీవ రెడ్డిగారు గొప్ప ప్రజానాయకుడు. లక్షలాది ప్రజలు ఆయన వెనుక వున్నారు. ఆయన ఒప్పించగలరు అని చెప్పారు. ప్రజలను పన్ను ఇవ్వడానికి శక్తి లేనపుడు ఒక నాయకుడు ఎంత గొప్పవారయినా ఆయనపై ప్రజలకువున్న విశ్వాసము వల్ల పన్నులు ఏవిధముగా చెల్లిస్తారనేది ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఒక వేళ ప్రజలు పన్నులు చెల్లించలేకపోతే సంజీవరెడ్డిగారికి ప్రజలపైన సానుభూతి వుంటే వారి ఖాతాలో వీరు జమచేస్తే నాకు అభ్యంతరము లేదు. దయతలచి ప్రతి సంవత్సరము శక్తిలేనివారికి ఈ పన్నురద్దు చేస్తాము అని హామీ ఇచ్చినా నాకు అభ్యంతరములేదు. ఈ రెండు కారణాలు లేకుండా ఒక నాయకుడు దానిపై ప్రజాభిమానము వుంది అనే పేరుతో ఈ బిల్లును కాంగ్రెసు సభ్యులు బలపరచడము రాష్ట్రాభివృద్ధికి గాని, రైతాంగమునకు గాని సమంజసముగా లేదని మనవిచేస్తున్నాను. అయితే ఈ బిల్లును తీసుకొని రావడానికి చాలా కారణాలు చెబుతున్నారు. ఉపన్యాసాలలో చెప్పారు. ఈ బిల్లుకు సంబంధించిన ఉద్దేశాలు, కారణాలలో చెప్పారు. ఇప్పుడున్న భూమిశిస్తు 30, 40 సంవత్సరాలనాడు నిర్ణయమైనది. అది out of date అని చెపుతున్నారు. Out of date కాలేదు. రైతుల జీవితాలు out of date అయినవి అని చెప్పక తప్పదు. విశ్వనాథం గారు చెప్పారు. ఎవరయినా కొత్త ఇల్లు కట్టించుకొన్నారా ? నూటికి 5 మందో 10 మందో వున్నవారి సంగతి చెప్పడము లేదు. నూటికి 80 మంది, 90 మందిగా వున్న సామాన్య రైతుల పరిస్థితి ఆలోచిస్తే వారి వ్యవసాయము ఏ రూపములో వున్నదో వారి ఆర్థిక పరిస్థితులు ఏవిధముగా వున్నవో. వారిపిల్లలు విద్యా విజ్ఞానాలు ఏవిధముగా వున్నవో, వైద్య సౌకర్యాలుఏవిధముగా పొందుతున్నారో ఆలోచిస్తే 50 సంవత్సరాలనాడు ఏరూపములో వున్నారో ఈ నాడు ఈ ప్రణాళికలు వచ్చినతరువాత సోషలిజం భారతదేశములో ప్రవహించడము మొదలుపెట్టిన తరువాత కాంగ్రెసు ప్రభుత్వాల క్రింద నేటికి ఆవిధముగానే వున్నారని ఎవ్వరికయినా తెలుస్తుంది. విశ్వనాథంగారి మాడుగుల నియోజక వర్గములోనేకాదు, రాష్ట్రములోని ఏ

నియోజక వర్గానికి పోయి చూచినా ఈ పరిస్థితే కనుపిస్తుంది. గత 10, 15 సంవత్సరాల నుంచి పన్నులు పెంచుతున్నారు. పన్నులు పెంచకపోతే ప్రభుత్వ కార్యకలాపాలు ఎలా నడుస్తాయని అడుగుతున్నారు. రెవెన్యూ మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెడుతూ ప్రణాళికా లక్ష్యాలు చేరుకొనడానికి ప్రతి పక్షాలు సహకార మివ్వాలని, ఏదో రూపములో ఈ బిల్లును అంగీకరించాలని అన్నారు. ప్రభుత్వము ఎప్పుడూ కూడ తమ అవసరాలు వచ్చినపుడు, ప్రజలపై పన్నులు వేయదలచినపుడు ప్రతిపక్షాల సహకారాన్ని కోరడము వారికి అవసరము ప్రజల సహకారాన్ని కోరడము అవసరము. ఏదైన సమంజసమైన పన్నుల విధానము అయితే ప్రతి పక్షాలు సహకరించవచ్చు ప్రజలు సహకరించవచ్చు కాని ఈ బిల్లు విషయములో అటు ప్రజలు గాని, ఇటు ప్రతి పక్షాలవారు గాని సహకరించడానికి సిద్ధముగా లేరనేది స్పష్టమయినది. 30, 40 ఏళ్ళనాడు తప్ప ఈ మధ్య పన్నులు వేయలేదని చెప్పారు. 1956 లో 7 కోట్ల రూపాయల రెవెన్యూ ఆదాయము వుంటే ఇవాళ రు. 12 కోట్లు అయినదని చెపుతున్నారు. ఈ రు. 5 కోట్ల రూపాయలు ఎలా పెరిగినది? పన్నులు వేయకపోతే పెరిగినదా? వసూళ్లు ఎక్కువగా చేస్తే పెరిగినదా? పన్నులన్నింటిని కూడ రైతులు చెల్లించారు అదనముగా పన్నులు వేశారనేది స్పష్టము 4 5 సంవత్సరములలోనే రైతుల మీద ఎన్ని పన్నులు వేశారు అనేది ఈ బిల్లులో వ్రాశారు ఈ బిల్లు ప్రకారము ఉపసంహరించిన చట్టాలు చూస్తే ఒకటి, రెండు మినహాయింపులు దృష్టిలో పెట్టుకొన్నా ప్రతి చట్టము రైతాంగము యొక్క పన్నుల భారాన్ని పెంచిన చట్టమే తప్ప తగ్గించిన చట్టము ఏమీ లేదు. Surcharges ఏ కొద్ది మంది భూస్వాములపైన పడినదని చెప్పవచ్చుకాని సెస్సులు, భూమిశిస్తు, నీటి తీరువా సామాన్య రైతాంగాన్ని నాశనము చేసిన చట్టాలే వీటన్నింటి మూలముగా ఆదాయం రు. 5 కోట్లు పెరిగింది. ప్రత్యక్ష పన్నులే కాకుండా పరోక్షపు పన్నులు కూడ ఈ సామాన్య రైతాంగమే ఎక్కువ చెల్లిస్తునారనేది మరచిపోకూడదు కిరసనాయిలు మీద పన్ను కట్టినా, అగ్గిపెట్టెల మీద పన్ను కట్టినా, గుడ్డల మీద పన్ను కట్టినా జనాభాలో నూటికి 70 మంది రైతాంగము కాబట్టి ఆ 70 మంది అంటే పన్నులలో కూడ నూటికి 70 వాళ్లు సామాన్య రైతాంగమే కడుతున్నారనేది స్పష్టముగా అర్థమవుతుంది. ఈ పన్నులు వరుసగా పెంచుతున్నారు. ఈ సంవత్సరం రైలు చార్జిలు కూడ పెంచారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము పెంచుకొంటూ పోతుంటే అందులో పెద్ద వాటా చెల్లించేద రైతులే. భూమిపై వున్న ప్రతి పన్నును చెల్లించేది రైతులే. ఇంతవరకూ పెంచలేదు కాబట్టి ఈ బిల్లు ద్వారా పెంచుతున్నామని చెప్పటం న్యాయం కాదు. ప్రతి సంవత్సరం ఏదో రూపంలో పరోక్షంగానో, ప్రత్యక్షంగానో రైతాంగం మీద ఈ పన్నుల భారంపడుతున్నది. ఏ రూపంలో వచ్చినా ప్రధానమైన వాటా రైతులు పొట్ట లెండ బెట్టుకొని తమ జేబులనుండి ఇస్తున్నదే తప్ప తాను మిగిల్చి ఇస్తున్నది కాదని స్పష్టంగా చెబుతున్నాను. పంచాయితీ పన్నులు, లోకల్‌గా తమ అవస

రాలు పరిష్కరించుకోటానికి కంట్రిబ్యూషన్ ఈ విధంగా వారు అనేక విధాలుగా డబ్బు చెల్లించవలసి వస్తున్నది. వారు కష్టపడుతూనే తమపిల్లల school కోసమనో, లేక వైద్యానికనో కంట్రిబ్యూషన్స్ చెల్లిస్తూవున్నారు. వారు ఈ విధంగా అనేక ఖర్చులకు లోనవుతున్నప్పుడు వారిపై యింకా 5 కోట్ల రూ. పెంచబోతున్నాము కనుక మీరంతా ఆమోదించండని అడగటంలో అర్థం ఏమిటని అడుగుతున్నాను. అటువంటి బిల్లును రైతాంగం యొక్క పరిస్థితులు తెలిసిన ఏ వ్యక్తి సమర్థించలేడని స్పష్టంగా చెబుతున్నాను. ఈ బిల్లు తీసుకురావటానికి చెప్పిన కారణాలలో అనేక అబద్ధాలు వున్నాయి. నేను అబద్ధం ' అన్నమాట అన్నందుకు ఎవరికి కోపం అక్కరలేదు. తెలంగాణాలో, ఆంధ్ర ప్రాంతంలో ఎసెస్మెంట్సులో చాలా తేడాలు వున్నాయని చెప్పారు. కన్సిడరబుల్ డిస్పారిటీస్ వున్నాయని చెప్పారు. అది వాస్తవమా అని అడుగుతున్నాను. ఏ అనంతరామన్ కమిటీ రిపోర్టును ఆధారం చేసుకొని ఆ బిల్లును తయారు చేశామని చెబుతున్నారో ఆ రిపోర్టులోనే 440 పేజిలో అటువంటి తేడా లేదని చెప్పారు.

" The average dry assessment for Andhra Region works out to Rs. 1-2-0 per acre whereas it is Rs. 1-1-0 in the case of Telangana region after eliminating the allowances under milewar hitherto given. There is justification for the higher average of 0—1—0 in the case of Andhra Region in view of the superior type of soils in the deltas. Apparently, there is no real disparity in the incidence of dry assessment in the Andhra and Telangana regions. The rates are uniform subject to potentialities like fertility of soil and the quantum and distribution of rainfall. " దాదాపు ఒకేరకంగా వున్నాయని అనంతరామన్ కమిటి రిపోర్టులో వుంటే మనకిచ్చిన బిల్లులో కన్సిడరబుల్ డిస్పారిటీస్ వున్నాయని చెప్పారు.

" There is considerable disparity in the standard assessment or the land revenue assessment payable in the Andhra and Telangana areas of the State and in the area transferred to this State from the Madras State under the Andhra Pradesh and Madras (Alteration of Boundaries) Act, 1959 and there is thus need to have uniformity in the standard assessment or the land revenue assessment in the three areas of the State commensurate with the increase in price levels, irrigation and other facilities provided by the Government at huge cost. " అందుచేతనే వారు చెప్పిన కారణాలు అబద్ధాలని చెప్పాను. వారు ఇంకా కొన్ని కారణాలు చెప్పారు. రైతాంగం యొక్క ఆదాయం పెరిగిందన్నారు, ఉత్పత్తి శక్తి పెరిగిందన్నారు. కాని వాస్తవ పరిస్థితులను చూస్తే ప్రభుత్వం అనుకొనే టంత పెరగలేదు. మన రాష్ట్రంలోనే కాదు మన దేశంలోనే పెరగలేదు. ప్రభుత్వం వారిచ్చిన లెక్కలు చూస్తే మన రాష్ట్రం ఏ స్థితిలో వున్నదీ తెలుస్తుంది. నాకు గుర్తువున్నంత వరకు మొట్టమొదటి ప్రణాళికలోనే దేశంలో ఆహారం స్వయం సమృద్ధి అవుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాని మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయినా స్వయం సమృద్ధి అయిందా అని అడుగుతున్నాను. కనీసం ఈ మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోపుగా నైనా స్వయం సమృద్ధిం అవుతుందనే హామి ప్రభుత్వం ఇవ్వలేక పోతున్నది. యేటేట 100,150 కోట్ల రూపాయలు ఖర్చుచేసి ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నాము.

మన గోడౌన్స్‌లో చూస్తే అమెరికానుండి వచ్చిన పుచ్చిపోయిన గోధుమలు, కన్పిస్తాయి. మన మార్కెటులో మన రైతాంగం నుండి వచ్చినవి తక్కువ పాళ్ళలో వున్నాయనేది స్పష్టమైన విషయం. ఆహార పదార్థాల అభివృద్ధి వుస్తకాల రూపంలో కనబడుతూ వుంది. వ్యాపార పంటలపైకూడా ముఖ్యంగా ప్రత్తి, Sugar Cane, వేరుసెనగ మొదలగు వాటి యొక్క ఉత్పత్తి క్రమానుగతంగా తగ్గుతున్నది. ప్రభుత్వం అందచేసిన index లో 1949-50 సంవత్సరం లో కాని items ఇచ్చారు. వాటిని చూస్తే తెలుస్తుంది. oil seeds విషయం లో కూడా 50% తగ్గుదల కన్పిస్తున్నది. రైస్ విషయంలో కొంత పెరుగుదల కన్పించవచ్చు అంతమాత్రం చేత వ్యవసాయోత్పత్తి బ్రహ్మాండంగా పెరిగిందని చెప్పటంలో అర్థంలేదు. ఏవో లెక్కల రూపంలో కొంత పెరుగుదల కన్పించవచ్చు. కాని ఆ పెరుగుదల అనేది పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని చూడాలి. ఈ నాటి ఖర్చులను కూడా దృష్టిలో పెట్టుకొంటే ఉత్పత్తికంటే ఖర్చులే పెద్ద ఎత్తున పెరుగుతున్నట్లు స్పష్టమవుతుంది. 20 రెట్లు ఖర్చు పెరిగినట్లు కన్పిస్తున్న దేశంలో వ్యవసాయాభివృద్ధి బాగా జరుగుతున్నదని చెప్పటం నాకు సబబుగా కన్పించటంలేదు. వాటితో పాటు ధరలుకూడా విపరీతంగా పెరుగుతున్నాయి. వస్తున్న ఆదాయం పండించిన రైతుకు ఎంత వస్తున్నదీ మధ్య దళారులకు ఎంత వస్తున్నదీ, భూస్వామికి ఎంత వస్తున్నదీ కూడా గమనించాలి. గోవిందరావుగారు కొన్ని ఉదాహరణలు ఇచ్చారు. డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నెలలలో అంటే రైతులు తమ సరుకును మార్కెటులో అమ్ముకొనే నెలలలో ధరలు తగ్గుదలగా వుంటాయి. అప్పుడు 80 పాయింట్లు వుంటే ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలలలో 120, 130 పాయింట్లకు పెరుగుతున్నాయి. సమయం ఎక్కువ లేనందువల్ల అవన్నీ ఇక్కడ చదవ దలచుకోలేదు. కాని రైతు ధాన్యాన్ని market లో అమ్ముకొనేటటువంటి season లో చాలా తక్కువ ధర రావడం, మరల ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు ఆ ప్రాంతాలలో, రైతులుగాని consumerss గా కొనేటటువంటి సమయంలో ధరలు చాలా పెరగడం జరుగుతున్నది. అందువల్ల, ఇది దళారులు బాగుపడడానికిగాని, లేక పెద్దగా నిలువచేసుకోగలిగినటువంటి భూస్వాములు బాగుపడడానికిగాని ఉపయోగపడితే ఉపయోగపడవచ్చు. కాని బీదరైతాంగం బాగుపడే పరిస్థితి లేదు. ఈ శిస్తులు, తక్కువ అప్పులు, ఇలాంటివి తీర్చుకొనే సమయంలో, బస్తా 20 రూపాయలు, 25 రూపాయలు అమ్ముకొన్నటువంటి రోజులు ఉన్నాయి. నాకు చాలా ఉదాహరణలు తెలుసు. ఇంకా ధాన్యం చేతికిరాకముందే పొలములో ఉండగానే బస్తా 15 రూపాయలకు 12 రూపాయలకు అమ్ముకొన్నటువంటి వారిని ఎంతోమందిని నేను ఎరుగుదును. పంట కోయకముందే ధాన్యాన్ని బేరముచేసి చాలా తక్కువధరకు అమ్ముకొన్నటువంటి సందర్భాలు చాలా నాకు తెలుసును. ఈ marketing index లో ఎక్కడా లేనటువంటి ధరలు, ఆ పరిస్థితులు తమదృష్టికి తెస్తున్నాను. ఇటువంటి పరిస్థితులలో రైతులకు ఆదాయాలు ఏవిధంగా రాగలవు? ఆదాయం బాగా రావాలంటే ధరలు బాగా పెరగాలి,

ఉత్పత్తి కూడా పెరగాలి. ఉత్పత్తి పెరుగుదల మనకు కన్పడుతున్నదిగాని జనాభాకు సరిపోయినంత ఉత్పత్తి కన్పడదు. మనదేశ అవసరాలకు సరిపోయేటంత ఉత్పత్తి జరగడంలేదు. పైగా ఈ ఉత్పత్తి చేయడానికి ఖర్చు చాలా అవుతున్నదని నేను మనవిచేస్తున్నాను. దానికితోడు, రైతాంగానికి normal గా market లో ఉన్నటువంటి ధరలు మాత్రం రావడంలేదు. అందువల్ల ఏదో production చాలా పెరిగిందని, ధరలు చాలా పెరిగాయని, 30, 40 సంవత్సరాల నాటికి, ఈనాటికి బ్రహ్మాండమైన వ్యత్యాసమున్నదని ఈ బిల్లు తీసుకురావడానికి ఏ కారణములైతే చెబుతున్నారో, అవి వాస్తవమైనటువంటి కారణాలు కావని, అవి కేవలం ఈ పన్ను వేయడానికి చెప్పదలచుకొన్న అబద్ధాలేగాని వాస్తవమైన కారణాలు కావని మనవిజేస్తున్నాను. అన్నిటికంటె విచారకరమైందేమిటంటే, భూమి ధర పెరిగిందని అంటున్నారు. భూమియొక్క విలువ పెరగడం అంటూ జరిగితే అది రైతు అమ్ముకొన్నప్పుడే దాని విలువ వస్తుందిగాని, అంతవరకు భూమి విలువ వల్ల రైతుకేమి ప్రయోజనములేదు. రైతు భూమి అమ్ముకొని ఎక్కడైన వెళ్ళి కూలిగా బ్రతకదలిస్తేతప్ప, ఆ భూమిమీద వ్యవసాయంచేసి బ్రతకదలిస్తే మట్టుకు ఆ భూమి విలువవల్ల అతనికేమీ ప్రయోజనంలేదు. తాను ఆ భూమిమీద బ్రతకదలచినంత కాలము, దానివల్ల తన కుటుంబాన్ని పోషించదలచినంతకాలము, భూమి విలువతో తనకు నిమిత్తంలేదు. Capital gains tax అని ఇదివరకు Central Government వేసేదట అంటె factories లో గాని, establishments లో గాని ఎక్కడైన capital ఉంటె, అది ప్రతి సంవత్సరం పెరుగుతూవస్తే, ఆ పెరుగుదలమీద ఇదివరకు కేంద్రప్రభుత్వము పన్నువేస్తూ ఉండేదట. అది కేవలం book value లో వచ్చే మార్పేగాని వాస్తవానికి ఈ పరిశ్రమలకు గాని, establishment కు గాని ఉపయోగపడేది కాదు అనే అభిప్రాయానికి వచ్చి, పార్లమెంటులో ఈ capital gains tax అనేది 5, 6 సంవత్సరములనుంచి రద్దు చేయడం జరిగింది. అటువంటప్పుడు, ఈరోజు భూమిధర పెరిగిందని ఈ విధంగా పన్నులువేయడం అంటె, మరి భూములు అమ్ముకొని పన్నులు చెల్లించమని చెప్పడంతప్ప అంతకంటె ఏమీకాదు. ఈ భూముల ధరలు కూడా అన్నిప్రాంతాలలోను ఒకే విధముగా ఉండవు. వొత్తిడి ఉన్నచోట ఒకవిధంగా పెరిగింది. వొత్తిడి లేనిచోట పెరగలేదు. ఈ వేళ భూమి అమ్ముకొందామంటె కొనుక్కొనే దిక్కులేని ప్రాంతాలు చాలా ఉన్నాయి. కొన్నిచోట్ల ధర వెయ్యిరూపాయలు ఉండవచ్చు. కొన్నిచోట్ల వందరూపాయలే ఉండవచ్చు. రెండురూపాయలే వుండవచ్చు. అంతమాత్రంచేత భూమిధర సరిసమానంగా అన్నిచోట్ల పెరిగిందని చెప్పితే అర్థంలేదు. కొన్నిచోట్ల పెరిగితే పెరిగి ఉండవచ్చు. కాని, అంతమాత్రానికే అన్నిచోట్ల భూమిధర పెరిగింది కాబట్టి పన్నును ఇవ్వాలని చెప్పడంలో అర్థంలేదు. ఈనాడు ప్రణాళికలద్వారా, అభివృద్ధి కార్యక్రమాలద్వారా రైతాంగం యొక్క ఆదాయం పెరుగుతుందని వారు అనవచ్చు. కాని ఈనాడు వారి ఋణభారము కూడా పెరిగింది. అది పరిష్కారం అయ్యేమార్గం కనపడలేదు. ఈ indebtedness కూడా పెరిగిపోయింది. ఇది అందరికి తెలిసినవిషయమే. ఈనాడు వ్యవసాయం అనేది చాలా దుర్భరంగా

ఉన్నది. దానిమీద చాలీ చాలని ఆదాయం వస్తున్నదని అనంతరామన్ కమిటీ వారు ఇచ్చినటువంటి రిపోర్టులో ఈ క్రిందివిధంగా చాలా స్పష్టంగా ఉన్నది.

"The chief causes of rural indebtedness include among other things (1) poverty, (2) ignorance, (3) extravagance, (4) ancestral debt, (5) increase of propulation without corresponding increase of means of subsistence, and (6) more than anything else uneconomic income from the existing systems of farming".

అనేక సందర్భాలలో ఈ విధంగా ఒకవైపున రైతాంగంయొక్క ఋణభారము పెరుగుతున్నదని ఆ report లో చెప్పుతూనే ఉన్నారు. ఈ ఋణభారం పెరగడానికి ముఖ్యమైన కారణం, వ్యవసాయంవల్ల వచ్చే ఆదాయం సరిపోకపోవడంవల్లనే అనికూడా ప్రభుత్వంవారు నియమించినటువంటి కమిటీలే చెప్పుతున్నాయి. అంతేకాదు, ఈ రోజులలో సహకార సంఘాలలోగాని, ప్రభుత్వ ఏజెంట్లుగాని ఇచ్చినటువంటి అప్పులవిషయం, రైతాంగంయొక్క ఈ ఋణభారం విషయం పరిష్కారం చేయడంలేదని, రైతాంగం పెట్టుబడిని సమకూర్చుకోవడంలో కూడా, వారికి ఏమాత్రం పరిష్కారమార్గములేకుండా ఉన్నదని ఆవిధంగా ఆ రిపోర్టులో వ్రాయబడింది. రైతుల అభివృద్ధికొరకు ఏదేదో చేస్తున్నామని చెప్పు వచ్చుగాని, రైతాంగముయొక్క పరిస్థితులు మాత్రము బాగుకాలేదని చెప్పక తప్పదు. అదేవిధంగా reserve bank వారు కూడా ఒకవిషయం స్పష్టంగా చెప్పారు. Co-operatives లో ఇచ్చే అప్పులు నూటికి 60 పాళ్లు పెద్దపెద్దవాళ్లు తింటున్నారు, చిన్నవాళ్ళకు అందడంలేదు. చాలా కొద్దిభాగము వస్తున్నదని. ఇవన్నీ quotations ఇవ్వాలంటె నాకు సమయం చాలదు. బీదరైతాంగం అంతా బయటనుంచి ఎక్కువవడ్డీలుపెట్టి ఋణాలు తెచ్చుకొని బాధపడుతున్నారు. వ్యవసాయాన్ని అభివృద్ధిచేసి కాస్త దేశాన్ని ముందుకు రావాలనుకున్నాగూడా, వారు దానికి పెట్టుబడి పెట్టుకోలేకపోతున్నారు. అప్పులుకూడా తెచ్చుకోలేకపోతున్నారు ఈలాంటి పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల ఏవిధంగా ఆలోచించినా, రైతులకు సౌకర్యము లేకుండా ఉన్నది. పైగా వారు ఋణభారము భరింపలేకుండా ఉన్నారు. ఆ సమస్యను పరిష్కారము చేయలేకపోగా కొత్తగా పన్నులువేయడానికి ఆధారం ఏమిటో తెలియటంలేదు.

(Mr. Speaker in the Chair)

ఇంకొక ముఖ్య విషయం ఏమంటే మన రాష్ట్రంలో ముఖ్యంగా నీరు స ఉన్న భూములు, లేని భూములు, మాగాణిభూములు, మెట్టభూములు ఉన్నవి. అసలు భూమికి నీరు లేకపోతే ఆ భూమికి నీరులేని భూమికి పంటలో చాల వ్యత్యాసాలు ఉంటాయి. మన రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం నూటికి 24 పాళ్లు మాత్రమే నీటి సౌకర్యాలున్న భూములున్నవి. మిగతా మూడు వంతులు మెట్టప్రాంతాలు. మెట్టప్రాంతాలలో నివసించే రైతాంగం ఎక్కువ. అక్కడ ఏమీ వ్యవసాయాభివృద్ధి లేదు. వారి పరిస్థితి నానాటికి దిగజారిపోతోంది. ఈ విషయం అనంతరామన్ కమిటీలో రఘోత్తమరెడ్డి, సీతారామరెడ్డి, డి. వి. రావుగార్లు supplementary minutes లో వ్రాసారు.

మెట్టను ఏరూపంలోను అభివృద్ధి చేయలేకపోతున్నారని, మెట్టకు పెట్టుబడి పెట్టలేకపోతున్నారని, పెట్టినా పంటరావటంలేదని, మాగాణివైపు దృష్టి మరలుస్తున్నారని చెప్పారు. మెట్టచేలు దేవుడు ఇచ్చే వర్షంపైన ఆధారపడి యున్నవి. Monsoon మీద ఆధారపడి యుంటుంది. కొన్నిచోట్ల వర్షాలు కురవని పరిస్థితి ఉన్నది. రాయలసీమ ప్రాంతంలో తక్కువ కురుస్తుంది. అసలు వర్షాలు లేకుండ పోయిన సంవత్సరాలున్నవి. మొదటి ప్రణాళిక కాలంలో వ్యవసాయాభివృద్ధి సరిగా లేదంటే దానికి కారణం వర్షాలు సరిగా కురవలేదు కాబట్టి—అన్నారు. ఒకసారి ఎక్కువ, ఒకసారి తక్కువ కురిసిందన్నారు. 1960–61 లో వర్షాలు లేనందువల్ల పంటలు పోయాయన్నారు. వర్షాలు కురవటం ఇంత uncertain గా ఉంటే, దానిమీద ఆధారపడిన మెట్ట రైతాంగంమీద ఇంకా పన్నులు ఎక్కువ చేస్తామంటే అర్థం ఏమిటి? నీటి సరఫరా గ్యారంటీగాలేకపోతే Chemical fertilizers కూడ పనిచేయవు. పైగా ఉన్నభూములు చెడిపోయి పంటలు పండవు. Experts చెబుతున్నారు. కొత్తగా ఏర్పడిన పరిస్థితి ఏమంటే—క్రిమికీటకాసులవల్ల, చీడ, తెగుళ్లుపుట్టి, పంటలుపోతున్నాయి. వ్యవసాయశాఖవారు ఎన్ని మందులువాడినా అవి పెరుగుతూనే ఉన్నాయి. Control చేయుట సాధ్యం కావటంలేదు. మెట్ట ప్రాంతాలలోని ఈ పరిస్థితులు అందరికీ తెలుసు. రెవెన్యూ మంత్రిగారుకూడా మెట్ట ప్రాంతంనుంచి వచ్చినవారే కాబట్టి వారికి కూడా తెలుసు. అటువంటి ప్రాంతాల ప్రజలమీద ఏడు రూపాయలు, ఎనిమిది రూపాయలు పెంచుతామంటే ఏమాత్రం అర్థంలేదు. పంచవర్ష ప్రణాళికలకోసం, దేశాభివృద్ధికోసం, భావిపౌరుల అభివృద్ధికోసం ఈ పన్నులు వేస్తున్నామని కొంతమంది వాదనకు చెప్పారు. కాని, అభివృద్ధికోసం పన్నులు వేయటంతప్ప వేరేమార్గం ఆలోచించటానికి ప్రభుత్వానికి సాధ్యం కాలేదా? ప్రతిసారి రైతాంగంపైననే పన్నులు పెంచుతూవచ్చారు; ఈసారికూడ వారిమీదనే దారుణంగా పెంచబోతున్నారు. ఈ generation కు చెందిన రైతాంగాన్ని చంపి, కొత్త generation యొక్క అభివృద్ధికోసం పన్నులు యివ్వండి—అంటే ఇప్పుడున్న రైతాంగం యొక్క generation బ్రతికి ఉండటానికి హామీ యిచ్చి, వారి అభివృద్ధికి హామీ యిచ్చి యీ పనిచేస్తే బాగుంటుంది, కాని వీటివల్ల ఇప్పుడున్నవారు బ్రతకటానికి అవకాశంలేదు. ఎన్ని ప్రణాళికలు వేసినా, తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేసే దిక్కులేదు. మా జిల్లాలో 1958 లో Irrigation Conference జరిగింది. ఎన్ని చెరువులు తెగిపోయినవి ఉన్నవి—అప్పటి మంత్రి జె. వి. నరసింగరావుగారి దృష్టికి తెచ్చాము. మొన్న జరిగిన Conference లో కూడ, ఆ చెరువులకు ఇంత మట్టి ఎందుకు పోయలేకపోయారని అన్ని పక్షాలవారు అడగవలసిన దుర్గతి పట్టింది. నాలుగు సంవత్సరాలయినా మరమ్మతులు చేయించలేక, భావి సంతానంకోసం పన్నులు యివ్వండి, అన్నం తినకండి చచ్చిపోండి—అని చెబితే ఎవరూ అంగీకరించరు. ఇది ప్రచారంకోసం చెప్పుటలేదు. ప్రతిపక్షాలు ప్రచారంకోసం చెప్పవలసిన అవసరంలేదు. ప్రచారంచేసే అలవాట్లు ప్రభుత్వ పక్షానికే ఉన్నవి—రైతాంగంమీద సానుభూతి చూపటానికి రు॥ 10/ లు లోపు

శిస్తును మాఫీ చేస్తామన్నారు; చేయలేదు. పైగా ఆ రైతాంగంపైన పదికి పది, ఇరవై, ముప్పై, నలభై వరకు పన్ను పెరిగిపోతోంది. ఇప్పుడు ఈ విధంగా భూమిశిస్తు పెంచటానికి ఏ రూపములోనూ యీ ప్రభుత్వానికి అధికారంలేదు. ఎన్నికల సమయంలో ప్రజలముందు ఈ విధంగా పన్ను వేయబోతున్నామనిచెప్పి వోట్లు సంపాదించి అధికారంలోకివస్తే మేము నోరుమూసుకొని కూర్చునేవారము. కాని అటువంటి పరిస్థితులలో వీరురాలేదు. పంచవర్ష ప్రణాళికలో వ్రాశామని చెప్పటమేగాని వ్యవసాయపు భూములమీద పన్ను వేస్తామని చెప్పలేదు. క్రిందటిసారి బ్రహ్మానందరెడ్డిగారు కూడ చెప్పలేదు. ఇవాళ అకస్మాత్తుగావచ్చి రైతాంగంపైన పన్నులు వేస్తున్నామని, ఇదివరకే తెలియజేశామని చెప్పటలో అర్థంలేదు. ఈ పన్నువిషయం ఎలెక్షన్సు సమయంలో చెబితే వీరు ఈనాడు అధికారంలో కూర్చునేవారుకాదు. ఆనాడు ఆమాట చెప్పియుంటే ఇక్కడ ప్రతిపక్షంలో ఉండటానికికూడ కనీసం ప్రధాన ప్రతిపక్షంగాకూడ ఉండలేరని తెలుసు. ఈ పన్నులు వేయటం దేశాభివృద్ధికోసం, మూడవ ప్రణాళిక జయప్రదం అవటంకోసం రైతాంగంపైన వేస్తున్నామని, సమర్థించాలని, దేశద్రోహులు పన్నులు వేయవద్దని చెబుతున్నారనిచెప్పి బజారులో నిలబడవచ్చును ఆవిధంగా చెప్పలేదు. ఇప్పుడు ఈ పన్నులకు వ్యతిరేకంగా ప్రతిపక్షం నిలబడుతుందని, వెనక్కుపోదని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

* రెవిన్యూ మంత్రి (శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి):—అధ్యక్షా, ఈ బిల్లుపై చర్చలో దాదాపు 31 మంది గౌరవసభ్యులు పాల్గొన్నారు. ప్రతిపక్ష నాయకులు, తదితర పార్టీలకు చెందిన నాయకులు, కొందరు కాంగ్రెస్ పక్షమునకు చెందినవారు తమతమ అనుభవములను, అభిప్రాయములను వివరంగా సెలవిచ్చారు. కొందరు నిర్మాణాత్మకమైన సూచనలు ఇచ్చారు. మరి కొందరు కేవలం విమర్శించాలనే ఉద్దేశ్యంతోనే విమర్శించారు. గౌరవసభ్యుల ఉపన్యాసాలలో యీ విధంగా రకరకాల వాగ్ధోరణి కనుపించింది. ఈ బిల్లువల్ల రైతులపైన ఏవిధంగా భారం పడుతుంది?—దానిని తగ్గించటానికి యీ బిల్లులో ఏమి మార్పులు తీసుకురావాలి?—అనే విషయాలపై నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తే బాగుంటుందిగాని, కేవలం విమర్శించాలనే దృష్టితో మాట్లాడుతూ, డిక్షనరీలోని పదాలన్నీ ఉపయోగించి ఇది దుర్మార్గమైన బిల్లు అని, ఎందుకూ పనికిరాని బిల్లు అని, చెత్త బిల్లు అని, చెప్పటం అంత సమంజసం కాదని మనవిచేస్తున్నాను. ఈ ప్రజాస్వామికయుగంలో, యీ ప్రజాపరిపాలనలో, దుర్మార్గమైన బిల్లును, ప్రజావ్యతిరేకమైన బిల్లును సమర్పించవలసిన అవసరం యీ ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను. ఎన్నికలకు మొదలే యీ బిల్లును ప్రచురిస్తే బాగుండేదని చెప్పినవారుకూడ లేకపోలేదు. కొందరు దీనిని ఎన్నికలలో ఛాలెంజ్‌గా తీసుకొనివస్తే బాగుండేదని చెప్పారు. మొన్న జరిగిన ఎన్నికలే పరమావధి కాదు. మొన్న జరిగిన ఎన్నికలే తప్ప, ఇక ఎన్నికలు రావనేది లేదు. ఎన్నికలు వస్తూనేఉంటాయి, పోతూనేఉంటాయి, ఐదేళ్లకొకసారి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. ఈలోగా పంచాయితీ ఎన్నికలు వస్తాయి. ఎన్నికలలో ప్రతిరాజకీయ పార్టీ పాల్గొంటుంది. ఆయాపార్టీలు

తమసిద్ధాంతాలను ప్రజలలో ప్రచారం చేసుకొని ఎన్నికలలో పాల్గొని జయాపజయాలు పొందుతూఉంటాయి. ఎన్నికలు ఎప్పుడూ వస్తూనేఉంటాయి. ఇప్పుడు ఈ బిల్లు ఎన్నికలు అయిన తర్వాతనే ప్రత్యేకంగా తీసుకొని రావటం జరిగిందని చెప్పటం సమంజసం కాదని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు ఎందుకు తీసుకురాబడిందో నేను ప్రథమంలోనే మనవిచేశాను. మన వేస్ అండ్ మీన్స్ పొజిషన్ ఇంప్రూవ్ చేసుకోటానికి, మూడవ ప్రణాళికను కొనసాగించుకోటానికి, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోటానికి, రైతులకు ఇంకా సౌకర్యాలు కలుగజేయటానికి, మన రిసోర్సెస్‌ను ఇంకా అభివృద్ధి చేసుకోటానికి యీ బిల్లు చాలా అవసరమని ఇదివరకే నేను మనవిచేశాను. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టుకోవాలంటే—వచ్చే జనరేషన్ కొరకు మనం కొంత భారం భరించవలసి ఉంటుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొనే యీ టాక్సేషన్ మెజర్ ఇప్పుడు తీసుకురావటం తటస్థించింది. రైతులయొక్క శక్తినిబట్టి, వారికివచ్చే ఆదాయం దామాషా ప్రకారం శిస్తు హెచ్చింపు ఏర్పాటుచేయాలని యీ బిల్లులో ఉద్దేశించబడిందని నేను ఇదివరకే మనవిచేశాను. ఆంధ్ర-తెలంగాణా యీ ఉభయ ప్రాంతాలలో ఉన్న భూమిశిస్తు వ్యత్యాసమును తగ్గించే మార్గాలు ఆలోచించటానికి ఉపకరిస్తుందనే ఉద్దేశ్యంతో అనంతరామన్ కమిటీని వేయటం, ఆ కమిటీ రిపోర్టును పరిశీలించటం జరిగింది. ప్రభుత్వం ఒక నిర్ణయం చేసేటప్పుడు, ఆ రిపోర్టులోని కొంత భాగాన్ని గ్రహించే చేస్తారుగాని, మొత్తం రిపోర్టునే అసలు జరపాలంటే ఆ మొత్తం రిపోర్టునే యాక్టుగా మార్చుకోవాలి. ప్రభుత్వం ఆ రిపోర్టు పరిశీలించి, మిగతా విషయాలనుకూడ దృష్టిలో పెట్టుకొని యీ బిల్లు తీసుకురావటం జరిగింది. గౌరవ సభ్యులు కొందరు కొన్ని కమిటీల రిపోర్టులలో తమకు అనుకూలంగా ఉన్న యాబ్‌స్ట్రాక్ట్స్ మాత్రమే తీసుకొని చదివారు. వ్యవసాయ ఖర్చులు ఎంత అవుతాయి? ఉత్పత్తి ఎంత ఉన్నది? ఎంత పెరిగింది?—అన్న అంశాలపై-ఇదివరకు సీలింగ్ బిల్లుపై ఎవిడెన్స్ తీసుకోటానికి జిల్లాలు పర్యటన చేసినపుడు ఇప్పుడు గౌరవసభ్యులుగా ఉన్నవారు చెప్పిన అభిప్రాయాలకు, ఇప్పుడు వారిక్కడ చెబుతున్న అభిప్రాయాలకు చాలా వ్యత్యాసము కనబడుతున్నది. కొందరు తర్డ్‌ఫైనాన్స్ కమీషన్ రిపోర్టులో కొంత యాబ్‌స్ట్రాక్ట్ తమవాదనకు అనుకూలంగా ఉన్నది చదివారు. ఆ రిపోర్టులోనే ఇంకా టాక్సెస్ పెంచవలసిన అవసరము ఉన్నదని వారు వ్రాసినారు. ప్రభుత్వం రైతులపై రాళ్లు, గుమ్మడికాయలు వేస్తున్నదని కొందరు అన్నారు. వాళ్లపై రాళ్లుగాని, గుమ్మడికాయలుగాని వేసే ఉద్దేశ్యం యీ ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వంలో ఉన్నవారు ఎక్కడనుండో ఊడిపడినవారు కారు; విదేశాలనుండి వచ్చినవారు కారు. ప్రభుత్వంలో ఉన్నవారు గ్రామ గ్రామాలనుండి వచ్చినవారు; గ్రామాలయొక్క పరిస్థితులు, వ్యవసాయ పరిస్థితులు తెలిసినవారు. గ్రామాలలో వ్యవసాయ పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి? ఏ ప్రాంతంలో ఏవిధంగా భూములు ఉన్నవి? వ్యవసాయ ఖర్చులు ఎక్కడ ఏవిధంగా ఉన్నవి? 20 సంవత్సరాల క్రితం భూముల పరిస్థితి ఏవిధంగా ఉండినది, ఇప్పుడెలాఉండినది, వాటి విలువ ఏ

తీరుగా పెరిగింది, వాటి పరిస్థితి ఏ తీరుగా మెరుగైంది, గ్రామీణ ప్రజలకు సౌకర్యాలు యీ పది, పదిహేను సంవత్సరాలలో ప్రభుత్వం ఎంతవరకు చేయ గలిగింది ? ఆ సౌకర్యాలు చేసినందువల్ల ఉత్పత్తి పెరిగిందా, లేదా ?—అన్నది మనమందరం సుదీర్ఘంగా ఆలోచించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది. ఫర్టిలిటీ ఆఫ్ సాయిల్, క్లాసిఫికేషన్ ఆఫ్ సోర్సెస్—అవన్నీ దృష్టిలో పెట్టుకోకుండా నూటికి నూరుపాళ్లు శిస్తు పెంచిందని, పదవఎక్కం ఒక్కటే ఇక చదువుకోవలసివస్తుందని (శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్యగారు విమర్శించారు. ఈ బిల్లువల్ల ఏవైనా చిక్కులు, లోపాలు ఏర్పడేటట్లుఉంటే, వాటి నివారణకు తగు నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వవచ్చునుగాని, ఊరికే విమర్శకొరకే విమర్శించి నందువలన వచ్చే ఫలితం ఏమీ ఉండదు. మనమందరం బాధ్యత గలవారము. ఈ బిల్లు పాస్ చేసి అమలులోకి తెచ్చినపుడు, దాని మంచిచెడులు మనందరిపైన ఆధారపడిఉంటుంది. ఈ బిల్లు వల్ల వచ్చే ఆదాయం—డబ్బు ముఖ్యమంత్రిగారి జేబులోకి పోయేదికాదు. మన ప్రజలకు వినియోగించటానికి, మన గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోటానికి, మన ప్రణాళికలను అసలు జరపటానికి ఆ డబ్బును ఉపయోగించుకోబోతున్నాము. ఈ శిస్తు హెచ్చింపు జరుగుతున్నది ఒక్క మన రాష్ట్రంలోనే కాదు; ఇతర రాష్ట్రాలలో కూడ జరుగు తున్నది. ప్రతి రాష్ట్రంలోను కూడ యీ టాక్సేషన్ మెజర్స్ అములుజరుపు తున్నారు. ప్రతిపక్షనాయకులు కొన్ని అంకెలు—వారి వాదనకు అనుకూలంగా ఉన్నవి—చూపించారు. నేను చెప్పిన అంకెల విషయం వారు సెలవివ్వలేదు. ఈ బిల్లు సెలక్టు కమిటీ ముందుకు వెళ్లినపుడు, అక్కడ సుదీర్ఘంగా ఆలోచించుకో వచ్చును. రైతులపైన భారం ఏ తీరుగా పడుతుంది ? నిజంగా యీ బరువు వారు మోయగలుగుతారా, లేదా ?— మొదలైన అంశాలన్నీ అక్కడ ఆలో చించటానికి అవకాశం ఉంటుంది. దీనిని ఏదో తొందరగా తీసుకువచ్చి, ఇవాళే పాస్‌చేసి ప్రజలపై రుద్దాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎన్నడూలేదని మనవి చేస్తున్నాను. ప్రొడక్టివిటీ ఆఫ్ ది సాయిల్; భూముల ధరలు యీ రెండు డికేడ్స్‌లో పెరిగినవా లేదా అన్నది ఆలోచించాలి. లాండ్ వేల్యూ పెరిగిందా లేదా అన్నది ఆలోచించాలి. "ఆ పరిసరప్రాంతాలలోని వ్యక్తులవల్ల లాండ్ వేల్యూపెరిగితే పెరిగిఉండవచ్చును; కాని, ఉత్పత్తి, రైతులకు వచ్చే నికరాదాయం మాత్రం పెరగలేదు'' అని చెప్పిన సభ్యులు కొందరు ఉన్నారు. సీలింగ్ బిల్లు సాక్ష్యసేకరణకు జిల్లాలు పర్యటించినపుడు అక్కడి ప్రజలు ఇచ్చిన సాక్ష్యాలు ఉన్నవి. అప్పటి గౌరవసభ్యులు తెల్పిన అభిప్రాయాలు ఉన్నవి. కొన్నిచోట్ల ఎకరానికి 1,000 రు. ఆదాయం వస్తున్న పరిస్థితి కూడ ఉన్నట్లు ఆనాడు గౌరవసభ్యులు చెప్పినారు. అందువల్ల సీలింగ్ తగ్గించాలని కూడ చెప్పినారు. ఎకరానికి 300, 450 రు. లు నికరాదాయం వస్తుంది; ఖర్చులు 100 రు. లు మాత్రమే అవుతాయి; ఆదాయంలో 4 వ వంతు మాత్రమే ఖర్చులవు తాయి అని ఆనాడు సాక్ష్యాలు ఇవ్వబడినవి. ఎకరం ఒక్కంటికి 250 రు. లు నికరాదాయం వస్తుందనుకొంటే, ఇప్పుడు శిస్తు పెంచిన తర్వాత కూడ భూమి శిస్తు 1/15 కన్నా హెచ్చుకాలేదు. రానురాను భూముల్లో బలంలేకుండా

పోతున్నది, భూమి సారం గాలికి కొట్టుకుపోతున్నదో ఏమోగాని, భూములింకా బీద భూములు అవుతున్నాయి; ఉత్పత్తి మాత్రం పెరగటం లేదు—అని చెప్పిన వారుకూడ ఉన్నారు.

Fertility of the soil ను improve చేసుకోడానికి ప్రభుత్వం measures తీసుకుంటూనే ఉన్నది; రైతులు బాగా శ్రమపడుతున్నారు. ఇతర రాష్ట్రాలకంటె మన రాష్ట్రంలో రైతులు బాగా వ్యవసాయం చేస్తారు. బాగా పంటలు పండి స్తారు అని ప్రతీతి కూడ ఉన్నది. Soil erosion కాకుండా వేరే ఎన్నో schemes, afforestation మొదలైనవన్నీ అమలులోకి తీసుకొని రావడానికి ప్రయత్నం చేసుకుంటూనే ఉన్నాము. fertility of the soil ను improve చేయాలి. soil erosionవల్ల భూమిబలం లేకుండా పోతోంది. దీనిని ఏ తీరుగా అరికట్టాలో, ఆ విధంగా ప్రయత్నం చేస్తూనే ఉన్నాము. వర్షాలు అధికం అయినప్పుడు erosion ఉంటుంది. అయినప్పటికీ modern methods of agriculture, fertilizers యొక్క ఉపయోగం, విద్యుచ్ఛక్తి సరఫరా, రోడ్డు రవాణా సౌకర్యాలు, marketing facilities మొదలైనవన్నీ ఎక్కువ అయినాయి. 5 సంవత్సరాలు 10 సంవత్సరాల క్రితం రైతులకు ఎంత అప్పు యిచ్చారు. ఇప్పుడు ఎంత యిస్తున్నది అనేది చూస్తే చాల హెచ్చుగా యిస్తున్నదని తెలుస్తున్నది. ఎన్నో సౌకర్యాలు రైతుకు కలుగుతున్నాయనేది ఒప్పుకోక తప్పదు. Resources ఎక్కువ ఉన్నట్లయితే యింక హెచ్చుగా సౌకర్యం చేయడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యమేగాని ప్రభుత్వం ఈ డబ్బు తీసుకొని ఎక్కడికో పంపించాలనే ఉద్దేశ్యము కాదు. కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చే రాబడిలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మధ్య దామాషా సరిగా లేదు. Income వచ్చే resources అన్నీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్నది. Income లేని resources అన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చినవని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంనుంచి మనకు contribution ఉండనే ఉన్నది. Income వచ్చే resources అన్నీ కేంద్ర ప్రభుత్వం తీసుకొన్నప్పుడు మా హక్కును మా బాధ్యతను వదలిపెట్టి చప్పుడు చేయకుండా కూర్చోడంలేదు. ఇది మా హక్కు, మా రాష్ట్రానికి ఈ సౌకర్యం కావాలి, మా వాటా యింత రావాలని ఎప్పటికప్పుడు కొట్లాడుతూనే ఉన్నారు. మనకు రావలసిన వాటాను రాబట్టడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. పంపిణీ జరిగేటప్పుడు ఏ రాష్ట్రానికి ఏ దామాషా ప్రకారం రావాలో, ఏ నిష్పత్తి ప్రకారం రావలసి ఉంటుందో ఆ విధంగా రాబట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వంకూడ పరాయి ప్రభుత్వం కాదు. అది తీసుకున్నప్పటికీ ఒక నిష్పత్తి ప్రకారం తిరిగి మనకు వస్తూనే ఉంటుంది. Additional Wet Assessment Bill సందర్భంలో గౌరవ సభ్యులు మాట్లాడిన వాటన్నిటికి యివ్వాళ్టి రోజున నేను పూర్తిగా సమాధానం యివ్వగలను. Vague charges ఏవో పెట్టి తిట్టడానికి మేము ఇక్కడకు వచ్చి నామని ఈ విధంగా మాట్లాడి walk out చేస్తాము, ప్రజలను రెచ్చగొడతాము అనే విధంగా చెప్పడం న్యాయంకాదు. మనం అందరం బాధ్యతగలవాళ్ళం. అందరము ప్రజా ప్రతినిధులము. మనమందరం ఒకచోట కూర్చుని ఆలోచించు కోవాలి. ఏమైనా లోపాలు ఉంటే సవరించుకోడానికి అవకాశం ఉంటుందనే

Select Committee కి పంపించుకుంటున్నాము. వాటిని బాగా దీర్ఘంగా చర్చించు కోవాలి. బాగా లోతుకుపోయి చర్చించుకోవాలి. శక్తిలేనివాళ్ళపై హెచ్చుగా భారాన్ని మోపకూడదు అని విచారించుకోడానికే Select Committee కి పంపించుకుంటున్నాం. బాగా ఆలోచించుకొని ఏ ప్రాంతంలో ఏ రైతుపై ఏ విధంగా భారం మోపవలసి ఉంటుందో ఆ విధంగా మోపడానికి ప్రభుత్వం సాను భూతితో పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను. ఇది ఏదో పెద్ద రైతులకు ఉపయో గించింది. చిన్న రైతులకు ఉపయోగించలేదు అని చాలమంది గౌరవ సభ్యులు చెప్పారు. ఇది persons మీద tax కాదు. It is only a tax on the land but not on the persons. జమీందారులు, జాగీర్‌దారులు పోయినారు. హెచ్చుగా భూములు ఉన్నవాళ్ళందరిని తీసివేయడానికి ప్రభుత్వం ఏమి చేయలేదు అన్నారు. భూములు హెచ్చుగా ఉన్నవాళ్ళకు తగ్గించడానికి ఎన్నో enactments తీసుకు వచ్చి ceiling bill తీసుకువచ్చి, ఆ విధంగా ఆస్తులను తగ్గించడానికి కఠినమైన చర్యలు తీసుకున్న సంగతి సభవారందరికి తెలిసినదే. ఉన్నవాళ్ళకు కల్పిం చాలి లేనివాళ్ళకు లేకుండా చేయాలనే ఉద్దేశ్యం కాదు. కొంతమంది బాధ్యతగల సభ్యులు రైతులను భూములనుంచి బేదఖలు చేయడానికి ఈ బిల్లు ఉన్నదని చెప్పారు. బేదఖలు చేస్తే పట్టాలు ఎవరికి యివ్వాలో చెప్పండి. ఎల్లయ్య పట్టా పుల్లయ్యకు యిచ్చినట్లయితే ప్రభుత్వానికి ఏమి లాభం వస్తుంది ? ప్రభుత్వానికి కావలసింది, ఉత్పత్తి పెరగాలి. భూములు సారవంతం కావాలి. బాగా పం టలు పండాలి. బాగా తోటలు వేసుకోవాలి. ఫలపుష్పాదులు బాగా పండిం చాలి. సంపద పెరగాలి. గ్రామీణ ప్రాంతాలన్నీ అభివృద్ధి కావాలి. రైతు లందరికి సౌకర్యాలు కలగాలి. Per capita income పెరగాలి. దరిద్రం లేకుండా పోవాలి అనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ముందంజవేసి ప్రణాళికలు వగైరాలను ఏర్పాటు చేసినది. ప్రణాళికలే అవసరం లేదని చెప్పిన వారుకూడ ఉన్నారు. ప్రణాళికలు అవసరం లేకుంటే lopsided development, శక్తి ఉన్నవాడికే జరుగుతూ ఉంటుంది. ప్రథమ ప్రణాళిక రెండవ ప్రణాళిక మూడవ ప్రణాళిక పోల్చి చూసుకుని స్వతంత్రం వచ్చిన తరువాత ఈ 15 సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో అన్నిరంగాలలో అభివృద్ధి అయినాయాలేదా అన్న విషయం ఒకసారి సమీక్షించుకోవాలి. ఉపన్యాసాలలో విమర్శనా పూర్వకంగా చెప్పినంత మాత్రాన లాభంలేదు. ఈ 15 సంవత్సరాలలో వ్యవసాయ రంగంలోకాని, విద్యలోకాని, వైద్య సౌకర్యాలలోగాని, రోడ్డురవాణా సౌకర్యాలలోగాని సుదీర్ఘంగా పరిశీలనచేసి, తుణ్ణంగా ఆలోచన చేసినప్పుడు మనం విచారపడవలసిన అవసరం ఏమి లేదు. మనం సక్రమంగా ముందుకు వెడుతున్నాము. అప్పు డప్పుడు natural calamities వల్ల అవాంతరాలు జరిగితే జరగవచ్చు. కాని మనం జాగ్రత్తగానే ముందుకు వెడుతున్నాం. విచార పడవలసిన అవసరం లేదు అని మన అంతరాత్మే మనకు చెపుతుంది. నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఈ విధంగా ఆలోచన చేసినప్పుడు యిది retrograde legislation కాదు, Taxation is essential in a developing economy. That procedure we should follow. Otherwise, our plans will come to a close. వీటన్నిటిని

ఆలోచన చేసుకొనే, ఈ బిల్లు తీసుకు రావడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో ఆంధ్ర ప్రాంతంలో ఉన్న వ్యత్యాసాన్ని నేను యిదివరకే మనవి చేశాను. 100% increase అని మనం వేసుకొన్నప్పుడు maximum అని minimum అని పెట్టినాము అని కూడ యిదివరకే చెప్పినాను. తెలంగాణా ప్రాంతంలో assured water resources లేనిచోట హెచ్చుగా ఉన్న చోట తగ్గించినాము. ఇదివరకు 22, 21, 18 రూపాయలు ఉన్నవి 15 రూపాయలకు దిగుతున్నాయి. ఈ విధంగా హెచ్చుగా ఉన్నవి తగ్గుతున్నాయనేది ప్రతిపక్షం నుంచి గాని, స్వపక్షం నుంచి గాని ఒక్కరూ చెప్పలేదు. ఎక్కడైతే అవకాశం ఉన్నదో అక్కడ హెచ్చు అవుతున్నది, 100% increase అని చెబితే, దానితో బెంగపడ్డారు. 100% increase ఉన్నమాట వాస్తవమే. కొన్ని ప్రాంతాలలో 100% increase అవుతూనే ఉన్నది. కర్నూలులో ఉన్నప్పుడు legislation ద్వారా 37½% increase చేసుకున్నాము. మిగతా 62½% ఆ basic rates పైనే ఏర్పాటు చేసుకుంటున్నాము. 100% increase అనేది delta areas లో కాను అని నేను స్పష్టంగా మనవి చేశాను. అదేవిధంగా dry lands విషయంలో మనం ఏర్పాటు చేసుకున్నాము. కనీసం ఒక రూపాయి ఏర్పాటు చేస్తే బాగుంటుంది. దానికి కారణం ఏమిటో స్పష్టం చేశాను. ఈ విధంగా assured water supply ఎక్కడైతే ఉన్నదో అక్కడ కనిష్ట పరిమితి రు. 20 గరిష్ట పరిమితి రు. 28 లు levy చేయడానికి దీనిలో ఉద్దేశించబడింది.

శ్రీ టి. నాగిరెడ్డి:— వారు ఉపన్యాసం ప్రారంభించినప్పుడే అడిగాను. రాయలసీమ ప్రాంతంలో అనంతపురం జిల్లాలో ఎంత ఎక్కువ అవుతుందో లెక్క వేశారా? అని. నా లెక్క ప్రకారం ఆరింతలు ఎక్కువ అవుతుందని నేను చెప్పదలచుకొన్నాను. కనీసం ఒక్క జిల్లా సంగతి అయినా చెప్పవద్దా. మాకు వ్రాసి యివ్వకపోతే యివ్వకపోయిరి. మేము అడిగినప్పుడు చెప్పాలికదా?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి:— వివరాలు కావలిస్తే సెలక్టు కమిటీలో సంపూర్ణంగా సమర్పించబడతాయి.

శ్రీ టి. నాగిరెడ్డి:— ఆరింతలు పెరిగిందనే విషయం వాస్తవం గనుక వారు 'కాదు' అని చెప్పలేరు.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:— అవునో, కాదో మనం పూర్తి వివరాలు పరిశీలించిన తరువాత ఆలోచిస్తే తెలుస్తుంది. I would request that there should be no interruption because I did not interrupt the Members when they were speaking. After my speech they can ask questions. The Select Committee stage is also there and we can consider all those things in detail there.

Sri Pillalamarri Venkateswarlu :— He has got the figures and he can give them.

Mr. Speaker :— Let there be no interruptions please.

Sri N. Ramachandra Reddy :— If interruptions are there, the thought and sequence are lost. I would therefore request the hon. Members not to interrupt. I do not think that is the purpose of their interruption.

అధ్యక్షా, గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు కాంగ్రెసువారే కాంగ్రెసు సిద్ధాంతాలను మరచిపోయారని చెప్పారు. కాంగ్రెసువారు కాంగ్రెసు సిద్ధాంతాలను ఏమాత్రం మరచిపోలేదని మనవి చేస్తున్నాను. ఏ పరిస్థితులలో ఏవిధంగా చేయాలి, ఎట్లా వ్యవహరించాలి అనే విషయాలు ఎప్పటికప్పుడు రాష్ట్రంలోనే గాక, కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలుకూడ ఆదేశాలు యిస్తూవుంటారు. ఆవిధంగానే, ఆ సిద్ధాంతాలమీదనే కాంగ్రెసు ప్రభుత్వం వ్యవహరిస్తుందని మనవి చేస్తున్నాను. దీనితో సంబంధంలేని విషయాలుకూడ వారు కొన్ని చెప్పారు. అడ్మినిస్ట్రేషన్ టాప్ హెవీ అయిపోయిందన్నారు. దుబారా ఎక్కువ అయిపోయిందన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆలోచిస్తూ, తగు చర్యలు, కొంతవరకు తీసుకుంటూనే వున్నది. ఆనాడు కరాచీ కాంగ్రెసులోగాని, ఫైజపూర్ కాంగ్రెసులోగాని అధికారులకు 500 రూపాయలకంటె ఎక్కువ వేతనము ఉండగూడదని నిర్ణయించారుగదా, ఇప్పుడు రెండు మూడు వేల రూపాయలవరకు ఎందుకు యిస్తున్నారు, యిది కాంగ్రెసు సిద్ధాంతాలనే అనుసరించకపోవడం కాదా? అన్నారు. దీనికి ఏమి సమాధానం చెప్పాలో నాకు అర్థం కావడంలేదు. ఆనాటి పరిస్థితులను, యీనాటి పరిస్థితులను ఒకేవిధంగా తూచి గౌరవసభ్యులు మాట్లాడటం నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ఎంతో అనుభవము కలిగిన ఐ. సి. ఎస్. ఆఫీసర్లు మనకున్నారు; అనేక విషయాలలో నిపుణులైనవారున్నారు. వారందరి సర్వీసెస్ మనం ఉపయోగించుకోవాలంటే మారిన పరిస్థితులననుగుణంగా వారికి సౌకర్యాలు కలిగించవలసిన అవసరముంటుంది. ఆ విధంగా మన రాష్ట్రం యింకా ముందుకు వెళ్ళడానికి వారిని ఉపయోగించుకోవాలి. అంతేగాని, యిది కాంగ్రెసు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం కాదని తెలియజేస్తున్నాను. మా పాలసీలో ఏమీ మార్పులేదు. మారిన పరిస్థితులకు అనుగుణంగామాత్రం చేయవలసి వస్తున్నదని మనవి చేస్తున్నాను. ఈ సమయములో అగ్రికల్చర్ ఇన్‌కంలో వచ్చిన తేడాలనుకూడా తాము గమనించాలి. 1952-53 లో 393 కోట్ల రూపాయలుంటే 1960-61 నాటికి అది 594 కోట్లకు పెరిగింది. **The increase in the cost of cultivation is only 38% whereas the production increased by 50%.** ఈ విషయాన్నికూడా తాము దృష్టిలోకి తీసుకోవాలి. తరువాత లాండ్ వాల్యూ గూర్చి చెప్పారు. కొన్ని ప్రాంతాలలో లాండ్ వాల్యూ పదింతలు పదకొండింతలు కూడా పెరిగిన పరిస్థితి వుంది. కొన్నిచోట్ల పెరగకపోతే పెరగకపోయి వుండవచ్చు. ఆ దామాషా ప్రకారం ఎక్కడెక్కడ అవసరముంటుందో అక్కడ టాక్స్ తీసుకొనడానికి అవకాశం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి :—కాపిటల్ గెయిన్ టాక్స్‌ను పార్లమెంటులో రద్దు చేశారనే విషయం మంత్రిగారికి తెలుసుననుకుంటాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—నేను అది కాదనడంలేదు. సీలింగు నిర్ణయం సందర్భంలో సెలెక్టు కమిటీ ఆంధ్రదేశమంతటా పర్యటించింది. వెట్ లాండ్స్‌లో (సి. డి. క్లాసెస్‌లో) నికరాదాయం 400 రూపాయలవరకు వస్తున్నదని, అందులో 100-150 రూపాయలవరకు ఖర్చులక్రింద పోతాయని వారు చెప్పారు. **So the**

incidence of taxation according to the new proposals is only 1/15 or even 1/20 of the net income. ఇంకొక విషయాన్ని కూడా చెప్పారు. వెయ్యి రూపాయిలు సంపాదించే ఉద్యోగి 600 రూపాయిలకంటె హెచ్చుగా ఇన్కం టాక్సు కడుతున్నారు. ఇందులో గ్రాస్ ఇన్కం, నెట్ ఇన్కం గూర్చి లోతుగా ఆలోచించి ఒక నిర్ణయానికి రావడానికి అవకాశముంటుంది. ప్రతిపక్షంనుండి చర్చలో పాల్గొన్న సభ్యులు గ్రేడెడ్ టాక్సు విధించమని సూచించారు. ఇందులోని సాధకబాధకాలనుగూర్చి నేను ఇదివరకు మనవిచేశాను. ఇది చూడడానికి బాగానే వుంటుంది. కాని, ఆచరణలోమాత్రం దీనికి సంబంధించి ఎన్నో చిక్కులున్నాయి. పంజాబులో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాలలో దీనిని ప్రారంభించారు. వారి నుండి సమాచారాన్ని సేకరించవచ్చు. అయితే వారు దానిని తక్కిన జిల్లాలకు విస్తృతపరచడానికి ఇంకా ప్రయత్నించలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— పంజాబులో try చేసినది sliding scale. That is different from graded tax.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—మనం యిక్కడ surcharge వేసుకున్నాము. దీనిని village officers ఏ విధంగా mis-appropriate చేయడానికి ప్రయత్నించారో, రైతులకు ఎన్ని చిక్కులు వచ్చాయో, ఎన్ని అనర్థకాలు వచ్చాయో అనుభవంలోకి వచ్చింది. రైతుకు ఒకవిధమైన పైపోతరి - నాకు యింత భూమి వుంది, నేను యింత చెల్లించాలి అనేది వున్నప్పుడు ఆ విధంగా చేయడానికి అవకాశం వుంటుంది. Graded taxation principle బాగానే కనుపించినా అమల్లో పెట్టాలంటే చిక్కులు వస్తాయి. వావిలాల గోపాల కృష్ణయ్యగారు యిదొక కొత్త taxation; యిదివరకే చాలా taxes వున్నాయన్నారు. 7 కోట్లనుంచి 12 కోట్లు అయినదని వారు చెప్పారు. మరి యీ 5 కోట్ల రూపాయలు ఎప్పుడు, ఎక్కడ హెచ్చు అయినదో వారే చెప్పాలి. ఏ taxation measure తెచ్చినా సభముందుకు వస్తుంది. సభ్యులెంతమంది మారినా గోపాలకృష్ణయ్యగారు మట్టుకు యిక్కడ వుంటూనేవున్నారు. వారిని కాదని ముందుకు పోవడానికి అవకాశం లేదనే సంగతి వారికే తెలుసు. srucharge తీసేసినా, కమర్షియల్ క్రాప్స్‌మీద tax తీసేసినా $1\frac{1}{2}$ కోట్లు పోతోంది. 5 కోట్ల రూపాయలు ఎక్కడ వేశామో, ఎక్కడా కనుపించడం లేదు. వేసిన మాట వాస్తవం కాదు కాబట్టి కనుపించడంలేదు. మిసిలేనియస్ రెవిన్యూ కొంత కనుపించవచ్చు, బకాయిలు కూడా కలుపుకుంటే 12 కోట్లు కనుపించవచ్చు కాని - it is not a taxation; it is not an enactment and no legislation was undertaken to that effect. 5 కోట్ల రూపాయల tax యింత వరకు వేయడం జరగలేదు. New taxation measure యిప్పుడు తెచ్చుకుంటున్నాము. వ్యత్యాసాలను తీసేస్తూ యీ enactment ను అములులో పెట్టుకోవాలంటే వున్న యిబ్బందులను తొలగించుకోడానికి యీ విధంగా చేయడం జరిగింది. ఉభయ ప్రాంతాలలోని వ్యత్యాసాలను తొలగించడానికి యీ బిల్లు వుపకరిస్తుంది. 100% increase అంటున్నారు, కొన్ని ప్రాంతాలలో 100% increase అయితే కావచ్చు, కాని కొన్ని ప్రాంతాలలో తగ్గడానికి అవకాశ

మున్నది. కొన్నిచోట్ల 20%, 30%, 40% కంటె హెచ్చు కాదు. మనం minimum, maximum ఏర్పాటు చేసుకున్నాము. మొదటితరం అయితే యింత, రెండవ తరం అయితే యింత అని కూడా వున్నది. గోదావరి డెల్టా మున్నగు ప్రాంతాలలోని భూములు ఆ స్థాయిలోనే వున్నాయా, improve అయినాయా అనే విషయం కూడా ఆలోచించుకోవాలి. ఆ భూములు అదే స్థాయిలో లేవు. పూర్వం tail end గా వున్న భూములు water source కు దగ్గరగా వచ్చిన పరిస్థితులు లేకపోలేదు. Settlements, resettlements ఎప్పుడయ్యాయో కూడా గమనించాలి. Classification of source ఎప్పుడయినదో, దానిని సరిచేసుకోవాలంటే కూడా అందరూ ఒప్పుకుంటారు. Real classification కావాలంటే మొత్తం భూములకు resettlement చేయాలని చెప్పుకుంటే కూడా తప్పు లేదు. కాని అది సాధ్యమా అనేది ఆలోచించినప్పుడు చాలా కాలం పట్టుతుంది, యిప్పుడు సాధ్యం కాదనిపిస్తోంది. Settlement జరిగినప్పుడల్లా తప్పకుండా taxation ఎక్కువ చేయాలని కాదుగాని, taxes తప్పకుండా పెంచుకోడం జరుగుతుంది. ఒక నిర్ధారణ అయితే మాత్రం లేదు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు, సుందరయ్యగారు అనంతరామన కమిటీ రిపోర్టులో పెంచాలని ఎక్కడవుంది అన్నారు There is need for upward revision అని Taxation Enquiry Commission వారుగాని, అనంతరామన్ కమిటీగాని, సుబ్రహ్మణ్యం కమిటీగాని చెప్పారు. Third Finance Commission వారు కూడా యీ విధంగా చెప్పారు. ఆ extract చదువుతాను.

"A similar situation obtains in the field of taxation and considerable disparities exist in the fields of land revenue, sales-tax, motor vehicles tax, etc. Though it is generally accepted that the rural sector could make a greater contribution to national economy, there is an understandable reluctance to revise even the rates of land revenue in operation, even when they have not been revised in the last 30 to 60 years."

ప్రసాదుగారు మాట్లాడుతూ ఉభయప్రాంతాలలో real disparity లేదని అనంతరామన్ కమిటీవారు చెప్పారన్నారు. నేనుకూడా అదే మనవి చేస్తున్నాను. వారితో నేనుకూడా ఏకీభవిస్తున్నాను. Dry lands కు సంబంధించి వ్యత్యాసం లేదు. Wet lands కు సంబంధించే వ్యత్యాసం వుందన్నాను. Dry lands కు సంబంధించి వ్యత్యాసం లేదని అనంతరామన్ కమిటీవారు రిపోర్టు యిచ్చారు. ఈ విషయం నేనుకూడా మొదటనే చెప్పాను. Wet lands కు సంబంధించి చాలా తేడా వున్నది. తెలంగాణ ప్రాంతంలో చిన్న చిన్న కుంటల నుంచి హెచ్చు land revenue వసూలు చేయబడుతున్నది. ఆంధ్రప్రాంతంలో తక్కువగా వున్నది. వీటిని rationalise చేసి ఎట్లా సమన్వయం చేయాలో చెప్పడ జరిగింది. కాని అనంతరామన్ కమిటీ రిపోర్టులో లేదని నేను చెప్పలేదు. సుందరయ్యగారు వారి భాషణలో కొన్ని figures యిచ్చారు. ఎకరం ఒక్కంటికి ఎక్కువలో ఎక్కువ ఎంత పండుతుందో, cost of cultivation ఎంత అవుతుందో చెప్పారు, 15, 16 రూ॥లు అవుతుందని చెప్పారు. ఈ figures నేను యిది

వరకే చెప్పాను. Ceilings Bill వచ్చిన సందర్భములో వారిచ్చిన figures కు యిప్పుడిచ్చిన figures కు సందర్భం కుదరదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:— ఆ నాడు చెప్పిన figures ఏమిటో కూడ చెబితే బాగుంటుంది.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:— సుందరయ్యగారు సెలక్టు కమిటీలో వుంటారు. అప్పుడు చెబుతాము. Alternative figures అన్నీ tap చేయలేదని వారన్నారు. ఏ విధంగా ఎంతవరకు tap చేయాలో చేయడానికి ప్రయత్నం చేస్తూనే వున్నాము. Motor Vehicles taxation, sales tax మున్నగునవి ఆలోచనలో వున్నాయని ఆర్థిక మంత్రి గారు వారి భాషణలో చెప్పారు. మిగతా sources ను tap చేయకుండా కేవలం రైతుల మీదనే యీ భారం వేయాలనే వుద్దేశం ప్రభుత్వానికి లేదు. Direct taxation, indirect taxation తప్పకుండా వేయడం జరుగుతుంది. హైదరాబాదుకు చెందిన 7, 8 మంది తప్ప ఈ సభలో చాల మంది గ్రామాల నుంచి వచ్చినవారే. అందరికీ వ్యవసాయమే వృత్తిగా వుంటుంది. అందువల్ల వారిపై వారే ఏరుకోవాలనే అభిప్రాయం లేదు. మన resources ను augment చేసుకోడానికి, financial stability రావడానికి, plan schemes కొనసాగించడానికి ఉపకరించే విధంగా పన్నులు వేసుకోవాలి. ఇతర వస్తువులపై కూడ పన్నులు తప్పకుండా వేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అయితే మునిసిపాలిటీలలో ఇపుడు ఏ విధంగా పన్నులు వేస్తున్నారని ఆలోచనచేస్తే ఇప్పటికే House tax చేసుకుంటూనే ఉన్నాం. స్థిమితంగా కూర్చోలేము. ఇండ్లపై వచ్చే పెరుగుదలను బట్టి 5-10 సంవత్సరాలకు రివైజ్ చేసుకుంటూనే ఉన్నాము. House taxes కూడా పెరుగుతూనే ఉన్నాయి. స్థిమితంగా కూర్చోలేదు. మిగతా వాటిని వదలి పెడుతున్నారు, ఈ ఒక్క source పట్టుతున్నారంటే అది న్యాయం కాదని మనవి చేస్తున్నాను. Graded Taxation గురించి చెబుతూరు 150 లు కంటె హెచ్చుగాఉన్న వారిపై వేయాలి. అంతకు తక్కువ కట్టే వారిపై వేయకూడదని చెప్పారు. దానికి వేరే accounts maintain చేయాలి. Cost of clultivation తీసుకుంటే ఈనాడు ఇచ్చిన దానికి రేపటికి సరిపోవడంలేదు. Production ఎంత తేలుతుందంటే సభ్యులలోనే భిన్నాభిప్రాయాలున్నాయి. Accounting లోని cumbersome procedure వల్ల చిక్కులు వస్తూంటాయి. సర్ చార్జి విషయంలో వచ్చే చిక్కులను మనం చూస్తూనే ఉన్నాము. ఇతర రాష్ట్రాల అనుభవం కూడా మనం చూస్తున్నాము. అందుచేత దీనిని immediate గా ఆలోచించడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను. చాలా మంది సభ్యులు ఎందుకు ఈ ఆలోచన, ప్రోహిబిషన్ తీసివేస్తే బాగుంటుంది కదా అన్నారు. సుందరయ్య గారు కూడా అన్నారు. ఈ విషయాలలో మా convictions మా కున్నాయి: మీ convictions మీకున్నాయి. మా అభిప్రాయాలు కాని వారి అభిప్రాయాలు కాని ఉపన్యాసాలవల్ల మారేదిలేదు. మా అభిప్రాయాలు మాకు ఉన్నాయి. అటువంటప్పుడు దానిపై controversy లోనికి వెళ్ళడం భావ్యం కాదను

కుంటాను. ప్రొహిబిషన్ scrap చేయడంవల్ల వచ్చే ఆదాయంతో పన్నులు వేయకుండా సరిపోతుందని సుందరయ్య గారు వారి అభిప్రాయాలు ప్రకారంచెప్పారు. కాని ఆ ప్రకారం pursue చేయాలంటే ప్రభుత్వానికి చాలా చిక్కులున్నాయని మనవి చేస్తున్నాను. ప్రివీపర్సుల విషయం కూడా మనవి చేసారు. జాగీర్దారులను జమీందారులకు వీరందరికి ఎందుకు compensation ఇవ్వాలి, రైతులపై పన్నులు ఎందుకు వేయాలి అని చెప్పడం చూడడానికి బాగానే ఉంది. హైదరాబాదులో జాగీర్దారీలు, జమీందారీలు, పాయగాలు, ఇజారాలు, మఖ్తాలు, cash grants ఎన్నో రకాలు వుండేవి. స్వతంత్రం వచ్చిన తరువాత కాంగ్రెసు ప్రభుత్వాలు వెనువెంటనే వాటిని రద్దు చేయడానికి చర్య తీసుకుని ఏ తీరుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య middle men లేకుండా చేసినారో తమకు తెలిసినదే. వారికి ఎందుకు compensation ఇవ్వాలంటే మరల అభిప్రాయ భేదం ఉత్పన్నం అవుతుంది. వారు ఏ నాటినుంచో వస్తున్నారు. నేను రివెన్యూ మంత్రిగా వచ్చిన మూడు నెలలలోను రోజూ నా దగ్గరకు వచ్చే వారి సంఖ్య చెప్పలేక పోతున్నాను, widows, ముసలి వారు ఏ నాటినుంచో అనుభవిస్తూ వచ్చిన వారము ఇచ్చిన compensation 10 సంవత్సరాలలో పోయింది, ఆ period expire అయిన తరువాత extension కావాలని చాలా మంది ఆడవాళ్లు, ముసలివాళ్లు, గ్రుడ్డివాళ్లు నా దగ్గరకు వస్తూనే ఉన్నారు. వేరే ఏ source లేకుండా, పని చేయలేకుండా ఉన్నారు. వారు ఈ నాడు. ఎప్పుడూ అలవాటు లేక, ఏ పని చేయలేరు. Legal గా కాక పోయినా humanitarian grounds పై అడుగుతున్నాము అంటున్నారు. మొదటినుంచి ఒక రకమైన జీవితంగడపడానికి అలవాటుపడ్డారు. మంచో చెడ్డో నేను చెప్పడానికి అవకాశం లేదు. వారిస్థితి మనమందరం ఊహించుకోవచ్చును. తరతరాలుగా ఆ సాంప్రదాయాలకు అలవాటుపడ్డవారిని ఏ వృత్తిలోనికి పెట్టడానికి అవకాశం లేదు. ఏ పని చేతకాదు. అభ్యాసం పడ్డవారుకాదు. వీరందరికి ఎదో compensation ఇవ్వాలని కొంతనామకహా periods పెట్టి ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మధ్యవర్తులు ఎవరూలేకుండా చేసారు. ఇప్పుడు compensation, closing stage కు వచ్చింది. ఆ period గడిచి పోయింది. ఇచ్చేది ఇచ్చాం! పోయేది పోయింది! సొంతం ఇచ్చిన తరువాత ఆపేది ఏమిఉంది? ఈ తీరుగా ఉన్నపుడు దానినుంచి ఏదో income వస్తుంది, taxation అక్కడ లేదు అనుకుంటే సందర్భంకాదని మనవి చేస్తున్నాను. మిత్రులు వెంగళరావుగారు బిల్లును సమర్థిస్తూమాట్లాడారు, మూడవప్రణాళిక ముందుకు తీసుకుపోవడానికి taxation అవసరమని చెప్పారు. ఇది unhappy measures అనిచాలా మందిచెప్పారు. పన్నులు పడుతుంటే తప్పకుండా బాధకలుగుతుంది. కేవలం ప్రతి పక్షం వారికే కష్టం తెలుసునని కాదు. రైతులపై రుద్దాలని కాదు. ప్రభుత్వానికి కూడా బాధగానే ఉంది. ఇచ్చేవాడికి వేసేవాడికి మొత్తం సమాజానికే బాధ కలుగుతుంది. కాని వచ్చే generation డెవలప్మెంటు కార్యక్రమాలు కూడా ఆలోచించుకోవాలి. ముందుకు కొనసాగితేనే ప్రభుత్వంతో వ్యవహారాలు సాగుతాయి. ప్రజలకు శ్రేయస్సు కలుగుతుంది.

అభివృద్ధి కార్యక్రమాలు హెచ్చుగా జరుగుతాయి. ఇందులో ప్రీతి ఉంది, వేస్తున్నారు, బాగా రుద్దుతున్నారు అనడం భావ్యం కాదని మనవి చేస్తున్నారు. ప్రతిపక్షాలు ఏ విధంగా భావిస్తున్నారో మేమూ అట్లాగే భావిస్తున్నాము. ప్రణాళికలు కొనసాగించడానికి వారైనా ఇవే చర్యలుకై కొనవలసి ఉంది. ఈ developing economy లో ప్రణాళికా కార్యక్రమాలు ముందుకు కొనసాగాలంటే ఇట్లాగే చేయవలసి ఉంటుంది. రైతులను బాధ పెట్టాలని కాదు. ఇంకా హెచ్చుగా రైతులకు సౌకర్యాలు కలుగ చేయాలి. ఈ రోజున సౌకర్యాలు కలుగజేస్తుంటే ఇంకా 20, 30 సౌకర్యాలు - విద్యుచ్ఛక్తి నీరు అనేక సౌకర్యాలు కలిగించి ఉత్పత్తి పెంచడానికి అవకాశం కలిగించినపుడే వెనుకబడ్డ ప్రాంతాల లోని రైతులు ముందుకు పోవడానికి వీలుంటుంది. సందర్భంకాక పోయినా కొంత మంది మిత్రులు రివెన్యూ కలెక్షన్సు తెచ్చి దీనికి ముడి పెట్టారు. దానికి దీనికి ఏమి సంబంధం? ఇదివరకే రూలు 7½ క్రింద వివరంగా మనవి చేశాను. శ్రీ లచ్చన్నగారి ఉదాహరణ నాదృష్టిలోనికి రాలేదు. ఎదో ఎక్కడనో జరిగితే ప్రభుత్వమే బాధ్యులంటే ఎట్లా? ఎన్నో జరుగుతున్నాయి. ఎగ్జామినేషన్‌లో పిల్లవానికి మార్కులు రాకపోతే విషం త్రాగిచస్తున్నాడు. చచ్చేవారికి ఎవరు బాధ్యులు? చస్తే ఎవరికి సంతోషం కాదు. ఎవరో రివెన్యూ ఇనస్పెక్టరు ఆ తీరుగా చస్తే ప్రభుత్వానికి సానుభూతి ఉంది, రివెన్యూ కలెక్షన్సు చేయమన్నారు కాబట్టి చచ్చిపోయారంటే- ఏ సందర్భంలో చచ్చిపోయాడో! వారు చెప్పినంతవరకే నాకు తెలిసింది తప్ప అంతకు మించి నాకు తెలియదు. కలెక్టరు డబ్బు తన జేబులో పెట్టుకుని వాడి చుట్టూ తిరిగాడట! కలెక్టరు ఆ డబ్బు పుచ్చుకుని దేశమంతా ఎందుకు తిరుగుతాడు, చెప్పండి. రివెన్యూ ఇనస్పెక్టరు ఎక్కడకు పోయినాడని కనుక్కొని ఉండవచ్చు. వాస్తవంగా వారు చెప్పినట్లు జరిగితే ప్రభుత్వానికి తప్పకుండా సానుభూతి ఉంది. అటువంటివి జరగడం శోచనీయం. కాని అలా జరిగి ఉండదని నా మనస్సుకుతోస్తోంది. అయినా ప్రభుత్వం పరిశీలన చేస్తుంది.

శ్రీ జి. లచ్చన్న:—On a point of personal explanation, Sir జరుగకుండా ఉంటుందని నా మనస్సుకు తోస్తుందని మంత్రిగారన్నారు. జరగిందని నేను మనవి చేస్తున్నాను. మంత్రిగారు విచారిస్తే నిజం తెలుస్తుంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అదికూడా నేను చేస్తానని మనవి చేసాను. ఇది వరకే మనవి చేసినట్లు, collections కు దానికి సంబంధం లేదు. తరువాత శ్రీ చలపతిరావుగారు మాట్లాడారు. ప్లానులో ముందుకు పోవాలని వారు అనుభవం గలవారు గనుక చెప్పారు. అలా చెప్పినందుకు వారిపైన కూడ బండలు వేశారు. పట్టణాలలో ఉండేవారికి పల్లెటూర్ల పరిస్థితి తెలియదని విమర్శించారు. మరి, పల్లెటూర్లలో ఉండే మనకు పట్టణాలలో జరిగే వ్యవహారం ఏమి తెలుస్తుంది అనుకోవడం లేదు కాదా. కొద్దిగా శ్రద్ధ చేస్తే తెలుస్తుంది. పల్లెటూరులో ఉండిన వారికి పట్టణాల సమాచారం తెలియదంటే శ్రీ సంజీవరెడ్డి గారు పల్లెటూరి నుండి వచ్చినవారు కనుక వారికి పట్టణాల సమాచారం తెలియ

దంటే న్యాయమా? కొంచెం ఆలోచన చేస్తే మంచీ, చెడ్డా, లోపాలు యివన్నీ వ్యక్తం అవుతూనే ఉంటాయి. తదుపరి "పన్నులు రోగాలు పెయ్యాలి పంటలు కావాలంటే ఎట్లా వస్తాయి?" అని సామెత కూడా చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—పరోక్షముగా పన్నులు నియ్యగా ఉంటాయి.

శ్రీ టి. వి. యస్. చలపతిరావు:—అని పని మాత్రం చేయరు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—రైతుల సమాచారం వారికి పూర్తిగా ఏమీ తెలియకపోతే 5 ఎకరాల కంటే తక్కువ ఉన్న వారిపైన సానుభూతి చూపించాలని ఎట్లా చెప్పగలుగుతారు?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:—వారి సూచన పాటించేటట్లున్నారే?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—No interruption, Sir. శ్రీ వెంకటేశ్వర రావుగారు seasonal condition గురించి sources of irrigation గురించి చెబుతూ వరంగల్లు జిల్లాలో ఉండే ప్రాజెక్టులు, కెనాల్సు బాగులేవని చెప్పారు. వాటిని బాగుచేయించడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రయత్నం చేస్తూనే ఉన్నది. జూలై మొదటి వారంలో చీఫ్ ఇంజనీరుగారు, బోర్డు మెంబరు శ్రీ ఎం. టి. రాజుగారు పోతూనే ఉన్నారు. ఆ channel ను ఏవిధముగా re-model చేస్తే బాగుంటుందో వారికి తెలుసును. ఆ జిల్లా వాడిని కనుక నాకు తెలుసును. బోర్డు మెంబరుతో మాట్లాడాను. ఆ జిల్లాలో రామప్ప, లక్నవరం, గణపవరం చెరువులకు యిదివరకు లోకలైజేషను జరుగలేదు. లోకలైజేషను ఏ తీరుగా చేయించాలి, చానల్సు ఏ తీరుగా re model చేయించాలని తప్పకుండా ఆలోచన చేస్తారు. గౌరవసభ్యులుకూడ ఆ సందర్భంలో వెళ్ళి సూచనలు యిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇంక శ్రీ లక్ష్మీనరసింహారెడ్డిగారు, శ్రీ సంజీవరెడ్డిగారు మాటలాడారు. శ్రీ లక్ష్మీనర సింహారెడ్డిగారు ఒక విషయం చెప్పారు. పంటలు పోయినప్పుడు land revenue రెమిషను యిస్తూనే ఉన్నారు, మిగతా ఖర్చులన్నీ లెక్కకట్టి యిస్తే బాగుంటుందని చెప్పారు. ఖర్చులన్నీ యిస్తే బాగానే ఉంటుంది. రైతులకు నష్టం కాలేదని ఎవరూ అనడంలేదు. కాని ఖర్చులన్నీ కట్టియివ్వడం ఎట్లా సాధ్యం అవుతుంది? పన్నులు వేయకూడదు. నష్టాలను లెక్కకట్టి యివ్వాలి అంటే అది సాధ్యముగాని పని. ఇవ్వాలని ఉద్దేశ్యం ఉన్నప్పటికీ సాధ్యంకాని పని కనుక యివ్వడంలేదు. రిలీఫ్ ఏతీరుగా యివ్వాలో ఆతీరుగా యివ్వాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉన్నది. శ్రీ సంజీవరెడ్డిగారు వ్యవసాయరంగంలో హెచ్చుగా అనుభవం లేకపోయినా కార్మికరంగంలో అనుభవంగలవారు కనుక ప్రభుత్వాన్ని బలపరుస్తూ సక్రమమైన సూచనలు యిచ్చారని మనవిచేస్తున్నాను. శ్రీ రాజగోపాలనాయుడుగారు మాటలాడుతూ resettlement చేస్తే బాగుంటుందన్నారు. Productivity ని బట్టి reclassification of water sources జరగాలని చెప్పారు. పాతరోజులలో ఉన్నవాటిని యీనాటి పరిస్థితులకు అనుగుణంగా సమన్వయం చేసుకోడానికి అవకాశం ఉందని చెప్పారు.

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962 be deferred upto 1967."

The amendment was declared to have been negative

Sri T. Nagi Reddy pressed for a division.

The House divided: Ayes 82. Noes 128. Neutrals: Nil.

The amendment was negatived.

Mr. Speaker :—Sri P. Rajagopala Naidu, Sri Ramachandra Rao Deshpande, Sri T. Nagi Reddy, Sri S. Vemayya and Sri Satyanarayana have given notice of an amendment that the Bill be circulated for eliciting public opinion thereon.

Sri T. Nagi Reddy :—Mr. Speaker, Sir beg to move:

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be circulated for eliciting public opinion thereon".

Mr. Speaker :—Amendment moved.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) :—అధ్యక్షా, ఈ బిల్లు హఠాత్తుగా వచ్చింది. ఈ బిల్లులో ఎన్ని ప్రధానమైన అంశాలు ఉన్నాయో మంత్రిగారికి తెలియదు, మాకు తెలియదు. మంత్రిగారి ఉపన్యాసము వినిన తరువాత కూడా ఇది ఎంత బలమైందో ఎంత బలహీనమైందో, ఏది కూడా తెలియదు. బలమైందని మా అభిప్రాయము. బలహీనమైనవని ఆయన అభిప్రాయము. మా వైపున అవసరమైన సమాచారమంతా ఉన్నది. వారు కూడా ఉన్నదని అంటున్నారుగాని చెప్పలేదు. కాబట్టి దీనిని జాగ్రత్తగా పరిశీలించాలన్నట్లయితే, మాకు ఉన్న అంశలన్నిటినీ ప్రజల ముందుపెట్టి, వారి అభిప్రాయము కూడా తెలుసుకోనవలసి యుంటుంది. ఇది చూడడానికి నాలుగు పేజీలే అయినప్పటికినీ, 15 కోట్లు విలువగలిగినటువంటి బిల్లు ఇది. కనుక దీనిని ప్రజలముందు పెట్టి వారి అభిప్రాయాలను కూడా సేకరించిన తరువాత మరీ అసెంబ్లీలో దీనిని తీసుకువచ్చి, అప్పుడు Select Committee కి పంపించి, పిమ్మట దానిని finalise చేస్తే, అప్పుడు సక్రమముగా ఉంటుంది. ప్రజాభిప్రాయాన్ని సేకరించినట్లు అవుతుంది. సాధారణముగా ఏదైన ప్రధానమైనటువంటి బిల్లు, ఇక్కడగాని పార్లమెంటులోగాని వచ్చినప్పుడు, దానిని public opinion కు పెట్టి ఆ తరువాత అసెంబ్లీలో చర్చించి తరువాత Select Committee వేయడం అనేవి మనము సాంప్రదాయ సిద్ధంగా చేస్తున్నటువంటిది. ఇది సాంప్రదాయ సిద్ధంగా వచ్చినటువంటి ప్రజాస్వామిక పద్ధతి గనుక కనీసం దీనినైనా అంగీకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, ఇంతసేపు జరిగినటువంటి చర్చను బట్టి, తప్పకుండా దీనిని public opinion కు circulate చేయవలసిన అగత్యం ఉన్నదని తెలుస్తున్నది. మేము చెప్పినటువంటి అంకెలు సరి అయినటువంటివి కావని అన్నారు. కాని, అవి ప్రభుత్వము publish చేసినటువంటి records లో నుంచి తీసుకొని చెప్పినవే. ఈ అంకెలను బట్టే, ఇండియాలో అన్ని రాష్ట్రాలకంటె

కూడా highest taxed State ఈ ఆంధ్రప్రదేశ్ అని తెలుస్తున్నది. దానిని వారు కాదనలేదు. అటువంటప్పుడు, తిరిగి ఇప్పుడు కొత్తగా పన్నులు వేయవలెనా లేదా అనే విషయంలో public opinion తీసుకోవడం చాలా ముఖ్యము. [illegible] ఎవరైతే, మా ప్రకారంగా, పన్నులు చెల్లించడానికి శక్తిలేదో అటువంటి వారి పైన పన్ను భారము వేసేటటువంటి ఈ బిల్లును public opinion కు పంపించినట్లయితే, ప్రజలు దానికి favorable గా ఉన్నట్లయితే, తప్పకుండా దీనిని వారు pass చేయవచ్చు. మేము గ్రామాంతరాలకు వెళ్లి ప్రచారము చేసినటువంటి సందర్భంలో, అక్కడ ప్రజల పరిస్థితిని మేము గ్రహించిన దాన్నిబట్టి, మా reading ప్రకారం వారి standards of living ను బట్టి ఈ బిల్లు చాలా అనర్థదాయకమని మాకు కన్పిస్తున్నది. అందుచేత ఇది public opinion కు circulate చేయడం చాలా అవసరం, లేకపోతే ఇది ధర్మవిరుద్ధమని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, ప్రజాభిప్రాయాన్ని అనుసరించి ప్రతి పని చేస్తున్నామని పదేపదే చెప్పుకొంటూ వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని హెచ్చుగా మాట్లాడుతున్న మన పాలకవర్గము, అధికారపక్షము, public opinion కు దీనిని విడిచిపెట్టడానికి సందేహిస్తున్నది, ప్రతిఘటిస్తున్నది అంటే, అసలు ఈ వికేంద్రీకరణ సిద్ధాంతానికి తిలోదకాలు విడిచిపెట్టినట్లు ప్రజలు అనుకొంటారు కాబట్టి దీనిని ప్రజాభిప్రాయానికి పంపవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ బిల్లు Elections తరువాత వచ్చింది. Elections లో ప్రజలకు ఈ విషయము చెప్పలేదు, కాబట్టి ఇప్పుడు Elections లేకపోయినా, వోటు లేకపోయినా, ప్రజలకు ఒకసారి ఈ విషయము చెప్పితే, వారి అభిప్రాయము ఈ విషయములో ఏ విధంగా ఉందో తెలుసుకోడానికి వీలుంటుంది. ఆ తరువాత మనము దీన్ని గురించి చర్చిస్తే బాగుంటుంది, కనుక దీనిని public opinion కు పంపించాలని కోరుతున్నాను.

Mr. Speaker:— The question is:

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962 be circulated for eliciting public opinion thereon."

The amendment was declared to have been negatived.

Sri T. Nagi Reddy pressed for a division.

The House divided thus:

Ayes- 86. Noes: 128. Neutrals: Nil.

The amendment was negatived.

Sri T. Nagi Reddy:— Sir, I beg to move:

Add at the end of the motion:

"With the direction that its report be presented to the House on the first day of the next session."

Mr. Speaker:— Amendment moved;

Sri T. Nagi Reddy :—To-day in the Business Advisory Committee was said that the Select Committee will remit back the Bill to the Legislature by about 28th or so and therefore it had been fixed that the Bill will be discussed after its persentation on 30th or 31st. In view of the fact that the Government is thinking in terms of quick disposal of this Bill in the Select Committee in a matter of a few days, I had given an amendment to the effect that the select Committee will report back to the House at the beginning of the next session. I think if the Government is prepared to accept this very simple and democratic and popular form of expression of public opinion and the opinion of the House, I have certainly no amendment to make. But since the Government had expressed its opinion, I want to make it clear that the House is of the opinion that the Select Committee takes its time for proper discussion and for getting as much information as possible from the public and from the experts of the economic situation and from several other avaliable sources and thereafter form its opinion and make necessary amendments. Therefore it takes time and my amendment which I had given that the Bill be reported back only at the beginning of the next session gives proper time and enough time for proper understanding and for properly amendmeing the Bill. I hope the Government will accept it. If the Government does not accept it, then certainly I have to press my amendment since I know that the Government wants to hurry up this Bill and bring this Bill in this very session itself which has not been the tradition at any time in either the Parliament or in the Assembly. At no time has a Select Committee met at the same time when the budget session was going on. It has not been the tradition and I cannot think there is such a hurry. There is no crisis situation that is in existence now. There is no war going on and there is no break of law and order. There has been no extraordinary situation to-day for the Select Committee to meet in an extraordinary way at a time when the budget session is going on. Therefore my specific amendment may be put to vote so that we will know what exactly the Government is thinking and how the House will decide the question.

Mr. Speaker : The position is like this. No date has been fixed.

శ్రీ కె. యల్. నరసింహారావు :— అధ్యక్షా, Business Advisory Committee లో జరిగిన కార్యక్రమాన్ని గురించి మీరు స్పష్టంగా .హౌసుకు సెలవిచ్చారు. ఆ పరిస్థితులలో ఒక date fix చేస్తూ సవరణ ఇవ్వకూడదనేది లేదు.

మిస్టర్ స్పీకర్ :— Date fix చేయలేదు కాబట్టి, రూల్సు ప్రకారం మూడునెలలలోపల రిపోర్టు యివ్వవచ్చును: They can take three months according to the rules.

శ్రీ జి. లచ్చన్న :— తమరు చెప్పింది వాస్తవమే. Date fix చేయ లేనప్పుడు మూడు మాసాల వరకు అవకాశం ఉంటుంది. కాని Business Advisory Committee proceedings, ను circulate చేశారు— జూలై 30, 31 తేదీలు— సెలెక్టుకమిటీ రిపోర్టుతో వచ్చిన Land Revenue (Additional Assessment) Bill చర్చించటానికి date fix చేయబడినవి. అందువల్ల ఈ లోగా

సెలెక్టు కమిటీవారు చర్చ పూర్తి చేయటానికి నిశ్చయించాలని భావించటానికి అవకాశం యిస్తోంది.

శ్రీ టి. నాగిరెడ్డి:— మూడు నెలలలో రిపోర్టు రావచ్చునని మీరు సెలవిస్తున్నారు, నిజమే. మేము specific గా ఎందుకు raise చేయవలసి వస్తున్నదంటే ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కూడ ఉన్నారు. వారు యిచ్చే హామీ ఎప్పటికీ నిలుస్తుంది అని నా నమ్మకం. వారు చెప్పినది న్యాయంగా అసలు జరుపుతారు. కనుక వారిని లేచి చెప్పమనండి. దీనికి తప్పకుండా అవకాశం యిచ్చి, అవసరమైన evidence తీసుకొని నిదానంగా అన్ని విషయాలు పరిశీలించటానికి తగిన సమయం సెలెక్టుకమిటీ తీసుకొనుట న్యాయం కాబట్టి ఈ సెషన్‌లో సెలెక్టుకమిటీ రిపోర్టు వచ్చితీరాలనే నిబంధన ఏమీ లేదని వారు హామీ యిస్తే నేను యిచ్చిన amendment ఉపసంహరించుకొంటాను. నేను అడిగిన కోరిక చాలచిన్నది. పూర్వం పంచపాండవులు అడిగారుట— అయిదే అయిదు ఊళ్లు యిస్తే చాలునని. 15 కోట్లు ఆదాయం తెచ్చే చట్టాన్ని సక్రమంగా ఆలోచించటానికి మేము సరైన అమెండ్‌మెంట్స్ సూచించటానికి మాకు అవధి, అవకాశం యివ్వండి— అని కోరుతున్నాము. దీనికి ముఖ్యమంత్రిగారు— వారు తల ఊపటం చూస్తే— అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

Mr. Speaker:— It is true that the Business Advisory Committee decided that the Select Committee Report should be received by a particular date *i.e.*, 28th July if I remember correct. If the hon. Members have due regard to the proceedings of the Business Advisory Committee, it is well and good. Otherwise, if the Select Committee feels that the report cannot be made ready by about 28th July, I the Select Committee has always got power to ask for extension of time.

Sri T. Nagi Reddy:—I accept your opinion that the Select Comittee is all powerful. It can even ask the Assembly for extension of time and the House can give extension. My fear is that the Select Committee naturally consists of a majority of Congress members and the Congress party is as large a machine as any other party and they have already given out the opinion that they want the bill back on the 28th July into the Assembly for discussion and they want to dispose it of by 6th or 7th of August or as early as we allow it to be done in this session itsef. It is a very bad procedure. That has to be stopped, that has to be opposed, and that has to be condemned. That is my opinion. And therefore it is, that I had to bring the specific amendment which generally we do not ring at any time. Naturally we have informed that the Select Committee do present its report only in the next session and so on. This amendment had to be brought because we have already been told that the Congress party is going to force the issue in the Select Committee and bring the bill back into the Assembly by the end of July and that shall not happen and should not happen. It is not in the interests of the Congress party, it is not in the interests of the Ministry, it is not in the interests of the people and it is not in the interests of any one in existence. Therefore I must oppose it. It is the moral duty of the opposition to see that road-roller ricess sohould not be allowed.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— ప్రత్యేకంగా చేసే statement లేదు. దీనిని Business Advisory Committee లో ఆలోచన చేశారు. Business Advisory Committee has approved it. I have nothing to say more.

Sri T. Nagi Reddy.—It is wrong to say like that. The Business Advisory Committee did not approve it. The Business Advisory Committee could not finalise. I have just told that it is not possible, it is not democratic, it is not tradition and it is not good either for the Government or us. Yet they want it and they are pressing that it should be done. What else could we do ? Therefore I want that this amendment be put to vote. The Minister did not even say that he will consider whether it is possible or even 'say let us postpone it and bring it on some other day'. If it is not possible to say like that, it might be put in some form and in some other way. Therefore my fear is that they are going to push through the bill with as much haste as possible and that should not be allowed. It is not in the interests of the Assembly, it is not in the interests of democratic tradition or in the interests of administration.

Mr. Speaker:—It is not proper for any responsible Minister to make an assurance and go back afterwards. Naturally they are not in a position to give a definite assurance; he might certainly consider; how will it be helpful to anybody if they make an assurance and then go back; it is not good. If the Minister gives an assurance we feel happy.

Sri Tenneti Viswanatham :—Of course, we do if he gives an assurance. That is why he has not given any assurance. Has he not understood the feelings of the opposition ? Is he going to absolutely disregard the views of the opposition ? After all we voted 82 or 83 and they are only 125 or 128. Is such an opinion of the opposition to be so lightly thrown away ? I think this Government should pay better regard to the opposition's views.

Mr. Speaker :—The Select Committee will have wide discretion either to send the report by the 28th July or ask for extension of time. I expect the Congress Members in the Select Committee to be vacry reasonable and to concede all your suggestions. If all of them feel that it is necessary to ask for extension of time, they can certainly do so.

శ్రీ టి. నాగిరెడ్డి :— మీరు చెప్పింది చాలా బాగుంది. ఆ మాత్రం గవర్నమెంట్ చెప్పలేదు. మేము ఒక ప్రశ్న అడిగితే, రెవిన్యూ మంత్రిగారు దానికి సమాధానం ఇవ్వలేక పోయారు. మేము ఇచ్చిన రీజన్స్ వారు కాంట్రడిక్ట్ చేయలేకపోయారు.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— వారట్లా భావిస్తున్నారు, నేనేమి చేయను?

Sri T. Nagi Reddy :—Then, Sir, I press my amendment.

Mr. Speaker :—The question is:

"Add at the end of the motion:

"With the direction that its report be presented to the House on the first day of the next Session'."

The amendment was declared negatived.

Sri T. Nagi Reddy :—Sir, I press for a division.

The House then divided.

Ayes 86 : Noes 128

The amendment was negatived.

Sri T. Nagi Reddi :—Now that the Government has refused to accept even the minor amendment, the least that we had asked for, it is but inevitable that we should leave the House in protest against the attitude of the Government. I hope you will not mistake this action as any disrespect to the Chair.

(Then the Members of the Communist Party led by Sri T. Nagi Reddy staged a walk-out).

Sri G. Latchanna :—I agree with the statement made by Sri T. Nagi Reddi.

(Then the Members of the Swatantra Party led by Sri G. Latchanna staged a walk-out).

(The Members of the United Democratic Front and Sri T. Viswanatham also staged a walk-out).

Mr. Speaker :—The question is:

"That the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962, be referred to a Select Committee, consisting of the following Members :—

1. Sri N. Ramachandra Reddy, Minister for Revenue.
2. Sri K. Brahmananda Reddi, Minister for Finance.
3. Sri M. Pallam Raju, Minister for Animal Husbandry and Fisheries.
4. Sri P.V. Narasimha Rao, Minister for Law.
5. Sri J. Vengal Rao.
6. Sri B. Lakshmi Kantharao.
7. Sri Lakshmi Kanthareddy (Alur).
8. Sri Lakshmi Naidu.
9. Sri Alluri Bapineedu.
10. Sri Bhattam Sreeramamurthy.
11. Sri Allam Krishnayya.

12. Sri K.V. Reddi.
13. Sri Chennapati Ramakotiah.
14. Sri Ramachandrarao Kalyani,
15. Sri M.V.S. Subbaraju,
16. Sri K.V. Narayana Reddy,
17. Sri C. Kulasekhara Reddy,
18. Sri T. Viswanatham,
19. Sri G. Latchanna,
20. Sri Simma Jagannadham,
21. Sri P. Sundarayya,
22. Sri K. Govinda Rao,
23. Sri K. Satyanarayana,
24. Sri K.L. Narasimha Rao.

The motion was adopted.

Mr. Speaker :—I hereby appoint Sri N. Ramachandra Reddy Minister for Revenue, as the Chairman of the Select Committee on the Andhra Pradesh Land Revenue (Additional Assessment) Bill, 1962.

(7-56 p.m.) The House then adjourned till Half Past Eight of the Clock on Wednesday, the 27th June, 1962.